
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
తూర్పుగోదావరి
16
శుక్రవారం 5 జనవరి 2018





కాకినాడ విచ్చేసిన మిస్ వరల్డ్ (ఆస్ట్రేలియా)





రాజమహేంద్రి మహిళా కాలేజీలో గురువారం నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో హరిదాసు, పిండి వంటల దృశ్యాలివి..

భూకబ్జా కేసులో ఫిషరీస్ ఏడీ

ప్రభుత్వానికి అందని నివేదిక.. అరెస్టు చేసి వీఆర్ నుంచి తిరిగి పోస్టింగ్ పొందిన సీఐ

డీఎస్పీ వీఆర్‌కీ ఇదే కారణమా?.. ఏడీ మాత్రం ఇంకా దర్జాగా ఉద్యోగంలోనే - 15లో

టీబీ వాత.. నిధుల కోత!



టీబీ వ్యాధి మరణాల్లో ఈ ఏడాది ఏపీ రెండో స్థానానికి చేరిందన్న విషయం కలవరం కలిగిస్తోంది. మన జిల్లాలో చూస్తే.. క్షయ రోగుల సంఖ్య తక్కువేమీ కాదు. గణాంకాల్లో కొద్దిపాటి వ్యత్యాసం కనిపిస్తున్నా మరణాల రేటు ఆందోళనకరంగానే ఉంది. వాస్తవానికి ఈ అధికారిక గణాంకాలకంటే అనేక రెట్లు వాస్తవ మరణాల రేటు ఉంటుందని తెలుస్తోంది.

టీబీ వ్యాధిగ్రస్తులకు కోర్సు పరిధి కుదింపు

ఖరీదైన చికిత్స కొందరికే..

రోగ నిర్మూలనపై నిర్లక్ష్యం

టైప్ 1,2 మందుల స్థానే కొత్త డ్రగ్

రెండు నెలల్లో పరిమిత సరఫరా

ఇవీ గణాంకాలు

	లక్ష్యం	అచీవ్‌మెంట్	పాజిటివ్	తగ్గుదల	మృతులు
2015 లో	10956	6651	64 శాతం	60	4.1 శాతం
2016	10992	6756	65 శాతం	61	4 శాతం
2017	9863	6375	69 శాతం	65	4 శాతం

(ఆంధ్రజ్యోతి- కాకినాడ)

టీబీ వ్యాధిగ్రస్తులకు గత రెండు నెలలుగా సక్రమంగా మందులు అందడం లేదు. దీంతో రోజూ వీరు వేసుకోవాల్సిన మందులు అందక వైద్యం మళ్లీ మొదటికొచ్చింది. దీనికి భిన్న కారణాలు వినిపిస్తున్నాయి. మొన్నటివరకు రోగులకు ఇచ్చిన మందులు మారాయని, గతంలో వాడిన మందుల స్థానే ఒకే డ్రగ్‌లో బహుళ రోగ నిరోధక సామర్థ్యం గల మందులను పంపిణీ చేయడానికి కేంద్రం నిర్ణయం తీసుకుందని, అందువల్ల సరఫరా జాప్యం జరిగిందని సమాచారం. అనధికారిక సమాచారం మేరకు వ్యాధి నిర్మూలనలో కేంద్రం దృష్టి సారించడం లేదని, నిధుల మంజూరులో భారీగా కోత విధిస్తోందని తెలుస్తోంది. అంతేకాకుండా వ్యాధిగ్రస్తులకు కోర్సు పరిధి కుదించినట్టు విశ్వసనీయంగా తెలిసింది. దీంతో రోగ నిర్మూలనపై నిర్లక్ష్యం వహిస్తున్నట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో ఖరీదైన చికిత్స కొందరికే అందుతోందని ప్రచారం జరుగుతోంది. ఇప్పటి వరకు టైప్ 1, 2 మందులను వాడుతున్న రోగులకు, తాజాగా వాటి స్థానే కొత్త డ్రగ్ అందుబాటులోకి వచ్చింది. గతంలో 1,2 డ్రగ్‌ను వయస్సుతో నిమిత్తం లేకుండా వ్యాధి ఉన్న వారు మందులను వాడేవారు. గత రెండు నెలల నుంచి బహుళ రోగ నిర్ధారణ డ్రగ్ అందుబాటులోకి వచ్చింది. అయితే నవంబరు, డిసెంబరు నెలల్లో ఈ డ్రగ్ జిల్లా కేంద్రానికి పరిమితంగా సరఫరా అయ్యింది. దీంతో రోగులకు సకాలంలో మందులు పంపిణీ కాలేదు. క్షయ రోగులు దేశ వ్యాప్తంగా ప్రతీ మూడు నిమిషాలకు - **మిగతా 15లో**

ఇవన్నీ అధికారిక గణాంకాలు. ఈ మూడేళ్లలో 12.1 శాతం మాత్రమే టీబీ రోగులు మరణించినట్టు జిల్లా టీబీ నివారణ కేంద్ర రికార్డుల్లో నమోదయ్యాయి. కానీ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చాతీ నిపుణులతో చికిత్స చేయించుకుని ఈ మూడేళ్లలో మరణించిన వారి సంఖ్య 800 మంది వరకు ఉంటుందని విశ్వసనీయ సమాచారం. టీబీ వ్యాధిగ్రస్తులకు చికిత్స చేస్తున్న ప్రైవేట్ వైద్యులు మరణాల రేటు జిల్లా టీబీ కేంద్రానికి పంపాలి. కానీ వీరు పంపడం లేదని సమాచారం.

తెలుగు తమ్ముళ్ల జోష్





రేపు లోకేష్, 10న చంద్రబాబు జిల్లా పర్యటన

ప్రత్తిపాడులో భారీ బహిరంగ సభకు లోకేష్

నాయకంపల్లిలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-కాకినాడ)

సీఎం చంద్రబాబునాయుడు, ఆయన తనయుడు లోకేష్ నాలుగు రోజుల వ్యవధిలో జిల్లాలో వేర్వేరుగా పర్యటించనున్నారు. పంచాయతీరాజ్, ఐటీ శాఖ మంత్రి లోకేష్ ఈనెల 6వ తేదీన జగ్గంపేట, ప్రత్తిపాడు నియోజకవర్గాలలో జన్మభూమి కార్యక్రమంతోపాటు.. పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలలో పాల్గొంటారు. శుక్రవారం సాయంత్రమే ఆయన కాకినాడ చేరుకుంటారు. శనివారం ఉదయం 9 గంటలకు రూరల్ మండలంలోని పండూరులో రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభిస్తారు. తర్వాత పెద్దాపురం పరిధిలోని అపర్ణా టైల్స్ ఫ్యాక్టరీని లోకేష్ ప్రారంభిస్తారు. 10 గంటలకు కోటపాడు-నాయకంపల్లి రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తారు. మూడు దశాబ్దాలుగా ఈ రంగంపేట-గండేపల్లి మండలాల ప్రజలకు చిరకాల వాంఛ అయిన ఈ రోడ్డు పనులకు రూ. 2.8 కోట్లు మంజూరు చేశారు. అక్కడ నుంచి నాయకంపల్లి చేరుకుని సీసీ రోడ్డు ప్రారంభిస్తారు. నాయకంపల్లిలో టీడీపీ కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని లోకేష్ ఆవిష్కరిస్తారు. లోకేష్ చేతులమీదుగా విగ్రహావిష్కరణ చేయాలని నాయకంపల్లి టీడీపీ కార్యకర్తలు రెండేళ్లుగా - **మిగతా 15లో**





రిజిస్ట్రేషన్లు.. ఇంట్లోనే చేసుకోవచ్చు!

సీతానగరం, జనవరి 4 : ఇంట్లో నెట్ ఉంటే చాలు ఇక రిజిస్ట్రేషన్లు ఇంట్లో ఉండే చేసుకోవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం దస్తావేజు లేఖరుల వల్ల ప్రజలు నష్టపోతున్నారని భావించి, వారితో పనిలేకుండా నేరుగా ఇంటర్‌నెట్ ద్వారా రిజిస్ట్రేషన్లు చేసుకునే అవకాశం కల్పించింది. 2018 జనవరం ఒకటి నుంచి ప్రారంభమైన ఈ రిజిస్ట్రేషన్ల విధానంలో ముందుగా గూగుల్ క్రోం ఓపెన్ చేసుకుని సెర్చ్‌లో ఐజీఆర్ఎస్ అని టైపు చేస్తే రిజిస్ట్రేషన్లకు సంబంధించిన వెబ్ ఓపెన్ అవుతుంది. డిస్‌ప్లేలో న్యూ ఇనీషియేటివ్స్ అని కనిపిస్తుంది. దానిని ప్రెస్ చేస్తే ప్రి రిజిస్ట్రేషన్ అండ్ డాక్యుమెంట్ క్రియేషన్ మోడల్ అని వస్తుంది. దీనిలో సభ్యులుగా చేరాలి. ఇంతవరకు చేరని పక్షంలో - **మిగతా 15లో**

సమాచారం

అన్నవరం



అన్నవరం సత్యదేవుని సన్నిధిలో గురువారం 349 వ్రతాలు జరిగాయి. వివిధ విభాగాల ద్వారా రూ.5లక్షలు ఆదాయం లభించగా అన్నదానపథకానికి రూ.42వేలు విరాళంగా సమకూరింది. దేవస్థానం విచారణ కార్యాలయం నెంబరు 08868-238163.

సత్రంవివరం	గదులు	ఖాళీలు
సీతారామసత్రం	93	28
ఓల్డ్‌సీసీ	47	20
న్యూసీసీ	47	16
ప్రకాశ్ సదన్	86	10
ఎస్‌జీహెచ్	59	14
హరిహరసదన్	140	115
సత్యనికేతన్	60	35
వనదుర్గ	12	4

- అన్నవరం

అంతర్వేది



శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్యాన్నదానానికి గురువారం 1565మంది భక్తులు విచ్చేయగా విరాళంగా రూ.68,065 ప్రత్యేక టిక్కెట్ల ద్వారా రూ.13,380 వచ్చినట్టు ఆలయ ఇన్ చార్జి సహాయ కమిషనర్ ఎం.లక్ష్మీనారాయణ తెలిపారు.

-అంతర్వేది

మధురపూడి విమానాశ్రయం



● **జెట్ ఎయిర్‌వేస్ సర్వీస్**

మొదటిది: మధురపూడి నుంచి హైదరాబాద్‌కు ఉదయం 11.20గంటలకు బయల్దేరుతుంది. **రెండోది:** మధురపూడి నుంచి హైదరాబాద్‌కు మధ్యాహ్నం 2.40 గంటలకు బయల్దేరుతుంది.
విచారణ కౌంటర్‌నెం: 0883-2487009

● **స్పైస్‌జెట్ సర్వీస్**

మొదటిది: మధురపూడి నుంచి హైదరాబాద్‌కు 11.35గంటలకు బయల్దేరుతుంది. **రెండోది:** మధురపూడి నుంచి 3 గంటలకు చెన్నై బయల్దేరుతుంది.
విచారణ కౌంటర్‌నెం: 0883-2004002

-కోరుకొండ

చికెన్ ధరలు

వెన్‌కాబ్(రూ.)

ఫారం	84
రిటైల్	106
విత్‌స్కిన్	154
స్కిన్‌లెస్	175

నెక్.. కోడి గుడ్డు

గోదావరి జోన్
రైతు ధర రూ.3.88
తూ.గో.జోన్
రైతు ధర రూ.3.88

ఇంటర్మీడియెట్ విద్యార్థులకు పరీక్షాకాలం

- 27నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం
- వచ్చేనెల 1నుంచి ప్రాక్టికల్స్
- 91 పరీక్షా కేంద్రాల్లో నిర్వహణ
- వచ్చే నెల 28నుంచి థియరీ పరీక్షలు

కాకినాడ రూరల్, జనవరి 4: ఈ ఏడాదికి సంబంధించి ఇంటర్మీడియట్ విద్యార్థులకు పరీక్షాకాలం మొదలుకానుంది. నైతికత, మానవ విలువలు, పర్యావరణ విద్య పరీక్షలను ఈ నెలాఖరులో నిర్వహించనున్నారు. ఫిబ్రవరి ఒకటి నుంచి ప్రాక్టికల్స్ పరీక్షలు అదేనెల చివరి నుంచి థియరీ పరీక్షలు జరగనున్నాయి. వీటి కోసం విద్యార్థులు సన్నద్ధమవుతున్నారు.

27, 29 తేదీల్లో పరీక్షలు

జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు 52,965మంది ఉండగా వారిలో జనరల్ విద్యార్థులు 47,820మంది, వృత్తివిద్య విద్యార్థులు 5,145మంది ఉన్నారు. రెండో సంవత్సరం విద్యార్థులు 57,232మంది ఉండగా వారిలో జనరల్ విద్యార్థులు 51,391మంది వృత్తివిద్య విద్యార్థులు 5,841మంది ఉన్నారని ఆర్‌ఐవో టి.వెంకటేశ్వరరావు తెలిపారు. మొత్తం 1,10,197మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. జిల్లాలో 342 జూనియర్ కళాశాలలున్నాయి. ఈనెల 27న నైతికత, మానవ విలువలు పరీక్ష ఉదయం పది గంటలనుంచి మధ్యాహ్నం ఒంటి గంటవరకూ, 29న పర్యావరణ విద్య పరీక్షను నిర్వహించనున్నారు. ఈ రెండు పరీక్షలను సంబంధిత జూనియర్ కళాశాలల్లోనే నిర్వహిస్తారు. వీటిలో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణులు కావాల్సిందే. ఏఒక్క పరీక్షలో ఉత్తీర్ణులు కాకపోయినా విద్యార్థులను ఇంటర్ విద్యామండలి ఉత్తీర్ణత సాధించలేనట్లు ప్రకటిస్తుంది. ఈ పరీక్షలను ఇంటర్ మొదటి ఏడాది విద్యార్థులకు మాత్రమే నిర్వహిస్తారు.

ఫిబ్రవరి 1నుంచి 21 ప్రాక్టికల్స్

ఇంటర్మీడియట్ రెండోఏడాది ఎంపీసీ, బైపీసీ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలను ఫిబ్రవరి 1 నుంచి 21 వరకూ ఐదు స్పెల్స్‌లోను, వృత్తివిద్యా విద్యార్థులకు 1నుంచి 16 వరకూ మూడు స్పెల్స్‌లోను నిర్వహించనున్నారు. వీటినిర్వహణకోసం జిల్లాలో 91 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆర్‌ఐవో తెలిపారు.పరీక్షా కేంద్రాలను ప్రభుత్వ జూనియర్ కళాశాలలతోపాటు ఎయిడెడ్, ప్రైవేట్, కొన్ని కార్పొరేట్ కళాశాలలను ఎంపిక చేశామన్నారు. ప్రయోగపరీక్షలు ఉదయం 9 నుంచి 12 గంటలవరకూ, మధ్యాహ్నం 2నుంచి సాయంత్రం 5 గంటలవరకూ జరగనున్నాయి.

138 కేంద్రాల్లో థియరీ పరీక్షలు

జంబ్లింగ్ విధానంలో నిర్వహించే ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలు ఫిబ్రవరి 28నుంచి మార్చి 19వరకూ నిర్వహించనున్నారు. ఆయా తేదీల్లో పరీక్షలు ఉదయం 9నుంచి మధ్యాహ్నం 12గంటలవరకూ నిర్వహిస్తారు.జిల్లాలో పరీక్షల నిర్వహణకోసం 137కేంద్రాలను ఎంపిక చేశారు.

ఇంటర్మీడియట్ విద్యార్థులకు పరీక్షల తేదీలు దగ్గరపడ్డాయి కాబట్టి విద్యార్థులను జన్మభూమి, మాఊరు కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలంటూ ఇంటర్ విద్యామండలి ఉత్తర్వులు జారీ చేయడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ కార్యక్రమం వల్ల విద్యార్థులు సమయాన్ని నష్టపోవాల్సి వస్తుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. దీనిపై ఆర్‌ఐవో మాట్లాడుతూ జన్మభూమి, మాఊరు కార్యక్రమాల్లో ఇంటర్ విద్యార్థులను పదిరోజులపాటు భాగస్వాములుగా చేయడంవల్ల వారికేమి నష్టముండదని విద్యార్థులు సాయంత్ర సమయంలో మాత్రమే గ్రామసభల్లో పాల్గొంటున్నారన్నారు.

● సమర్థవంతంగా నిర్వహణకు ఏర్పాట్లు

జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని నిర్వహణకు సన్నద్ధంగా ఉన్నామని ప్రాంతీయ పర్యవేక్షణాధికారి టేకి వెంకటేశ్వరరావు తెలిపారు. విద్యార్థులు మాల్‌ప్రాక్టీసుకు పాల్పడకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రాక్టికల్స్,థియరీ పరీక్షలకు సంబందించిన కేంద్రాలను ఇంటర్ విద్యామండలి ఖరారుచేసిన అనంతరం జిల్లా పరీక్షలకమిటీ (డీఈసీ) ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించనున్నాం.

-టేకి వెంకటేశ్వరరావు, ఆర్‌ఐవో

హైకోర్టు ఆదేశాలతో..
కోడి పందేలకు బ్రేక్

- కోడి పందేల నిర్వాహకుల్లో కలవరం
- బెంబేలెత్తుతున్న అధికారులు
- కోర్టు ఆదేశాలను గౌరవిస్తాం: రాజప్ప

రాజమహేంద్రవరం, జనవరి 4(ఆంధ్రజ్యోతి): సంక్రాంతి కోడి పందేలకు బ్రేక్ పడుతుందా? నిర్వహిస్తారా? అనేది సందిగ్ధంలో పడింది. హైకోర్టు కోడి పందేలను నిర్వహించరాదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. గతేడాది పందేలు నిర్వహించవద్దని చెప్పినా ఎందుకు నిర్వహించారని, అనుమతించిన అధికారులపై ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించింది. కొంతమంది అధికారులకు నోటీసులు ఇచ్చామని ప్రభుత్వం తెలపడంతో, నోటీసులు ఇచ్చిన తర్వాత చర్యలు ఏం తీసుకున్నారని కూడా ప్రశ్నించింది. ఈ నేపథ్యంలో తహసీల్దార్లు, పోలీసుల్లో తీవ్ర భయాందోళన మొదలైంది. కోర్టు ఆదేశంతో ఎవరిమీదైనా వేటు పడుతుందేమోనని భయపడుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఈసారి అధికారులు కూడా కఠినంగానే ఉండవచ్చు. హైకోర్టు ఆదేశం నేపథ్యంలో పందేలు జరుగుతాయా లేదా.. అనే విషయంలో నిర్వాహకుల్లో కలవరం మొదలైంది. ఇప్పటికే సంక్రాంతి సందడి మొదలైంది. ఎక్కడ బరి గీయాలి. ఎక్కడ పెద్ద పందెం వేయాలి. ఏఏ రకాల పుంజులను పందెంలోకి దించాలి.. అనే నిర్ణయాలు ఇప్పటికే జరిగిపోయాయి. వేలసంఖ్యలో కోడి పుంజుల కొనుగోళ్లు, అమ్మకాలు జరిగాయి. కొన్నిచోట్ల గుండాటలు, పేకాటలు నిర్వహించడానికి కూడా వేలంపాటలు నిర్వహించారు. సంక్రాంతి సందర్భంగా గోదావరి జిల్లాలకు దేశవ్యాప్తంగా పేరుప్రఖ్యాతలు రావడానికి ఈ కోడి పందేలే కారణమనే వాదన ఉంది. ఈ పరిస్థితుల్లో సంక్రాంతి మూడు రోజులు పందేలు జరుగుతాయనే నమ్మకంతోనే నిర్వాహకులు ఉన్నారు. దీంతో ప్రజాప్రతినిధులపై ఒత్తిడి పెరిగింది.

● ప్రభుత్వం అనుమతివ్వదు.. రాజప్ప

'హైకోర్టు ఆదేశాలను ప్రభుత్వం గౌరవిస్తుంది. పందేలకు ప్రభుత్వం అనుమతి ఇవ్వం' అని హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప స్పష్టం చేశారు. సాధారణంగా పండుగ మూడురోజులూ పందేలు నిర్వహించడం సంప్రదాయమనే వాదన ఉంది. కానీ కోర్టు ఆదేశాలను గౌరవించాల్సిందేనని రాజప్ప అన్నారు.



కలెక్టరేట్ వద్ద చేస్తున్న మత్స్యకార సంఘాల నాయకులు

మత్స్యకారులను ఎస్టీల్లో చేర్చాలి
పుదుచ్చేరి మంత్రి మల్లాడి కృష్ణారావు

కాకినాడ అర్బన్, జనవరి 4: మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని పుదుచ్చేరి మంత్రి మల్లాడి కృష్ణారావు డిమాండ్ చేశారు. మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలనే నినాదంతో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మత్స్యకార సంఘాల ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్‌వద్ద ధర్నా నిర్వహించారు. మంత్రి కృష్ణారావు పాల్గొని సంఘీభావం తెలిపారు. ధర్నా అనంతరం మత్స్యకార జాతీయ నాయకురాలు కర్రి పద్మశ్రీ, మత్స్యకార నాయకులు బడే గోవిందరావు, బొడ్డు సత్యనారాయణ, కర్రి చిట్టిబాబు, మల్లాడి రాజేంద్ర, బలసాడి ఇందిర కలెక్టరేట్‌లో డీఆర్‌వో నాగేశ్వరరావును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వీరు మత్స్యకారుల సమస్యలను వివరించారు. సముద్రంలో డ్రిల్లింగ్ ఆపరేషన్ వల్ల మత్స్య సంపద నశించిపోవడంతో మత్స్యకారులు జీవనోపాధి కోల్పోతున్నారన్నారు. మత్స్యకార నాయకులు సీహెచ్ అప్పారావు, వంకా సత్యనారాయణ, కె.జానకిరామ్, మాత రాజు, కొల్లు శ్రీనివాస్, మోసా పేతూరు, పేర్ల దుర్గారామ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ ఈ-చలాన్‌లో ఆధునిక పద్ధతి

- రాజమహేంద్రవరంలో ప్రారంభించిన అర్బన్ ఎస్పీ

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 4: రాజమహేంద్రవరం అర్బన్ జిల్లా ట్రాఫిక్ విభాగంలో అత్యాధునిక ఈ-చలాన్ పద్ధతిని ప్రవేశపెట్టారు. ఈ విధానాన్ని ఎస్పీ రాజకుమారి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ రాజకుమారి మాట్లాడుతూ ఈ-చలాన్ విధానంలో గతంలో ఉన్న సాఫ్ట్‌వేర్‌కంటే ఆధునిక సాంకేతికతతో ఉన్న దాన్ని వినియోగంలోకి తీసుకొచ్చామన్నారు. ఈ సాఫ్ట్‌వేర్‌వల్ల వాహనచోదకులు వాహనం వివరాలు గుట్టు విప్పే ప్రత్యేక యాప్ ఉందన్నారు. దీనివల్ల వాహనాలు చోరీ అయితే వెంటనే దొరికేస్తాయన్నారు. పోలీస్‌స్టేషన్‌కూ ట్యాబ్, బ్లూటూత్ ప్రింటర్ అందజేస్తామని, అందులో యాప్ డౌన్‌లోడ్ చేసి ఉంటుందని చెప్పారు. ఆర్టీఏ ఆఫీస్‌తో అనుసంధానం చేసిన వాహనాలకు సంబంధించి ఎప్పటికప్పుడు సమాచార సేకరణ నేరుగా చేసుకోవచ్చన్నారు. ఈ ఛలాన్ విధించే అధికారుల ప్రదేశాన్ని గుర్తించవచ్చని, డ్రైవింగ్ చేసినవారికే కాకుండా ఆ వాహనాల యాజమానులకూ ఎస్ఎమ్ఎస్ ద్వారా సమాచారం వెళ్తుందని చెప్పారు. జరిమానాను ఏపీ ఆన్‌లైన్, మీసేవా, మొబైల్ యాప్, ఏపీ ఛలాన్, ఓఆర్‌జీ వెబ్ పోర్టల్ ద్వారా చెల్లించాలని సూచించారు. స్వైపింగ్ మిషన్ ద్వారా డెబిట్ కార్డును ఉపయోగించి జరిమానా కట్టవచ్చునని చెప్పారు. కార్యక్రమంలో ఏఎస్పీ రజనీకాంత్‌రెడ్డి, ట్రాఫిక్ డీఎస్పీ వైవీ రమణకుమార్, ట్రాఫిక్ సీఐ జి.సత్యనారాయణ, ఎ.శ్రీనివాస్‌రావు, డేటా ఎవాల్వ్ సంస్థ ఎండీ చింతా అనీల్‌లు పాల్గొన్నారు.

సంక్రాంతి పండుగకు..
ప్రత్యేక రైళ్లు

సామర్లకోట, జనవరి 4: సంక్రాంతి పండుగ నేపథ్యంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే విశాఖ-విజయవాడ మీదుగా తిరుపతి-హైదరాబాద్ ప్రధాన పట్టణాలకు 79ఎక్స్‌ప్రెస్ ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే ఉన్నతాధికారులు తెలిపారు. ఇందుకు సంబంధించి రిజర్వేషన్ ప్రక్రియ ఆయా రైల్వేస్టేషన్లలో రిజర్వేషన్ ప్రత్యేక కౌంటర్లను సంప్రదించాలన్నారు. గురువారం సామర్లకోట రైల్వేస్టేషన్‌కు అందిన సమాచారం ప్రకారం ప్రత్యేక రైళ్ల వివరాలివి.

రైలునెంబరు	మార్గం	తేదీలు	సమయం(ప్రారంభం-సామర్లకోట-గమ్యస్థానం)
07487	తిరుపతి-విశాఖ	జనవరి 7, 14, 21, 28 ఫిబ్రవరి 4,11,18,25(ఆదివారాలు)	రాత్రి:10.30-ఉదయం:8-ఉదయం:10.30గంటలు
07488	విశాఖ-తిరుపతి	జనవరి 8, 15, 22, 26 ఫిబ్రవరి 5,12,19,26(సోమవారాలు)	రాత్రి:7.20-రాత్రి:9.30-ఉదయం:8.10గంటలు
07016	కాచిగూడ-విశాఖ	ఫిబ్రవరి 6, 13, 20, 27 (మంగళవారం మాత్రమే)	సాయంత్రం:6.45-తెల్లవారు:4.30-ఉదయం:7.50గంటలు
07479	విశాఖ-తిరుపతి	ఫిబ్రవరి 7, 14, 21, 28 (బుధవారం మాత్రమే)	రాత్రి:7.05-రాత్రి:9.45-ఉదయం:9.25గంటలు
07148	హైదరాబాద్-విశాఖ	జనవరి 10, 12 తేదీల్లో	సా:5.45-తెల్లవారు:5.30-ఉదయం:8.15గంటలు
07147	విశాఖ-హైదరాబాద్	జనవరి 11,13 తేదీల్లో	సా:6.50-రాత్రి:9.15-ఉదయం:9.45గంటలు

రైతులకు అందుబాటులో సహకార పరపతి బ్యాంకు

➤ వ్యవసాయ మార్కెటింగ్ భవన ప్రారంభోత్సవంలో హోంమంత్రి చినరాజప్ప

జగ్గంపేట, జనవరి 4: రైతులకు అందుబాటులో ఉండేలా విశాల సహకార పరపతి బ్యాంకు సుందరంగా నిర్మించారని హోంమంత్రి చినరాజప్ప తెలిపారు. జగ్గంపేటలో గురువారం ఆయన పలు భవనాలను ప్రారంభించారు. ఎంపీడీవో కార్యాలయంవద్ద రూ.40 లక్షలతో నిర్మించిన వ్యవసాయ మార్కెటింగ్ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హోంమంత్రి చినరాజప్పకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్‌వీఎస్ అప్పలరాజు స్వాగతం పలికారు. సర్పంచ్ కొలిపే ప్రసన్నరాణి ఆధ్వర్యంలో మహిళలు హారతులిచ్చారు. అనంతరం మార్కెట్‌భవనాన్ని ప్రారంభించారు. రూ.62లక్షలతో నిర్మించిన సహకార పరపతి భవనాలను బ్యాంకు చైర్మన్ జ్యోతుల మణిమ్మ ఆధ్వర్యంలో ప్రారంభించారు. డీసీసీబీ చైర్మన్ వరుపుల రాజా, జడ్పీటీసీ వైస్ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు, కందుల కొండయ్యదొర, ఎస్‌వీఎస్ అప్పలరాజు, కొత్త కొండబాబు, మారిశెట్టి భద్రం, ఎంపీపీ గుడేల రాణి, సర్పంచ్ కొలిపే ప్రసన్న రాణి, ఉండవిల్లి వీర్రాజు పాల్గొన్నారు.


మార్కెటింగ్ భవనాన్ని ప్రారంభిస్తున్న హోంమంత్రి చినరాజప్ప

కులమతాలు, పార్టీలకు అతీతంగా జన్మభూమి: కలెక్టర్

అంతర్వేది, జనవరి 4: పార్టీలు, కులమతాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమే ధ్యేయంగా నిర్వహిస్తున్న జన్మభూమి -మా ఊరు కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుంద ని జిల్లా కలెక్టర్ కార్తికేయమిశ్రా అన్నారు. అంతర్వేది దేవస్థానం గ్రామంలో గురువారం జరిగిన జన్మభూమి మా ఊరులో ఆయన మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతీయ భేదం లేకుండా ప్రజలతో మమేకమయ్యే వేదికే ఈ కార్యక్రమం అన్నారు. ప్రజలకు సకాలంలో పింఛన్లు అందాలని, అర్హులకు ఇళ్ల మంజూరు చేయాలని ప్రభుత్వం దృఢసంకల్పంతో ముందుకు వెళుతోందన్నారు. అనంతరం కలెక్టర్ చంద్రన్న సంక్రాంతి కానుకలు, లబ్ధిదారులకు పింఛన్, రేషన్‌కార్డులు పంపిణీచేశారు. జన్మభూమి స్పెషలాఫీసర్ రాజకుమారి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ పరిశుభ్రత తమ ఇంటి వద్దనుంచే ప్రారంభించాలన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్

విజయవంతంగా జన్మభూమి సభలు

➤ కలెక్టర్ కార్తికేయ మిశ్రా

కాకినాడ అర్బన్, జనవరి 4: జిల్లాలో ఐదో విడత 'జన్మభూమి-మాఊరు' విజయవంతంగా సాగుతోందని కలెక్టర్ కార్తికేయ మిశ్రా తెలిపారు. రెండు రోజుల్లో 284 పంచాయతీలు, 101 పట్టణ వార్డులు... మొత్తంగా 385 గ్రామసభలు నిర్వహించామని ఆయన వెల్లడించారు. సంక్షేమాల పథకాల అమలులో భాగంగా ఈ గ్రామసభల ద్వారా 2609మందికి రేషన్‌కార్డులు, 5789 మందికి ఉపకార వేతనాలు, 239మందికి ఇళ్ల స్థల పట్టాలు పంపిణీ చేశామన్నారు. చంద్రన్న బీమా పథకం ద్వారా రూ.9.10కోట్ల క్లెయిమ్ పరిహారాన్ని పంపిణీ చేశామన్నారు. గ్రామ, వార్డు సభల సందర్భంగా నిర్వహించిన 385 ఆరోగ్య శిబిరాలకు 16,303 మంది హాజరయ్యారని, వారిలో 15,713 మందికి మందులు పంపిణీ చేసి 129మందిని ఎన్టీఆర్ ఆరోగ్య సేవ ద్వారా ప్రత్యేక వైద్య సేవలందించేందుకు గుర్తించామన్నారు. 297పశు వైద్యశిబిరాలు నిర్వహించి 25,686 పశువులకు చికిత్స, 15,175 గొర్రెలు, 7,439 దూడలకు, నట్టల నివారణ మందు అందించామన్నారు. రెండు రోజుల జన్మభూమి సభల్లో నిర్వహించిన చర్చా వేదికలు, అవగాహన కార్యక్రమాలకు 39,292మంది హాజరయ్యారన్నారు. 6522మంది ఆటలు, రంగోలి పోటీల్లోను, 5,274 మంది సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాల్లోను పాల్గొన్నారన్నారు. వీరిలో విజేతలుగా నిలిచిన 1439 మందికి జ్ఞాపికలు అందజేశామన్నారు. వివిధ అంశాల్లో నిర్వహించిన 1382 పోటీల్లో పాల్గొన్న 2166మందికి బహుమతులు అందజేశారన్నారు. సభల్లో హోంమంత్రి చినరాజప్ప, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొని 65 అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, 17 పనులకు శంకుస్థాపన చేశారన్నారు.

ఆర్‌పీఐ(ఏ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా 'అయినాపురపు'



కాకినాడ (ఆంధ్రజ్యోతి), జనవరి 4: రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(ఎ)లో కొనసాగుతున్న ప్రముఖ న్యాయవాది అయినాపురపు సూర్యనారాయణను ఆపార్టీ రాష్ట్ర కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నిక య్యారు. ఇటీవల న్యూ ఢిల్లీలో పార్టీ జాతీయ ప్రతినిధి రాందాస్ అథవాలే అధ్యక్షతన జరిగిన కమిటీ సమావేశంలో ఆయ న పేరును ప్రతిపాదించారు. తెలుగు రాష్ట్రాల కన్వీనర్ పేరం శివనాగేశ్వరరావు గౌడ్ నియామక ఉత్తర్వులను బుధవారం సూర్యనారాయణకు పంపారు.

గ్రావెల్ అక్రమ తవ్వకాలపై విజిలెన్స్ దాడులు

రాజమహేంద్రవరం/రంగంపేట, జనవరి 4(ఆంధ్రజ్యోతి): రంగంపేట మండలం దొడ్డిగుంటలో గ్రావెల్ అక్రమ తవ్వకాలపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ ఆర్.గంగాధరరావు ఆదేశాల మేరకు అధికారులు గురువారం దాడులు నిర్వహించారు. విజిలెన్స్ డీఎస్పీ ఎస్‌వీఎస్ మూర్తి కథనం ప్రకారం... దొడ్డిగుంటలో 9మంది రైతులకు చెందిన 5.48ఎకరాల భూమిలో 24వేల 603క్యూబిక్ మీటర్ల గ్రావెల్ అక్రమంగా తవ్వి రవాణా చేశారు. దీనివిలువ బహిరంగ మార్కెట్‌లో రూ.7.98లక్షలు ఉంటుందని అంచనా. ఈ దాడుల సందర్భంగా ఇక్కడ గ్రావెల్ తవ్వకానికి, రవాణాకు ఉపయోగించిన ఒక ఎక్స్‌కవేటర్, 5లారీలు, ఒక లోడ్ లారీని స్వాధీనం చేసుకున్నారు. వాటిని రాజమహేంద్రవరం మైన్స్ అండ్ జియాలజీ శాఖకు అప్పగించారు. గ్రావెల్ తవ్వకాలు నిర్వహిస్తున్న కరప గ్రామానికి చెందిన అడ్డగర్ల సురేష్ అండ్ అదర్స్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. నిందితులపై చర్యలకు సిఫారసు చేశారు. ఈ దాడుల్లో డీఎస్పీ ఎస్‌వీఎస్ మూర్తితో పాటు సీఐ బి.సాంబశివ రావు, అసిస్టెంట్ జియాలజిస్టు బీవీ రంగకుమార్, ఎస్ఆర్‌వో షేక్ వల్లీ పాల్గొన్నారు.


దొడ్డిగుంటలో సీజ్‌చేసిన టిప్పర్లు

రేపు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు జాబ్‌మేళా


సమావేశంలో మాట్లాడుతున్న కారెం శివాజీ

ముమ్మిడివరం, జనవరి 4: ఎస్సీ, ఎస్టీ కమిషన్, వికాసల ఆధ్వర్యంలో ఈనెల 6 నుంచి జాబ్‌మేళా నిర్వహించనున్నట్టు ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కారెం శివాజీ తెలిపారు. ముమ్మిడివరంలో ఆయన గురువా రం విలేకరులతో మాట్లాడారు. పదో తరగతి నుంచి పీజీ చదువుకున్న నిరుద్యోగ యువకులకు ఈ జాబ్‌మేళా నిర్వహిస్తున్నామన్నారు. అనాతవరం ప్రసిద్ధ ఇంజ నీరింగ్ కళాశాలలో ఈ మేళా జరుగుతుందన్నారు. జా బ్‌మేళాలో 36 ప్రైవేటు కార్పొరేట్‌సంస్థలు పాల్గొంటాయన్నారు. జాబ్‌మేళాతోపాటు నిరుద్యోగులకు ఉపాధి కల్పించే పరిశ్రమలశాఖ, ఎస్సీ కార్పొరేషన్ రుణాల మంజూరు విధానం, ఉపాధి యూనిట్లు నెలకొల్పడం వంటివాటిపై అవగాహన కల్పించనున్నట్టు చెప్పారు.

నేడు రైల్వే జీఎం రాక

దేవీచౌక్(రాజమహేంద్రవరం), జనవరి 4: దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ వినోద్‌కుమార్ యాదవ్ శుక్రవారం రాజమహేంద్రవరం ప్రధాన రైల్వేస్టేషన్‌కు రానున్నారు. ఉదయం 11.40 నిమిషాలకు 15 బోగీలు కలిగిన స్పెషల్ రైలులో వస్తారు. రెండు గంటలపాటు ఇక్కడ ఉంటారు. తనిఖీలో భాగంగా వెస్ట్ కాలనీ, నూతనంగా నిర్మించిన పిల్లల పార్కు, పర్మినెంట్‌వే స్టోర్స్ డిపో, హెల్త్ యూనిట్, ప్రధాన రైల్వేస్టేషన్, క్రూలాబీ, మెడికల్ రిలీఫ్ వేన్, ఎఆర్‌టీలు పరిశీలిస్తారు. అనంతరం మీడియాతో సమావేశం ఉంటుంది. రెండేళ్ల తర్వాత జీఎం వస్తుండడంతో అధికారులు ఏర్పాట్లు చేశారు.

సీపీఎస్ రద్దు కోరుతూ మండల కేంద్రాల్లో 9న ధర్నా

కాకినాడ (ఆంధ్రజ్యోతి), జనవరి 4: ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సామాజిక భద్రతకు విఘాతం కలిగించే సీపీఎస్ విధానాన్ని రద్దు కోరుతూ ఈ నెల 9న జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో ధర్నా నిర్వహిస్తామని జేపీసీ చైర్మన్ బూరిగ ఆశీర్వాదం తెలిపారు. గురువారం కాకినాడ ఎన్జీవో హోంలో ఈ మేరకు జేపీసీకి అనుబంధంగా ఉన్న వివిధ సంఘాల నాయకులు అత్యవసరంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆశీర్వాదం మాట్లాడుతూ డిసెంబరు 16న విజయవాడలో ఏపీ ఎన్జీవో, ఫ్యాప్టో, జాక్టో, ఏపీపీపీఎ స్యోఎపీ సంయుక్తంగా ఐక్యవేదికగా ఏర్పడ్డామన్నారు. దీనికి రాష్ట్రస్థాయిలో స్టీరింగ్ కమిటీ జేపీసీ చైర్మన్ పి.అశోక్‌బాబు కన్వీనర్గా వ్యవహరిస్తున్నారన్నారు. సీపీఎస్ రద్దు విషయంలో మూడు దశల ఉద్యమ కార్యాచరణ ఖరారు చేశామన్నారు. అందులో భాగంగానే తొలుత మండల కేంద్రాల్లో ధర్నా అని చెప్పారు. జేపీసీ కన్వీనర్ టి.కామేశ్వరరావు మాట్లాడుతూ ఇప్పటివరకు శాఖలుగా ఉన్న ఉద్యమం ఏకతాటిపైకి రావడంపై హర్షం వ్యక్తం చేశారు. ఫ్యాప్టో జిల్లా చైర్మన్ డీవీ రాఘవులు, జేపీసీ కోఛైర్మన్ సత్యనారాయణ, ఏపీటీఎఫ్ నాయకులు వై.వెంకట్రాజు, ఎ.ధర్మరాజు,జేపీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

‘గ్రామ సభలకు ఆహ్వానించకుండా అవమానిస్తున్నారు’

ఎంపీటీసీ బుల్లమ్మ

గంగవరం, జనవరి 4: జన్మభూమి- మాఊరు గ్రామ సభలకు ఆహ్వానించకుండా అధికారులు అవమానిస్తున్నారని మోహనపురం ఎంపీటీసీ వై.బుల్లమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మోహనపురం పరిధిలోని మోహనపురం, పంద్రపోలు పంచాయతీలలో జరిగిన సమావేశాల గురించి కనీస సమాచారం ఇవ్వకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈవిషయమై జిల్లా అధికారులు ఫిర్యాదు చేస్తామన్నారు.

సంకిప్త వార్తలు

7న గిరిజన సంక్షేమ శాఖా మంత్రి ఆనందబాబు పర్యటన

రాజవొమ్మంగి, జనవరి 4: మండలంలో గిరిజన సంక్షేమా శాఖ మంత్రి నక్కా ఆనందబాబు పర్యటనను విజయవంతం చేయాలని టీడీపీ మండల అధ్యక్షుడు గణజాల తాతారావు కోరారు. ఈమేరకు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అరకు పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి మంత్రి ఆనందబాబు ఆదివారం మండలంలోని జడ్డంగి వద్ద మడేరువాగుపై ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ విభాగంలో రూ2.75 కోట్లతో నిర్మించిన ఎన్టీఆర్ వారధిని మంత్రి ప్రారంభిస్తారన్నారు. అనంతరం రాజవొమ్మంగిలో జరిగే జన్మభూమి- మాఊరు గ్రామ సభలో పాల్గొంటారన్నారు. మంత్రి పర్యటనలో పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నాలని పిలుపునిచ్చారు.

గురుకుల కళాశాలకు సంక్రాంతి సెలవుల్లో మార్పు

12 నుంచి 20వరకు

వైరామవరం, జనవరి 4: మండలంలో పి.ఎర్రగొండ గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల సంక్రాంతి సెలవుల్లో మార్పులు చేశామని ఇనX చార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు తెలిపారు. తొలుత ఈనెల 7నుంచి 16 వరకు నిర్ణయించిన సెలవులను జన్మభూమి కార్యక్రమాల నేపథ్యంలో ఈనెల 12నుండి 20వ తేదీకి మార్చామన్నారు.

రేషన్‌షాపు డీలర్ల నియామక పరీక్షలు



చింతూరు, జనవరి 4: విలీన మండలాల్లో ఖాళీగా ఉన్న రేషన్‌షాపుల డీలర్ల నియామక పరీక్ష గురువారం చింతూరులో నిర్వహించారు. 56 మంది డీలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకోగా 52మంది పరీక్షలకు హాజరయ్యారు. పరీక్ష నిర్వహణ తీరును సబ్‌కలెక్టర్ అభిషిక్త్‌కిషోర్ పరిశీలించారు. జన్మభూమి కార్యక్రమాలు ముగియగానే రాత పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి మౌఖిక పరీక్ష నిర్వహించి నియామకాలు చేపట్టనున్నారు.

కార్యదర్శులుగా వీఆర్వోలకు ఇన్‌చార్జి బాధ్యతలు

వరరామచంద్రాపురం, జనవరి 4: మండలంలో పనిచేసిన గ్రామ కార్యదర్శులు డిసెంబరు 20న తెలంగాణకు బదిలీ కావడంతో వారి స్థానంలో వీఆర్వోలను ఇన్‌చార్జి గ్రామ కార్యదర్శులుగా నియమించారు. పంచాయతీల్లో సక్రమంగా విధులు నిర్వహించాలని చింతూరు ఐటీడీఏ పీవో నియామక ఉత్తర్వులుఇచ్చినట్లు ఎంపీడీవో కె.రామలింగేశ్వరరావు తెలిపారు.

సమస్యల పరిష్కారానికే ‘జన్మభూమి’



దేవీపట్నం మండలంలో జన్మభూమి కార్యక్రమంలో సంక్రాంతి కానుకలు అందజేస్తున్న ఎమ్మెల్యే రాజేశ్వరి

దేవీపట్నం, జనవరి 4: ప్రజా సమస్యల పరిష్కారానికి జన్మభూమి -మా ఊరు బృహత్తర కార్యక్రమానికి సీఎం చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి అన్నారు. గురువారం మండలంలోని ఇందుకూరుపేటలో నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో ఆమె మాట్లాడారు. మూడున్నరేళ్లలో ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ప్రజలకు ఎటువంటి సహాయ సహకారాలు అందించలేక పోయానని, సీఎం చంద్రబాబు చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టీడీపీలోకి వచ్చానని, ఇకపై ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మండల ప్రత్యేకాధికారి బి.శ్రీనివాసు వివిధ ప్రభుత్వ శాఖల పనితీరు సంక్షేమ, అభివృద్ధి పథకాల పురోగతి సమావేశంలో వివరించారు. కొత్తవీధి ఆశ్రమ బాలుర పాఠశాల విద్యార్థులు, మునినిగుంట ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు మరుగుదొడ్ల వాడకం, పరిశ్రుభత, స్వచ్ఛభారత్ కార్యక్రమంపై చేపట్టిన నాటిక ప్రదర్శన ఆకట్టుకుంది. స్థానిక పీహెచ్‌సీ, పశువైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు స్టాల్స్ ఏర్పాటు చేశారు. గ్రామంలో రూ.20లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ సెంటర్‌ను ఎమ్మెల్యే రాజేశ్వరి, మాజీ ఎమ్మెల్యే బాబూరమేష్ ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్.సత్యనారాయణ, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మిబాయి, ఎంఈవో జి.వీరభద్రరావు, గృహనిర్మాణశాఖ ఏఈ సత్తిబాబు, వెలుగు ఏపీఎం శ్యాంబాబు, ఎంపీపీ పండా జయలక్ష్మి, జడ్పీటీసి మట్టా రాణి, ఎంపీటీసి సభ్యురాలు సూరం లక్ష్మి, సర్పంచ్ కందికొండ గౌరీశ్వరి, టీడీపీ మండల అధ్యక్షుడు మాగాపు బాబూరావు, నాయకులు ముంద్రు మధుసూదనరావు, జె.ఎస్.నగేష్, మాజీ జడ్పీటీసీ సభ్యురాలు సిద్దా అన్నపూర్ణ, సిద్దా వీరబాబు, జిల్లా ఎస్సీ సెల్ కోశాధికారి గోళ్ల చంటిబాబు, జొన్నల శ్రీనివాస్, చిక్కాల బూరయ్య పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి మంచి అవకాశం

జన్మభూమి గ్రామసభలో ఎమ్మెల్యే రాజేశ్వరి

గంగవరం, జనవరి 4: సమస్యలను పరిష్కరించుకునేందుకు జన్మభూమి-మాఊరు గ్రామ సభలను గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి, సబ్ కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. గురువారం ఎండపల్లిలో సర్పంచX బాలరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి-మాఊరు గ్రామ సభలో వారు మాట్లాడారు. గ్రామ సమస్యలతో పాటు వ్యక్తిగత సమస్యలను గ్రామసభ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు. సబ్‌కలెక్టర్ వినోద్‌కమార్ మాట్లాడుతూ గిరిజనుల ఆరోగ్యంపై వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అర్హులైన గిరిజనులందరికి కుల ధ్రువీకరణ పత్రాలు, పింఛన్లు, రేషX కార్డులు మంజూరు చేస్తామన్నారు. గ్రామానికి పక్కా రహదారి ఏర్పాటు చేయాలని వాటర్ ట్యాంకులు, బోరుకు మరమ్మతులు, కొంకోడు వ్యవసాయదారులకు పట్టాలు, కొండరెడ్డి కులస్తులతో పాటు గిరిజనులందరికీ 35 కిలోల బియ్యం ఇవ్వాలని గిరిజనులు కోరగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కొత్తాడలో సర్పంచX పరమేష్ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి, మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వరరావు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈసందర్భంగా రేషX కార్డులు, సామాజిక పింఛన్లు, ఉపకార వేతనాలు చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తీగలప్రభ, జడ్పీటీసీ పాము సూర్యాకాంతం, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, హౌసింగ్ ఏఈ గణపతి, డీఎX సీవో భాగ్యలక్ష్మి తహసీల్దార్ చిన్నారావు ఎంపీడీవో సుభాషిణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గిరిజనుల సంక్షేమమే టీడీపీ ప్రభుత్వ లక్ష్యం

రాజవొమ్మంగి, జనవరి 4: రాష్ట్రంలోని గిరిజనుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా టీడీపీ ప్రభుత్వం పని చేస్తోందని జడ్పీటీసీ కోసూరి బుజ్జిచిన్నాలమ్మ అన్నారు. గురువారం మండలంలోని ఎంపీడీవో కేఆర్ విజయ ఆధ్వర్యంలో కింద్ర సర్పంచ్ మఠం డీఎస్సమ్మ, కిర్రాబు సర్పంచ్ లోసెల భూలక్ష్మి అధ్యక్షతన జన్మభూమి- మా ఊరు గ్రామ సభలు నిర్వహించారు. తహసీల్దారు జె.శ్రీనివాసు ఆధ్వర్యంలో అమీనాబాద్‌లో సర్పంచ్ బచ్చల సోమాలమ్మ అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. ఈసందర్భంగా జడ్పీటీసీ చిన్నాలమ్మ మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో మౌలిక సదుపాయాలు పూర్తి స్థాయిలో కల్పించి గిరిజనాభివృద్ధి లక్ష్యంగా పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీల గృహ అవసరాల కోసం వినియోగించే 75యూనిట్లలోపు విద్యుతX ను ఉచితంగా అందిస్తున్నారన్నారు. వ్యవసాయ శాఖలో సబ్సిడీపై యంత్ర పరికరాలు, విత్తనాలు, ఎరువులు అందజేస్తున్నట్లు తెలిపారు. అమీనాబాద్ కాలనీ, చెరుకుంపాలెం, సంజీవనగరంలో వీధి రోడ్లుకు విద్యుత్ స్తంభాలు వేశారుగాని, తీగలు ఏర్పాటు చేయకపోవడంపై గిరిజనులు ఆ శాఖాధికారులను నిలదీశారు. చంద్రన్నబీమా బాండ్లు రాకపోవడంపై నిలదీశారు.

బిల్లుల డ్రాపై గిరిజనుల ఆగ్రహం

ఎంపీడీవో కేఆర్ విజయ ఆధ్వర్యంలో గురువారం కింద్ర, కిర్రాబు పంచాయతీల్లో నిర్వహించిన గ్రామ సభల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించకుండా తమకు తెలియకుండా బిల్లులు తీసుకోవడంపై గిరిజనులు తీవ్రఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్లులు తీసుకుని మరుగుదొడ్లు అసంతృప్తిగా వదిలేశారని ఫిర్యాదు చేశారు. దీనిపై ఉపాధి హామీ పథకంలోని ముగ్గురు అధికారులతో పూర్తి స్థాయిలో విచారణ చేపడతామని జన్మభూమి బృందం హామీ ఇచ్చింది. పంచాయతీల్లో పింఛన్లు, రేషన్ కార్డులు, ఉపాధి జాబ్ కార్డులు తదితర సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కలింకోట నూకరత్నం, వైస్ ఎంపీపీ దంతులూరి శివరామచంద్రరాజు, అమీనాబాద్ ఎంపీటీసీ సభ్యుడు మొండెం సీతామహాలక్ష్మి, సొసైటీ అధ్యక్షుడు గణజాల తాతారావు, మండల ప్రత్యేకాధికారి రాబర్ట్‌పాల్, జన్మభూమి మండల కమిటీ సభ్యులు తోలాటి దుర్గాప్రసాద్, గొల్లపూడి పెద్దిరాజు, చెరుకుంపాలెం పంచాయతీ కమిటీ అధ్యక్షుడు ఆవాల ఏసుబాబు, కొండా పెద్ద, డానియల్, ఆత్మా కమిటీ చైర్మన్ బొడ్డు రాంబాబు, సీఐ వెంకటత్రినాథ్, ఎస్‌ఐలు రవికుమార్, వెంకట నాగార్జున, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

అసంపూర్తి ఇళ్లపై అధికారులను నిలదీసిన ప్రజలు

వరరామచంద్రాపురం, జనవరి 4: పెద్దమట్టపల్లి పంచాయతీలో ప్రభుత్వం మంజూరుచేసిన ఇళ్లు అసంపూర్తిగా ఉన్నాయని గ్రామసభలో అధికారులను గ్రామస్థులు నిలదీశారు. గురువారం మండలంలోని పెద్దమట్టపల్లి, రాజుపేట పంచాయతీల్లో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ఈసందర్భంగా పెద్దమట్టపల్లి గ్రామస్థులు మాట్లాడుతూ పంచాయతీలో మొదటి విడత జన్మభూమిలో మంజూరైన 48ఇళ్లు కొన్ని అసంపూర్తిగా ఉన్నాయని, కొన్నింటికి బిల్లులు కాలేదని హౌసింగ్ ఏఈ శ్రీనివాసరావును లబ్ధిదారులు నిలదీశారు. ఉపాధి పనులకు సంబంధించి 100 రోజులకుపైగా కూలీలకు ఉపాధి సొమ్ములు చెల్లించాలని, ఎన్నిసార్లు అడిగినా కాలయాపన చేస్తున్నారని కూలీలు ఉపాధి ఏపీడీ, ఏపీవోను నిలదీశారు. తహసీల్దార్ జోక్యం చేసుకుని వారికి సర్దిచెప్పి ఇళ్ల సమస్యలు, ఉపాధి సమస్యలు ఈనెలాఖరులోగా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో లబ్ధిదారులు శాంతించారు. అనంతరం తమ్మయ్యపేట, గుర్రంపేట గ్రామస్థులు తాగునీటి సమస్యను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సంబందితాధికారి నాలుగైదు రోజుల్లో సమస్య పరిష్కరిస్తామన్నారు. రాజుపేట పంచాయతీలో పెండింగ్ ఉపాధి పేమెంట్లపై అధికారులను నిలదీశారు. తహసీల్దార్ మాట్లాడుతూ గత జన్మభూమిలో 18మంది రేషన్‌కార్డులకు దరఖాస్తు చేసుకోగా ఐదుగురికి కొత్త రేషన్‌కార్డులు వచ్చాయన్నారు. అనంతరం జడ్పీటీసీ మాట్లాడుతూ పెళ్లి కానుకగా బీసీలకు రూ.35వేలు, ఎస్టీ, ఎస్సీలకు రూ.50 వేలు ప్రభుత్వం ఇస్తుందన్నారు. అనంతరం వివిధ శాఖల అధికారులు ఆ శాఖలకు సంబంధించిన వివరాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె.రామలింగేశ్వరరావు, తహసీల్దార్ జీవీఎస్ ప్రసాద్, జన్మభూమి స్పెషల్ అధికారి నారాయణరాజు, సీడీపీవో శేశంశాద్‌బేగమ్, వెలుగు ఏపీఎం కిషోర్‌బాబు, ఈజీఎస్ ఏపీవో కన్నారావు, విద్యుత్‌శాఖ ఏఈ త్రిమూర్తులు, ఎన్.వెంకట్రావ్, ఏఎస్‌ఐ శ్రీరామరాజు, గొంది చంద్రయ్య, కారం శిరమరాజు, మాజీ జడ్పీటీసీ ముత్యాల రామారావు, ఎల్‌ఎం రాంబాబు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



గంగవరం మండలం ఎండపల్లి జన్మభూమి గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేశ్వరి



రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెంలోని జన్మభూమి గ్రామ సభలో మాట్లాడుతున్న జడ్పీటీసీ కోసూరి బుజ్జిచిన్నాలమ్మ



వి.ఆర్.పురం మండలం జన్మభూమి గ్రామసభలో ఉపాధి ఏపీడీని ఉపాధి సొమ్ములపై నిలదీస్తున్న లబ్ధిదారులు

స్వచ్ఛాంధ్రప్రదేశ్ ర్యాలీ

రంపచోడవరం, జనవరి 4: స్వచ్ఛాంధ్రప్రదేశ్ మిషన్ కార్యక్రమంలో భాగంగా రంపచోడవరంలో విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో బి.సరస్వతి మాట్లాడుతూ ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకుని వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వై.నిరంజనీదేవి, తహసీల్దారు పి.రామోజి, ఎంఈవో ఎ.రామారావురెడ్డి, ఈవోపీఆర్డీ మూర్తి, సీఆర్‌టీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి దేవరవాసు ఆదేశాల మేరకు ఏపీ గురుకుల కళాశాల (బాలురు) వైస్ ప్రిన్సిపాల్ టి.ఎలియా ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులతో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ ర్యాలీ నిర్వహించారు. బహిరంగ మల విసర్జన చేయరాదని, పరిసరాలు పరిశుభ్రత పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని విద్యార్థులు నినాదాలు చేశారు. కళాశాల నుంచి ఐటీడీఏ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాల విద్యార్థినులతో కళాశాల నుంచి బొర్నగూడెం వరకు స్వచ్ఛాంధ్రప్రదేశ్ ర్యాలీ నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ డీవీ సత్యనారాయణ, పి.వెంకటేశ్వరరావు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

పరిశుభ్రత ప్రతీ ఒక్కరి బాధ్యత: సబ్‌కలెక్టర్

గంగవరం, జనవరి 4: వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటించాల్సిన బాధ్యత ప్రతీఒక్కరి బాధ్యతని రంపచోడవరం సబ్‌కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. గురువారం గంగవరంలో జిల్లాపరిషతX ఉన్నతపాఠశాల, ఆశ్రమ బాలికోన్నత పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థులు చేపట్టిన స్వచ్ఛాంధ్రప్రదేశX ర్యాలీని సబ్‌కలెక్టర్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతీ ఒక్కరూ బాధ్యత తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణ, ప్రధానోపాధ్యాయులు అప్పారావు, నర్సయమ్మ పాల్గొన్నారు.

విద్యార్థుల స్వచ్ఛత ర్యాలీ

మారేడుమిల్లి జనవరి 4: పరిసరాల పరిశుభ్రతపై ప్రతి ఒక్కరు బాధ్యతతో వ్యవహరించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్వీ ప్రసాదరెడ్డి అన్నారు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్, స్వచ్ఛ విలేజ్ కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థులు, అలాగే గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బహిరంగ మల మూత్ర విసర్జన రహిత సమాజం కొరకు గ్రామాల్లో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల విద్యార్థులుతో పాటు పీహెచ్‌సీ వైద్యాధికారి చైతన్య, స్థానిక ఆంధ్రాబ్యాంక్ మేనేజర్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు


విద్యార్థుల సమస్యలపై చైర్మన్‌కు వినతి



ఎస్సీ, ఎస్టీ చైర్మన్‌ను కలిసిన జిల్లా వాల్మీకి యూత్ నాయకులు

రంపచోడవరం, జనవరి 3: ఏజెన్సీలో గిరిజన విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిటీ చైర్మన్ కారెం శివాజీని జిల్లా వాల్మీకి యూత్ జిల్లా అధ్యక్షుడు దూడ స్మిత్ కోరారు. రాజమహేంద్రవరం ఆర్అండ్‌బీ అతిథి గృహంలో శివాజీని కలిసి వినతిపత్రం అందజేశామన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలో కుల ధ్రువీకరణ పత్రాల మంజూరులో జాప్యం, డీఎస్సీ టెట్ రాసే అభ్యర్థులకు ఉచిత వసతి, కోచింగ్ తదితర సమస్యలు పరిష్కరించాలని చైర్మన్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు ఆయన తెలిపారు. గొర్లె పెన్సిన్‌బాబు, బొరగ త్రిత్వకుమార్, చిన్నం సందీప్‌లు చైర్మన్ కలిసిన వారిలో ఉన్నారు.

చెట్టు నుంచి పడ్డ గిరిజనుడికి తీవ్ర గాయాలు



రాజవొమ్మంగి, జనవరి 4: మండలంలోని వాతంగి పంచాయతీ ఓగిపాలెంకు చెందిన గిరిజనుడు చెట్టుపై నుంచి పడటంతో తీవ్రంగా గాయ పడ్డాడు. మామిడి అప్పారావు(28) మేకలను మేత కోసం సమీపంలోని అటవీ ప్రాంతానికి గురువారం ఉదయం తోలు కుని వెళ్లాడు. మేత కోసం చెట్టు ఎక్కి కొమ్మలు నరుకుతుండగా ప్రమాదవశాత్తు కింద పడ్డాడు. స్థానికులు అప్పారావును జడ్డంగి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడ ప్రాథమిక వైద్యం అందించి మెరుగైన వైద్యం కోసం ఏలేశ్వరం అక్కడ నుంచి కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. బంధువులు ఎన్టీఆర్ హెల్త్ కార్డు ద్వారా వైద్యం చేయించేందుకు రాజానగరం జీఎస్ఎల్‌కు తీసుకువెళ్లారు. అప్పారావు పరిస్థితి విషమంగా ఉన్నట్లు బంధువులు తెలిపారు.

ఉపసర్పంచ్‌కు మాతృ వియోగం

దేవీపట్నం, జనవరి 4: దేవీపట్నం ఉపసర్పంచ్ పోలిశెట్టి శివరామకృష్ణ నాయుడుకు మాతృ వియోగం కలిగింది. తల్లి పోలిశెట్టి సుబ్బాయమ్మ (78) గురువారం రాజమహేంద్రవరంలో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆమెకు కొడుకు, కూతురు ఉన్నారు. ఈసందర్భంగా నాయుడును పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.

జన్మభూమిలో సమస్యల పరిష్కారం



వై.రామవరం మండలం కోట జన్మభూమిలో రుణ ఉపసమన పత్రాలు అందిస్తున్న ఐపీడీఏ పీవో దినేష్‌కుమార్

ఐపీడీఏ పీవో దినేష్‌కుమార్

వైరామవరం, జనవరి 4: గ్రామాల్లోని ప్రతి సమస్యలు పరిష్కరించి, గ్రామాల్లో సమస్యలు లేకుండా చేయడమే జన్మభూమి ముఖ్యఉద్దేశమని ఐపీడీఏ పీవో దినేష్‌కుమార్ అన్నారు. గురువారం కోటలో ఎంపీడీవో బాపన్నదొర ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించడానికి అధికార యంత్రాంగం కృషి చేస్తోందన్నారు. అనంతరం లబ్ధిదారులకు పింఛన్లు, రేషన్ కార్డులు, రుణ ఉపసమన పత్రాలు అందించారు. అనంతరం ఎర్రంరెడ్డిపాలెంలో గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో మండలప్రత్యేకాధికారి నాగేశ్వరరావు, తహసీల్దార్ జిలాని, ఎంఈవో ప్రసాద్‌బాబు, జన్మభూమి మండల కమిటీ సభ్యుడు గొర్లె శ్రీకాంత్ , సర్పంచ్ లు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆరోపించారు. గత జన్మభూమిలో గ్రామ పంచాయతీ నుంచి సుమారు 50 వరకు రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులు చేసుకుంటే, ఒక్కరికి మాత్రమే రేషన్‌కార్డు మంజూరైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో మంచినీటి సమస్య ఉందని, వాటర్ ట్యాంకు ఉన్నా నీరందడంలేదని, ఎన్నిసార్లు సంబంధితాధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితంలేదని సభ దృష్టికి తెచ్చారు. పంచాయతీలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం లేదని, వార్డు సభ్యుల తీర్మానాలు లేకుండా నిధులు ఖర్చు చేస్తూ, నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నారని స్థానిక యువకులు, గ్రామస్థులు ఆరోపించారు. వెంకటరెడ్డిపేట, పురుషోత్తపట్నం, చోడవరంలో నిర్వహించిన జన్మభూమి గ్రామసభల్లో ఆయా గ్రామాల సమస్యలపై స్థానికులు అధికారులను నిలదీశారు. రహదారులు, పింఛన్లు, రేషన్‌కార్డులు, రైతు రుణమాఫీ తదితర సమస్యలపై ఏకరవు పెట్టారు. సమస్యలు పరిష్కరిస్తామని అధికారులు వారికి సర్దిచెప్పారు. పింఛన్లు, రేషన్‌కార్డుల కోసం గ్రామసభల్లో పలువురు దరఖాస్తులు చేసుకున్నారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ పి.చిన్నారావు, ఎంపీడీవో రఘురామారావు, డీటీ జానకీరామ్, ఉపాధి హామీ ఏపీవో రాఘవయ్య, వెలుగు ఏపీఎం సుధాకర్, హౌసింగ్ ఏఈ శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ జయసుందర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సమస్యలను విస్మరిస్తున్నారు!

జన్మభూమి సభల్లో అధికారులను నిలదీసిన గ్రామస్థులు

ఎటపాక, జనవరి 4: సమస్యలు పట్టించుకోకుండా అధికారులు విస్మరిస్తున్నారని జన్మభూమి గ్రామ సభల్లో అధికారులను ఆయా గ్రామాల ప్రజలు నిలదీశారు. గురువారం రాయనపేట, చోడవరం, వెంకటరెడ్డిపేట, పురుషోత్తపట్నం గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు.రాయనపేటలో నిర్వహించిన గ్రామసభలో గ్రామస్థులు పలు సమస్యలను లేవనెత్తారు. గ్రామంలో అర్హులకు పింఛన్లు, రేషన్‌కార్డులు మంజూరు కావడం లేదని

టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి

అడ్డతీగల, జనవరి 4: తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే రాష్ట్ర మరింత అభివృద్ధి చెందుతోందని టీడీపీ మండల అధ్యక్షుడు ఆడారి నాగబాబు అన్నారు. గురువారం మండలంలోని వేటమామిడి, తుండమడుగుల, మట్లపాడు, యల్లవరంలో జన్మభూమి - ఊరు గ్రామసభలు నిర్వహించారు. ఈసందర్భంగా వేటమామిడిలో ఏర్పాటుచేసిన జన్మభూమి సభలో ముఖ్యఅతిథిగా జిల్లా అటవీశాఖాధికారిణి నందిని సఫారియాపాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె చంద్రన్న సంక్రాంతి కానుకలు, 54మందికి పింఛన్లు, స్కాలర్‌షిప్స్ పంపిణీ చేశారు. ఏటి అవతల గ్రామం పను కురాతిపాలెంకు రహదారి, తాగునీరు ఏర్పాటుకు, పెద్దేరుపై వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని అధికారులకు ఆమె సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసుదొర, సర్పంచ్ లు తారపు బాపిరాజు, చదల కుమారరావు ఎంపీటీసీ ఆదిలక్ష్మి, నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ముంపంటూ అభివృద్ధి ఆపేయడం తగదు

జన్మభూమిపై ముందస్తు సమాచారం లేదు

నిరసన వ్యక్తం చేసిన ఏజీకొడేరు సర్పంచ్

చింతూరు, జనవరి 4: జన్మభూమి మా ఊరు కార్యక్రమ నిర్వహణ తేదీ, ఇతర సమాచారం ముందస్తుగా తెలియపర్చాలన్న సంప్రదాయాన్ని అధికారులు మరిచారని, సర్పంచ్‌కు కూడా ముందుగా సమాచారం ఇవ్వక పోవడం విడ్డూరమని ఏజీ కొడేరు సర్పంచ్ కృష్ణకుమారి అధికారుల తీరుపై నిరసన వ్యక్తం చేశారు. గురువారం ఏజీ కొడేరులో జన్మభూమి మాఊరు గ్రామ సభ నిర్వహించారు. అధికారుల తీరును సర్పంచ్ ఆక్షేపించారు. సర్పంచ్ కృష్ణకుమారి వేదికపై తనకు కేటాయించిన కుర్చీలో కూర్చోకుండా నిరసనగా నేలపై కూర్చున్నారు. దీంతో చేసేదేమీ లేక అధికారులు కొద్ది నిమిషాలు సర్పంచ్‌తో పాటు నేలపై కూర్చున్నారు. చివరకు సర్పంచ్‌కు అధికారులు సర్దిచెప్పడంతో ఆమె నిరసన విరమించి వేదికపై తనకు కేటాయించిన సీటులో కూర్చున్నారు. అనంతరం సర్పంచ్ కృష్ణకుమారి మాట్లాడుతూ పోలవరం ముంపంటూ అభివృద్ధిని నిలిపేశారని, దీంతో గ్రామాల్లో రహదారులు మరమ్మతులకు గురై ప్రజలు అవస్థలు పడుతున్నారని వాపోయారు. ఈవిషయంలో ప్రభుత్వం పునరాలోచించాలని ఆమె డిమాండ్ చేశారు. పంచాయతీ పరిధిలో పింఛన్లు, రేషన్‌కార్డులు పూర్తిస్థాయిలో అందించాలని కోరారు. సమస్యలపై ప్రజలు దరఖాస్తులు అందజేశారు. కార్యక్రమంలో కార్యక్రమ టీం లీడర్ వెంకటరత్నం, జీసీసీ మేనేజర్ కృష్ణ, వెలుగు ఏపీఎం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి ర్యాలీ

జన్మభూమి మాఊరు ర్యాలీ గురువారం చింతూరులో ఆదిమ గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులచే నిర్వహించారు. ఈసందర్భంగా జన్మభూమి, స్వచ్ఛభారత్, మరుగుదొడ్ల ఆవశ్యకతపై విద్యార్థులు నినాదాలు చేశారు. చింతూరు సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పీడీలు రవికుమార్, భిక్షం, రమేష్, వెంకయ్య, విద్యాసాగర్, రవిప్రసాద్, నరేష్, నాగయ్య, లక్ష్మణ్, శేఖర్, నాగరాజు, రాజేష్ పాల్గొన్నారు.



ఎటపాక మండలం రాయనపేటలో జన్మభూమి సభలో గ్రామ సమస్యలపై అధికారులను నిలదీస్తున్న దృశ్యం.



అడ్డతీగల జన్మభూమి కార్యక్రమంలో సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్న డీఎఫ్‌వో నందిని



నిరసనగా బైఠాయించిన ఏజీ కొడేరు సర్పంచ్ కృష్ణకుమారి, చేసేదీమీ లేక టీంలీడర్ కూడా నేలపైనే కూర్చున్న దృశ్యం

క్రీడల్లో గెలుపు- ఓటములు సహజం: ఎమ్మెల్యే రాజేశ్వరి



క్రీడాజ్యోతిఞ వెలిగిస్తున్న ఎమ్మెల్యేరాజేశ్వరి

గంగవరం, జనవరి 4: క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని, క్రీడాస్ఫూర్తితో క్రీడలలో పాల్గొనాలని ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి అన్నారు. గురువారం మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయం ఆవరణలో జిల్లాస్థాయి ఆటలపోటీలను ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడల అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందన్నారు. క్రీడలకు అవసర మయ్యే సామగ్రి పూర్తిస్థాయిలో అందించేందుకు కృషి చేస్తానన్నారు. మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ క్రీడలతో పాటు విద్యలోను ముందంజలో ఉండాలన్నారు. విద్య మాటో నేత్రం లాంటిదన్నారు. జాతీయ జెండాను ఎంపీపీ తీగల ప్రభ, క్రీడాపతాకాన్ని ఎమ్మెల్యే రాజేశ్వరి ఆవిష్కరించారు. అనంతరం క్రీడాజ్యోతిని వెలిగించి ఆటల పోటీలు ప్రారంభించారు. సర్వశిక్షా భియాన్ ఏపీవో దేవుడు మాట్లాడుతూ జిల్లాలోని 12కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలకు చెందిన 400మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొంటారన్నారు. తొలుత 400 మీటర్ల పరుగు పందాన్ని ప్రారంభించారు. జీసీడీవో విజయదుర్గ, సీఎంవో వెంకటరావు, ఎంఈవో మల్లేశ్వరరావు, జడ్పీటీసీ పాము సూర్యాకాంతం ఎంపీటీసీ వరలక్ష్మి, ప్రత్యేకాధికారిణి పద్మావతి, టీడీపీ మండల అధ్యక్షుడు పాము అర్జున్ , విజిలెన్ డైరెక్టర్ పోతురాజు, సుధర్శన్ , సుజీత్ , పీఈటీలు అరుణ, త్రివేణి, జానకి పాల్గొన్నారు.

'సీపీఐ మహాసభను జయప్రదం చేయండి'



సమావేశంలో మాట్లాడుతున్న దుర్గాప్రసాద్

చింతూరు, జనవరి 4: చింతూరు డివిజన్ సీపీఐ రెండో మహాసభను మోతుగూడెంలో శుక్రవారం నిర్వహించనున్నట్లు పార్టీ డివిజన్ కన్వీనర్ మండా దుర్గాప్రసాద్ తెలిపారు. గురువారం చింతూరులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలవరం నిర్వాసితులకు న్యాయమైన పరిహారం చెల్లించాలని, నేలకోట ప్రాజెక్టు నిర్మించి విలీన మండలాల్లోని సాగు భూములకు సాగు నీరందించాలని డిమాండ్ చేశారు. తరాలుగా ఆదివాసీలు సాగుచేసుకుంటున్న పోడు భూములకు నేటికీ పట్టాలు ఇవ్వక పోవడంతో ఆదివాసీలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామాల్లో అంతర్గత రహదారులు నిర్మించాలని, అర్హులందరికీ రేషన్‌కార్డులు, పింఛన్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మడదా రామచంద్రరావు, ఎస్కే రంజాన్, గుజ్జా మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి వేదిక 'జన్మభూమి'

● జాయింట్ కలెక్టర్ మల్లికార్జున

పెద్దాపురం రూరల్, జనవరి 4: క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికి జన్మభూమి మాఊరు కార్యక్రమం చక్కని వేదిక అని జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ.మల్లికార్జున అన్నారు. మండలంలోని కట్టమూరు గ్రామంలో నిర్వహించిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొని గురువారం మాట్లాడారు. ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈకార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు తెలిపారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమం ద్వారా అర్హులను గుర్తించి వారికి ప్రజా సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆర్డీవో వి.విశ్వేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సక్రమంగా అమలు చేస్తూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను తెలియచేసి వారి అభివృద్ధికి ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. సంక్షేమ కార్యక్రమాలను ప్రజలందరికీ కచ్చితంగా అందేలా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక సీమంతాలు కార్యక్రమంలో వారు పాల్గొని గర్భిణలను ఆశీర్వదించారు. అలాగే చంద్రన్న సంక్రాంతి కానుకలు, కొత్త పింఛన్లు, రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందచేశారు. పలు శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్సును తిలకించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముత్యాల వీరభద్రరావు (రాజబ్బాయి) జడ్పీటీసీ సుందరపల్లి శివనాగరాజు, ఎంపీడీవో పల్లాబత్తుల వసంత మాధవి, ఎంపీటీసీలు అడపా గంగాధరం, గుత్తుల సూర్యావతీ, టీడీపీ మండల కార్యదర్శి జీవీవీ వీర్రాజు, సర్పంచ్ పుష్పరత్నం తదితరులు పాల్గొన్నారు.



కట్టమూరు జన్మభూమి మాఊరు కార్యక్రమంలో మాట్లాడుతున్న జేసీ మల్లికార్జున

వైద్య ఉద్యోగులకు త్వరలో జిల్లాస్థాయి పదోన్నతులు

రాజమహేంద్రవరంఅర్బన్,జనవరి4: జిల్లాలోని ఏపీ వైద్యవిధాన పరిషత్ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న అర్హులైన ఆయా కేడర్ల వైద్య ఉద్యోగులకు త్వరలో జిల్లాస్థాయి పదోన్నతులు రానున్నాయని ఏపీ వైద్యవిధాన పరిషత్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి రవికుమార్ తెలిపారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, జిల్లాస్థాయి పదోన్నతుల విషయమై జిల్లావైద్యసేవల సమన్వయాధికారి (డీసీహెచ్ఎస్) డాక్టర్ టి రమేష్‌కిషోర్‌తో గురువారం మాట్లాడానన్నారు. ఆయన వెంటనే స్పందించి జనవరిలోనే జిల్లాస్థాయి పదోన్నతులు ఇవ్వడానికి అంగీకారం తెలిపారన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ తరపున డీసీహెచ్ఎస్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నామనికాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్, ట్రామాకేర్ ఉద్యోగులకు జీతాలు విడుదల చేసి వారికి న్యాయం చేయాలని, రెగ్యులర్ సిబ్బందికి పెండింగ్‌లో ఉన్న అడ్వాన్సు వెంటనే చెల్లించాలని, ప్రభుత్వం ఉద్యోగులకు చెల్లించాల్సిన 2 డీఏలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

ఘటన



ఆర్‌బీ పట్నంలో పట్టపగలే చోరీ

పెద్దాపురం రూరల్, జనవరి 4: మండల పరిధిలోని ఆర్‌బీ పట్నం గ్రామంలో పట్టపగలే దొంగలు విజృంభించారు. సుమారు రూ.రెండు లక్షల సొత్తును దోచుకెళ్లారు. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన మన్యం గోవిందు తన కుటుంబ సభ్యులతో గురువారం ఉదయం రాజమహేంద్రవరం వెళ్లాడు. ఇది గమనించిన దొంగలు ఇంట్లోకి చొరబడి ఐదు తులాల బంగారు ఆభరణాలు, 20 తులాల వెండి, రూ.25 వేల నగదు అపహరించుకుపోయారు. సుమారు వీటి విలువ రూ.రెండు లక్షల వరకూ ఉంటుందని బాధితులు చెబుతున్నారు. విషయం తెలుసుకున్న ఎస్సై కృష్ణభగవాన్ సంఘటనాస్థలానికి చేరుకుని దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. ఇటీవల పట్టణ, గ్రామాల్లో తరచూ దొంగతనాలు జరుగుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదని పలువురు వారి తీరును విమర్శిస్తున్నారు.

గుర్రపు పందాలకు సర్వం సిద్ధం

● రాష్ట్ర నలుమూలల నుంచి తిమ్మాపురం చేరుకుంటున్న గుర్రాలు

తునిరూరల్, జనవరి4: ఈనెల7న జరగనున్న రాష్ట్రస్థాయి గుర్రపు అందాలు, పరుగుల పోటీలకు మండలంలో జాతీయరహదారిని ఆనుకుని ఉన్న తేటగుంట శివారు విష్ణుపురం వేదికయింది. ఈమేరకు గుర్రపు పందాలను విజయవంతం చేసేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తిచేశారు. కిలోమీటరు పొడవు ఉన్న రౌండ్ ట్రాక్‌పై గురువారం ట్రైలరన్ ను నిర్వాహకకమిటీ అధ్యక్షుడు పోల్నాటి శేషగిరిరావు ప్రారంభించారు. ఈకార్యక్రమానికి రాష్ట్రంలో పలువురు మంత్రులకు శాసనసభ సభ్యులతో పాటుగా పలువురు ప్రజా ప్రతినిధులకు ఇప్పటికే ఆహ్వానించారు. వేలాదిగా తిలకించేందుకు వచ్చే అవకాశం ఉండటంతో పోలీసులు ముందస్తు బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు.



సత్యదేవుని సన్నిధిలో ఓఎన్జీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పూజలు

అన్నవరం, జనవరి 4: సత్యదేవుని సన్నిధిలో గురువారం ఓఎన్జీసీ ఆఫ్ షోర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అలోకనందక గురువారం కుటుంబ సభ్యులతో స్వామిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ ఈవో జితేంద్ర ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. దర్శనానంతరం వేద పండితులు వేదాశీస్సులు అందజేయగా జితేంద్ర స్వామి వారి ప్రసాదం అందజేశారు.

జాంపేట మసీదు వద్ద అలజడి

● మౌజన్ ఇంటి దోర్ కర్టెన్‌కు నిప్పు
● రెండు రోజుల క్రితం ఖురాన్ దగ్ధం
● బాధితుల ఫిర్యాదుతో త్రీ టౌన్‌లో కేసు నమోదు

రాజమహేంద్రవరంసిటీ, జనవరి4: రాజమహేంద్రవరంలో లాలాచెరువు మసీదు హత్య ఘటన జరిగి 6 రోజులు గడవకముందే జాంపేట మసీదువద్ద అలజడి చోటు చేసుకుంది. బాధితుల కథనం ప్రకారం వివరాల్లోకి వెళితే జాంపేట మసీదు వెనుక రెండురోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు ఖురాన్‌ను పాక్షికంగా దగ్ధం చేశారు. లాలాచెరువు మసీదు ఘటన జరిగాక కావాలనే అలజడి సృష్టించేందుకు గుర్తు తెలియని వ్యక్తులు ఇలాచేసి ఉంటారని ముస్లిమ్ పెద్దలు సంయమనం పాటించారు. రెండురోజులు తిరగక ముందే జాంపేట ఆలే హదీస్ మసీదు వెనుక ప్రాంతంలో నివాసం ఉంటున్న మౌజన్ ఎండీ మునిరుల్ ఇస్లామ్ ఇంటి దోర్ కర్టెన్‌కు గురువారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. ఇక పరిస్థితి దారుణంగా మారిందని మసీదు పెద్దలు అబ్దుల్ కాశీమ్, అబ్దుల్ రవూఫ్‌లు అర్బన్ ఎస్పీ రాజకుమారికి జరిగిన విషయాన్ని తెలియజేశారు. వెంటనే ఎస్పీ సంఘటనా స్థలానికి చేరుకుని మసీదు కమిటీ నుంచి వివరాలు సేకరించారు. సంయమనం పాటించాలని, ఈ దుశ్చర్యకు పాల్పడినవారిపై చర్య తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం బాధితుల ఫిర్యాదు మేరకు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల

సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ప్రజా ప్రతినిధులు

జాంపేటలోని మసీదువద్ద జరిగిన సంఘటనా స్థలాన్ని ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణ, గుడా చైర్మన్ గన్నికృష్ణ, డిప్యూటీ మేయర్ వాసిరెడ్డి రాంబాబు, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావులు పరిశీలించారు. సంయమనం పాటించాలని ఖచ్చితంగా ఈ ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తు చేయించేలా పోలీస్ శాఖను కోరతామని వారన్నారు.

శివసదన్ కాటేజీ నిర్మాణానికి రూ. 10 లక్షల విరాళం

అన్నవరం,జనవరి4: సత్యదేవుని సన్నిధిలో సత్యగిరి కొండపై నిర్మించతలపెట్టిన 138 గదుల శివసదన్ కాటేజీ నిర్మాణానికి గురువారం మరోదాత రూ.10లక్షలు విరాళంగా అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన ఎస్‌బీవీ సుబ్రహ్మణ్యం, ఎస్. సత్యనారాయణ గురువారం దేవస్థానం ఈవో జితేంద్రకు అందజేశారు. ఇదిలా ఉండగా తన హయాంలో శివసదన్ నిర్మాణం పూర్తిచేయడమే లక్ష్యంగా నూతన ఈవో జితేంద్ర పనిచేస్తున్నారు. దీనిలో భాగం గా ఆయనుకున్న పరిచయాలతో ఈకాటేజీ నిర్మాణం గురించి వారికి వివరించి వారిని ఒప్పించేందుకు కృషి చేస్తున్నారు.



ఈవో జితేంద్రకు విరాళం అందిస్తున్న దాత

అధికారులు కోరితే అన్నవరం నుంచి రూ.40లక్షలు వచ్చే అవకాశం?

శివసదన్ నిర్మాణం గురించి దాతలను సమీకరించే ప్రయత్నాలు చేస్తున్న ఈవో జితేంద్ర మరింత కృషి చేస్తే అన్నవరం నుంచే మరో 4కాటేజీలకు డొనేషన్స్ వచ్చే అవకాశం ఉంది. అన్నవరం దేవస్థానం ఎంప్లాయీస్ యూనియన్ సత్యదేవా వ్రత పురోహిత సంఘం తరుపున రెండు గదులకు రూ.20లక్షల దేవస్థానం డిపాజిట్లు చేస్తున్న ఆంధ్రాబ్యాంకు, స్టేట్‌బ్యాంక్ ఉన్నతాధికారులను కోరితే వారినుంచి వచ్చే అవకాశాలున్నాయి. ఈ అంశంపై గురువారం హుండీ లెక్కింపులో ఈవో దృష్టికి తీసుకెళ్లగా ఆదిశగా ప్రయత్నం చేస్తామన్నారు. అన్నవరం దేవస్థానం ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు వైఎస్ఆర్ మూర్తి కూడా సంఘ సభ్యుల ఆమోదంతో ఇచ్చేందుకు తాము సిద్ధమన్నారు.

రత్నగిరి సత్రం గదుల్లో సోలార్ ప్యానల్స్ ఏర్పాటుపై సర్వే



సోలార్ ప్యానెల్ ఏర్పాట్లు శిక్షణలో భాగంగా రత్నగిరికి విచ్చేసిన విద్యార్థులు

అన్నవరం, జనవరి 4: అన్నవరం దేవస్థానంలో ఉన్నపలు కాటేజీలపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు సంబంధించి గురువారం కేంద్ర ప్రభుత్వ పథకంలో భాగంగా శిక్షణ పొందిన సుమారు 60మంది సూర్యమిత్ర ప్రోగ్రామ్‌లో భాగంగా సర్వే నిర్వహించారు. ఇప్పటికే హరిహరసదన్ కాటేజీపై ఇవి ఉండగా వాటిని పరిశీలించడంతో పాటు ప్రకాష్ సదన్ ఇతర కాటేజీలను పరిశీలించి ఏకాటేజీపై ఎంత కెపాసిటీ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలనే దానిపై సర్వే చేపట్టారు. 90 రోజుల శిక్షణలో భాగంగా ఈవిద్యార్థులు రత్నగిరికి విచ్చేసి నిర్మాణాలు పరిశీలించి వెళ్లారు. దీనిపై నాలుగైదు రోజుల్లో ఒకనివేదికను అందజేస్తారని ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. ఇప్పటికే అన్నవరం దేవస్థానం కాటేజీల్లో సోలార్ ప్యానెట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు జరుగుతున్న సమయంలో శిక్షకులు విచ్చేసి ఉచితంగా సర్వే చేయడంతో అన్నవరం దేవస్థానానికి కొంతమేర ఆర్థికంగా ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు. వారంతా ఈవో జితేంద్రను కలిశారు. శిక్షణ పొందుతున్న వారి వెంట అధ్యాపకులు శంకర ప్రసాద్, అప్పలరాజు తదితరులున్నారు.

చిల్లర వర్తకులను దెబ్బతీసిన నోట్లరద్దు, జీఎస్టీ

వర్తకుల సమస్యలపై ఫిబ్రవరిలో జిల్లా సదస్సు

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి 4: జీఎస్టీ, నోట్ల రద్దు, ఆర్థిక లావాదేవీలపై ఆంక్షలు కారణంగా వర్తకులు తీవ్రంగా దెబ్బతింటున్నారని, వీటిపై చర్చించి భవిష్యత్ ఆందోళనా కార్యక్రమాలు రూపొందించుకోడానికి ఫిబ్రవరిలో జిల్లాస్థాయి సదస్సు నిర్వహించి వర్తకుల సత్తా చాటుదామని జిల్లా ఫెడరేషన్ ఆఫ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ చైర్మన్ నందెపు శ్రీనివాస్ పిలుపునిచ్చారు.గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, జీఎస్టీ ఆంధ్రప్రదేశ్‌లో చిన్నవర్తకులపాలిట మరణశాసనంగా మారిందన్నారు. రూ.200ల అమ్మకానికి బిల్లు లేకపోతే రూ.20 వేలు జరిమానా నిబంధన క్లాజ్‌ను రాష్ట్ర జీఎస్టీ అధికారులు నిస్సిగ్గుగా వాడుకుంటున్నారని ఆరోపించారు. ప్రతి అధికారికి డెకాయ్ కేసులు టార్గెట్‌గా నిర్ణయించడంతో వారంతా చిన్నగ్రామాల్లోని వ్యాపారులను సైతం తీవ్ర కష్టనష్టాలకు గురి చేస్తున్నారన్నారు. గత యుపీఏ ప్రభుత్వం రిటైల్ వాణిజ్యంలో 50 శాతం విదేశీ నిధులు అనుమతిస్తే ఆనాటి ప్రతిపక్ష బీజేపీ పార్టీ అభ్యంతరం చెబుతూ దేశంలోని 2 కోట్ల మంది చిన్నవర్తకులు జీవనాధారం కోల్పోతారని, వీరిపై ఆధారపడిన కోట్లాది మంది చిరుద్యోగులు అగచాట్లు పడతారని మొసలి కన్నీరు కార్చుతూ చిల్లర వర్తకులకు రక్షణ కరవైందని గగ్గోలు పెట్టారన్నారు. ఈ పరిస్థితుల్లో చిన్నవర్తకులు జీఎస్టీ అధికారులకు టార్గెట్‌గా కుండా జాగ్రత్తగా ఉంటూ మనల్ని మనం రక్షించుకోవాలని, లేకపోతే పండక్కి కుటుంబ సభ్యులకు ఒకపూట పిండివంటలకు నోచుకోలేమని, దీన్ని ప్రతి వర్తకుడు హెచ్చరికగా గుర్తుంచుకోవాలని ఆయన కోరారు.

వాటర్ ట్యాంకు ఎక్కి మానసిక రోగి హల్‌చల్

● దూకేస్తానని బెదిరింపు ● కిందకు దింపిన పోలీసులు

అనపర్తి, జనవరి 4: అనపర్తిలో గురువారం ఓ మానసిక రోగి హల్‌చల్ చేశాడు. సామాజిక ఆరోగ్యకేంద్రం పక్కనే ఉన్న వాటర్ ట్యాంక్ పైకి ఎక్కి దూకేస్తానని బెదిరించి ఆస్పత్రి సిబ్బందికి, పోలీసులకు చెమటలు పట్టించాడు. కృష్ణా జిల్లా ఉంగుటూరుకు చెందిన ధరణికోట అబ్రహం గురువారం ఉదయం చిన్నపాటి గాయాలతో అనపర్తి సామాజిక ఆరోగ్య కేంద్రానికి వచ్చాడు. అయితే తనకు వైద్యం చేయలేదని ఆరోపిస్తూ ఆస్పత్రి పక్కనే ఉన్న వాటర్ ట్యాంక్ ఎక్కి దూకుతానని బెదిరించాడు. విషయం తెలుసుకున్న అనపర్తి సీఐ శ్రీనివాస్ అక్కడికి చేరుకుని అబ్రహంను మాటలతో ఏమార్చారు. ఆ సమయంలో మిగిలిన పోలీసులు గుట్టుచప్పుడు కాకుండా ట్యాంక్‌పైకి ఎక్కి అబ్రహంను పట్టుకుని క్షేమంగా కిందకు దింపారు.



ఆస్పత్రిలో చేర్పిస్తున్న పోలీసులు

ప్రతిష్టాత్మకంగా 'అంతర్వేది' ఉత్సవాలు

● అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి
● కలెక్టర్ కార్తికేయమిశ్రా

అంతర్వేది, జనవరి 4: ఈ నెల 24 నుంచి ప్రారంభమయ్యే అంతర్వేది శ్రీలక్ష్మీ నరసింహస్వామివారి కల్యాణోత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని కలెక్టర్ కార్తికేయమిశ్రా అధికారులను ఆదేశించారు. అమలాపురం ఆర్డీవో బీవీ రమణ, ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు అధ్యక్షతన గురువారం ఉత్సవాల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బందోబస్తు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని తాగునీటి కొరత లేకుండా కృషి చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను కోరారు. స్వామివారి తెప్పోత్సవం కోసం ముందుగానే చెరువులో నీటిని నింపేందుకు ఇరిగేషన్ అధికారులతో మాట్లాడారు. స్వామివారి కల్యాణోత్సవాలను పురస్కరించుకుని అక్షింతలు పంపిణీ చేసే సమయంలో ఎటువంటి తొక్కిసలాట జరగకుండా ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. సీసీ కెమెరాలతో ఎప్పటికప్పుడు ఉత్సవాలను పర్యవేక్షించాలన్నారు. ఉత్సవాల కోసం డ్రోన్ కెమెరాలు కొనుగోలు చేయాలని ఆర్డీవో రమణకు కలెక్టర్ సూచించారు. ఎమ్మెల్యే గొల్లపల్లి మాట్లాడుతూ టెక్నాలజీని సద్వినియోగం చేసుకుని ఉత్సవాల విజయవంతానికి పాటుపడాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డీసీ రమేష్‌బాబు, ఎఫ్ఏసీ మాచిరాజు లక్ష్మీనారాయణ, ఇరిగేషన్ ఎస్ఈ కృష్ణారావు, సీఐ క్రిష్టాఫర్, డెల్టా చైర్మన్ సాయిబాబురాజు, సర్పంచ్ భాస్కర్ల గణపతి, ఎంపీటీసీ సభ్యుడు వాసు, ఎంపీపీ పప్పుల లక్ష్మీసరస్వతి, జడ్పీటీసీ సభ్యులు రావి అలేంద్రమణి పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ కార్తికేయమిశ్రా

విజిలెన్స్ దూకుడు

● కోటనందూరులో ఆరు రేషన్ దుకాణాలపై దాడులు
● కేసులు నమోదు

కోటనందూరు, జనవరి 4: తుని, కోటనందూరు మండలంలో రేషన్‌షాపులపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు ఏకకాలంలో దాడులు నిర్వహించారు. 6 రేషన్ షాపులను సీజ్ చేశారు. సీఐ బి.సాయిరమేష్ వివరాలు వెల్లడించారు. మొత్తం 6 షాపులలో 2271 కిలోల బియ్యం నిల్వలను స్వాధీనం చేసుకుని 6ఏ కేసు నమోదు చేశామని చెప్పారు. తుని మండలం డి.పోలవరంలో 21వ నంబర్ రేషన్ డిపోలో 1700 కేజీలు, రేఖవానిపాలెం 18వ నంబర్ డిపోలో 178 కేజీలు కోటనందూరు మండలంలోని కె.కొత్తూరు 19 నంబర్ డిపోలో 120 కేజీలు, కోటనందూరులో షాపు నంబర్ 35లో 84 కేజీలు, 36లో 189 కేజీల బియ్యం, 37లో 10 కిలోల పంచదారలో తేడాలున్నట్లు గుర్తించి స్టాకును స్వాధీనం చేసుకున్నామన్నారు. అన్ని దుకాణాలపైన ఏకకాలంలో ఐదు బృందాలు దాడులు చేసినట్లు తెలిపారు. విజిలెన్స్ అధికారులు పి.రామ్మోహన్‌రెడ్డి, వై.సత్యకిశోర్, డి.రత్నకుమార్, విజిలెన్స్ తహసీల్దార్ జి.గోపాలరావు, షేక్ వల్లీ, అగ్రికల్చరల్ ఏవో భార్గవ్ మహేష్, ఎం.రామకృష్ణ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

సమస్యలు పరిష్కరించకుంటే 9 నుంచి సమ్మె

ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి దామోదరరావు



మాట్లాడుతున్న దామోదరరావు

అమలాపురం టౌన్, జనవరి 4: ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే జిల్లా వ్యాప్తంగా ఈనెల 9 నుంచి ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగుతారని ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పలిశెట్టి దామోదరరావు హెచ్చరించారు. జిల్లాలోని 9 డిపోల్లో మొదటి డ్యూటీనుంచి కార్మికులు సమ్మెలో పాల్గొంటారన్నారు. రాజమహేంద్రవరం ఆర్టీసీ రీజనల్ మేనేజర్ వ్యవహారశైలిపై ఆయన మండిపడ్డారు. అమలాపురం ఆర్టీసీ డిపో వద్ద గురువారం సమ్మె సన్నాహక యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా దామోదరరావు మాట్లాడుతూ చట్టప్రకారం ఓటీ చెల్లించకుండా కార్మికుల శ్రమశక్తిని యాజమాన్యం దోచుకుంటుందని చెప్పారు. రీజనల్ మేనేజర్ ఇచ్చిన ఓడీలు వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. మహిళా కండక్టర్లకు తప్పనిసరిగా నెలకు మూడ్రోజులు సెలవు మంజూరు చేయాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి పి.సత్యానందం మాట్లాడుతూ జిల్లాలో ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగితే ప్రజలకు జరిగే అసౌకర్యానికి, సంస్థకు జరిగే నష్టానికి రీజనల్ మేనేజర్ బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. కార్మికుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ జి.వి జయభాస్కరరావు, రీజియన్ నాయకులు మేడిది శ్రీనివాసరావు, ఎన్‌కే మూర్తి, జీజేఆర్ కృష్ణ, డిపో నాయకులు జంగా నాగేశ్వరరావు, డి.రాధాకృష్ణ, పీవీ రమణ పాల్గొన్నారు.

తాటాకిళ్లు దగ్ధం

రాయవరం, జనవరి 4: చెల్లూరులో గురువారం తాటాకిళ్లు దగ్ధమయ్యాయి. రూ.6 లక్షలు ఆస్తి నష్టం సంభవించింది. మూడు కుటుంబాలకు చెందిన వారు నిరాశ్రయులయ్యారు. చెల్లూరు శివారు కృష్ణమ్మ చెరువు వద్ద ముందుగా అనుసూరి సత్యనారాయణ తాటాకింట్లో మంటలు చెలరేగాయి. క్రమంగా మంటలు పక్కనున్న పెంకుటింటికి వ్యాపించాయి. నగదు, బంగారం, ఇతర సామగ్రి దగ్ధమయ్యింది. మొత్తం దగ్ధమవడంతో రోడ్డున పడ్డామని బాధితులు అనుసూరి సత్యనారాయణ, శ్రీను, కడియాలసత్తిబాబు, పలివెల లక్ష్మమ్మ, కాకిసత్యవేణి తెలిపారు. బాధితులను టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు వంక సాయికుమార్‌బాబు పరామర్శించారు. అగ్ని ప్రమాద బాధితులకు రెండు వేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు ఒక్కొక్క కుటుంబానికి 20 కేజీల బియ్యం పంపిణీ చేశారు. బాధితులను సర్పంచ్ మోరంపూడి రాజ్‌కుమార్, మాజీ వైస్ ఎంపీపీ దేవు వెంకట్రాజు, టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు చంద్రు వీర్రాజు పరామర్శించారు. తహసీల్దార్ వి.సీత పరిశీలించారు.



దగ్ధమవుతున్న తాటాకిళ్లు

2 లక్షల కోట్లతో బడ్జెట్

● '1100'కు వచ్చిన ఫిర్యాదులను పరిష్కరిస్తున్నాం
● ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్థిక శాఖ మంత్రి యనమల

అమలాపురం టౌన్, జనవరి 4: రూ.2 లక్షల కోట్లతో రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను రూపొందించనున్నట్టు ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖల నుంచి ప్రతిపాదనలు స్వీకరించిన అనంతరం ప్రాధాన్య క్రమంలో గ్రాఫ్ బడ్జెట్‌ను తయారు చేస్తామన్నారు. నెలాఖరున వార్షిక బడ్జెట్ రూపకల్పనపై ఆర్థికవేత్తలతో సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అమలాపురంలో మాజీ మంత్రి డాక్టర్ మెట్ల నివాసం వద్ద గురువారం ఆయన ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్పతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్ర రెవెన్యూ పెరగాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రం ప్రకటించిన జీఎస్టీ వల్ల కొంతమేర నష్టం వాటిల్లిందన్నారు. కేంద్రం నుంచి మార్చి నెలాఖరునాటికి నిధులు విడుదల అయ్యే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధానంగా 1100 నంబర్‌కు వచ్చిన అర్జీలన్నింటినీ పరిష్కరించే దిశగా చర్యలు తీసుకున్నామని చెప్పారు. మహిళా సంఘాలకు రూ.700 కోట్ల మేర నిధులు విడుదల చేస్తున్నట్టు చెప్పారు. సమావేశంలో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, టీడీపీ జిల్లాశాఖ అధ్యక్షుడు నామన రాంబాబు, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పెచ్చెట్టి చంద్రమౌళి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డైరెక్టర్ మెట్ల రమణబాబు, మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదీశ్వరి, బండారు సత్యానందరావు, పెచ్చెట్టి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

40 కిలోల గంజాయితో ముగ్గురి అరెస్టు

కోటనందూరు, జనవరి 4: విశాఖ ఏజెన్సీ నుంచి గంజాయి తరలిస్తున్న ఆటోను టీజే నగరం వద్ద గురువారం కోటనందూరు పోలీసులు పట్టుకున్నారు. 40 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. విశాఖ జిల్లా రోలుగుంట మండలం రత్నంపేటకు చెందిన జె. సూరిబాబు, దార్లపూడి చంద్రశేఖర్, పిల్లా వేణు కోటవురట్ల, ఎస్.ఆర్.పేట, బిళ్ళనందూరు మీదుగా గంజాయి తరలిస్తుండగా పోలీసులు పట్టుకుని రాజమహేంద్రవరం తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి. శంకరరావు తెలిపారు.





రబీలో ఇలా..

- విత్తనాల ఎంపిక ముఖ్యం
- దాళ్వా లాభసాటిగా ఉండాలంటే ఇలా చేయాలి
- మేలైన విత్తనాలు ఎంపిక చీడపీడల నివారణకు విత్తనశుద్ధి
- స్థూల, సూక్ష్మపోషకాలను అవసరమైన మేరకు అందించడం
- ఉత్తమ నీటియాజమాన్య పద్ధతులు

దాళ్వాకు సిద్ధంచేస్తున్న వరిపొలం

ఉప్పలగుప్తం

ప్రస్తుతం రైతులు దాళ్వాసాగుకు సమాయత్తమవుతున్నారు. వరినారు సిద్ధం చేసుకునేందుకు విత్తనాల ఎంపికలో నిమగ్నమయ్యారు. ప్రతిఏటా రైతులు దాళ్వా పైనే పూర్తిస్థాయిలో ఆధారపడుతున్నారు. సార్వాసాగు కొంత విస్తీర్ణానికి మాత్రమే పరిమితం కావడం, అంతంత మాత్రం దిగుబడులు కారణంగా నూరుశాతం రైతులు దాళ్వానే నమ్ముకుంటున్నారు. దాళ్వాసాగు లాభసాటిగా ఉండాలంటే విత్తన ఎంపిక మొదలు.. పంట పక్వానికి వచ్చేవరకు రైతులు తమ అనుభవాలకు ఆధునికతను జోడిస్తూ వ్యవసాయశాఖ సూచనల మేరకు ముందుకు సాగాలి. దీనికి సంబంధించి వ్యవసాయాధికారిణి వై.శోభ దాళ్వా పండించే రైతులకు పలు సూచనలు చేశారు.

దాళ్వాలో.. వరి రకాలు

దాళ్వాలో సాధారణంగా ఎంటీయూ-1001, ఎంటీయూ-1010, ఎంటీయూ-3626 (బొండాలు), ఐఆర్-64 రకాలను వ్యవసాయశాఖ సిఫారసు చేస్తుంది. రైతులు గత యేడాదినుంచి ఎక్కువగా ఎంసి-13(బొండాలు రకం)వెరైటీని ఎక్కువగా వాడుతున్నారు. దిగుబడులు ఎక్కువగా ఉండటం, మార్కెట్‌లో డిమాండు ఉండటంతో ప్రైవేటుగా ఈ రకం సాగు చేస్తున్నారు.

విత్తన శుద్ధి

దాళ్వాసాగుతో చీడపీడల నివారణకు విత్తనశుద్ధి తప్పనిసరి. దీనికోసం 30కిలోల విత్తనాలకు పావుకిలో సూడోమోనాస్ రసాయనాన్ని కలిపి శుభ్రం చేయాలి. దీంతో పాటు వరినారును ఊడ్చేటప్పుడు నారుచివర్లను తుంచి వేయాలి. దీనివల్ల నారును ఆశించిన వివిధరకాల చీడ పురుగులు నశించే అవకాశం ఉంటుంది. దాళ్వాలో ఎంసి-13 రకాన్ని ఒంటిపుల్ల ఊడ్పు విధానంలో ఉపయోగిస్తున్నారు. ఈ కారణంగా ఒక ఎకరానికి 8 నుంచి 10 కిలోలు మాత్రమే విత్తనం అవసరం ఉంటుంది. సాధారణ నాట్ల విషయంలో ఎకరానికి 30 కిలోల విత్తనం అవసరం.

దమ్ము విధానం

దాళ్వాలో దమ్ముకు ఒక ప్రత్యేకత ఉంది. సాధారణంగా నేలను దున్నడానికి చిన్నట్రాక్టర్లను మాత్రమే ఉపయోగించాలి. ఈ కారణంగా దమ్ము పైపైనే జరుగుతుంది. వరి మూన వేర్లు భూమిలో 5నుంచి 6సెంటీమీటర్ల వరకు చొచ్చుకుపోతాయి. అందువల్ల అంత లోతులో మాత్రమే దమ్ము చేయాలి. ఎక్కువ లోతుగా దమ్ము చేస్తే మూనలు నాటుకోవడానికి ఎక్కువకాలం పడుతుంది.

నాట్లు

ప్రస్తుతం రైతులు వరినాట్ల విషయంలో సగానికి పైగా రైతులు మామూలు నాట్ల విధానాన్నే అవలంబిస్తున్నారు. 25శాతం మంది విత్తనాలను నేరుగా వెదజల్లి సాగుచేస్తున్నారు. మరో 25శాతం యంత్రాల ద్వారా నాట్లు జరుగుతున్నాయి. నాట్లు వేసే సమయంలో ప్రతి చదరపు మీటరుకు 44కుదుళ్లు ఉండేలా చూసుకోవాలి. కాలిబాటలు ఏర్పాటు చేసుకోవాలి.దీనివల్ల గాలి, వెలుతురు సక్రమంగా పైరుకు లభిస్తాయి. క్రిమిసంహారకాలు వాడుకునేందుకు కూడా వీలుగా ఉంటుంది. మొక్కకు, మొక్కకు వరుసకు వరుసకు మధ్య సమాన దూరం పాటించాలి.

ఎరువుల యాజమాన్యం

దమ్ములో ఎకరాకు నేల సారాన్నిబట్టి సిఫారసు మేరకు నత్రజని, భాస్వరం, పొటాష్ ఎరువులను వాడాలి. నత్ర జనిని దమ్ము అనంతరం ఊడ్చిన 30 రోజులకు, చిరుపొట్ట దశలోను వాడాలి. భాస్వరాన్ని దమ్ములో మాత్రమే వేయాలి. పొటాష్‌ను సగం దమ్ములో, మరో సగం చిరు పొట్టదశలో వాడాలి. ఇక సూక్ష్మపోషకాల విషయంలో జింక్‌ను ఒక ఎకరానికి 20 కిలోలు దమ్ములో వాడాలి. అలాగే బోరాన్ అరకిలో, జిప్సమ్ 50 కిలోలు వాడాల్సి ఉంటుంది. జిప్సమ్ వాడకం నేలలో చౌడుశాతాన్ని అనుసరించి ఉంటుంది.

నీటి యాజమాన్యం

నాట్లు వేసిన అనంతరం పొలంలో ఐదు సెంటీమీటర్ల లోతు నీరుండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఎరువులు వేసే సమయంలో తగిన మోతాదులో మాత్రమే పొలంలో నీరుండాలి. ఇక చిరుపొట్టదశలో ఐదు సెంటీమీటర్లు తగ్గకుండా నీటిమట్టం ఉండేలా చూసుకోవాలి.

తెగుళ్లు.. చీడపీడలు

దాళ్వాలో పొడతెగులు, అగ్గితెగులు, దోమ, ఆకుముడత, కాండం తొలిచే పురుగు వంటి చీడపీడలు ఆశించే అవకాశం ఉంది. వాతావరణ పరిస్థితినిబట్టి ఈ తెగుళ్ల ఉధృతి ఉంటుంది. వ్యవసాయ శాఖ సూచనల మేరకు ఈ తెగుళ్ల నివారణకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలి.మోతాదుమేరకు మాత్రమే ఎరువులు, పురుగు మందులు వాడాల్సి ఉంటుంది. అవసరం లేని సమయంలో ఎరువులు, పురుగుమందుల వాడకం వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదు.



అరటిధర..అటూ,ఇటూ!

తొండంగి అర్బన్, జనవరి 4: అరటి ధరలు మరింత పడిపోయాయి. పండుగ సమయంలో ఎంతోకొంత డబ్బులొస్తాయని ఆశగా ఎదురుచూస్తున్న అరటి రైతులకు దిగజారిన ధరలతో కన్నీరుమున్నీరవుతున్నారు. అసలే ఈఏడాది ప్రకృతి వైపరీత్యాలతో పంట దిగుబడులు గణనీయంగా పడిపోగా.. మరోవైపు తగ్గుతున్న ధరలతో రైతులు కుదేలవుతున్నారు.తుని వ్యవసాయ సబ్‌డివిజన్‌లోని తుని, తొండంగి, కోటనందూరు, రౌతులపూడి, శంఖవరం మండలాల్లోని రైతులు బోరుబావుల వద్ద వాణిజ్య పంటగా అరటిని సాగు చేస్తున్నారు. గతంలో అధిక వీస్తీర్ణంలో సాగు చేసిన రైతులు ధరలు గిట్టుబాటు కాకపోవడంతో ప్రత్యామ్నాపంటలవైపు దృష్టిసారించారు. ఈనేపథ్యంలో ధరలు బాగా వస్తుండడంతో కోకో, కొబ్బరి, పామాయిల్ పంటలవైపు మళ్ళారు. అయినప్పటికీ చాలామంది రైతులు అరటి పంటను సాగు చేస్తూఉపాధి పొందుతున్నారు. ఇక్కడి నుంచి నిత్యం ఒడిషాలోని బరంపురం, భువనేశ్వర్, కటక్ తదితరపట్టణాలతోపాటు బీహార్, బెంగాల్ రాష్ట్రాలకు లారీల ద్వారా పంట ఎగుమతవుతుంది. సాధారణంగా వివాహాల సమయంలో, ఇతర శుభముహార్తాల సమయాల్లోను అరటిని విరివిగా వినియోగిస్తారు. దీంతో ధరలు బాగుంటాయి. ఇటీవల మూఢం సమీపించడంతో పాటు వివాహాలకు శుభముహార్తాలు లేకపోవడంతో ధరలు పడిపోయాయి. వ్యాపారులు అడ్వాన్సులు ఇచ్చి కొనుగోలు చేయడంతో తీవ్రంగా నష్టాలను ఎదుర్కొంటున్నారు. అమృతపాణి రకం గెల రూ.150లకు కొనుగోలు చేయగా ప్రస్తుతం గెల 70 నుంచి 75 రూపాయలకు మించి రావడం లేదు. దీంతో లభిస్తున్న ధరలు లారీ బాడుగకే చాలడం లేదని రైతులు, వ్యాపారులు గగ్గోలు పెడుతున్నారు. 10 టైర్ల లారీకి 1000 గెలలు, చిన్న లారీకి 700 గెలలు ఎగుమతి చేస్తుంటారు. వీటికి ఇంచుమించుగా బాడుగ కటక్‌కు రూ.30వేలుంటుంది. నిన్నటి వరకు లారీకి 2లక్షలు ఆదాయం రాగా ప్రస్తుతం లక్ష రూపాయలు దాటడం లేదంటున్నారు. లక్షల్లో నష్టం వాటిల్లుతోందంటున్నారు. తమను ప్రభుత్వమే ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. లేదంటే తిరిగి కోలుకునే అవకాశంకూడా ఉండదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- పడిపోయిన ధర
- లారీ కిరాయిలకు కటకట
- ఒకవైపు వర్షాలు లేక తగ్గిన పంట

విహంగ వీక్షణం

లారీ ఎక్కిన..పడవ



ప్రత్తిపాడులో ఆగిన ట్రాలీలారీ

ట్రాలీ లారీపై..బోటు

ప్రత్తిపాడు, జనవరి 4: జలమార్గంలో వెళ్లాల్సిన పడవ.. రోడ్డు మార్గంలో వెళుతుంటే.. స్థానికులందరూ ఆశ్చర్యంగా చూశారు. వివరాల్లోకి వెళితే ఈ మినీ ఓడ విశాఖ నౌకా తీరం నుంచి చెన్నై వెళుతోంది. 16వ నంబర్ జాతీయ రహదారిమీదుగా చెన్నై నౌకాతీరానికి ట్రాలీలారీపై తరలిస్తున్నారు. ఈ క్రమంలో ట్రాలీలారీ డీజిల్ నింపుకునేందుకు గురువారం ప్రత్తిపాడు మండలం ధర్మవరం పెట్రోల్ బంకువద్ద ఆగింది. విషయం తెలిసిన స్థానికులు చూసేందుకు వచ్చారు. ఇలా ఆంధ్రజ్యోతికి చిక్కింది.

అదుర్స్



వై.రామవరం:మండలం పనసలపాలెం ఆశ్రమ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన జన్మభూమి గ్రామసభలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ఆకట్టుకున్న విన్యాసం.

ధర్మం శరణం గచ్ఛామి..



రాజమహేంద్రవరంలో పిల్లవాడిని భుజంపై వేసుకొని భిక్షాటన చేస్తున్న దివ్యాంగురాలు



సత్యదేవుని హుండీల ఆదాయం.. రూ.1.26 కోట్లు

అన్నవరం, జనవరి 4: రత్నగిరిపై కొలువుదీరిన సత్యదేవుని సన్నిధిలో భక్తులు హుండీల్లో సమర్పించిన కానుకలను గురువారం లెక్కించగా రూ.1.26 కోట్ల నగదు,133 గ్రాముల బంగారం, 780 గ్రాముల వెండి లభించింది. వీటితో పాటుగా యూఎస్‌ఏకు చెందిన 706 డాలర్లు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఒమెన్ 200, కెనడా 50 డాలర్లు ఇంగ్లాండ్ 20 పౌండ్స్, సింగపూర్ 15 డాలర్లు లభించాయి. లెక్కింపును ఈవో జితేంద్ర, పాలక మండలి సభ్యులు సింగిలిదేవి సత్తిరాజు, కొత్త వెంకటేశ్వరరావు పర్యవేక్షించగా సిబ్బంది లెక్కించారు. ఇది 38 రోజుల స్వామివారి ఆదాయంగా అధికారులు పేర్కొన్నారు.ఒక అజ్ఞాతభక్తుడు హుండీలో విష్ణురూపంలో ఉన్న వెండి విగ్రహాన్ని సమర్పించారు.

రద్దయిన నోట్లు 40వేలు: కేంద్ర ప్రభుత్వం గతేడాది రద్దు చేసిన పాత 500, 1000 నోట్లను భక్తులు హుండీల్లో ఇంకా వేస్తూనే ఉన్నారు.

రద్దయిన నోట్లు.. మరో రూ.40వేలు

గురువారం లెక్కింపు ప్రక్రియలో రూ.40వేలు వచ్చాయి. దేవస్థానం నుంచి కూడా రిజర్వ్ బ్యాంక్ తీసుకోలేమని చెప్పడంతో అధికారులు వీటిని స్ట్రాంగ్ రూమ్‌లలోనే భద్రపరుస్తున్నారు. సుమారు రూ. 7లక్షల వరకు రద్దయిన పాత నోట్లు దేవస్థానం వద్ద ఉండటం విశేషం. ప్రభుత్వాలు మారితే..ఏదొక సందర్భంలో పాతనోట్లు ఉంటే ఇవ్వండి.. అనే జీవో ఇచ్చినా ఆశ్చర్యపోనవసరం లేదని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. లేదా కొన్నేళ్ల తర్వాత వీటినే వేలంపాటలో అత్యధిక రేట్లకి కొనుక్కునేవారుంటారని వారంటున్నారు. ఏదీ వృథాగా పోదని, జాగ్రత్తగా ఉంచడమే మేలని కొందరంటున్నారు. మధ్యలో రిజర్వ్‌బ్యాంకు మాత్రం పాతనోట్లను దగ్గర పెట్టుకోవడం నేరమని చెబుతోంది.



హుండీల్లో నగదు లెక్కిస్తున్న సిబ్బంది (ఇన్‌సెట్లో) విష్ణుమూర్తి వెండివిగ్రహం



యానాంలో ఫలపుష్ప ప్రదర్శనకు రెడీగా ఉన్న వివిధ రకాల పువ్వుల మొక్కలు, పరిశీలిస్తున్న మంత్రి మల్లాడి కృష్ణారావు









పువ్వుల ప్రేమికులకు ఆహ్వానం

6న యానాంలో ఫలపుష్ప ప్రదర్శన

యానాం, జనవరి 4: తూర్పుగోదావరి జిల్లాలో అంతర్భాభాగంగా ఉన్న కేంద్రపాలిత ప్రాంతమైన యానాం నియోజకవర్గంలో పువ్వుల ప్రేమికులను ఆహ్లాదపరిచేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 19వ ఫలపుష్ప ప్రదర్శనకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. జీఎంసీ బాలయోగి క్రీడామైదానంలో గత 18 ఏళ్లుగా ఈ ఉత్సవాలను జనవరి 6 నుంచి 8 వరకూ మూడురోజులు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారు. శనివారం నుంచి ప్రారంభం కానున్న ఈ ప్రదర్శనకు పుదుచ్చేరి ముఖ్యమంత్రి నారాయణసామి, ఆరోగ్య, పర్యాటకశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు, సాంఘిక సంక్షేమ శాఖామంత్రి కందస్వామి, వ్యవసాయశాఖ మంత్రి కమల్ కన్నన్, ప్రత్యేక ప్రతినిధి ఎ.జాన్‌కుమార్‌తో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అశ్విన్‌కుమార్ , డవలప్‌మెంట్ కమీషనర్ ఎ.అన్బరుష్, ఆరోగ్యశాఖ కార్యదర్శి కందవేలు, పర్యాటకశాఖ కార్యదర్శి పి.పార్థిబన్, జిప్‌మేర్ డైరెక్టర్ డాక్టర్ సుభాష్‌చంద్ర ఫరీజా, డాక్టర్ కేవీ రామన్, సీఈ షణ్ముఖ సుందరం, డైరెక్టర్ ఎ.రామ్మూర్తితో పాటు వివిధ శాఖాలకు చెందిన అధికారులు హాజరుకానున్నారు. ముఖ్యంగా ఈ ఫలపుష్ప ప్రదర్శన యానాం, పరిసర ప్రాంత ప్రజలకు మంచి ఆహ్లాదకర వాతావరణాన్ని చేకూరుస్తుంది. వీటిలో జిల్లాలోని కడియం, రాజమండ్రి, బెంగళూరు, పుణె తదితర ప్రాంతాల నుండే కాకుండా యానాం వ్యవసాయ శాఖ, మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పెంచుతున్న వివిధ రకాల జాతులు ఫలపుష్పాలను ప్రదర్శనకు ఉంచుతారు. ప్రస్తుతం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో గల నర్సరీలో పుష్పాలు అందరినీ ఆకర్షిస్తున్నాయి.పుష్పాలకు ఉన్న మకరందానికి సీతాకోకచిలుకలు ఆకర్షితులవుతున్నాయి. ఇప్పటికే వివిధ నర్సరీల నుండి అనేక రకాల పూలమొక్కలు యానాం చేరుకున్నాయి. శనివారం సాయంత్రం 4 గంటలనుంచి కార్యక్రమం ప్రారంభం కానుంది.

ప్రజా ఉత్సవాలకు.. 16 ఏళ్లు





గత ఏడాది ప్రజా ఉత్సవాలు (ఫైల్)

యానాంలో ప్రభుత్వ అధికారిక పండుగగా నిర్వహణ

ప్రతి ఏటా ప్రముఖులకు సత్కారం

సంక్రాంతికి ముందే సందడి

యానాం, జనవరి4: పుదుచ్చేరిలోని నాలుగు ప్రాంతాలలో యానాం ఒకటి. పర్యాటకపరంగా ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. ఇక్కడ ఉత్సవాల నిర్వహణతో యానాంకు మరో గుర్తింపు ఉంది. 2005లో ప్రారంభమైన ఈ ఉత్సవాలు నేటికీ కొనసాగుతున్నాయి. ఇక్కడి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే కార్యక్రమంలో ప్రజా ఉత్సవాలు ఒకటి.

ముఖ్యంగా యానాం ప్రజలకు సంక్రాంతి ముందుగానే యానాంలో ఒక పండుగ వాతావరణం తీసుకురావాలని ఉద్దేశంతో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. టీవీ, సినిమా ప్రముఖ కళాకారులను తీసుకువచ్చి వారిని సత్కరిస్తుంటారు. 2005 ప్రారంభ వేడుకల్లో పద్మశ్రీ శోభానాయుడు బృందంచే ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించారు. గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం సంగీత విభావరి ఉంటుంది. గతంలో సత్కారం పొందిన ప్రముఖుల్లో సినీ నటులు కైకాల సత్యనారాయణ, అంజలిదేవి, ఊర్వశి శారద, ఆర్.నారాయణమూర్తి, కనకాల దేవదాసు, కృష్ణంరాజు, డాక్టర్ ఎం.మోహన్‌బాబు, మంచు లక్ష్మిప్రసన్న, హాస్యనటుడు ఆలీ, ఆహుతి ప్రసాద్ ఇలా ఎందరో సినీ నటులను తీసుకువచ్చి సత్కరించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఇక్కడ హైలైట్‌గా నిలుస్తాయి. స్థానిక, దేశ విదేశాలకు చెందిన కళాకారుల నృత్య ప్రదర్శనలు ఇక్కడ ప్రత్యేక ఆకర్షణ. చివరి రోజు నృత్య కార్యక్రమాలతో పాటు ప్రముఖ గాయని శ్రీలేఖ బృందంచే సంగీత విభావరి ఉంటుంది. వివిధ రకాల జాతి పుష్పాలు, ఫలపుష్పాలను ఒకే చోట చేర్చి ఫలపుష్పప్రదర్శన ఏర్పాటు చేస్తుంటారు.

ఏర్పాట్లు పూర్తి: 16వ ఫలపుష్ప ప్రదర్శన కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ సంవత్సరం ముఖ్యంగా ప్రముఖ దినపత్రిక ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె.శ్రీనివాస్‌తో పాటు గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, యార్లగడ్డ లక్ష్మిప్రసాద్, పార్వతిరవి ఘంటశాల, సినీ డైరెక్టర్ సుకుమార్, ప్రముఖ కవి శిఖామణితో పాటు స్థానికంగా చెందిన పెసల గంగయ్య, నున్న రామకృష్ణారావు ఎంవీ శ్రీరామ్ వినయ్, ఓలేటి లక్ష్మి వీరనరేష్‌లన సత్కరించనున్నారు.

ప్రజలకు ఉల్లాసం, స్ఫూర్తి కలిగించేందుకే: మంత్రి మల్లాడి

యానాం నియోజకవర్గంలోని ప్రజలకు ఉల్లాసం, స్ఫూర్తిని కలిగించేందుకే ఉత్సవాలు నిర్వహిస్తున్నాం.సినీ రంగ ప్రముఖులను యానాం ప్రజలకు చూపించాలనే ఉద్దేశం ఒకటి, అలాగే వివిధ రంగాల్లో ప్రముఖులను సత్కరించడం ద్వారా వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నదే ముఖ్య ఉద్దేశం. యానాం ఫలపుష్ప ప్రదర్శన పేరుతో దేశవిదేశాలకు చెందిన వివిధ రకాల పూలజాతి మొక్కలను, ఫలపుష్పాలను తీసుకువస్తున్నాం. ఈ ప్రదర్శనను యానాంలోని ప్రజలు ప్రతిఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని వారి ఇళ్లలో కొత్త రకం, వెరైటీ మొక్కలు పెంచడం మొదలు పెట్టారు. ఇది చాలా ఆనందాన్ని కలిగిస్తుంది.

మానవసేవే..మాధవసేవ..అదే ఆయన నినాదం

డాక్టర్ మెట్ల స్మారకార్థం ఉచిత వైద్యశిబిరంలో.. ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు

అమలాపురం టౌన్, జనవరి 4: నిజ జీవితంలో ఎందరో నాయకులు పుడుతుంటారు... కానీ మంచి నాయకులుగా కొందరే గుర్తింపు పొందుతారు అటువంటి వారిలో డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు ముందు వరుసలో ఉంటారని ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు కొనియాడారు. టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీలో ఉన్న డాక్టర్ మెట్ల కోనసీమతోపాటు రాష్ట్రాభివృద్ధికి ఎనలేని సేవలందించారని కొనియాడారు. మానవసేవే మాధవసేవని ఎంచిన డాక్టర్ మెట్ల 35ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ఎన్నో సాధించారని అన్నారు. ఆయన ఆశయసాధనకు కృషిచేసిననాడే మనమిచ్చే నిజమైన నివాళి అవుతుందని పేర్కొన్నారు. డాక్టర్ మెట్ల జయంతి సందర్భంగా గురువారం అమలాపురం చైతన్యస్కూల్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్పతో కలిసి యనమల ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అధ్యక్షతన జరిగిన సభలో తొలుత మాజీమంత్రి డాక్టర్ మెట్ల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు. డాక్టర్ మెట్ల సేవాస్ఫూర్తితో ముందుకు సాగుతున్న ఆయన తనయుడు రమణబాబును ప్రత్యేకంగా అభినందించారు. డాక్టర్ మెట్లను రాజకీయ నాయకులంతా ఆదర్శంగా తీసుకోవాలని హోంమంత్రి చినరాజప్ప, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, ఎమ్మెల్యేలు పులపర్తి నారాయణమూర్తి, దాట్ల బుచ్చిబాబులు పేర్కొన్నారు. అనంతరం పట్టణంలోని సినిమా థియేటర్లలో పనిచేస్తున్న కార్మికులకు మెట్ల అభిమాని అయిన నల్లా చిట్టిబాబు సమకూర్చిన నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఉచిత వైద్యశిబిరంలో సీనియర్ వైద్యులతోపాటు కిమ్స్ వైద్య బృందం పాల్గొని సేవలందించిందని మెట్ల రమణబాబు వివరించారు. అవసరమైనవారికి ఉచితంగా శస్త్రచికిత్సలు చేయిస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు చిల్లా జగదీశ్వరి, బండారు సత్యానందరావు, చెల్లి వివేకానంద, టీడీపీ జిల్లా అధ్యక్షుడు నామన రాంబాబు, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పెచ్చెట్టి చంద్రమౌళి, మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్, వైస్‌చైర్మన్ పెచ్చెట్టి విజయలక్ష్మి, ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, జడ్పీటీసీ అధికారి జయవెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





డాక్టర్ మెట్ల జయంతి సభలో మాట్లాడుతున్న మంత్రి యనమల, వైద్యశిబిరం ప్రారంభం

What is Merchant Payment Limit?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **'PSB Manthan' is relating to which of the following?**
a) Milk churning
b) Discussions about banks, and their competencies, opportunities to buy or swap loan assets etc. c) Sea Churning
d) Doubts clarification e) None of these
2. **Who are advised to strengthen 'cluster based lending'?**
a) insurance companies b) Banks
c) mutual funds d) NBFCs
e) None of these
3. **Which is called as (Pure) commodity money economy?**
a) where money consists of gold or silver or oxen b) Paper Notes
c) Promissory Notes d) Shares
e) Debentures
4. **'Credit-money economy' consists which of the following?**
a) negotiable debt certificates
b) promises to pay of financial intermediaries which are convertible only in the sense that they can be exchanged into other forms of debt
c) Both (a) and (b) d) Currency Notes
e) None of these
5. **Direct Benefit Transfer (DBT) is Government's major reform initiative to re-engineer the existing delivery processes, ensuring better and timely delivery of benefits using Information & Communication Technology (ICT).DBT focuses on which of the following?**
a) better targeting of beneficiary
b) timely disbursal of benefits
c) curbing of pilferage by de-duplication
d) elimination of ghost beneficiaries etc.
e) All the above
6. **What is the mandatory information required to make an RTGS & NEFT payment?**
a) Amount to be remitted.
b) Remitting customer's account number which is to be debited
c) Name of the beneficiary bank.;Name of the beneficiary.
d) Account number of the beneficiary; Sender to receiver information, if any&IFSC code of the destination bank branch e) All the above
7. **What is Merchant Payment Limit (MPL)?**
a) Merchant Payment Limit is merely a pre-authorization of payment limit where the Corporate can set a limit by pre-approving it for the purpose making payment to any Merchant (Utility bills/taxes) in a single session.
b) Actual payment can take place only if sufficient balance is available in the account. c) Both (a) and (b)
d) Payment to insurance companies
e) None of these
8. **Who are the whole-time members In SEBI?**
a) MadhabiPuriBuch b) G.Mahalingam
c) Sanjeev Kaushik d) All the above
e) None of these
9. **What is the role of Insolvency and Bankruptcy Code (IBC) in the present scenario?**
a) Encourage loans
b) to remove delays in the resolution process
c) promoting advertisements
d) encouraging industrialists
e) None of these
10. **Recenlty Central Government has released the much-required equity capital for which PSBs?**
a) BOI : Rs.2,257 Cr b) BoM : Rs.650 Cr
c) DB: Rs.243 Cr.
d) IDBI Bank: Rs.2729 Cr
e) All the above
11. **Banks are mandated to maintain how much Capital Adequacy Ratio (CAR) (plus a capital conservation buffer 2.5 %)?**
a) 9% b) 5% c) 4%
d) 3% e) 2 %

BANK PO/ CLERKS EXAM SPECIAL

12. **Recently RBI only sold Rs.4,000 Crore bonds and cancelled how much worth bonds?**
a) Rs.11,000 crores (i.e., Rs.3,000 crores in bonds due in 2022, Rs.8,000 crores in bonds due in 2031)
b) Rs.20,000 Crores c) Rs.15,000 Crores
d) Rs.25,000 Crores e) None of these
13. **Which of the following are called as paper - based instruments?**
a) Cheque b) Draft c) Both (a) and (b)
d)Share certificates e) None of these
14. **In India, the payment and settlement systems are regulated by which act?**
a) Banking Regulation Act, 1949
b) Payment and Settlement Systems Act, 2007
c) RBI Act,1934 d) ID Act
e) None of these
15. **Pre-paid payment instruments can be issued in which form?**
a) Smart card b) Magnetic stripe card
c) internet accounts d) internet wallets
e) All the above
16. **In the government securities market, which are introduced?**
a) zero coupon bonds
b) floating rate bonds
c) capital index bonds
d) All the above e) None of these
17. **Who brought out its 'Bankers' Fair Practice' code in June 2004?**
a) IRDAI
b) Indian Banks' Association (IBA)
c) PFRDA d) SEBI e) None of these
18. **Which of the following are credit information companies?**
a) CIBIL
b) Experian Credit Information Company (India) Pvt. Ltd.
c) Equifax Credit Information Services Pvt. Ltd.
d) High Mark Credit Information Company Ltd. e) All the above
19. **What is 'Credit Score'?**
a) It is a number statistically generated which indicates credit worthiness of an individual .
b) It indicates the probability that a person will be able to repay or not a debt extended to him / her on credit.
c) Both (a) & (b) d) Loan limit
e) None of these
20. **When Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act was, originally, enacted in India?**
a) 2000 b) 2002 c) 1999 d) 2006
e) None of these
21. **'Acquisition' of a company is also called as what?**
a) merger b) take over of a company
c) amalgamation d) strategic alliance
e) None of these
22. **How many types of mergers (of companies) are there?**
a) horizontal mergers
b) vertical mergers c) extension mergers
d) conglomerate mergers
e) All the above 4 types
23. **Tier- I capital of a bank consists which of the following?**
a) paid-up equity capital
b) issued and fully paid ordinary shares/



common stock and perpetual non-cumulative preference shares and disclosed reserves
c) authorized capital d) All the above
e) None of these
24. **How may pillars are there in the 'Basel II based Framework '?**
a) 4 b) 2 c) 3 d) 1
e) None of these
25. **Who released 'Basel III : A global regulatory framework for more resilient banks and banking systems (also known as Basel III : capital regulations) in December, 2010?**
a) WB b) Basel Committee on Banking Supervision(BCBS)
c) IMF d) ADB e) OECD
26. **What are the aims / objectives of the Basel III?**
a) Improve the banking sector's ability to absorb shocks arising from financial and economic stress, whenever the source.
b) Improve risk management and governance
c) Strengthen banks' transparency
d) All the above
e) None of these
27. **Tier - 2 capital includes which of the following?**
a) Undisclosed reserves
b) Revaluation reserves
c) General provisions/ general loan - loss reserves
d) Hybrid(debt/equity) capital instruments
e) All the above
28. **'Subordinated term debt' includes which of the following?**
a) conventional b) unsecured
c) subordinated debt capital instruments
d) All the above e) None of these
29. **'Guarantees' can be broadly classified into how manytypes?**
a) Performance guarantees
b) Deferred Payment guarantees
c) Financial Guarantees
d) All the above 3 types
e) None of these
30. **A mutual fund is set up in the form of _______ .**
a) a trust
b) a company incorporated under the Indian Companies Act
c) By an Act of parliament
d) partnership e) None of these
31. **Apart from its sponsors, a mutual fund will have which of the following?**
a) trustees
b) Asset Management company
c) custodian
d) All the above e) None of these
32. **What is the main function of an Asset Management Company (AMC)?**
a) hold the securities of various schemes
b) manage the funds by making investments in various types of securities
c) hold its property for the benefit of the unit holders
d) All the above e) None of these
33. **NAV is required to be disclosed by the mutual fund on which basis?**
a) once in 5 years
b) once in 15 years
c) depending on the type of scheme
d) for every 10 years e) None of these
34. **The aim of 'balanced funds' is to provide _______**
a) growth (capital appreciation)
b) regular income
c) both'growth and regular income'
d) lumpsum income e) None of these
35. **How many 'bancassurance models' are there?**
a) corporate agency model or distribution alliance model
b) Joint venture model
c) Merger between a bank and an insurer
d) Build or buy own insurance operation
e) All the above

Praturi Potayya Sarma

Answers

1) b	8) d	15) e	22) e	29) d
2) b	9) b	16) d	23) b	30) a
3) a	10) e	17) b	24) c	31) d
4) c	11) a	18) e	25) b	32) b
5) e	12) a	19) c	26) d	33) c
6) e	13) c	20) b	27) e	34) c
7) c	14) b	21) b	28) d	35) e

7న 'టైమ్' మోడల్ ఎంసెట్

పోటీ పరీక్షల ప్రముఖ కోచింగ్ సంస్థ 'టైమ్'.. ఎంసెట్‌కు సిద్ధమవుతున్న వారికోసం ఈ నెల 7న హైదరాబాద్‌లో ఉచిత ఆన్ లైన్ మోడల్ ఎగ్జామ్‌ను నిర్వహించనున్నది. ఈ ఏడాది నుంచి తెలంగాణ ఎంసెట్ కూడా ఆన్ లైన్ లో నిర్వహించనున్న విషయం తెలిసిందే. అదే విధంగా విద్యార్థులు ఈ నెల 8న 'టైమ్' వెబ్‌సైట్‌లో ఆన్ లైన్ మాక్ టెస్టులు కూడా ప్రాక్టీస్ చేసుకోవచ్చు. త్వరలో TIME4EAMCET పేరుతో ఒక మొబైల్ యాప్‌ను టైమ్ ప్రారంభించనుంది. ఆన్ లైన్ మోడల్ ఎంసెట్‌ను రాయాలనుకునే వారు కింద ఇచ్చిన వెబ్ సైట్ లింక్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.
వెబ్‌సైట్: https://www.time4education.com/local/articlecms/page.php?id=1319

జ్ఞానాత్మక రంగానికి చెందనిది ఏది?

2012 లో అడిగిన ప్రశ్నలు

1. శూన్య పరికల్పనకు ఉదాహరణ
1) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉంది
2) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండే అవకాశం అసలు లేదు
3) నీటి లోతుకు పీడనానికి సంబంధం లేదు
4) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండవచ్చు.

2. కిందివానిలో ప్రయోగాత్మక జ్ఞానానికి ఉదాహరణ కానిది
1) సాపేక్ష సిద్ధాంతం
2) న్యూటన్ గమన నియమం
3) బాయిల్ నియమం 4) అర్కిమెడిస్ సూత్రం

3. 'ప్రవరాపంలో లభించే లోహం పాదరసం'- ఇది ఒక?
1) సిద్ధాంతం 2) సత్యం
3) సాధారణీకరణం 4) పరికల్పన

4) చంద్రుని చలనాన్ని వివరించే 27 నక్షత్రాల గురించి వివరించిన వేదం?
1) రుగ్వేదం 2) యజుర్వేదం
3) అధర్వణ వేదం 4) సామవేదం

5. π విలువను కచ్చితంగా లెక్కించడాన్ని తెలియజేసిన శాస్త్రవేత్త?
1) భాస్కరాచార్య 2) కోపర్నికస్
3) ఆర్యభట్టు 4) అరిస్టాటిల్

6. ఏ నియమానికి ఐన్‌స్టీన్‌కు ప్రథమ నోబెల్ బహుమతి లభించింది?
1) ద్రవ్యరాశి శక్తి సమతుల్యత
2) రెలెటివిటీ సిద్ధాంతం 3) ఫొటో ఎలక్ట్రిక్ ఎఫెక్ట్
4) బ్రౌనియన్ నియమం

7. వినియోగదారునికి సౌఖ్యవంతమైన జీవనాన్ని అందించడానికి దోహదపడే విజ్ఞాన విలువ?
1) ఔపయోగిక విలువ
2) వృత్తి విలువ
3) సౌందర్య విలువ
4) ఉత్తేజాన్ని కలిగించే విలువ

8. సెక్సోటంట్ పరికరం పనిచేసే విధానాన్ని బోధించేటప్పుడు ఉపాధ్యాయుడు సహ సంబంధాన్ని అవలంబించగల పాఠ్య విషయాలు
1) రసాయన శాస్త్రం, రేఖాగణితం
2) భౌతిక శాస్త్రం, భూగోళ శాస్త్రం
3) రసాయన శాస్త్రం, భూగోళశాస్త్రం
4) భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం

9. విద్యార్థులు 'ప్రయోగానికి కావల్సిన పరికరాలు సమర్థంగా వాడగలిగారు'. వారిలో కింది ఏ నైపుణ్యం పెంపొందుతుంది?
1) పరిశీలన 2) హస్తలాఘవ
3) నివేదన 4) చిత్ర లేఖన

10. కిందివానిలో జ్ఞానాత్మక రంగానికి చెందనిది?
1) విశ్లేషణ 2) సంశ్లేషణ
3) అభిరుచి 4) వినియోగం

11. ఒక విద్యార్థి 'పీడనానికి, ఘనపరిమాణానికి మధ్యగల సంబంధం చూపే గ్రాఫ్‌ను వ్యాఖ్యానం చేయును' అనే ప్రవర్తన మార్పు కింది ఏ లక్షణానికి సంబంధించింది?
1) జ్ఞానం 2) వినియోగం
3) నైపుణ్యం 4) అవగాహన

12. 'లక్ష్యాల సాధన కంటే విద్యార్థుల భాగస్వామ్యం ముఖ్యం' అనే వాదాన్ని లేవదీసిన వారు?
1) ల్యూటమ్ 2) జుకోసన్ 3) కెల్లి 4) సాకెట్

13. ఈ కింది పద్ధతిలో విద్యార్థి స్వయం ప్రతిపత్తి కలిగి ఉండడు.
1) చారిత్రక పద్ధతి 2) ప్రయోగశాల పద్ధతి
3) ప్రకల్పన పద్ధతి 4) సమస్యా పరిష్కార పద్ధతి

14. ఈ కింది పాఠంలో దేనిని వ్యక్తిగత ప్రయోగశాల పద్ధతి ద్వారా సమర్థంగా బోధించవచ్చు?
1) నైట్రిక్ ఆమ్లం తయారు చేయుట
2) ధ్వని రికార్డింగ్, పునరుత్పాదన
3) సాపేక్ష సిద్ధాంతం
4) కటకాల్లో ప్రతిబింబ లక్షణాలు

15. 'పాఠ్య విషయాన్ని విద్యార్థి తన సామర్థ్యానికి తగిన వేగంతో అభ్యసిస్తాడు అనేది కార్యక్రమయుత అభ్యసనానికి చెందిన ఈ కింది సూత్రం.
1) క్రియాత్మక ప్రతిస్పందన సూత్రం
2) తక్షణ పునశ్చరణ సూత్రం
3) స్వీయగమన సూత్రం
4) విద్యార్థి పరీక్షా సూత్రం

16. 'సూక్ష్మ బోధన తగ్గించిన బోధనా వ్యూహం'. కానీ దీనిలో ఈ కింది అంశం తగ్గించబడదు.
1) లక్ష్యాత్మక పరిశీలన
2) తరగతి కాలం
3) పాఠ్యాంశ నిడివి
4) తరగతి పరిమాణం

17. ఈ కిందివానిలో సమ్మిళిత కృత్యం కానిది
1) సింహావలోకనం 2) ప్రదర్శన
3) సామాన్యీకరణం 4) నియోజనం

18. ఈ కింది వానిలో ఒకటి పరోక్ష అనుభవం.
1) విద్యార్థి ప్రదర్శనను పరిశీలించుట
2) విద్యార్థి క్షేత్ర పర్యటనకు వెళ్లుట
3) విద్యార్థి మ్యూజియాన్ని దర్శించుట

టెట్ / డీఎస్సీ ప్రత్యేకం



4) విద్యార్థి దూరదర్శినిలో పాఠాన్ని చూడటం

19. త్రిమితీయ ఉపకరణములను తెరపై ప్రతిక్షేపించడానికి ఏ పరికరాన్ని వినియోగిస్తారు?
1) ఎల్‌సీడీ ప్రొజెక్టరు 2) స్లైడ్ ప్రొజెక్టరు
3) ఫిల్మ్ ప్రొజెక్టరు 4) అపార దర్శక ప్రొజెక్టరు

20. కిందివాటిలో ఒకటి గ్రాఫిక్ ఉపకరణము
1) పోస్టర్ 2) డయోరియా
3) మాక్ అప్ 4) రికార్డింగ్

21. ఈ కింది వాటిలో ఏ బోధనోపకరణం విద్యార్థి దృష్టిని ఆకట్టుకోవడంలో ఎక్కువ ఫలవంతంగా ఉంటుంది.
1) చార్ట్ 2) చిత్రం
3) నిజవస్తువు 4) నమూనా

22. ఈ కిందివానిలో ఏ ప్రయోగశాల రిజిష్టరులో విద్యార్థి సంతకం తప్పనిసరి?
1) ఆర్డర్ రిజిష్టరు 2) రిక్వయిర్‌మెంట్ రిజిష్టరు
3) స్టాక్ రిజిష్టరు 4) ఇష్యూ రిజిష్టరు

23. ఒక విద్యార్థి ప్రమాదవశాత్తు గాఢ ఆమ్లము తాగినట్లయితే అధిక నీటితో పాటు అతనికి ఇవ్వాల్సిన ద్రావణం?
1) నిమ్మరసం 2) మిల్క్ ఆఫ్ మెగ్నీషియా
3) సోడియం బైకార్బోనేట్ 4) సోడియం క్లోరైడ్

24. రెండు దండయాస్కాంతాలు, ఇనుప రజను, సిల్క్ దారం ఉపయోగించి ఈ కింది భావనను ప్రదర్శించలేము
1) విద్యుదయస్కాంతం 2) దిగ్దర్శ ధర్మం
3) అయస్కాంత ధ్రువాల నియమం
4) అయస్కాంత బలరేఖలు

25. పాఠశాల తన విద్యా లక్ష్యాలు సాధించడానికి విద్యార్థి నిర్వహించే కార్యకలాపాల సమాహార రూపమే పాఠ్య ప్రణాళిక అని ఎవరు అన్నారు?
1) కన్నింగ్ హామ్ 2) సామ్యూల్
3) క్రో అండ్ క్రో 4) అల్బెర్టి అండ్ అల్బెర్టి

26. మనదేశ సంస్కృతి, సంప్రదాయాలను భద్రపరిచి ముందు తరాలకు అందించే పాఠ్య ప్రణాళికా సూత్రం?
1) సమైక్యతా సూత్రం 2) కలిసి ఉండే సూత్రం
3) పరిరక్షణ సూత్రం 4) ఉపయోగితా సూత్రం

27. సైన్స్ పాఠంలోని ప్రదర్శన వస్తువులను మూల్యాంకనం చేయడానికి ఎన్‌సీఇఆర్‌టీ వారి నియమావళి ప్రకారం ఈ కింది అంశానికి ఎక్కువ మార్కులు ఇచ్చారు.
1) శాస్త్రీయ పద్ధతి 2) నవీన కల్పనా శక్తి
3) ప్రుణత 4) సాంకేతిక నైపుణ్యం

28. సెకండరీ విద్యార్థుల కోసం కేరళ శాస్త్ర సాహిత్య పరిషత్ ప్రచురించే మాసపత్రిక?
1) యురేకా 2) శాస్త్ర కేరళం
3) శాస్త్రగతి 4) పరిషత్ వార్త

29. రసాయన సమీకరణాలు రాయడం, గణించడంలో విద్యార్థులకు గల ప్రత్యేక అడ్డంకులను కనుగొనటానికి ఈ కింది మూల్యాంకనాన్ని వాడతారు?
1) రూపన 2) సంకలన
3) సమస్య నిర్ధారణ 4) స్థాన నిర్దిష్టత

30. ఈ కిందివానిలో ఒకటి సరైన సమాధానాన్ని ఎంపిక చేసే రకం కాదు
1) తప్పు ఒప్పు సమాధాన ప్రశ్నలు
2) జతపరిచే ప్రశ్నలు 3) ఖాళీలను పూరించే ప్రశ్న
4) బహుళైచ్ఛిక ప్రశ్నలు

31. పరిపుచ్ఛ నిర్వహించే వారు కొన్ని ప్రశ్నలను అడిగి వాటి స్పందనలను స్వయంగా కింది ఏ ఎంక్వయిరీ ఫారంలో నింపుతారు
1) ప్రశ్నావళి 2) షెడ్యూల్
3) చెక్‌లిస్ట్ 4) ఏదీకాదు

32. ఖాళీలను పూరించే ప్రశ్నలకు రాసే సరైన విధానం?
1) బయోగ్యాస్---------శక్తి వనరు
2) -------------తరగని శక్తి వనరు
3) -----------గ్యాస్------శక్తి------
4) -------గ్యాస్ తరగని-------

2014లో అడిగిన ప్రశ్నలు

33. ఎల్లప్పుడూ ఒక నిజమైన ప్రవచనము శాస్త్రీయ భావనను న్యాయపర్చే పాత్ర పోషిస్తుంది
1) అవి విశ్వజనీనమైన నిత్య సత్యాలు
2) అవి లక్ష్యాత్మకతను కలిగి ఉండవు
3) వాటి హద్దు మీరకుండా స్థాపించిన సత్యాలకు లోబడి ఉంటాయి
4) కాలగమనంలో మార్పులు చెందవు

34. సూర్య చంద్ర క్యాలెండరును రూపొందించిన ఖగోళ శాస్త్రవేత్తలు ఏ దేశస్థులు
1) గ్రీసు 2) ఈజిప్టు
3) ఇంగ్లాండ్ 4) ఇండియా

35. 'జ్ఞానం మరింత జ్ఞాన సముపార్జన కోసం' అనే భావాన్ని సాధించడానికి ప్రధానంగా ఉపయోగపడే విలువ?
1) నైతిక 2) బౌద్ధిక
3) సాంస్కృతిక
4) వృత్తిపరమైన



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

36. 'విలువల వర్గీకరణ అంత సంతృప్తికరంగా లేదు' అని బ్లూమ్ విద్యాలక్ష్యాల వర్గీకరణను విమర్శించిన వారు?
1) సాకెట్ 2) జాన్సన్
3) ల్యూటన్ 4) ఆర్వెల్

37. 'కంపించే ప్రతి వస్తువు ధ్వనిని ఉత్పత్తి చేస్తుంది' అనే భావనాభ్యసనంలో అభివృద్ధి అయ్యే ముఖ్య స్పష్టీకరణ
1) సాధారణీకరించును
2) సరైన ప్రయోగ విధానం సూచించును
3) కారణాలు తెలుపును 4) ప్రాగుక్తీకరించును

38. విద్యార్థులు వివిధ రకాల దారాల మందాలను కనుగొనడానికి చేసే ప్రాజెక్టు?
1) అధ్యయన 2) అన్వేషణ
3) పరిశీలన 4) సృజనాత్మకత

39. రెండు వేర్వేరు పదార్థాలతో తయారు చేసిన రెండు ఏకరీతి కాఫీ కప్పుల్లో ఉష్ణ నిల్వ ధర్మాన్ని పోల్చే ప్రయోగం రకం?
1) ఉదాహరణ 2) ఉత్పాదన3) పరిమాణాత్మక ఫలితాలు కనుగొనడం 4) నిరూపణ

40. అనుకూల శాబ్దిక పునర్బలనం ఎంపిక చేయండి
1) తల ఊపడం 2) ముఖ కవళికలు మార్చడం
3) బహుమానం
4) మాటల ద్వారా ప్రశంసించడం

41. కిందివానిలో అధ్యయన పర్యటనల కన్నా మూర్త అనుభవాన్ని ఇచ్చేవి?
1) ప్రదర్శనలు 2) నాటకీకరణాలు
3) టీవీ కార్యక్రమాలు 4) నిశ్చల చిత్రాలు

సమాధానాలు

1) 3	10) 3	19) 1	28) 2	37) 1
2) 1	11) 4	20) 1	29) 3	38) 3
3) 2	12) 2	21) 3	30) 3	39) 4
4) 2	13) 1	22) 4	31) 3	40) 4
5) 3	14) 4	23) 2	32) 1	41) 2
6) 3	15) 3	24) 1	33) 3	
7) 1	16) 1	25) 4	34) 2	
8) 2	17) 2	26) 3	35) 2	
9) 2	18) 4	27) 1	36) 4	

అవకాశాలు

వామ్నీకామ్

పుణెలోని వైకుంఠ మెహతా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కో-ఆపరేటివ్ మేనేజ్‌మెంట్(వామ్నీకామ్) పీజీ డిప్లొమా కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
పీజీ డిప్లొమా కోర్సు - అగ్రి బిజినెస్ & మేనేజ్‌మెంట్
అర్హత: డిగ్రీ, క్యాట్/మ్యాట్/గ్జాట్/సీమ్యాట్/ఏటీఎంఎ ఉత్తీర్ణత. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 మార్చి 31
వెబ్‌సైట్: https://vamnicom.gov.in/content/post-graduatediplomamanagement

షిప్పింగ్ కార్పొరేషన్

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్ కోర్సుల్లో ప్రవేశానికి అవివాహితుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.
సీట్ల సంఖ్య: 40. **అర్హత:** బీఇ, బీటెక్(మెకానికల్)
వయోపరిమితి: 28 సంవత్సరాలు
ఎంపిక: ఆన్‌లైన్ రాత పరీక్ష
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 జనవరి 20
హార్డ్‌కాపీల సమర్పణకు చివరి తేదీ: 2018 జనవరి 23
రాత పరీక్ష తేదీ: 2018 ఫిబ్రవరి 4
వెబ్‌సైట్: http://www.shipindia.com/careers/fleet-personnel.aspx

ఎన్‌పీటీఐ

నైవేలీలోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పీటీఐ)లో గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సు

అర్హత: బీఇ(మెకానికల్/ఎలక్ట్రికల్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్/ప్రొడక్షన్/కంట్రోల్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్)
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 19
చిరునామా: The Director / Head of Institute National Power Training Institute, Southern Region, Block-14 Neyveli- 607 803, Tamilnadu.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

ఏలేశ్వరం,జనవరి4: పరిసరాల పరి శుభ్రత అందరి బాధ్యత అని మున్సిపల్ చైర్ పర్సన్ కొప్పాడ పార్వతి, వైస్ చైర్మన్ పైల సత్య నారాయణ అన్నారు. గురువారం ఏలేశ్వరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బీవీ జెటీ పేర్రాజు ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ పై అవ గాహన ర్యాలీ జరిగింది. మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసు బాబు, అధ్యాపకుడు పలివెల శివాజీ, కౌన్సిలర్లు సుం కర రాంబాబు, సతివాడ రాజేశ్వరరావు, బి. రామకృష్ణ, కడింశెట్టి వాసు, బూర్లు సత్తిబాబు, బి.మణి, శిడగం కన్నారావు, నాగమణి పాల్గొన్నారు.



సమాచారం

లోకేష్ పర్యటనను విజయవంతం చేయండి



శంఖవరం, జనవరి4: మంత్రి నారా లోకేష్ పర్యటనను విజయవంతం చెయ్యాలని టీడీపీ నాయకులు వెన్నా ఈశ్వరుడు(శివ) కోరారు. ఈనెల 6న ప్రత్తిపాడులో నిర్వహించే జన్మభూమి-మాఊరు కార్యక్రమాల్లో లోకేష్ పాల్గొంటారని కార్యకర్తలు, ప్రజలు కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచి దువ్వాడ సాల్మన్ రాజు, కోటిలింక శివ, సాధనాల లక్ష్మిబాబు, జేమ్స్ విక్టర్, కర్రి బుజ్జి, కొయ్యా వీరసత్తియ్య, పిర్ల అప్పారావు, పెద్ద, వెంకన్న, మురళి, వెన్నా అచ్చిరాజు, శివ తదితరులు పాల్గొన్నారు.



మంత్రి లోకేష్ సభకు ఏర్పాట్లు

ప్రత్తిపాడు,జనవరి4: పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఈ నెల 6వ తేదీన ప్రత్తిపాడులో పాల్గొనే బహిరంగ సభకు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు, డీసీసీబీ చైర్మన్ వరుపుల రాజాల ఆధ్వర్యంలో సభ వేదిక నిర్మాణ పనులు ప్రారంభించారు. గురువారం సాయంత్రం ప్రత్తిపాడు సీఐ అద్దంకి శ్రీనివాసరావు,ఎస్ఐలు ఎం.అశోక్, పార్థసారథి, అప్పలనాయుడు, బాలాజీ వేదిక ప్రాంగణాన్ని సందర్శించి బందోబస్తు ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.

• ముఖ్యమైన ఫోన్ నెంబర్లు

శంఖవరం మండలం

ఎంపీడీవో	8333003334
తహసీల్దారు	9849903906
వైద్యురాలు	9849517636
ఎస్ఐ అన్నవరం	9440796571
ఎంఈవో	9000896987
వ్యవసాయాధికారి	8886613615
ఏఈ గృహనిర్మాణశాఖ	7093930467
ఏపీవో ఉపాధిహామీ	9100973299
ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ	9100121123

• సినిమా గైడ్

ఏలేశ్వరం:

వెంకటసూర్య	**ఎంసీఏ**
జయశ్రీ	**హలో**

కత్తిపూడి:

సత్యనారాయణ	**హలో**

రౌతులపూడి:

శ్రీమహాలక్ష్మి	**ఎంసీఏ**







ఏలేశ్వరం సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వరుపుల,పెద్దిపాలెంలో జన్మభూమి గ్రామసభ నిర్వహిస్తున్న అధికారులు, శంఖవరంలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి జ్యోతి

ప్రజా సమస్యల పరిష్కార వేదిక జన్మభూమి

జన్మభూమి ప్రత్యేక అధికారి వెంకటేశ్వరరావు

ప్రత్తిపాడు,జనవరి 4: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తోందని ప్రత్యేక అధికారి కె.వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం మండలంలోని పెద్దిపాలెం, బురదకోట, గోకవరంలో జన్మభూమి గ్రామసభలు జరిగాయి. ఆయా గ్రామాల సర్పంచ్ లు దూది నాగమణి, మేడిశెట్టి సూర్యనారాయణ,హేమగిరి మార్త మ్మలు అద్యక్షత వహించారు. బురదకోట గ్రామసభలో కొండపైన ఉన్న గిరిజనతండాల సమస్యలు పరిష్కరించాలని అధికారులను నిలదీశారు. పెద్దిపాలెంలో సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. గోకవరం, వం తాడ,వెదురుపాక, ఎరకంపాలెం,వేగుల పాలెం, గోకవరంలో సమస్యలపై అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు కెనాగమల్లేశ్వరరావు, ఎంపీడీవో ఎస్.వి.చలం, వ్యవసాయాధికారి ఏవీరాజేష్, ఏపీవో కొండలరావు, ఇంజనీరింగ్ అధికారి వినయకుమార్,ఎంఈవో రాజబాబు, హాస్టల్ వార్డెన్లు శైలజారాణి, సత్యన్నారాయణ, పశు వైద్యాధికారి రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి జన్మభూమి

ఏలేశ్వరం,జనవరి4: ప్రజా సమస్యల పరిష్కారానికి జన్మభూమి చక్కని వేదిక అని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు అన్నారు. గురువారం ప్రత్యేకాధికారులు ఎం. జ్యోతి, ఎ.రాధాకృష్ణారావు, మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబుల నేతృత్వంలో సి.రాయవరం, సిరిపురం గ్రామాలు, ఏలేశ్వరం పట్టణంలోని 8,9,వ వార్డుల్లో జన్మభూమి గ్రామసభలు జరిగాయి. సి.రాయవరం, ఏలేశ్వరంలో జరిగిన గ్రామసభలలో ఎమ్మెల్యే వరుపుల ముఖ్య అతిథిగా ప్రసంగించారు. స్కాలర్‌షిప్‌లు. రేషన్ కార్డులు, చంద్రన్న కానుకలు, చంద్రన్న బీమా పరిహారం చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కొప్పాడ పార్వతి, వైస్ చైర్మన్ పైల సత్యనా రాయణ, వార్డు కౌన్సిలర్లు సుంకర నాగమణి, శిడగం కన్నారావు, సుంకర రాంబాబు, సతి వాడ రాజేశ్వరరావు, బూర్లుసత్తిబాబు, జడ్పీ టీసీ సభ్యులు జ్యోతుల పెదబాబు, రామోజీ పాల్గొన్నారు. మండల పరిధిలోని సిరిపురంలో సర్పంచ్ ధనికుల సత్యనారాయణ అధ్య క్షతన నిర్వహించిన గ్రామసభలో జడ్పీటీసీ సభ్యుడు జ్యోతుల పెదబాబు, ఎంపీటీసీ సభ్యుడు నూకరత్నం, ఎంపీడీవో రత్నకు మారి, తహసీల్దారు లక్ష్మీకల్యాణి, ముద్రగడ నాయుడు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ముఖ్యం

శంఖవరం, జనవరి4: ప్రజా సంక్షేమమే పరమావధిగా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తోందని ప్రత్యేకాధికారి ఎం.జ్యోతి అన్నారు. గురువారం శంఖవరం, ఎస్.జగ్గంపేటలో జన్మభూమి-మాఊరు సభలు నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యులు బచ్చల గంగ, ఎంపీపీ బద్ది మణి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా రోగాలు దరిచేరవన్నారు. ప్రతీ ఒక్కరూ విధిగా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పర్వత రాజబాబు, పర్వత సురేష్, ప్రత్యేకాధికారి గోపి కుమార్, వైస్ ఎంపీపీ బొమ్మిడి సత్తిబాబు, ఎంపీడీవో శ్రీను, తహసీల్దారు సుజాత, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ములగపూడిలో విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శనలు

షెడ్యూల్ మార్పు

జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో స్వల్ప మార్పు చేస్తున్నట్లు ఎంపీడీవో మల్లపురెడ్డి శ్రీను తెలిపారు. 6న మంత్రి లోకేష్ పర్యటన ఉన్నందున 5న గౌరంపేట, జి.కొత్తపల్లి గ్రామా లలో నిర్వహించాల్సిన జన్మభూమి- మాఊరు కార్యక్రమాన్ని 9వ తేదీకి మారుస్తున్నట్లు తెలిపారు.

ములగపూడి, బలరామపురంలో జన్మభూమి

రౌతులపూడి, జనవరి 4: ములగపూడి, బల రామపురంలో గురువారం జన్మభూమి కార్యక్రమం ప్రత్యేకాధికారి ఎం. శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. అధికారులు ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. సమస్యలు పరిష్కరించేందుకే జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. రేషన్ కార్డులు, చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు నిర్వహించిన సాం స్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది ఉచిత వైద్య శిబి రాన్ని నిర్వహించారు. ఎంపీపీ యిటంశెట్టి సూర్య భాస్కరరావు, జడ్పీ టీసీ సభ్యుడు చెన్నాడ సత్తి బాబు, సర్పంచ్ పైల పైడిరాజు, ఎంపీటీసీ సభ్యులు అంకంరెడ్డి సతీష్‌కుమార్, గొల్లు చినదివాణం తహసీల్దార్ ఎం.సావిత్రి, ఈవోపీఆర్డీ కిషోర్, ఎంఈవో ఎస్వీ నాయుడు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సంకల్పంపై విద్యార్థుల ర్యాలీ

రౌతులపూడి, జనవరి 4:
జన్మభూమి కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్‌పై విద్యారులు ర్యాలీ నిర్వహించారు. మండలంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఓడీఎఫ్ గ్రామాలు స్వచ్ఛా ఆంధ్రప్రదేశ్ లక్ష్యంపై ప్రజలకు వివరించారు. బహిరంగ విసర్జన వలన వచ్చే అనారోగ్యాలను వివరించారు. స్వచ్ఛా సంకల్పంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు



బలరామపురంలో వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

'ప్రమాదాల నివారణకు చర్యలు'

శంఖవరం, జనవరి4: ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు అన్నవరం ఎస్ఐ పార్థసారధి అన్నారు. గురువారం 16వ నెంబరు జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 216, 16 జాతీయ రహదారి కూడలి వద్ద నిర్మాణ పనులు జరుగుతున్న సందర్భంగా ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. వేగ నియంత్రణ బోర్డులు, రహదార్ల సూచికలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రమాదాలు జరిగే ప్రదేశంలో ప్రత్యేక చర్యలు తీసుకోవడంతోపాటు పోలీసు, జాతీయ రహదారి నిర్మాణ సిబ్బందిని ట్రాఫిక్ మళ్లింపునకు ఉపయోగిస్తున్నట్లు తెలిపారు.



రక్షణ చర్యలను పరిశీలిస్తున్న ఎస్ఐ పార్థసారథి

రహదారుల నిర్మాణ పనులకు శంకుస్థాపన

ప్రత్తిపాడు,జనవరి 4:
మండలంలోని రాచపల్లిలో రూ.25 లక్షలతో నిర్మించే రహదారుల నిర్మాణ పనులకు గురువారం బుద్దరాజు గోపిరాజు శంకుస్థాపన చేసారు. రాచపల్లిలో నంది సెంటర్ నుంచి లంపకలోవకు వెళ్లే మార్గంలో రూ.15లక్షలతో నిర్మించే సిమెంట్ రహదారికి శంకుస్థాపన చేశారు. గ్రావెల్ రోడ్డ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ బంతులూరి చిట్టిబాబు బంతు లూరిబోసు, బర్లశ్రీను,బత్తుల భాస్కర్ వెంకటరమణ పాల్గొన్నారు.



రాచపల్లిలో శంకుస్థాపన చేస్తున్న మాజీ సర్పంచ్ గోపిరాజు

బహిరంగ విసర్జనతో అనేక అనర్థాలు



గోకవరం: మండలంలోని రంపయర్రంపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు గురువారం చెంబుకు శవయాత్ర నిర్వహించారు. బహిరంగ మల విసర్జన వ్యతిరేక కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోలా సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ వినూత్న కార్యక్రమంలో చెం బుకు శవ యాత్ర చేపట్టి అనంతరం గ్రామ శివారులో పాటి పెట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎం.హనుమంతురావు తదితరులు పాల్గొన్నారు.

సమాచారం



రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

గోకవరం, జనవరి4: మండలంలోని బావాజీపేట గ్రామ సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఏజెన్సీ ప్రాంతానికి ఇద్దరు వ్యక్తులు మోటారు సైకిల్‌పై రాజమహేంద్ర వరం వైపునకు వెళ్తుండగా బావాజీపేట సమీపంలో వెనుక నుంచి కారు ఢీకొంది. ఈ ఘటనలో మోటారు సైకిల్‌పై ప్రయాణిస్తున్న వ్యక్తులు గాయపడ్డారు. బాధితులను 108లో రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.



మంత్రి నారా లోకేష్ పర్యటనకు ఏర్పాట్లు

గండేపల్లి,జనవరి 4: మండలంలో జనవరి 6న శనివారం పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి నారా లోకేష్ పర్యటించనున్నారు. ఈ సందర్భంగా గురువారం సాయంత్రం కేనాయకంపల్లిలో మంత్రి లోకేష్ పర్యటించే ప్రాంతాలను జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, రాష్ట్ర హౌసింగ్ బోర్డు డైరక్టర్ పరిశీలించారు. అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి లోకేష్ కోటపాడు నుంచి జడ్ రాగంపేట హైవే వరకు నిర్మిస్తున్న రోడ్డు మార్గానికి శంకుస్థాపన చేస్తారని తెలిపారు. కె నాకంపల్లిలో రూ.కోటి 10లక్షలతో నిర్మిం చిన సీసీ రోడ్లను ప్రారంభించి జన్మభూమి కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు ప్రత్తిపాడులో జరిగే బహిరంగ సభకు హాజరవుతారని తెలిపారు. సమావేశంలో జంపన శ్రీరామ చంద్రమూర్తి, సర్పంచ్ లు గోలి వరలక్ష్మి కొండలరావు,కుంచేరాజా, అత్తు లూరి సాయి బాబు, కొత్త కొండబాబు, ఎంపీ టీసీ సభ్యులు చందు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

జగ్గంపేట

స్క్రీన్ -1	ఎంసీఏ
స్క్రీన్ -2	హలో
రాజవేణి	ఆకలిపోరాటం
కృష్ణవేణి	మాతాంగి
వెంకటరత్నం	ఉన్నది ఒకటే జిందగీ
శ్రీ నాగేశ్వరా	ఇఈ







మల్లిసాలలో మాట్లాడుతున్న హోంమంత్రి రాజప్ప, కాండ్రేగులలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న దృశ్యం, ఎస్‌వీ సుధీర్‌బాబు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు

ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు

హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప

జగ్గంపేట రూరల్,జనవరి 4: ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయమని హోం మంత్రి చినరాజప్ప అన్నారు. మండల ంలోని మల్లిసాలలో 3వ రోజు జన్మభూమి గ్రామసభ సర్పంచ్ సాలెపు పైడమ్మ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథిగా హోంమంత్రి రాజప్ప, ఎమ్మెల్యే నెహ్రూ పాల్గొన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన జన్మభూమి -మాఊరు కార్యక్రమాన్ని సర్పంచ్ ప్రారంభించారు. ఎంపీడీవో వాసుదేవరావు అధ్యక్షతన జరిగిన సభలో పలువురు మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజల వద్దకే అధికారులు వచ్చి సమస్యలు పరిష్కరిస్తారని తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు. చంద్రన్న రాజ్యంలో అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీచైర్మన్ నవీన్ కుమార్, అత్తలూరి సాయి బాబా పైడిపాల సూరి బాబు, సర్వసిద్ధి లక్ష్మణ్, కందులకొండయ్య దొర,కొత్త కొండబాబు,ఎంపీపీ జి.రాణి, మారిశెట్టి భద్రం, ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయ కులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధి పనులు ప్రారంభం

జగ్గంపేటరూరల్,జనవరి4: మండలంలోని కాండ్రేగుల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ , కాండ్రేగుల ప్రాథ మిక ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న పీవీవీ సత్యనారాయణ తన సొంత ఖర్చులతో వంటషెడ్, ప్రహరీ నిర్మించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మంత్రి చినరాజప్ప, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు, జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్, వైస్ ఎంపీపీ మారిశెట్టి భద్రం, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్‌వీఎస్ అప్పలరాజు, ఎంఈవో స్వామి, అన్నవరం దేవస్థానం కమిటీ సభ్యుడు కొత్త కొండబాబు, సర్వశిక్ష అభియాన్ సభ్యులు, ఇతర పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సుధీర్‌బాబు విగ్రహానికి నివాళి

జగ్గంపేట,జనవరి 4: స్థానిక మార్కెట్ యార్డ్ చైర్మన్ తనయుడు స్వర్గీయ ఎస్‌వీ సుధీర్‌బాబు విగ్రహానికి గురువారం హోంమంత్రి రాజప్ప నివాళులర్పించారు. సుధీర్‌బాబు ఆత్మకు శాంతి కలగాలని రాజప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు, డీసీసీబీ చైర్మన్ వరుపుల రాజా,జడ్పీచైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్, అత్తులూరి సాయి బాబా, సర్పంచ్ కొలిపె ప్రసన్న రాణి, ఎస్‌వీ ఎస్ యూత్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి గ్రామసభలు

రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ సాయికాంత్‌వర్మ



:తంటికొండలో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ సాయికాంత్‌వర్మ

గోకవరం, జనవరి4: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి మాఊరు గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాజమహేంద్ర వరం సబ్ కలెక్టర్ సాయికాంత్ వర్మ అన్నారు. మండలంలో కొత్తపల్లిలో గురువారం జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయడానికి ప్రభుత్వం జన్మ భూమి సభలు నిర్వహిస్తుందని తెలిపారు. అనంతరం గ్రామస్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని సంజయ్ నగర్‌లో కొత్త వాటర్ ట్యాంకును నిర్మించాలని, డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని, రేషన్ కార్డులు మంజూరు చేయాలని, ఇళ్ల స్థలాలు కేటాయించాలని పలువురు సబ్ కలెక్టర్ దృష్టికి తీసికెళ్లారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లా శారద, జడ్పీటీసీ సభ్యులు పాలూరి బోస్, ప్రత్యేక అధికారి చిట్టిబాబు, ఎంపీడీవో ఎం.వెంకటరమణ, తహశీల్దారు పివివి.గోపాలకృష్ణ, దేవస్థానం చైర్మన్ బదిరెడ్డి అచ్చన్నదొర, నాయకులు బదిరెడ్డి బాబి, పూలపల్లి కృష్ణ, గెడ్డం బాబు తదితరులు పాల్గొన్నారు.



జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న హౌసింగ్ బోర్డు డైరక్టర్ కందుల

జన్మభూమి సభలను సద్వినియోగం చేసుకోండి

గండేపల్లి,జనవరి4: ప్రజాసమస్యలు పరిష్కారానికే రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందని హౌసింగ్ బోర్డు డైరక్టర్ కందుల కొండయ్యదొర అన్నారు మండలంలో సుబ్బ య్యమ్మపేట ఉప్పలపాడు గ్రామాలలో గురు వారం ఎంపీడీవో కెరమేష్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ లు బొండా శ్రీనుబాబు తలారి అప్పారావు అధ్యక్షతన జన్మభూమి సభ జరిగింది. సుబ్బయ్యమ్మపేటలో జరిగిన సమావేశంలో హౌసింగ్ బోర్డు డైరక్టర్ కందుల మాట్లాడుతూ అధికారులు ప్రజలవద్దకే వెళ్లి సమస్యలు పరిష్కరిస్తున్నారని తెలిపారు.జన్మభూమి కార్యక్రమంలో ఫిర్యాదు చేస్తే తక్షణమే పరిష్కరిస్తారన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు చేశారు. రేషన్ కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్, తహసీల్దార్ గీతాంజలి, అడబాల బాస్కర రావు,రామకుర్తి శ్రీరామచంద్ర మూర్తి,సేవా నర్సింహమూర్తి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ షాపుల్లో విజిలెన్స్ దాడులు

తునిరూరల్, జనవరి 4: మండలానికి చెందిన పలువురు లబ్ధిదారులు 1100 ప్రజా సమస్యల పరిష్కార వేదికకు సమాచారం ఇవ్వడంతో స్పందించిన యంత్రాంగం నియోజక వర్గ స్థాయిలో విజిలెన్స్ అధికారులు అకస్మిక దాడులు చేపట్టారు. విజిలెన్స్ ఎస్పీ ఆర్.గంగధరరావు ఆదేశాలతో చేపట్టిన విజిలెన్స్ దాడులతో మండలంలో డి.పోలవరం, రేఖవాని పాలెం డిపోలలో తనిఖీలు చేపట్టగా డి.పోలవరం 1700 కిలోల బియ్యం, రేఖవానిపాలెంలో 178 కిలోల బియ్యం పట్టుబడ్డాయి. దీంతో ఉలిక్కిపడిన రేషన్ డీలర్లు త్వరితగతిన సరుకులు సర్దుబాటు చేసుకుని జాగ్రత్తలు తీసుకున్నారు. అయితే మండలంలో నర్సీ పట్నం రోడ్డును ఆనుకుని ఉన్న రెండు గ్రామాల్లో మాత్రమే తనిఖీలు నిర్వహించి కోటనందూరు మండలం చేరుకోవడంతో మండలానికి చెందిన రేషన్ డీలర్లు ఊపిరి పీల్చుకున్నారు. ఇదిలా ఉంటే రెండు చోట్ల మాత్రమే తనిఖీలుచేపడితే పెద్ద మొత్తంలో రేషన్ బియ్యం పట్టుబడితే పూర్తిస్థాయిలో తనిఖీలు నిర్వహించినట్లయితే భారీ మొత్తంలో రేషన్ సరుకులు, బయటపడి ఉండేవి అంటూ పలువురు లబ్ధిదారులు అభిప్రాయపడ్డారు.



ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న వాటిని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.బఠానీ

2. PEAS

3. मटर



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. hoscol ▶..............
2. mptele ▶..............
3. lyeolw ▶..............
4. inbraow ▶..............
5. lihodya ▶..............

పద్యం

మిరపగింజచూడ మీద నల్లగనుండు
కొరికిచూడ లోనజురుకు మనును
సజ్జనులగువారి సారమిట్లుండురా!
విశ్వదాభిరామ వినురవేమ.

భావం : మిరపకాయ నల్లగా ఉన్నా కొరికితే ఎంత కారంగా ఉంటుందో సజ్జనుల ప్రభావం అలాగే ఉంటుంది. దుర్జనులను మార్చే శక్తి వారికి ఉంటుంది.



ఒరటిల్వే ఎజేహ్లోంగ వానే... దక్షిణాఫ్రికాకు చెందిన ఈ బుడతడి వయసు ఐదేళ్లు. ఇతను ప్రపంచంలోనే అతి చిన్న క్లబ్ డీజేగా చరిత్ర సృష్టించాడు. ఏదో పేరుకు కాదు, అతని బుజ్జి చేతుల్లో డీజే చరిత్రలోని పలు రికార్డులు బద్దలవుతున్నాయి.

డీజే బుడతడు!

ఒరటిల్వే(డీజేఆర్చ్‌జూనియర్)ప్రపంచంలోనే అతి చిన్న వయస్సు డీజేగా గుర్తింపు పొందాడు అతనికి చిన్నతనంలో అతని తండ్రి ఆడుకోవటానికి ఐపాడ్ మిని ఇచ్చాడు. అందులో ఉన్న డీజే యాప్‌లతో ఆడుకోవటం ప్రారంభించాడు. క్రమంక్రమంగా అతనికి డీజే నైపుణ్యాలు అలా చిన్నతనంలోనే అలవాటయ్యాయి. ఆ తరువాత క్లబ్‌ల్లో నేరుగా వేదికలపైనే డీజేను ప్రాక్టీసు చేయటం ప్రారంభించాడు. అలా మూడేళ్ల వయసులోనే పోటీల్లో పాల్గొని పలు బహుమతులు సాధించాడు. అతనికి ప్రేక్షకుల గుంపులు ముందు డీజే ప్రదర్శన చేయటం అంటే చాలా ఇష్టం. కేవలం డీజేగా మాత్రమే కాదు తనదైన స్టైల్స్‌తోనూ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తాడు. జొహన్నెస్‌బర్గ్ లోని ఓ బార్‌లో గంటసేపు డీజేగా ప్రదర్శన కొనసాగించి ప్రపంచంలోనే అతి చిన్న వయుస్సు డీజేగా ఘనతను సాధించాడు. ఇంతకు ముందు ఈ రికార్డు జపాన్ బాలుడు ఆరేళ్ల బాలుడు త్సుకి మొరిటా పేరు మీద ఉంది. ఒరటిల్వే తండ్రి అతని గొప్పతనానికి మురిసిపోతున్నాడు.






సూక్తి

అద్దమే నా మంచి మిత్రుడు. ఎందుకంటే నేను ఏడ్చినప్పుడు అది తిరిగి నవ్వదు కనుక!!

- చార్లీ చాప్లిన్






చుక్కలు కలపండి



బొమ్మ గీయండి



నోరు తిరుగుతోందా?

I Have got a date at a quarter to eight, i will see you at the gate, so don't be late.



పొడుపు కథ

దాస్తే పిడికిలిలో దాగుతుంది....
తీస్తే ఇల్లంతా జారుతుంది.

సామెత

అందరికీ శకునం చెప్పే బల్లి తాను పోయి కుడితిలో పడ్డట్టు!

అవునా?

నాలుకపై సుమారు 9వేల రుచి గ్రంథులుంటాయి.

జవాబులు


జంబ్లింగ్‌వర్డ్స్:1. school 2. temple 3. yellow 4. rainbow 5. holiday పొడుపుకథ : దీపం వెలుగు జనరల్ నాలెడ్జ్ : న్యూయార్క్, నీడను గుర్తించండి:4

జనరల్ నాలెడ్జ్

ఐక్యరాజ్యసమితి ప్రధాన కేంద్ర ఎక్కడ ఉంది?

నీడను గుర్తించండి





టీబీ వాత.. నిధుల కోత

(ఒకటవ పేజీ తరువాయి)

ఇద్దరేసి చొప్పున మరణిస్తున్నారు. రోజుకు సుమారు వెయ్యి మంది మృతి చెందుతున్నారు. దీంతో వ్యాధిని జీరో శాతానికి తీసుకురావాలని కేంద్రం కోట్లు ఖర్చు చేసింది. ఇందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టింది. గత ఏడాది నుంచి వ్యాధి నిర్మూలన పట్ల అశ్రద్ధ వైఖరి అవలంభిస్తోంది. నిధుల్లో కోత విధిస్తూ, కోర్సు కుదించింది. 18 నెలల కోర్సును రోగులతో వాడించి ఆశించిన ఫలితాలు రాబట్టే క్రమంలో వ్యవధి ఆరు నెలలకు పరిమితం చేసింది.

సక్రమంగా మందులు వాడితే

క్షయ ప్రాణాంతకమైన వ్యాధి కాకపోయినా సకాలంలో సరైన చికిత్స అందకపోతే రోగి మరణించాల్సిందే. ఒకప్పుడు ఈ వ్యాధి పట్ల అవగాహన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్తృత ప్రచారం చేశాయి. ప్రస్తుతం ఆ పరిస్థితి కనబడడంలేదు. తూతూ మంత్రంగా వైద్య పరీక్షలు జరిపి సరఫరా అయిన మందులను పరిమితంగా రోగులతో వాడిస్తున్నారు. సీనియర్ ట్రీట్‌మెంట్ సూపర్‌వైజర్ (ఎస్‌టీఎస్) ద్వారా కేటగిరీ-1 ప్రకారం తొలి దఫాగా ఆరు నెలల పాటు రిఫాంసిన్, పైరజనమైడ్, సెప్రాటన్ మందులు వాడిస్తున్నారు. తర్వాత వారికి మళ్లీ పరీక్షలు జరిపి కేటగిరీ-2లో ఎనిమిది నెలల పాటు డైరెక్ట్ అబ్జర్వేషన్ ట్రీట్‌మెంట్ షార్ట్ కోర్స్ (డాట్స్) ద్వారా చికిత్స అందిస్తున్నారు. అయితే అధికారులు ఈ రెండో కేటగిరీ కోర్సును ఎనిమిది నెలలపాటు రోగులతో వాడిస్తున్నామని చెబుతున్నప్పటికీ ఆచరణలో ఆరు నెలలే వాడిస్తున్నారని సమాచారం. సక్రమంగా మందులు వాడితే క్షీణ దశలో ఉన్న టీబీ రోగులు మరి కొంత కాలం జీవించే అవకాశం ఉంటుంది. కాని చికిత్స విషయంలో ఖరీదైన చికిత్స కొందరికే అందుతోందని సమాచారం.

ఖరీదైన చికిత్స కొందరికే

రెండు కేటగిరీల్లో వ్యాధి నయంకాని వారిని సీరియస్‌గా పరిగణించాలి. గతంలో వీరు వాడిన మందులు, వారి ఆరోగ్య పరిస్థితి, తాజా కండీషన్ తదితర వివరాలతో చైన్నైలో ఉన్న సెంట్రల్ టీబీ కంట్రోల్ సెంటర్‌కు రిపోర్టు పంపాలి. వచ్చిన నివేధిక ఆధారంగా వీరికి మల్టీ డ్రగ్ రెసిస్టెన్స్ థెరఫీ (ఎమ్‌డీఆర్‌టీ) విధానంలో ఖరీదైన మందులు, ఇంజక్షన్‌లు ఇచ్చి వ్యాధి నయం చేయాలి. ఈ కోర్సు సుమారు రెండేళ్లు. దీనికి ఒక రోగికయ్యే ఖర్చు సుమారు రూ. 2 లక్షలు. ఖర్చు భారమవుతున్నందున ఈ వైద్యం కొందరికే పరిమితమవుతోందని తెలుస్తోంది.

డాట్ + తో

పాజిటివ్ కేసుల సంఖ్య ఆరోహణ, అవరోహణ స్థాయిలోనే కనిపిస్తున్నాయి. జీరో శాతానికి తీసుకువచ్చే ప్రయత్నాలు చేయకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంటోంది. వ్యాధి తీవ్రత, కోర్సు వాడకంలో వస్తోన్న మార్పులకు అనుగుణంగా చర్యలు తీసుకోవడంలో ఈ విభాగం విఫలమవుతుందనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. డైరెక్ట్ అబ్జర్వేషన్ ట్రీట్‌మెంట్ షార్ట్ కోర్స్ (డాట్స్) ద్వారా కొంత కాలం వ్యాధి గ్రస్తులకు చికిత్స అందించారు. ఈ విధానం కూడా ఫలితమివ్వకపోవడంతో 2009 డాట్ స్థానంలో డాట్ + చికిత్స అమల్లోకి వచ్చింది. ప్రస్తుతం ఈ ఏడాది ఇప్పటివరకు మొండి క్షయ కేసులు జిల్లాలో 332 నమోదయ్యాయి. 50 మంది మృతి చెందారు.

రిజిస్ట్రేషన్ .. ఇంట్లోనే చేసుకోవచ్చు!

(ఒకటవ పేజీ తరువాయి)

నాట్ ఎ మెంబర్ క్లిక్ హియర్ అని వస్తుంది. దానిని ప్రెస్ చేస్తే సిటిజన్ రిజిస్ట్రేషన్ అని వస్తుంది. దాంట్లో రిజిస్ట్రేషన్ చేసుకుంటే దస్తావేజులు తయారుచేసే విధానంలో దరఖాస్తులు వస్తాయి. వాటిని పూర్తిచేసుకోవాలి. నేరుగా నెట్ ద్వారా దస్తావేజును రిజిస్ట్రార్ కార్యాలయానికి పంపితే పరిశీలించి అన్నీ కరెక్టుగా ఉంటే రిజిస్ట్రేషన్ కు సబ్ రిజిస్ట్రార్లు సమ్మతి తెలియజేస్తారు. అప్పుడు దస్తావేజు తీసుకుని సబ్ రిజిస్ట్రారు కార్యాలయానికి వెళితే రిజిస్ట్రేషన్ పూర్తిచేస్తారు. దీనివల్ల బ్రోకర్లతోను, దస్తావేజు లేఖర్లతోను పనిఉండదు. ప్రజలపై భారం తగ్గుతుంది. అయితే ఈ తతంగమంతా ఇంటర్‌నెట్ ఉండి, కంప్యూటర్‌లో అనుభవం ఉన్నవారికి మాత్రమే తెలుస్తుంది. కొనుగోలు, అమ్మకాలు జరిగితే అమ్మకందారు తన ఆస్తికి సంబంధించి ఇచ్చిన పత్రాలు సరిగా ఉన్నాయా లేదా, వాటిపై అప్పులు ఉన్నాయా లేదా, ఎవరెవరు సంతకాలు చేయాలి, ఏ విధంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అనే అంశాలతోపాటు భూమిగాని, స్థలం గాని అమ్మకందారు చెప్పిన విధంగా కొలతలు ఉన్నాయా లేదా అనేది దస్తావేజు లేఖర్లు చూస్తారు. అన్ని సక్రమంగా ఉండేలా దస్తావేజు తయారు చేసి రిజిస్ట్రేషన్ చేయిస్తుంటారు. అయితే కొనుగోలు, అమ్మకందార్లకు మధ్య సంధానకర్తలుగా పనిచేస్తున్న దస్తావేజు లేఖర్లను తొలగించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆన్ లైన్ విధానం ఎంతవరకు ఉపయోపడుతుందో చూడాలి.

ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ జీవో



ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చని జీవో వచ్చింది. వెబ్‌సైట్ కూడా ప్రారంభమైంది. కానీ మాకు ఇంకా పూర్తి సమాచారం లేదు. రెండు రకాలుగాను చేసుకోవచ్చు. అవకాశం ఉన్నవారు ఆన్ లైన్ లోను, లేనివారు పాత పద్ధతిలోను చేసుకోవచ్చు. ఇంకా దస్తావేజు లేఖర్లు దస్తావేజు తయారు చేసి పట్టుకొస్తున్నారు. రిజిస్ట్రేషన్లు చేస్తున్నాం.

- మోహన్, సబ్ రిజిస్ట్రారు

ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ తో ఏం తెలుస్తుంది?



ఆన్ లైన్ విధానంలో మేం కొన్న ఆస్తులు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని అంటున్నారు. మాకు ఎలా తెలుస్తుంది, మాకు కంప్యూటర్లు లేవు, ఏదైనా కొంటే దస్తావేజు లేఖర్లను పురమాయించుకుంటాం. అన్నీవారే చూసుకుంటారు. ఇప్పటివరకు వాళ్ల వల్ల మాకు ఎలాంటి ఇబ్బంది కలగలేదు.

-మండ వెంకటేశ్వరరావు,
రైతు, రామచంద్రపురం

ప్రజలకు సేవచేస్తున్నాం



ఒక వ్యక్తి ఆస్తిని కొనుగోలు చేయడానికి అగ్రిమెంట్ చేసుకోవడం దగ్గర నుంచి రిజిస్ట్రేషన్ పూర్తయ్యే వరకు అన్ని విషయాలు కూలంకషంగా పరిశీలించి కొనుగోలు దారుకు ఇబ్బందులు లేకుండా చేస్తున్నాం. పూర్వ దస్తావేజులు పరిశీలించడం దగ్గర నుంచి అన్ని సలహాలు, సహకారం అందిస్తూ ఏవిధమైన ఇబ్బంది లేకుండా రిజిస్ట్రేషన్లు చేస్తున్నాం. మా బతుకుదెరువుతోపాటు ప్రజలకు సేవ చేస్తున్నాం.

-సీహెచ్ శ్రీరామచంద్రమూర్తి (రమేష్)
దస్తావేజు లేఖరి, కాటవరం.

భూకబ్జా కేసులో ఫిషరీస్ ఏడీ

(ఆంధ్రజ్యోతి- రాజమహేంద్రవరం)

మంచి ఉద్యోగం... బాగా ఆదాయం వచ్చే ఉద్యోగం కూడా... ఇంతవరకూ బాగానే సంపాదించాడు.. అయినా ఆయన ధన దాహం తీరలేదు. చివరకు కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కలసి నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి విలువైన భూమిని కబ్జా చేయాలని ప్రయత్నించాడు. ఖర్మ కాలింది. కథ అడ్డం తిరిగింది. చివరకు పోలీసు కేసులో ఇరుకుని రిమాండ్‌కు వెళ్లి వచ్చాడు. ఈ కేసులో ముద్దాయిలను అరెస్టు చేయడానికి వెనుకాడిన సీఐని వీఆర్‌లో పెట్టడంతో ఆయన కొంత గడువు అడిగి అరెస్టు చూపించారు.. మళ్లీ ఉద్యోగంలో కూడా చేరారు. ఇటీవల ఇక్కడ డీఎస్పీ ఆకస్మికంగా వీఆర్‌లోకి వెళ్లడానికి కూడా ఇదే కేసు కారణమనే ప్రచారం జరుగుతోంది. కానీ ఇంతవరకూ ఏడీ వ్యవహారం మీద ప్రభుత్వానికి ఇంతవరకూ ఎవరూ నివేదిక ఇవ్వలేదు. హ్యాపీగా ఉద్యోగం చేసుకుంటున్నాడు. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. రాజమహేంద్రవరంలో ప్రధాన జంక్షన్ అయిన లాలాచెరువు సెంటర్‌లో ఒక బార్ ఉండేది. దాని వెనుక వీరాస్వామి అనే వ్యక్తికి చెందిన 1,030 చదరపు గజాల ఖాళీ స్థలం ఉంది. ఇది చాలా విలువైన స్థలం కావడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారుల కన్ను పడింది. భాస్కర్ రియల్ ఎస్టేట్ అధినేత చక్కా భాస్కర్, ఏలూరులో ఫిషరీస్ ఏడీగా పనిచేస్తున్న లాలాచెరువు స్పిన్నింగ్‌మిల్లు కాలనీకి చెందిన పద్మనాభమూర్తి, మరో రియల్ ఎస్టేట్ బ్రోకర్ ఆనం వెంకటేశ్వరరావు నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి, ఈ స్థలాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నించారనేది ఆరోపణ. డిసెంబరు మొదటి వారంలో ఈ స్థలంలోకి ప్రవేశించి అక్కడి సూపర్‌వైజర్‌పై దాడి కూడా చేసినట్టు బాధితుల కథనం. ఈ నేపథ్యంలో బొమ్మూరు పోలీసు స్టేషన్‌లో బాధితులు ఫిర్యాదు చేశారు. కానీ ఇందులో ఫిషరీస్ ఏడీతోపాటు రియల్ ఎస్టేట్ ప్రముఖుడు భాస్కర్ ఉండడంతో కొందరు రాజకీయ నేతల ద్వారా ఒత్తిడి తెప్పించి, కేసును నీరుగార్చే ప్రయత్నం జరిగినట్టు సమాచారం. ఈ పరిస్థితులలో బాధితులు ఏలూరు రేంజి డీఐజీకి ఫిర్యాదు చేయడంతో బొమ్మూరు సీఐ నాగమోహనరెడ్డిని వీఆర్‌లోకి పంపించారు. తర్వాత రెండు రోజులకే ఈ కేసులో ఈముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించారు. దాంతో సీఐ రాజమోహనరెడ్డికి తిరిగి పోస్టింగ్ లభించిందని సమాచారం. ఇంతవరకూ బాగానే ఉంది. తర్వాత కూడా ఫిషరీస్ ఏడీ పద్మనాభమూర్తిని కేసు నుంచి తప్పించే ప్రయత్నం జరుగుతున్నట్టు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నిబంధనల ప్రకారం ప్రభుత్వ అధికారులెవరైనా కేసుల్లో ఇరుక్కుని రిమాండ్‌కి వెళితే వెంటనే ఉద్యోగం నుంచి సస్పెండ్ చేయాలి. అతను నేరం చేశాడా లేదా అనేది తర్వాత తేలుతుంది. అప్పుడు మళ్లీ ఉద్యోగం ఇవ్వవచ్చు. కానీ బొమ్మూరు పోలీసులు గతనెల 13వ తేదీన అరెస్టు చూపి రిమాండ్‌కు పంపినప్పటికీ ఫిషరీస్ ఉన్నతాధికార్లకు కూడా దీనిపై నివేదిక వెళ్లలేదు. పశ్చిమ గోదావరి జిల్లా ఫిషరీస్ జెడీని ఈ కేసు గురించి వివరణ అడిడితే తాము పేపర్‌లో మాత్రమే చూశామని, ఇంకా తమకు దీనిపై స్పష్టత లేదని చెప్పడం గమనార్హం. కానీ ఈస్ట్ జోన్ డీఎస్పీని ఆకస్మికంగా వీఆర్‌లోకి పంపించి వెంటనే ఆయన స్థానంలో మరొకరిని నియమించడం గమనార్హం.

తెలుగు తమ్ముళ్ల జోష్

(ఒకటవ పేజీ తరువాయి)

ఎదురుచూస్తున్నారు. లోకేష్‌కు భారీ స్వాగతం పలికేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అనంతరం జెడ్ రాగంపేటలో హౌసింగ్‌బోర్డు డైరెక్టర్ కందుల కొండయ్య దొర ఇంటి వద్ద మధ్యాహ్నం భోజనం చేస్తారు. మధ్యాహ్నం 3 గంటలకు జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా ప్రత్తిపాడులో ఏర్పాటు చేసే భారీ బహిరంగ సభలో లోకేష్ పాల్గొంటారు. ఈ సభకు 25 వేల మంది జనాన్ని సమీకరిస్తున్నారు.

10న సీఎం రాక..

ఈనెల 10వ తేదీన సీఎం చంద్రబాబు నాయుడు జిల్లాకు రానున్నారు. అదే రోజు ఉదయం పది గంటలకు ముమ్మిడివరంలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడ నుంచి కాకినాడ చేరుకుని.. కచ్చేరీపేటలో నూతనంగా నిర్మించిన జిల్లా టీడీపీ కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. అనంతరం జిల్లా ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్యనేతలతో కొంతసేపు మాట్లాడతారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా పార్టీ నాయకులు దృష్టిసారించారు. ఈ మేరకు ప్రణాళికలు రూపొందించుకునే పనిలో నిమగ్నమయ్యారు.

దినఫలాలు

అదృష్ట సంఖ్యలు : 5 , 6, 8



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రకటనలు, బోధన రంగాల వారికి అనుకూలం. చిన్నారుల విషయంలో బాధ్యతను నిర్వర్తిస్తారు. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతములు, చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రయాణాల్లో అసౌకర్యం కలుగుతుంది. వేడుకలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. కుటుంబ సభ్యుల వైఖరి ఆవేదన కలిగిస్తుంది. రియల్ ఎస్టేట్, గృహ నిర్మాణ రంగాల వారికి ఉత్సాహం కలిగించే సమాచారం అందుతుంది. సంకల్పం ఫలిస్తుంది.



మిథునరాశి: (మే21-జూన్21): సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది. విద్య, ప్రయాణాలు, కాంట్రాక్టు వ్యవహారాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రవాణా, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): బహుమతులు అందుకుంటారు. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో ఆర్థికంగా లాభిస్తుంది. పెట్టుబడుల్లో నిదానం అవసరం. విలువైన వస్తువులు సేకరిస్తారు. అదనపు అదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఉద్యోగం, నూతన వ్యాపార విషయాల్లో ప్రోత్సాహకరం. ఆరోగ్యంపై దృష్టి సారిస్తారు. పట్టుదలతో పనిచేసి లక్ష్యాలు సాధిస్తారు. విందు, వినోదాల్లో పరిమితి పాటించాలి. వ్యాపార వ్యవహారాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం. సినీ, రాజకీయ రంగాల వారికి శుభప్రదం. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ఆటంకాలు ఎదురవుతాయి. దూరంలో ఉన్న ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. గృహ రుణాలు మంజూరవుతాయి. సహకార సంఘాలు, కాలనీ సమావేశాల్లో అసౌకర్యం కలుగుతుంది. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. వేడుకలు, శుభకార్యాలకు ఏర్పాట్లు చేస్తారు.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. ఇంటర్వ్యూలలో ఆశించిన ఫలితాలు రాకపోవచ్చు. ప్రముఖులతో సమావేశాలు సత్ఫలితాలనిస్తాయి. పెద్దల సహకారంతో విద్యా సంస్థలతో పనులు పూర్తిచేస్తారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అంచనాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో బంధుమిత్రుల సహకారం లభిస్తుంది. సంకల్పం ఫలిస్తుంది. ఆర్థికపరమైన సమావేశాలు, చర్చల్లో నిరాశ తప్పకపోవచ్చు. దూర ప్రయాణాలకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): రుణ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. సంస్మరణలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. పాత వస్తువుల విక్రయంపై దృష్టి సారిస్తారు. లక్ష్య సాధనలో గత అనుభవం తోడ్పడుతుంది. పెట్టుబడులపై దృష్టి పెడతారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రత్యర్థులపై కన్నేయండి. బృంద కార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. న్యాయ పోరాటాల్లో విజయం దోబూచులాడే అవకాశం ఉంది. దూరంలో ఉన్న బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): కొత్త పనుల ప్రారంభానికి అనుకూల సమయం కాదు. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. సహోద్యోగుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. వృత్తిపరమైన శిక్షణకు అనుకూలం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

పేదల భూములు లాక్కుంటున్నందుకు

మూల్యం చెల్లించక తప్పదు

- జన్మభూమితో గ్రామాల్లో పెత్తందారీ వ్యవస్థ
- గిరిజన తెగల్లో రిజర్వేషన్ల చిచ్చుపెట్టిన చంద్రబాబు
- మాజీ ఎంపీ, సీపీఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యుడు మిడియం బాబూరావు
- 2019లో తెలుగుదేశం, దాని మిత్రపక్షాన్ని ఓడిస్తాం : జిల్లా కార్యదర్శి టి.అరుణ్
- రాజమహేంద్రవరంలో ఘనంగా సీపీఎం 22వ జిల్లా మహాసభలు



సభలో మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు మిడియం బాబూరావు



కార్యక్రమానికి హాజరైన కార్యకర్తలు

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి 4 : రాష్ట్ర ప్రభుత్వం చట్టాలను పట్టించుకోకుండా కార్పొరేట్ కంపెనీల కోసం పేదల భూములు లాక్కుంటున్నదని, రాబోయే రోజుల్లో ఇందుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని మాజీ ఎంపీ, సీపీఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యుడు మిడియం బాబూరావు హెచ్చరించారు. ఎర్రజెండా సాక్షిగా చెబుతున్నాం, 2019 ఎన్నికల్లో చంద్రబాబును, దాని మిత్రపక్షాన్ని ఓడించడానికి సీపీఎం ప్రధాన పాత్రపోషిస్తుందని సీపీఎం రాజమహేంద్రవరం జిల్లా కార్యదర్శి స్పష్టం చేశారు. సీపీఎం 22వ జిల్లామహాసభల సందర్భంగా గురువారం రాజమహేంద్రవరంలోని సుబ్రహ్మణ్య మైదానంలో బహిరంగసభ నిర్వహించారు. ఈ సభలో పాల్గొన్న మిడియం బాబూరావు మాట్లాడుతూ మొత్తం 15లక్షల ఎకరాల భూములు సేకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుని, ఇప్పటి వరకు 8లక్షల ఎకరాలు లాగేసుకున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అసలు షెడ్యూల్ ప్రాంతంలో భూము లు తీసుకునే హక్కు ప్రభుత్వానికి ఏమాత్రం లేదన్నారు. జన్మభూమి కార్యక్రమంతో గ్రామాల్లో పెత్తందారీ వ్యవస్థ రాజ్యమేలుతున్నదన్నారు. దీంతోపాటు అవినీతి పెరిగిందన్నారు. గిరిజన గ్రామాల్లో సురక్షిత తాగునీరు లేదని, ప్రాథమికవిద్యతో పాటు కనీస మౌలికవసతులు కరవయ్యాయన్నారు. పిల్లలు తక్కువగా ఉన్నారనే సాకుతో ఏజెన్సీ లో 750 స్కూళ్లు మూసివేశారన్నారు. బోయ, బోయవాల్మీకి వంటి తెగలకు రిజర్వేషన్లు ప్రకటించడం ద్వారా గిరిజన తెగల్లో కులాల అగ్గిరాజేశారన్నారు. సీపీఎం రాజమహేంద్రవరం జిల్లాకార్యదర్శి టి.అరుణ్ మాట్లాడుతూ సీపీఎం జెండాను చూసి ముఖ్యమంత్రి చంద్రబాబు ఎందుకు భయపడుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ దాని మిత్రపక్షాలను ఓడిస్తామన్నారు. సీపీఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యుడు ఎం.కృష్ణమూర్తి, దడాల సుబ్బారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు టీఎస్ ప్రకాష్, చింతూరు మండల కార్యదర్శి సీహెచ్ మురళి తదితరులు మాట్లాడారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కుంజా సీతారామయ్య, ఎడ్ల అబ్బాయి, ఎస్ఎస్ మూర్తి, రాజమహేంద్రవరం నగర కార్యదర్శి పోలిన వెంకటేశ్వరరావు, ఎన్.భీమేశ్వరరావు, ఎన్.రంగా, బి.కిరణ్, కె.రాధ, వై.శ్రీనివాస్ పాల్గొన్నారు.

నగరంలో భారీ ర్యాలీ...

ముందుగా కోటిపల్లి బస్టాండు నుంచి సుబ్రహ్మణ్యామైదానం వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. మెయిన్‌రోడ్డుమీదుగా ఈ ర్యాలీ సాగింది. కొమ్ముడ్యాన్సులు, డప్పుమోతలతో ఉత్సాహంగా ఈ ర్యాలీ నిర్వహించారు. నాయకులు ముందు నడుస్తుండగా, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు వారి వెంట సాగారు.



కళాకారుల నృత్యాలు

నేడు వేళంగిలో ఎముకల పటిష్టత పరీక్ష

కరప, జనవరి 4: ఎముకల పటిష్టత పరీక్షలు ఉచితంగా నిర్వహించనున్నట్టు పెద్దాపుర ప్పాడు-వేళంగి లయన్స్ క్లబ్ కోశాధికారి ఇళ్ల ఆదేశ్ తెలిపారు. వేళంగి శ్రీనివాస నర్సింగ్‌హోం ఆధ్వర్యంలో శుక్రవారం బోన్‌డెన్సిటీ మీటరును ఉపయోగించి ఈ పరీక్ష చేస్తారన్నారు. ఈ పరీక్ష బయట చేయించుకోవాలంటే రూ.2వేలు ఖర్చవుతుందన్నారు. ఫార్మెడ్ కంపెనీ వారి సౌజన్యంతో నిర్వహిస్తున్న ఈ మెడికల్ క్యాంప్‌ను సద్వినియోగంచేసుకోవాలని ఆయన సూచించారు.


కొరుపల్లి జన్మభూమి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంతలక్ష్మి


సీసీరోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనంతలక్ష్మి

ప్రజాభ్యుదయమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

» జన్మభూమి గ్రామసభల్లో ఎమ్మెల్యే అనంతలక్ష్మి

కరప, జనవరి 4: రాజకీయాలకు అతీతంగా ప్రజాభ్యుదయమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి పేర్కొన్నారు. కొరుపల్లి గ్రామంలో గురువారం సర్పంచ్ రెడ్డి వీరవెంకట సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామసభలో ఆమె మాట్లాడారు. కుల, మత వర్గాలకు అతీతంగా అందరికీ సంక్షేమ ఫలాలు అందేలా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషిచేస్తున్నారని, అలాగే గ్రామాల్లో అన్నిరకాల మౌలిక సదుపాయాలను కల్పించడానికి అహర్నిశలు కష్టపడుతున్నామన్నారు. అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తున్న తమకు ప్రజలు తమ అండదండలు అందించాలని కోరారు. ఉప్పలంక గ్రామంలో జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామసభలో కూడా ఎమ్మెల్యే అనంతలక్ష్మి ప్రసంగించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు కొత్త రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుక, చంద్రన్న బీమా పత్రాలు, బాలికా శిశు బీమా సంరక్షణ నగదు పత్రాలు పంపిణీచేశారు. పలువురిక సామూహిక సీమంతాలు నిర్వహించి చీర, పసుపు, కుంకుమ, పండ్లు అందజేశారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన భోగిమంటలు, ముగ్గుల పోటీలు, గాలిపటాలు ఆహూతులను అలరించాయి. ఎమ్మెల్యే స్వయంగా ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కరప గెస్ట్‌హౌస్ రోడ్డు నుంచి కొరుపల్లి గ్రామంలోకి రూ.60లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీరోడ్డు పనులను ఎమ్మెల్యే పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ గ్రామసభల్లో టీడీపీ జిల్లాప్రధానకార్యదర్శి పిల్లి సత్తిబాబు, ఎంపీపీ గుల్లిపల్లి శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యుడు బుంగా సింహాద్రి, కరప డీసీ చైర్మన్ కోటగిరి మహేంద్రబాబు, వైస్‌ఎంపీపీ గొల్లపల్లి ధనలక్ష్మి బుజ్జి, మండల ప్రత్యేకాధికారి ప్రసాద్, ఎంపీడీవో కామశాస్త్రి, తహసీల్దార్ వి.జయశ్రీ, సర్పంచ్ రెడ్డి వీరవెంకటసత్యనారాయణ, బొమ్మిడి గంగావతి, పంచాయతీ కార్యదర్శి సీహెచ్ ఆనందమోహన్‌కుమార్, ఆయా శాఖల అధికారులు, నేతలు పాల్గొన్నారు.

వెంకన్న ఆలయంలో లక్షపత్రి పూజ


ప్రత్యేక అలంకరణలో యానాం వెంకన్న

యానాం, జనవరి 4: శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస మహోత్సవాల సందర్భంగా స్వామిని ప్రత్యేకంగా కృష్ణాలంకరణ అవతారంలో అలంకరించారు. ఉదయం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామిని ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా లక్షతులసి పూజా కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా చేపట్టారు. ఈ పూజా కార్యక్రమాలకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షుడు ఉమాశంకర్, గంధం శంకర్రావు, కాదా వెంకటేశ్వర్రావు, ఆ కుల నాగేశ్వర్రావు, కొంకుపూడి గాంధీ, ఆలయ అర్చకుడు పెద్దింటి లక్ష్మణ చార్యులు, అనంతాచార్యులు, రాజగోపాల్, రఘురామవినోద్ తదితరులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

యానాం

శ్రీపద్మ	ఎంసీఏ
శ్రీవీరేశ్వర	జవాన్
దేవీమహల్(తాళ్లరేవు)	ఎంసీఏ

పాఠశాలల్లో సమస్యల పరిష్కారానికి కృషి

» ఎమ్మెల్సీ రాము సూర్యారావు

కరప, జనవరి 4: ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలతోపాటు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడానికి తనవంతు కృషి చేస్తున్నట్టు ఎమ్మెల్సీ రాము సూర్యారావు తెలిపారు. కరప మండలంలో గురువారం ఆయన పర్యటించి కరప, అరట్లకట్ట, వేళంగి, కూరాడ, గొర్రిపూడి, గురజనాపల్లి, నడకుదురు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలని, భాషాపండిట్‌ల పోస్టులను భర్తీచేయాలని శాసనమండలిలో చర్చించనున్నట్టు చెప్పారు. కంప్యూటర్ టీచర్ లేక పాఠశాలల్లో కంప్యూటర్ విద్య కుంటుపడుతుందని, ప్రహరీలు లేక పాఠశాలల్లో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని, సౌకర్యాలు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పాఠశాలల్లో నెలకొన్న సమస్యలన్నింటిపై రాజీలేని పోరాటంచేస్తున్నట్టు ఆయన చెప్పారు. అనంతరం గొర్రిపూడిలో సర్పంచ్ జల్దాని సుబ్బలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి ఆయన వీధులను శుభ్రంచేశారు. ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు డీఎస్ రామకృష్ణ, వీఎస్ సుజాత, పత్తి సత్యనారాయణ, యూటీఎఫ్ నాయకులు బి.శ్రీనివాసరావు, వడ్డి వెంకటేశ్వరరావు, వి.శ్రీనివాసరావు, జి.రాజాబాబు, సుదర్శన పాల్గొన్నారు.


వీధులను శుభ్రంచేస్తున్న ఎమ్మెల్సీ

ఎమ్మార్పీఎస్ నాయకుల రిలే నిరాహారదీక్ష


తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహారదీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కరప, జనవరి 4: స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం ఎమ్మార్పీఎస్ నాయకులు రిలే నిరాహారదీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర నాయకుడు వంగలపూడి నూకరాజు మాట్లాడుతూ ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. దీనిపై మంద కృష్ణమాదిగ చేపట్టిన ఉపవాస దీక్షను భంగం కలిగించి అరెస్ట్ చేయడం దారుణమన్నారు. ఎస్సీ వర్గీకరణతోనే మాదిగ ఉపకులాల అభివృద్ధి ఆధారపడి ఉంటుందని, దాన్ని సాధించేవరకూ తమ పోరాటం ఆగదని స్పష్టంచేశారు. మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు చాట్ర శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు పలివెల రమేష్‌బాబు, గౌరవాధ్యక్షుడు పల్లేటి ప్రేమసాగర్, చెట్ల శేఖర్, కె.నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

యానాం సమాచారం



నృత్య పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

నృత్య పోటీలలో విజేతలు వీరే

యానాం, జనవరి 4: యానాంలో పుదుచ్చేరి ఆరోగ్య, పర్యాటకశాఖా మంత్రి మల్లాడి కృష్ణారావు ఆధ్వర్యంలో 2018 జనవరి 6నుంచి 8వరకు జరగనున్న యానాం ప్రజా ఉత్సవాలు సందర్భంగా నిర్వహించిన నృత్య పోటీలలో పలువురు విజేతలుగా నిలిచారని యానాం ప్రజాఉత్సవాల నిర్వహణ కమిటీ తెలిపింది. స్థానిక చిల్డ్రన్స్ ఆడిటోరియంలో గురువారం సినిమాపాటల పోటీలను సోలో డ్యాన్స్, గ్రూప్ డ్యాన్స్ విభాగాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు చేసిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. సోలో డ్యాన్స్ విభాగంలో సబ్‌జూనియర్స్‌లో వి.సాయికార్తికేయ, ఎ.కృష్ణతులసి, జి.దిలీప్‌కుమార్, జూనియర్స్‌లో కె.లక్ష్మిప్రియ, ఎ.దుర్గాప్రసాద్, కె.లావణ్య, సీనియర్స్ విభాగంలో బి.రామ్‌చంద్, ఎస్.కీర్తి, కె.సాగర్ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. అదేవిధంగా గ్రూప్‌డ్యాన్స్ విభాగంలో సబ్‌జూనియర్స్‌లో లిల్లిపుట్ డ్యాన్స్ గ్రూప్, వరుణ్ డ్యాన్స్‌గ్రూప్, రామ్ డ్యాన్స్ గ్రూప్ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి. అలాగే జూనియర్స్‌లో లిటిల్‌హార్ట్స్ డ్యాన్స్ గ్రూప్ ప్రథమ, లాస్య డ్యాన్స్ గ్రూప్ ద్వితీయ, లోకేష్ డ్యాన్స్ గ్రూప్ తృతీయ స్థానాలు సాధించాయి. సీనియర్స్‌లో గణేష్ డ్యాన్స్ గ్రూప్, ఈగల్స్ డ్యాన్స్ గ్రూప్, ఆర్ఎస్‌వీ డ్యాన్స్ గ్రూప్‌లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. న్యాయ నిర్ణేతలుగా పి.బ్రాహ్మానందం వ్యవహరించారు. పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి రూ.3వేలు, ద్వితీయ బహుమతి రూ.2వేలు, తృతీయ బహుమతి రూ.1500 నగదును ప్రజాఉత్సవాల ముగింపు రోజున మంత్రి మల్లాడి కృష్ణారావు చేతుల మీదగా అందజేయనున్నట్లు ప్రజా ఉత్సవాల నిర్వహణ కమిటీ ప్రతినిధులు టీఎస్ రాజేశ్వరరావు, తదితరులు తెలిపారు.

క్రీడాకారులు పుదుచ్చేరి పయనం


పుదుచ్చేరి పయనమైన క్రీడాకారులు

యానాం, జనవరి 4: పుదుచ్చేరిలో ఈ నెల 6,7 తేదీలలో జరగనున్న రాష్ట్రస్థాయి పాఠశాల క్రీడా పోటీలకు స్థానిక విద్యార్థులు పయనమై వెళ్లారు. ముఖ్యంగా అథ్లెటిక్స్ విభాగానికి సంబంధించి యానాంలోని వివిధ పాఠశాలలో మొత్తం 80 మంది ఉన్నారు. వారిలో 3 మంది బాలికలు, 43మంది బాలురు ఉన్నారు. స్థానిక వి ద్యాశాఖాధికారి కాలే సాయినాథ్ నేతృత్వంలో పలువురు వ్యాయామోపాధ్యాయులు వారితో పాటు పుదుచ్చేరి వెళ్లారు. కార్యక్రమంలో వ్యాయామోపాధ్యాయులు నక్కల సుబ్బన్న, పాము సత్యనారాయణ, ఐవీకే మోహన్, చింతం రామకృష్ణ, కొప్పనాతి భాస్కర్, పాలిక స్వామి, చింతా వెంకన్న, పబ్బినీడి శేఖర్ ఉన్నారు.

అధికారులతో చర్చిస్తున్న మంత్రి మల్లాడి - 4యానాం20

ప్రజా ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్ష


అధికారులతో చర్చిస్తున్న మంత్రి మల్లాడి

యానాం, జనవరి 4: నియోజకవర్గంలో జనవరి 6 నుంచి 8వ తేదీ వరకు జరిగే ప్రజా ఉత్సవాలు, ఫలపుష్ప ప్రదర్శన ఏర్పాట్లుపై పుదుచ్చేరి ఆరోగ్యశాఖామంత్రి మల్లాడి కృష్ణారావు సమీక్ష సమావేశం నిర్వహించారు. స్థానిక పరిపాలనాధికారి కార్యాలయంలో గురువారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మల్లాడి మాట్లాడుతూ ప్రజాఉత్సవాలకు పుదుచ్చేరి నుంచి యానాం రానున్న ముఖ్యమంత్రి, మంత్రుల బృందానికి చేపట్టాల్సిన సౌకర్యాలు, ఏర్పాట్లుపై అధికారులతో చర్చించారు. ఈ నేపథ్యంలో శాఖాపరంగా చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుశాఖ పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ గౌరీసరోజ, సీఐ గిడ్ల సత్యనారాయణతో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాజవరంలో నేత్రదానం



ఆత్రేయపురం, జనవరి 4: మండలంలోని రాజవరం గ్రామానికి చెందిన రావిపాటి రత్తాలు(86) గురువారం మృతిచెందారు. ఈమెకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. రత్తాలు నేత్రదానం గురించి కుటుంబసభ్యుల సమాచారం మేరకు రాజమహేంద్రవరం గౌతమి నేత్రాలయం వైద్యసిబ్బంది రత్తాలు నేత్రాలు సేకరించారు. ఎంపీపీ వాకలపూడి వెంకటకృష్ణారావు, మండల టీడీపీ అధ్యక్షుడు ముళ్లపూడి భాస్కరరావు, మాజీ సర్పంచ్ కేవీ సుబ్బారావు ఆమె మృతికి సంతాపం తెలిపారు.

సంక్షిప్తం..

సంక్రాంతి శోభ



పినపళ్లలో కోలాటం చేస్తున్న చిన్నారులు

ఆలమూరు, జనవరి 4: జన్మభూమి కార్యక్రమాలలో భాగంగా ప్రతీ రోజు ఏదో ఒక కార్యక్రమం నిర్వహించాలనే ఆదేశాలతో మండలంలోని పలు గ్రామాల్లో సంక్రాంతి సంబరాలు చేస్తునానరు. ముగ్గులు, ఆటలు, పాటలు, వంటల పోటీలను నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో సంక్రాంతి శోభను తీసుకొచ్చే గంగిరెద్దులు, కోలాటాలను ఏర్పాటు చేస్తున్నారు. పినపళ్లలో సర్పంచ్ కొత్తూరి వీరన్ననాయుడు అధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు జరిగాయి.

రంగవల్లుల పోటీలు



రంగవల్లుల పోటీల దృశ్యం

ఆత్రేయపురం: రాజవరం, వెలిచేరు గ్రామాల్లో సర్పంచ్‌లు కోమలి సత్యనారాయణ, వేగేశ్న పద్మావతి అధ్యక్షత జన్మభూమి- మా ఊరు కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఏఎంసీ చైర్మన్ వేగేశ్న చంద్రరాజు, ఎంపీపీ వాకలపూడి వెంకటకృష్ణారావు పాల్గొన్నారు. జన్మభూమి ప్రతిజ్ఞ నిర్వహించారు. వివిధ సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం మహిళలకు రంగవల్లుల పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ స్పెషలాఫీసర్ పాండురంగారావు, మండల స్పెషలాఫీసర్ రామలింగప్రసాద్, ఎంపీడీవో ఝాన్సీ, తహసీల్దార్ వరదా సుబ్బారావు పాల్గొన్నారు.

స్వచ్ఛ సంకల్ప ర్యాలీ

ఆలమూరు, జనవరి 4: మోదుకూరులో గురువారం జన్మభూమి కార్యక్రమాలలో భాగంగా స్వచ్ఛ సంకల్ప ర్యాలీ నిర్వహించారు. మరుగుదొడ్లు ఉపయోగించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించే విద్యార్థులతో ప్లేకార్డులతో ర్యాలీ సాగింది. కార్యక్రమంలో సర్పంచ్ బి.వనమయ్య, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ చుండ్రు శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థుల ర్యాలీ

ఆత్రేయపురం: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో స్వచ్ఛ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. బహిరంగ మలవిసర్జనతో వచ్చే వ్యాధులను వివరించారు.

● సినిమా గైడ్

రావులపాలెం:

అక్షర-1	**టైగర్ జిందాహై**
అక్షర-2	**హలో**
పద్మశ్రీ	**ఎంసీఏ**
వెంకటేశ్వరా	**ఇఈ**

మందపల్లి సెంటర్..డేంజర్!

▸▸ పెరిగిపోతున్న ఆక్రమణలు
▸▸ పట్టించుకోని అధికారులు

కొత్తపేట, జనవరి 4: కొత్తపేట- రావులపాలెం ప్రధాన ఆర్‌అండ్‌బీ రోడ్డులో మందపల్లి సెంటర్‌లో ప్రయాణించాలంటే వాహనదారులు, బాటసారులు బెంబేలెత్తిపోతున్నారు. రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలు, మందపల్లి ఇసుకరీచ్ నుంచి వచ్చే లారీలు, ట్రాక్టర్ల జోరుతో ఏ వైపు నుంచి ఎటువంటి ప్రమాదం ముంచుకొస్తుందోననిఆందోళన పడుతున్నారు. సంబంధిత ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు ఈ సమస్యను పట్టించుకోకపోవడం లేదని విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. మందపల్లి సెంటర్‌లో ప్రతి నిమిషం ట్రాఫిక్ జామ్, వెళ్లడానికి దారిలేక ద్విచక్రవాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇటీవల ఎన్నో రోడ్డు ప్రమాదాలు ఈ ప్రాంతంలో జరిగి కొందరు మృత్యువాత పడ్డారు. అయినప్పటికీ స్థానిక, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు రోడ్డు ఆక్రమణలపై స్పందించకపోవడం లేదని ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. రోజురోజుకి ఇక్కడ ఆక్రమణలు ఎక్కువైపోతున్నా పట్టించుకునేవారే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సంబంధిత ఆర్‌అండ్‌బీ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఆక్రమణదారులకు నోటీసులు ఇస్తామని చెబుతూ కాలయాపన చేస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్‌లో మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం లేకపోలేదు. సంబంధిత అధికారులు చొరవచూపి రోడ్డుపై ఆక్రమణలు తొలగించి, ట్రాఫిక్ రద్దీపై దృష్టిపెట్టాలని స్థానికులు కోరుతున్నారు.



మందపల్లి సెంటర్‌లో వాహనాల రద్దీతో ఇరుకుగా తయారైన ప్రధాన ఆర్‌అండ్‌బీ రోడ్డు

నిఘా ఏర్పాటుతోనే ర్యాంపు నిర్వహణ

▸▸ రామకృష్ణారెడ్డి

రావులపాలెం రూరల్, జనవరి 4: ఊబలంక ఇసుకర్యాంపుపై బీజేపీ నాయకులు నిఘా ఏర్పాటు చేయడంతోనే ర్యాంపు నిర్వహణ సక్రమంగా జరుగుతుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు తమనంపూడి రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం ఆయన స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఊబలంక ఇసుక ర్యాంపులో దళారులు ప్రవేశించి అధికమొత్తం వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు వచ్చాయన్నారు. ర్యాంపు వద్దకు వెళ్లి అధికారులను నిలదీసి సక్రమంగా నిర్వహించాలని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో ర్యాంపు సజావుగా సాగుతుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కర్రి సుబ్బారెడ్డి, కె.సీతారెడ్డి, కె.గంగిరెడ్డి, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతోన్న రామకృష్ణారెడ్డి

పలావ్ వెంకటరత్నం మృతి - షాపులు బంద్

కొత్తపేట, జనవరి 4: కొత్తపేటలో పలావ్‌కు పేరుగాంచిన సాదా వెంకటరత్నం అలియాస్ పలావ్ వెంకటరత్నం(87) అస్వస్థతకు గురై మృతిచెందారు. ఈయన మృతికి సంతాపంగా గురువారం హోటల్స్‌సంఘ అధ్యక్షుడు కంఠంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో హోటల్స్, స్వీట్‌షాపులు పూర్తిగా బంద్ పాటించారు. ఈయన మృతికి పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.

అభివృద్ధికి వేదికలు జన్మభూమి సభలు

▸▸ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం

ఆలమూరు, జనవరి 4: గ్రామాలలో అభివృద్ధికి వేదికలుగా జన్మభూమి గ్రామసభలు పనిచేస్తున్నాయని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. నర్సిపూడిలో గురువారం జరిగిన జన్మభూమి గ్రామసభలో రెడ్డి సుబ్రహ్మణ్యం, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి పాల్గొన్నారు. జన్మభూమి ద్వారా అర్హులందరికి న్యాయం చేసేందుకే సభలు ఏర్పాటు చేస్తున్నారని, అర్హులను గుర్తించి దశలవారీగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. అంతకు ముందు సభలో ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ప్రసంగిస్తూ జన్మభూమి కమిటీల పేరుతో అర్హులకు అన్యాయం చేస్తున్నారని, పేదలకు న్యాయం చేయడం కోసమే తాను పోరాటం చేస్తున్నానని చెప్పారు. అనంతరం రేషన్‌కార్డులు, సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ డెక్కపాటి పాప, ఎంపీపీ కొత్తపల్లి ధనలక్ష్మి, జెడ్పీటీసీ దండంగి మమత, ఎఎంసీ చైర్మన్ ఈదల నల్లబాబు, ప్రత్యేకాధికారి నాగభూషణం, ఎంపీడీవో బుజ్జి, కె.పద్మావతి పాల్గొన్నారు.

చొప్పెల్లలో..

చొప్పెల్లలో సర్పంచ్ మెర్ల సత్యవతిగోపాలస్వామి అధ్యక్షతన జరిగిన జన్మభూమి గ్రామసభలో ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఎమ్మెల్యే జగ్గిరెడ్డి మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వ ప్రజాధనాన్ని వృధా చేస్తుందని దుయ్యపట్టారు. కాకినాడలో జరిగిన బీచ్ ఫెస్టివల్‌లో ఒక మ్యూజికల్‌నైట్‌కి దాదాపు రూ.మూడున్నర కోట్లు ఖర్చు చేశారన్నారు. పేదలకు మంజూరు చేస్తున్న పథకాలను జన్మభూమి కమిటీల ద్వారా మంజూరు చేయించి అర్హులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. పేదలందరికి న్యాయం చేయడం కోసమే ఈ సభలని, అర్హులకు పూర్తిస్థాయిలో న్యాయం జరుగుతుందని బండారు సత్యనందరరావు అన్నారు.

సమస్యల పరిష్కారవేదిక

రావులపాలెం రూరల్: ప్రజాసమస్యల పరిష్కార వేదికే 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమమని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. దేవరపల్లిలో సర్పంచ్ గన్నవరపు వెంకట్రావు అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి- మా ఊరులో ముఖ్యఅతిథులుగా రెడ్డి సుబ్రహ్మణ్యం, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి పాల్గొన్నారు. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం పేదలందరికీ అర్హతను బట్టి పెన్షన్లు, సంక్షేమపథకాలు అందచేస్తుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే జగ్గిరెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలు ఏకపక్షంగా జరుగుతున్నాయని, టీడీపీ వారికే సంక్షేమ పథకాలు కట్టబెడుతూ నిజమైన నిరుపేదలకు అన్యాయం చేస్తున్నారన్నారు. నిజమైన నిరుపేదలను గుర్తించి సంక్షేమపథకాలు అందించేవిధంగా కృషిచేయాలన్నారు. అనంతరం శాఖలవారీగా అధికారులతో సమావేశాలు నిర్వహించారు. ముందుగా ప్రతిజ్ఞ, చంద్రబాబు సందేశం, వ్యవసాయ ప్రదర్శన నిర్వహించారు. గ్రామాల్లో జరిగే ఉపాధిపనులపై పోస్టర్‌ను విడుదల చేశారు. ఉచిత వైద్య, పశువైద్యశిబిరాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కోట చెల్లయ్య, సాకా ప్రసన్నకుమార్, మట్టపర్తి సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో వై.ఉమామహేశ్వరరావు, తహసీల్దార్ ఉదయభాస్కర్ పాల్గొన్నారు.



నర్సిపూడిలో మాట్లాడుతోన్న సుబ్రహ్మణ్యం

అర్హులకు సంక్షేమ పథకాలు

కొత్తపేట: అర్హులందరికీ సంక్షేమపథకాలు అందించడమే టీడీపీ ప్రభుత్వ ఉద్దేశమని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. అవిడిలో జన్మభూమి గ్రామసభ సర్పంచ్ నెల్లి పద్మవేణి అధ్యక్షతన జరగగా, ముఖ్యఅతిథులుగా రెడ్డిసుబ్రహ్మణ్యం, టీడీపీ ఇన్ చార్జి బండారు సత్యానందరావులు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం చేస్తున్న ప్రభుత్వం టీడీపీనేని పేర్కొన్నారు. అనంతరం విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి అనంతకుమారి, జడ్పీటీసీ ధర్నాల రామకృష్ణ, టీడీపీ నాయకులు రెడ్డి రామకృష్ణ, అయిరెడ్డి రామారావు, రెడ్డి శ్రీనివాస్, సుధీర్ బాబు, ఎంపీడీవో పి.వీణాదేవి, తహసీల్దార్ ఎన్.శ్రీధర్, జి.సత్యనారాయణ పాల్గొన్నారు.

బాధితులకు నగదు సాయం అందజేత

కొత్తపేట, జనవరి 4: వానపల్లి శివారు బొడ్డుమిల్లిపాడులో గురువారం జరిగిన అగ్నిప్రమాదంలో నేతల శ్రీరాములుకు చెందిన తాటాకిల్లు పూర్తిగా దగ్ధమైంది. శ్రీరాములును బండారు సంజీవ్ పరామర్శించి రూ.7వేలు నగదుసాయం అందించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బహాదూర్, పల్లి ఏసు, పడాల వెంకటేశ్వరరావు, పోలాబత్తుల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



నగదుసాయం అందిస్తున్న సంజీవ్

క్రీడాకారుల ఎంపిక

ఆత్రేయపురం, జనవరి 4: సంక్రాంతి సందర్భంగా కోనసీమస్థాయిలో కబడ్డీ పోటీలు రావులపాలెం సీఆర్‌సీ ఆధ్వర్యంలో 14,15,16 తేదీల్లో బాలుర, బాలికల జూనియర్స్ విభాగంలో నిర్వహిస్తున్నారు. ఆత్రేయపురం మహాత్మాగాంధీ విద్యాసంస్థలో గురువారం పీఈటీ రవిరాజు ఆధ్వర్యంలో కబడ్డీ క్రీడాకారులను ఎంపిక చేశారు.

మెగా వైద్యశిబిరం

రావులపాలెం రూరల్, జనవరి 4: రావులపాలెం ప్రభుత్వ డిగ్రీకళాశాలలో అమలాపురం కిమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మెగావైద్యశిబిరం నిర్వహించారు.కిమ్స్ వైద్యులు పి.సుబ్బారావు, ఎం.శ్యామ్‌మోహనరావు, పి.రాజేశ్వరరావు, వంశీప్రియ, ప్రత్యూష పాల్గొని విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. పరిశుభ్రత, ఆరోగ్యశ్రద్ధపై అవగాహన కల్పించారు.

వైభవంగా ఆంజనేయస్వామి గ్రామోత్సవం

రావులపాలెం రూరల్, జనవరి 4: ముక్కోటి సందర్భంగా రావులపాలెం కాల్వగట్టు చెంతనే ఉన్న పెద ఆంజనేయస్వామి ఆలయంలో గురువారం స్వామివారికి పూజలు నిర్వహించి అనంతరం వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. స్వామివారి ఉత్సవ విగ్రహాలను పల్లకీలో ఊరేగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బ్యాండుమేళాలు, బాణాసంచా కాల్పులు, విచిత్ర వేషధారణలు, శక్తివేషాలు, గరగనృత్యాలు, కోయడాన్స్‌లతో విశేషంగా ఆకట్టుకున్నాయి. భక్తులు అధికంగా పాల్గొన్నారు.



ఆకట్టుకున్న శక్తివేషాలు

లూయీ బ్రెయిలీ జయంతి వేడుకలు

కొత్తపేట, జనవరి 4: కొత్తపేట గౌతమినగర్ ఎంపీపీ ఎలిమెంటరీ పాఠశాలలోని భవిత కేంద్రంలో లూయీ బ్రెయిలీ 209 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లూయీ బ్రెయిలీ తయారుచేసిన లిపి, ఎబిలిటీ కేన్ గురించి వక్తలు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.సరోజిని, ఎండీ ఆలీబేగ్, డాక్టర్ డి.గౌతమ్‌గంగాధర్ పాల్గొన్నారు.

నేడు పలు గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు

కపిలేశ్వరపురం, జనవరి 4: మండలంలోని పలు గ్రామాల్లో పంచాయతీ కార్యాలయాల వద్ద శుక్రవారం జన్మభూమి - మా ఊరు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వి.అబ్రహంలింకన్ తెలిపారు. ఈ సందర్భంగా నల్లూరు, అచ్యుతాపురం గ్రామాల్లో ఉదయం 8 నుంచి 11 గంటల వరకూ, కోరుమిల్లి, మాచర గ్రామాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5గంటల వరకూ రెండు బృందాలుగా ఈ గ్రామసభలు జరుగుతాయన్నారు. ప్రజాసమస్యల పరిష్కారానికి నిర్వహించే ఈ జన్మభూమి సభలను ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

సమాచారం

సీఎం తీరు గర్హనీయం

» ఎమ్మెల్సీ బోస్

మండపేట, జనవరి 4: రాష్ట్రంలో నిర్వహించుతున్న జన్మభూమి మాఊరు గ్రామ సభల్లో ప్రతిపక్షానికి చెందిన ప్రజాప్రతినిధులు మాట్లాడకుండా సాక్షాత్తు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నియంతలా వ్యవహరిస్తూ మైక్ లాక్కోవటంపై మాజీమంత్రి వైసీపీ ఎమ్మెల్సీ పిల్లి సుబాచంద్రబోస్ మండిపడ్డారు. గురువారం మండపేటలో వైసీపీ నాయకుడు కర్రిపాపారాయుడికి చెందిన కామత్ ఆర్కేడ్‌లో విలేఖరులతో మాట్లాడుతూ జన్మభూమి-మాఉరు సభలు ప్రచార సభలుగా తప్ప వాటివల్ల ప్రజలుకు కలిసివచ్చేది ఎమిలేదన్నారు. కడపలో జరిగిన జన్మభూమి సభలో మాట్లాడేందుకు ప్రయత్నించిన తమ పార్టీ ప్రతినిధికి మైక్ ఇవ్వకుండా ముఖ్యమంత్రి అడ్డుకోవటం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. టీడీపీ పాలనను ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికలలో టీడీపీకి ప్రజలు తప్పకుండా బుద్ధిచెబుతారని ఆయన అన్నారు. సమావేశంలో వైకాపా రాష్ట్రకార్యదర్శి కర్రిపాపారాయుడు తదితర నాయకులు పాల్గొన్నారు.


విలేఖరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ బోస్

బాబా ఆలయాల్లో భక్తుల పూజలు

కపిలేశ్వరపురం, జనవరి 4 : మండలంలోని నల్లూరు, కాలేరు, కపిలేశ్వరపురం, అంగర, కోరుమిల్లి, తదితర గ్రామాల్లోని బాబా ఆలయాలు గురువారం భక్తులతో పోటెత్తాయి. బాబాను దర్శించుకున్న భక్తులు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు ఆలయాల వద్ద అన్నసమారాధనలలో అధిక సంఖ్యలో భక్తులు, మహిళలు పాల్గొన్నారు.


కపిలేశ్వరపురంలో కొలువైయున్న బాబా

● సినిమా గైడ్

మండపేట:

సత్యశ్రీ	జాx
రాజారత్న	10
రాజారత్న మినీ	హలో
అంబికా	ఎంసీఏ
సప్తగిరి	ఒక్క క్షణం
సప్తగిరి మినీ	మళ్లీ రావా
విజయమహల్	2 కంట్రీస్
కృష్ణామహల్	మామా ఓ చందమామ

కపిలేశ్వరపురం:

అంగర శ్రీభీమేశ్వర	మిడిల్ క్లాస్ అబ్బాయ్
శ్రీవెంకట మాణిక్యాంబ	2 కంట్రీస్


సోమేశ్వరం జన్మభూమిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జోగేశ్వరరావు


మండపేటలో 18వవార్డులో జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల


మండపేటలో విద్యార్థులతో స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

ప్రజా సంక్షేమమే

ప్రభుత్వ లక్ష్యం

» ఎమ్మెల్యే వేగుళ్ల

రాయవరం, జనవరి 4 : అర్హులైనవారందరికీ సంక్షేమ ఫలాలు అందజేసి ప్రజలకు సామాజిక, ఆర్థిక భద్రత కల్పించడమే చంద్రబాబు ప్రభుత్వ లక్ష్యమని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. గురువారం మండలంలోని లొల్ల, సోమేశ్వరంలో జరిగిన ఐదవ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. లొల్లలో తహసీల్దారు వి.సీత, సోమేశ్వరంలో ఎంపీడీవో అడపావెంకటలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారానికి జన్మభూమి కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ముఖ్యమంత్రి ప్రజలకు ఏవిధంగా మేలుచేస్తున్నారు అనేవిషయంను ఎమ్మెల్యే వివరించారు. గత మూడున్నరేళ్ల కాలంలో సోమేశ్వరం, లొల్లగ్రామాల్లో జరిగిన అభివృద్ధిని ఎమ్మెల్యే వెల్లడించారు. సోమేశ్వరంలో 21మంది లబ్ధిదారులకు ఎన్ఎస్‌బీఎఫ్ పథకం మంజూరు పత్రాలు ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో ఆయాగ్రామాల సర్పంచ్‌లు పాండ్రాకుల గంగరాజు, వై.రాజ్యలక్ష్మి ఎంపీపీ మాకనమీనాక్షి, మాజీ వైస్ఎంపీపీపీ దేవు వెంకట్రాజు, ఎంపీటీసీలు సీహెచ్‌వీవీ సత్యనారాయణ అనాపుసత్యవతి, మాజీ సర్పంచ్ వై.ఆర్కేపరమహంస, జన్మభూమి ప్రత్యేక అధికారిణి టీఎస్ సునీత, మండల ప్రత్యేక అధికారి ఎం.రామకోటేశ్వరరావు, వివిధశాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

» మండపేట పట్టణ వార్డుల్లో

మండపేట, జనవరి 4: మండపేట పట్టణంలోని 18, 19, 20, 21 నాలుగు వార్డుల్లో గురువారం జరిగిన జన్మభూమి-మాఉరు గ్రామసభల్లో ఎమ్మెల్యేవేగుళ్ల, మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్ హజరయ్యారు. నియెజకవర్గ ప్రత్యేకాధికారిణి సునీత హజరయ్యారు. ఆయా వార్డుల కౌన్సిలర్లు అధ్యక్షతన జన్మభూమిగ్రా మసభలు జరిగాయి. ఈసభలలో ఎమ్మెల్యేవేగుళ్ల మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శ్రమిస్తున్నారని, ఆయనకు ప్రజలంతా సహకరించాలని పిలుపునిచ్చారు. పట్టణంలో మహిళలకు డ్వాక్రా రుణాలు ఇంటికి రూ.2.50 లక్షలు రుణం ఉచితంగా అందించటం, పల్లెల్లో రూ1.50 లక్షలు రుణం, అర్హులైనవారికి రేషన్‌కార్డులు, పింఛన్లు అందజేస్తామన్నారు. ప్రభుత్వం ఇస్తున్న ఉచిత ఇసుకను తీసుకుని కేవలం ట్రాన్సుపోర్టు చార్జీలు చెల్లించి ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆయన కోరారు. చైర్మన్ శ్రీప్రకాష్ మాట్లాడూతూ పట్టణంలో శానీటేషన్ మెరుగుకు ప్రతి ఇంట మహిళ చెత్తను వేరు చేసే ప్రక్రియ అలవాటు చేసుకోవాలని, ఆరుబయట మల విసర్జన మానుకుని వ్యక్తిగత వ్యక్తిగత మరుగుదోడ్డిని వినియెగించుకోవాలని ఆయన కోరారు. వివిధ శాఖల అధికారులు ఆయాశాఖల ద్వారా చేపట్టిన పథకాలను వివరించారు. పట్టణంలో ఎమ్మెల్యేవేగుళ్ల, మున్సిపల్ చైర్మన్ శ్రీవరప్రకాష్ మున్సిపల్ కార్యాలయం వద్ద విద్యార్థులతో సంయుక్తంగా స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాలీని ప్రారంభించారు. పట్టణ పురవీధుల్లో నిర్వహించిన ర్యాలీలో మున్సిపల్, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్లకార్డులను చేతపట్టుకుని నినాదాలు చేశారు. అలాగే సాయంత్రం చెంబుకు శవయాత్రను నిర్వహించారు. బహిరంగ మలవిసర్జన నిర్మూలనలో భాగంగా శానీటరీ సిబ్బంది చెంబుకు పాడికట్టి, తలకొరివిపెట్టే ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండపేట మున్సిపల్ వైఎస్,చైర్మన్ గడిసత్యవతి, కౌన్సిలర్లు కోనేరమాదేవి, చుండ్రు రాంబాబు, మందపల్లిదొరబాబు, కోఆప్షన్‌సభ్యుడు జొన్నపల్లి సూర్యారావు, ప్రత్యేకఅదికారిణి సునీత, డిప్యూటీ తహసీల్దార్ విజయ, పశువైద్యాధికారి మురళికృష్ణ, జన్మభూమి కమిటీ సభ్యులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

» మండపేట రూరల్‌లో

మండపేట మండలం ఏడిద సితానగరం, ఏడిగ గ్రామాల్లో కూడా గురువారం జన్మభూమి మాఉరుగ్రామ సభలు నిర్వహించారు. సభలకు ఎమ్మెల్యేవేగుళ్లజోగేశ్వరరావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ వీర్రెడ్డి, మండపేట మండల పరిషత్ అధ్యక్షురాలు గోశాల సూజాత, జడ్పీటీసీ సభ్యురాలు పిల్లి మీనా తదితరులు హజరయ్యారు. కార్యక్రమంలో జన్మభూమి ప్రత్యేకాధికారి సునీత, తహసీల్దార్ మేకా వేంకటేశ్వర్లు, ఎంపీటీసీ సభ్యులు రమేష్‌రాజు, సర్పంచ్‌లు అధికారులు పాల్గొన్నారు.

పోలవరం పాదయాత్ర గోడపత్రిక ఆవిష్కరణ

మండపేట, జనవరి 4: ఈ నెల 7న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన పోలవరం ప్రాజెక్టు పాదయాత్ర గోడపత్రికను పీసీసీ అధికారప్రతినిధి కామన ప్రభాకరరావు గురువారం మండపేటలో అవిష్కరించారు. పార్టీకార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పాలనలో చేపట్టిన ప్రాజెక్టులను తమ గొప్పగా టీడీపీ చెప్పుకుంటోందన్నారు. అభివృద్ధి సంక్షేమం పేరిట ప్రచారం మినహా టీడీపీ సాధించింది ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ చేపట్టే పాదయాత్రను ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రెడ్డి, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.


పోలవరం పాదయాత్ర గోడపత్రికను ఆవిష్కరిస్తున్న పీసీసీ అధికారప్రతినిధి కామన ప్రభాకరరావు

పేదలకు చీరలు, పండ్లు పంపిణీ

రాయవరం, జనవరి 4:మండలంలోని వెదురుపాక గ్రామంలో గురువారం పేదలకు చీరలు, పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో 7తరగతి చదువుతున్న విద్యార్థులు సుమారు రూ.3వేల 500 సేకరించారు. ఈ మొత్తాన్ని ఉపాధ్యాయుడు కె.శ్రీనివాస్, హెచ్ఎం.సునీత ఆధ్వర్యంలో నిరుపేదలైన 20మందికి దుస్తులు, చీరలు, పండ్లు సర్పంచ్ సత్యప్రభ పంపిణీ చేశారు. ఈసందర్భంగా సర్పంచ్, హెచ్ఎం మాట్లాడుతూ పేదలను ఆదుకోవాలనే చిన్నారుల ఆలోచన అభినందనీయం అన్నారు. ఉపాధ్యాయులు ఎస్‌పీ సూరిబాబు, కన్నారావు, షరీఫ్, వినీలాకుమారి పాల్గొన్నారు.


వృద్ధులకు పండ్లుచీరలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ సత్యప్రభ

కూర్మ, వరాహావతారాల్లో వేంకటేశ్వరస్వామి

రాయవరం, జనవరి 4: స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసం, 38వ దశావతార మహోత్సవాలు పురస్కరించుకుని రెండోరోజు గురువారం శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఉదయం కూర్మావతారం సాయంత్రం వరాహావతారంలో అలంకరించి పూజలు నిర్వహించారు. పురోహితులు అంగర రామకృష్ణశోభన్‌బాబు ఆధ్వర్యంలో వేకువ జాము నుంచి స్వామికి ప్రత్యేక సుప్రభాతసేవ, అభిషేకాలు, తులసిదళ అర్చనలు నిర్వహించి వేంకటేశ్వరస్వామి సహస్రనామార్చనలు జరిపారు. అధిక సంఖ్యలో విచ్చేన భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు.


కూర్మావతార అలంకరణలో వేంకటేశ్వరస్వామి


రోడ్డు ప్రమాద స్థలంలో సతీష్ మృతదేహం

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మండపేట, జనవరి 4: మండపేట పట్టణంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ ఢీకొట్టి ఒక వ్యక్తి మృతి చెందాడు. మండపేట మండలం అర్తమూరుకు చెందిన కె.సతీష్(27) మండపేట హెచX డీఎఫ్‌సీ బ్యాంకులో పనిచేస్తున్నాడు. అతడు రోజులానే గురువారం బ్యాంకు నుంచి భోజనానికి అర్తమూరు బైక్‌పై వెళుతుండగా మండపేట రైస్‌మిల్లర్స్ భవనం సమీపంలోకి వచ్చేసరికి లారీ ఢీకొంది. దీంతో సతీష్‌కు తలకు తీవ్ర గాయాలవుడంతో అక్కడిక్కడే మరణించాడు. మృతుడు సతీష్‌కు భార్య, కూమారుడు వున్నారు. ఈ సంఘటనపై పట్టణ ఎస్.ఐ రాజు కేసు నమెదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పారిశుధ్యంపై విద్యార్థుల అవగాహన ర్యాలీ

రాయవరం, జనవరి 4: రాయవరంలో గురువారం పరిసరాల పరిశుభ్రతపై రాయవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ జీజీకే నూకరాజు మాట్లాడుతూ బహిరంగ మల,మూత్ర విసర్జన వలన కలిగే నష్టాలపై విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్లకార్డులు పట్టుకుని పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛభారత్‌పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ జరిపారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


రాయవరంలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

స్టాక్‌పాయింట్ పరిశీలన

ముమ్మిడివరం, జనవరి 4: ముమ్మిడివరంలోని మండల స్టాక్‌పాయింట్‌ను ప్రభుత్వ ఆహార కమిషన్ సభ్యుడు నాగాబత్తుల శ్రీనివాసరావు గురువారం పరిశీలించారు. స్టాక్ పాయింట్‌లో పౌరసరఫరాల శాఖ ద్వారా సరఫరా చేస్తున్న బియ్యం, పంచదార, ఐసీడీఎస్ ద్వారా సరఫరా చేస్తున్న కందిపప్పు, వంటనూనె, చంద్రన్న కానుకల కిట్ల నాణ్యతను పరిశీలించారు. మండల సప్లయి అధికారులు టి.శ్రీనివాసరావు, ఎ.భాస్కరరావు, ఎంఎల్‌వో పాయింట్ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి 'జన్మభూమి-మాఊరు'

» టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వరరావు » నియోజకవర్గంలోని పలు మండలాల్లో జన్మభూమి-మా ఊరు గ్రామసభలు

కాట్రేనికోనలో.. ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రజల వద్దకే అధికారులను తీసుకువచ్చేందుకు జన్మభూమి-మాఊరు కార్యక్రమం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నాగిడి నాగేశ్వరరావు అన్నారు గురువారం పల్లం, చిర్రయానాం గ్రామాల్లో ఆయా సర్పంచ్‌లు దండుప్రోలు భాగిర్తమ్మ, అంగాని నరసింహమూర్తి అధ్యక్షతన జరిగిన జన్మభూమి సభలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పల్లంలో 12మందికి నూతన రేషన్‌కార్డులు అందించగా, 197మంది వివిధ సమస్యలపై దరఖాస్తులు చేసుకున్నారు. అలాగే చిర్రయానాంలో ఆరుగురికి నూతన రేషన్ కార్డులు అందించగా, 27మంది వివిధ సమస్యలపై దరఖాస్తు చేసుకున్నారు. రెండు గ్రామాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పలువురు గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆకాశం సత్యనారాయణమూర్తి, దండుప్రోలు సత్యం, బొమ్మిడి లింగేశ్వరరావు, బొమ్మిడి సూరిబాబు, మల్లాడి అన్నవరం, బండారు ఏసు, జన్మభూమి స్పెషలాఫీసర్ జీపీపీ ప్రసన్న, ఎంపీడీవో డి.రాంబాబు, ఎంఈవో చిక్కం ప్రసాద్, ఈవోపీఆర్డీ కె.వెంకటేశ్వరరావు, ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ కె.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు మరుగుదొడ్లు

తాళ్లరేవులో.. లచ్చిపాలెం, సుంకరపాలెం గ్రామాల్లో జన్మభూమి-మాఊరు గ్రామసభలు సర్పంచ్‌లు దాసరి సాంబమూర్తి, మోపూరి శ్రీనివాసకిరణ్ అధ్యక్షతన నోడల్‌అధికారి సీహెచ్.చినబాబు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ అనంతలక్ష్మి మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. గ్రామాల్లో బహిరంగ మల విజర్జన చేయరాదనిచెప్పారు. మరుగుదొడ్లు నిర్మించకున్నవారు వాటిని ఉపయోగించకుండా స్టోర్ రూము, పుల్లలు వేసుకునేలా ఉపయోగిస్తు బహిరంగ మలవిజర్జనని మహిళలే కొనసాగిస్తున్నారని అన్నారు. జడ్పీటీసీ పొన్నమండ రామలక్ష్మి మాట్లాడుతూ అందరూ ఆరోగ్యవంతంగా ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం మరుగుదొడ్లను నిర్మిస్తోందన్నారు. కార్యక్రమంలో జన్మభూమి-మాఊరు మండల ప్రత్యేకాధికారి పి.శ్రీనివాసరావు, తహసీల్దార్ ఎల్.జోసఫ్, ఏఎంసీ చైర్మన్ మందాల సూర్యనారాయణ, టీడీపీ మండలాధ్యక్షుడు దున్నా సత్యనారాయణ, కార్యదర్శి వాడ్రేవు వీరబాబు, వుంగరాల వెంకటేశ్వరరావు, బోయిడి వేణుగోపాల్, మోర్త భైరవమూర్తి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



తాళ్లరేవులో మాట్లాడుతున్న ఎంపీపీ అనంతలక్ష్మి



కాట్రేనికోనలో జన్మభూమి-మాఊరు సందర్భంగా ర్యాలీ

ప్రజాసమస్యల పరిష్కారానికి చర్యలు

ఐ.పోలవరంలో.. భైరవపాలెం, ఎదుర్లంక గ్రామాల్లో ఆయా గ్రామసర్పంచ్‌లు వెంటపల్లి ధనమ్మ, మోర్త అశ్వీరత్నకుమారి అధ్యక్షతన జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి ఎంఏ షంషి మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గ్రామసభ దృష్టికి తీసుకువచ్చినట్టయితే వాటి పరిష్కారానికి అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటోందన్నారు. జన్మభూమి గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని మురమళ్ల డీసీ సాగిరాజు సూరిబాబు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె.అప్పారావు, తహసీల్దార్ సీహెచ్ శివరామకృష్ణ, ఎంపీటీసీలు ముదునూరి రాజశేఖరవర్మ, తిరుమాడి కుమారి, జంపన సత్యనారాయణరాజు, సాగి వాసురాజు, మోర్త రాఘవులు, ఈవోపీఆర్డీ పి.హరికృష్ణ సత్తిరెడ్డి, ఎంఈవో నక్కా వెంకటేశ్వరరావు, హౌసింగ్ ఏఈ రంగనాథ్ పాల్గొన్నారు.



ఐ.పోలవరంలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి షంషి ఇన్‌సెట్లో గ్రామసభను తిలకిస్తున్న అమెరికన్

'జన్మభూమి'లో అమెరికా దేశస్థుడు

ఐ.పోలవరం, జనవరి 4: ఐ.పోలవరం మండలం ఎదుర్లంక గ్రామంలో జరిగిన జన్మభూమి గ్రామసభలో అమెరికన్ మిలటరీలో పారామెడికల్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న మిచెల్ పాల్గొని కార్యక్రమాన్ని ఆసక్తిగా తిలకించారు. ఎదుర్లంక ఎంపీటీసీ ముదునూరి రాజశేఖరవర్మ స్నేహితుడైన మిచెల్ రెండ్రోజుల క్రితం ఇండియాకి వచ్చారు. గ్రామంలో జరుగుతున్న జన్మభూమి గ్రామసభను నిశితంగా పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామసభ జరుగుతున్నంత సేపు అక్కడే ఉండి కార్యక్రమ వివరాలు తెలుసుకున్నారు. స్వచ్ఛభారత్ సందర్భంగా ప్రభుత్వం ముద్రించిన ఫ్లెక్సీలను ఆసక్తిగా చూసి అధికారులతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అప్పారావు మిచెల్ సంధించిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు.

సమాచారం

మహారాష్ట్ర దాడులకు నిరసన

తాళ్లరేవు, జనవరి 4: మహారాష్ట్ర భీమా కొరేగామ్‌లో మతఛాందస్సవాద అరాచక శక్తులు దళితులపై చేసిన దాడులకు నిరసనగా మండల దళిత వెల్ఫేర్ అషోసియేషన్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత సంఘం అధ్యక్షుడు దడాల జగదీశ్వరరావు మాట్లాడుతూ భీమాకొరేగామ్‌లో దళితులు ఆత్మగౌరవసభని జరుపుకుంటుంటే అఖిలభారత బ్రాహ్మణమహాసభ, హింధూఅగాదే, రాష్ట్రీయేర్తి మాతా అలియాస్ సంఘపరివార్ సంఘాలు దళితులపై దాడులుచేసి హత్యలు చేయడం అన్యాయని తీవ్రంగా ఖండించారు. దళితులపై దాడులు, హత్యలకు ప్రధానమంత్రి మోదీ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడ్నవీసు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ కృష్టకుమారికి దళితులు వినతిపత్రం అందించారు.

పార్లమెంటులో వర్గీకరణ బిల్లు

ఐ.పోలవరం, జనవరి 4: ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని అఖిలపక్షాన్ని ఢిల్లీకి పంపించాలని డిమాండు చేశారు. దీనిపై వైసీపీ అధినేత ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వారు డిమాండు చేశారు. బీజేపీ నాయకులు ఎస్సీ వర్గీకరణ విషయాన్ని ప్రధానమంత్రి దృష్టికి తీసుకువెళ్లే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామాలవారీగా ఆయా గ్రామపంచాయతీల కార్యాలయాల వద్ద వినతిపత్రాలు సమర్పించారు. కార్యక్రమాల్లో ఎస్.రమణ, కె.సుబ్రహ్మణ్యం, ఎల్.సుబ్రహ్మణ్యం, సీహెచ్ .దాసు, ఉందుర్తి ప్రకాష్, భైరవమూర్తి పాల్గొన్నారు.


నియమాలు పాటించాలి

ముమ్మిడివరం, జనవరి 4: రోడ్డు రవాణా భద్రతా నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చునని అమలాపురం మోటారు వెహికల్ ఇనస్పెక్టర్ భోగేంద్ర చెప్పారు. అనాతవరం ప్రసిద్ధ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఎల్ఎల్ఆర్ మేళా నిర్వహించారు. 150మంది విద్యార్థులు ఈ మేళాలో పాల్గొని ఎల్ఎల్ఆర్‌లు పొందినట్టు కళాశాల చైర్మన్ మిండగుదిటి మోహన్ తెలిపారు. ఎల్ఎల్ఆర్ పొందినవారికి 30రోజుల తర్వాత శాశ్వత లైసెన్సులు ఇవ్వనున్నట్టు అసిస్టెంట్ మోటారు వెహికల్ ఇనస్పెక్టర్ కళాజ్యోతి తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ట్రెజరర్ కల్వకొలను తాతాజీ, ప్రిన్సిపాల్ మేడిది వీరభద్రరావు, డైరెక్టర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ఎల్ఎల్ఆర్‌లు అందజేత

సీనియర్ అసిస్టెంట్ సస్పెన్షన్



వినోద్‌కుమార్

ముమ్మిడివరం, జనవరి 4: ముమ్మిడివరం నగర పంచాయతీ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఎం.వినోద్‌కుమార్‌ను సస్పెండ్ చేస్తూ గురువారం ప్రభుత్వం నుంచి నగర పంచాయతీ కార్యాలయానికి ఉత్తర్వులు అందాయి. వినోద్‌కుమార్ కృష్ణాజిల్లా పెడన మున్సిపాలిటీలో పనిచేస్తున్న సమయంలో రియల్‌ఎస్టేట్ వ్యాపారులతో కుమ్మక్కై మున్సిపాలిటికీ రావాల్సిన అభివృద్ధి నిధులు, 10శాతం భూ బిల్లులు రూ.6కోట్లు వసూలు చేయకుండా అవినీతికి పాల్పడినట్టు తేలడంతో వినోద్‌కుమార్‌తోపాటు కృష్ణాజిల్లా పెడన మున్సిపాలిటీకి చెందిన మరో ఐదుగురిని సస్పెండ్ చేస్తూ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆర్.కరికెల్ వలవెన్ ఉత్తర్వులు జారీచేశారు. వినోద్‌కుమార్ ముమ్మిడివరం నగర పంచాయతీలో మంచినీటి కుళాయి కనెక్షన్లు, వృద్ధాప్య పింఛన్లలో అక్రమాలకు పాల్పడి సొమ్ములు స్వాహా చేసినట్టు కమిషనర్ పి.రవివర్మ రాజమండ్రి రీజనల్ డైరెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. నగర పంచాయతీ కార్యాలయ సిబ్బందిపై వినోద్‌కుమార్ దాడికి పాల్పడడంతో ముమ్మిడివరం పోలీస్‌స్టేషన్‌లో కూడా కేసునమోదైంది. వినోద్‌కుమార్‌ను సస్పెండ్ చేయాలని విజిలెన్స్ అధికారులకు సిఫారసు చేయడంతో వినోద్‌కుమార్ సస్పెండ్ అయ్యారు.

నాణ్యమైన సీడ్‌తో అధిక దిగుబడులు

తాళ్లరేవు, జనవరి 4: ఆక్వాలో ప్రతీ రైతు యాజమాన్య పద్ధతుల్ని పాటిస్తే అధిక దిగుబడులు సాధ్యమని కొనాబే కంపెనీ ఆల్‌ఇండియా టెక్నికల్ ప్రతినిధి ఎస్.వి.నారాయణరావు అన్నారు. గురువారం గాడిమొగ పరిధిలోని లక్ష్మిపతిపురంలో అక్షయ ఐ.పి.ఎల్ మార్కెటింగ్ ప్రతినిధి లక్ష్మి నారాయణ ఆక్వారైతులకు అవగాహన సదస్సుని నిర్వహించారు. ఆక్వారంగంలో అధిక దిగుబడులు సాధించాలంటే క్వాలిటీ సీడ్‌ను ఎంపిక చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో 15పీడు కంపెనీల ప్రతినిధులు, 20మంది టెక్నీషియన్లు, తాళ్లరేవు, కాజులూరు, దుగ్గుదూరు మండలాల ఆక్వారైతులు సదస్సులో పాల్గొన్నారు.

ఆక్వా చెరువులపై ఆమరణదీక్ష

కాట్రేనికోన, జనవరి 4: అక్రమ ఆక్వాచెరువులను తక్షణం నిలుపుదల చేయాలంటూ చెయ్యేరు శివారు జెల్లగుంట దళితపేట వాసులు గురువారం ఆమరణ దీక్ష చేపట్టారు. చెయ్యేరు పంచాయతీ కార్యాలయం ఎదుట శిబిరం ఏర్పాటుచేసి ఆమరణదీక్షకు పూనుకున్నారు. అక్రమ ఆక్వాచెరువులను నిలిపేయాలని కోర్టు ఆదేశించినా, ఉన్నతాధికారులు ఆదేశించినా స్థానిక అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఆక్వాచెరువులతో వాతావరణ కాలుష్యం, శబ్దకాలుష్యం పెరిగిపోవడంతోపాటు తాగునీటి సమస్య ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక అధికారులు స్పందించకపోవడం వల్లే ఆమరణ దీక్షకు దిగామని చెప్పారు. దీక్షా శిబిరం వద్దకు ఎస్ఐ దుర్గాశేఖరరెడ్డి చేరుకుని దీక్షలో ఉన్నవారితో చర్చించారు. ప్రస్తుతం అధికారులు జన్మభూమి సభల్లో ఉన్నందున ఆ కార్యక్రమాలు పూర్తైన తర్వాత అక్రమ ఆక్వాచెరువులపై చర్చించుకుందామని నచ్చచెప్పారు. అయినప్పటికీ తమకు జరిగిన అన్యాయాన్ని అందరికీ తెలిపేందుకే దీక్షకు దిగామని వారు స్పష్టం చేశారు. దీక్షా శిబిరంలో యూవీ నారాయణ, ఎం.సత్యనారాయణ, సీహెచ్ .నరేష్‌కుమార్, ఎం.కుటుంబరావు, యు.కన్నబాబు, యాళ్ల లక్ష్మణరావు, వై.రాముడు, ఎం.రాంబాబు పాల్గొన్నారు.

అంధుల మార్గదర్శి బ్రెయిల్

తాళ్లరేవు, జనవరి 4: లూయి బ్రెయిల్ అంధులకు దిశదశ నిర్దేశకుడని ధీరూబాయి అంబానీ ఎర్లీవెంటర్ దివ్యాంగుల సెంటర్ ఇన్‌చార్జి ఎంజె.గోపాలరావు అన్నారు. గురువారం లూయి బ్రెయిలీ 209వ జయంతిని మండల ఉషోదయ దివ్యాంగుల సమాఖ్య విభిన్న ప్రతిభావంతులు, దివ్యాంగులు ఘనం గా జరుపుకున్నారు. లూయి బ్రెయిల్ చిత్రపటానికి దివ్యాంగులు నివాళులర్పించారు. గోపాలరావు మాట్లాడుతూ ఎందరో దివ్యాంగులను చీకటి నుచి వెలుగులోకి తీసుకువచ్చి దివ్యాంగుల జీవితాల్లో వెలుగు నింపిన మహాత్యాగమూర్తి లూయి బ్రెయిలీ అన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సెంటర్ ఉపాధ్యాయులు, ఉషోదయ సమాఖ్యకు చెందిన దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సీనియర్ నాయకుడి మృతి

ముమ్మిడివరం, జనవరి 4: ఐ.పోలవరం మండలం మురమళ్లకు చెందిన దాట్ల గోపాలకృష్ణంరాజు గురువారం మృతిచెందారు. మురమళ్ల నుంచి అయినాపురం చెరువుల వద్దకు వచ్చిన గోపాలకృష్ణంరాజు గుండెపోటు రావడంతో సొమ్మసిల్లి పడిపోయారు. దీంతో హుటాహుటీన ముమ్మిడివరం ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందారు. గోపాలకృష్ణంరాజుకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు ప్రభుత్వాసుపత్రికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ఐ.పోలవరంలో.. టీడీపీలో చురుకైన పాత్ర పోషించడంతోపాటు ఎమ్మెల్యే బుచ్చిబాబుకు అత్యంత సన్నిహితుడుగా గుర్తింపు తెచ్చుకున్న గోపీరాజు మురమళ్ల జన్మభూమి కమిటీ సభ్యుడిగా కొనసాగుతున్నారు. మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, ఏఎంసీ చైర్మన్ గొలకోటి దొరబాబు, జడ్పీటీసీ పేరాబత్తుల రాజశేఖర్, ఎంపీపీ ఇందుకూరి పద్మ, మురమళ్ల డీసీ సాగిరాజు సూరిబాబు, టీడీపీ మండల అధ్యక్షులు రాయపురెడ్డి నీలకంఠేశ్వరరావు, దంతులూరి ప్రసాద్‌వర్మ, జంపన బాబు, ఇందుకూరి కేశవరామరాజు, దాట్ల పృధ్వీ, సర్పంచ్ చెయ్యేటి శ్రీనుబాబు, ఏలూరి మూర్తి, కాకర్లపూడి రాజేష్‌వర్మ, తెలుగుయువత అధ్యక్షులు పొత్తూరి సత్తిబాబురాజు, బొంతు శ్రీరాములు, కాశి పరివాజ్‌కుమార్, చిలువూరి సుబ్బరాజు, జనిపల్లి విప్లవకుమార్, కరారి నాని తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.



దాట్ల గోపీరాజు

● సినిమా గైడ్

ముమ్మిడివరం:

శ్రీవెంకటేశ్వర	ఎంసీఏ
శ్రీకృష్ణ	హలో

తాళ్లరేవు:

దేవి మహాల్	ఆక్సిజన్

ఆరోగ్యవంతమైన సమాజం అందరి బాధ్యత

సామర్లకోట జనవరి 4: ఆరోగ్యవంతమైన సమాజాన్ని తీర్చిదిద్దేందుకు ప్రతీ మహిళా పోషకాహారంపై అవగాహన పెంచుకోవాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ మన్యం పద్మావతి పేర్కొన్నారు. సామర్లకోట అర్బన్ ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అయోధ్య రామపురం మున్సిపల్ హైస్కూల్‌లో గురువారం జరిగిన గ్రామసభలలో సుమారు 20మంది గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. 20 మంది చిన్నారులకు అన్నప్రాసనాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సీహెచ్.వెంకటేశ్వరరావు, వైస్ ఛైర్మన్ యార్లగడ్డ రవిచంద్రప్రసాద్, మన్యం చంద్రరావు, లక్ష్మీభ్రమరాంబ, సూపర్‌వైజర్ సత్య నళిని, సిబ్బంది బీవీఎన్.రత్నకుమారి, కె.వరలక్ష్మీ, సత్యకుమారి, సూర్యప్రభ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్లు

మున్సిపల్ ఛైర్‌పర్సన్ పద్మావతి

సామర్లకోట జనవరి 4: సంక్షేమం, అభివృద్ధి టీడీపీ ప్రభుత్వానికి రెండు కళ్లు వంటివని, పేదలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మభూమి మా ఊరు కార్యక్రమాలు రూపొందించినట్లు మున్సిపల్ ఛైర్‌పర్సన్ మన్యం పద్మావతి పేర్కొన్నారు. సామర్లకోట మున్సిపల్ జన్మభూమి మా ఊరు గ్రామసభలు గురువారం అయోధ్య రామపురం మున్సిపల్ హైస్కూల్, పల్లిపేట రామాలయం వద్ద జరిగాయి. మున్సిపల్ కమిషనర్ సీహెచ్.వెంకటేశ్వరరావు, మేనేజర్ కె.డబ్ల్యు.జయకర్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మాట్లాడారు. జన్మభూమి మా ఊరు గ్రామసభలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మున్సిపల్ కమిషనర్ సీహెచ్.వెంకటేశ్వరరావు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ అడబాల కుమారస్వామి, స్వచ్ఛ సర్వేక్షణ జిల్లా సభ్యుడు సువర్ణరాజు తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమాల్లో వైస్ ఛైర్మన్ యార్లగడ్డ రవిచంద్రప్రసాద్, కౌన్సిలర్లు మన్యం చంద్రరావు, లక్ష్మీభ్రమారాంబ , కంచర్ల సుష్మామోహిని, పోలిపల్లి హైమావతి, వట్టికూటి గోపాలరావు, కోడెల అర్జునరావు, వెటర్నరీ సహాయ సంచాలకుడు డాక్టర్ వై.శ్రీనివాసరావు, అడిషినల్ ఎస్ఐ కె.లక్ష్మీ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నళిని, హెచ్‌ఎం. సాయిరామకృష్ణ పాల్గొన్నారు.

అభివృద్ధికి ప్రజల సహకారం అవసరం

పెద్దాపురం రూరల్, జనవరి 4: అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని మున్సిపల్ ఛైర్మన్ రాజా సూరిబాబు రాజు పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని 13, 14, 15, 16 వార్డుల్లో గురువారం నిర్వహించిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ప్రజా సంక్షేమం టీడీపీ ప్రభుత్వానికే సాధ్యమన్నారు. ఆర్డీవో వి.విశ్వేశ్వరరావు మాట్లాడుతూ జన్మభూమి మాఊరు కార్యక్రమం ద్వారా ప్రజలకు ప్రభుత్వపథకాలపై అవగాహన కల్పిస్తారన్నారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలు, పింఛన్లు, రేషన్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమలో వైస్ ఛైర్మన్ కొరుపూరి రాజు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు సత్యనారాయణ (సత్తిబాబు), కౌన్సిలర్లు కందుల ఝాన్సీలక్ష్మీ, అనివిళ్ల లక్ష్మీ వెంకట నాగమణి, రాయవరపు వరలక్ష్మీ, సయ్యద్ బీబీ అమీనా రావులపర్తి విజయ్‌ప్రకాష్, కమిషనర్ బీఆర్ శేషాద్రి పాల్గొన్నారు.





పెద్దాపురంలో మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, సామర్లకోటలో సామూహిక అన్న ప్రాసనలు చేస్తున్న దృశ్యం

ప్రజా సంక్షేమం టీడీపీతోనే సాధ్యం

పెద్దాపురం రూరల్, జనవరి 4 : అభివృద్ధి, సంక్షేమాన్ని కోరుకునేది టీడీపీ ప్రభుత్వమేనని ఏఎంసీ ఛైర్మన్ ముత్యాల వీరభద్రరావు (రాజబ్బాయి) పేర్కొన్నారు. మండలంలోని కాండ్రకోటలో గుడా డైరెక్టర్ ఎలిశెట్టి నాని ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ఆయన మాటాడారు. ప్రజా సంక్షేమ పాలనకు ప్రజలు టీడీపీకి పట్టం కట్టాలన్నారు. అనంతరం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. చంద్రన్న సంక్రాంతి కానుకలు, రేషన్ కార్డులు, పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుడాల రమేష్, అన్నవరం ధర్మకర్తల మం డలి సభ్యుడు కందుల విశ్వేశ్వరరావు, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ గవరసాన శివరామకృష్ణ, తెలుగు యువత జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి గవరసాన రాజశేఖర్, సర్పంచ్ కుంచే గాంధీ, ఉపసర్పంచ్ ఎలిశెట్టి చక్రప్రకాష్ పాల్గొన్నారు.

సమాచారం

పెద్దాపురంలో నేడు రక్తదాన శిబిరం

పెద్దాపురం రూరల్ , జనవరి 4 : స్థానిక మరిడమ్మ అమ్మవారి సత్రంలో ఈ నెల 5న మాజీ ఎమ్మెల్యే తోట గోపాలకృష్ణ జ్ఞాపకార్థం రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు వైసీపీ పెద్దాపురం నియోజకవర్గ కోఆర్డినేటర్ తోట సుబ్బారావు నాయుడు తెలిపారు. ఈ శిబిరాన్ని వైసీపీ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు ప్రారంభిస్తారని చెప్పారు. రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు.

జి.రాగంపేటలో వ్యాసరచన పోటీలు

పెద్దాపురం రూరల్, జనవరి 4 : ఈ నెల ఏడవ తేదీన మండల పరిధిలోని జి.రాగంపేటలో పరిపూర్ణా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చిన్నారులకు స్వామి వివేకానంద జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు సంఘ అధ్య క్షుడు మోటూరి వీరబాబు తెలిపారు. వేమన పద్యాలపై కూడా పోటీలు నిర్వహి స్తామన్నారు. వివరాలకు 9493839665, 9666883543 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.



వ్యక్తిగత మరుగుదొడ్ల అక్రమాలపై జేసీకి ఫిర్యాదు

పెద్దాపురం రూరల్, జనవరి 4 : మండల పరిధిలోని కట్టమూరులో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో అక్రమాలు జరిగాయని వైసీపీ నాయకులు రంగనాథం శ్రీనివాసరావు, పెంట విజయకుమార్, నల్లల గోవిందు, మాదిరెడ్డి సత్తిబాబు జేసీ మల్లిఖార్జునకు గురువారం జన్మభూమి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. గ్రామంలో నిర్మించిన వ్యకిగత మరుగుదొడ్లు నాణ్యత లేకుండా నిర్మించడంతోపాటు, లబ్ధిదారుల నుంచి రూ.రెండు వేలు వసూలు చేశారన్నారు. ఫిర్యాదు చేసినా స్థానిక అధికారులు పట్టించుకోలేదన్నారు. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపిస్తామని జేసీ వారికి నచ్చచెప్పారు. అనంతరం ఎంపీడీవో వసంతమాధవితో వాగ్వాదానికి దిగారు. ఫిర్యాదు చేసినా ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శి ఎస్.వెంకటరమణను పిలిచి విషయం తెలుసుకున్నారు. మరుగుదొడ్ల నిర్మాణాలపై వివరాలను అందజేయాలని కార్యదర్శిని ఆదేశించారు. అనంతరం పరిస్థితి సద్దుమణిగింది.

● సినిమా గైడ్

సామర్లకోట:

జయలక్ష్మి-1	ఒక్క క్షణం
జయలక్ష్మి-2	2 కంట్రీస్
సత్యకృష్ణ	ఆక్సిజన్
విఘ్నేశ్వర	ఎంసీఏ

పెద్దాపురం:

లలిత	స్పైడర్
శ్రీలలిత	కథలో రాజకుమారి
శోభ	స్పైడర్
వీరభద్ర	జై లవకుశ

సామర్లకోటలో స్వచ్ఛ సర్వేక్షణ ర్యాలీ

సామర్లకోట జనవరి 4: స్వచ్ఛాంధ్రప్రదేశ్, స్వచ్ఛ సర్వేక్షణ కార్యక్రమాల విస్తృత ప్రచారంలో భాగంగా గురువారం అయోధ్య రామపురం మున్సిపల్ హైస్కూల్ నుంచి జన్మభూమి మా ఊరు అధికారులు, ప్రజాప్రతినిధులు ర్యాలీ నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రతకు మున్సిపల్ అధికారులు చేస్తున్న కృషికి సహకరించాలని ఛైర్‌పర్సన్ మన్యం పద్మావతి, మున్సిపల్ కమిషనర్ సీహెచ్. వెంకటేశ్వరరావులు పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో అధిక సం ఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఐ.శారద ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి జన్మభూమి మా ఊరు కార్యక్రమాలపై ప్రజలలో అవగాహన కల్పించారు.



సామర్లకోటలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

'పాఠశాల వసతులపై ప్రత్యేక దృష్టి'

పెద్దాపురం రూరల్, జనవరి 4 : ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు జిల్లా అకడమిక్ మోనటరింగ్ అధికారి బీవీవీ సుబ్రహ్మణ్యం అన్నారు. మండల పరిధిలోని కట్టమూరులో పాఠశాలలను ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తునట్లు చెప్పారు. ముఖ్యంగా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను నిర్వహిస్తారని తెలిపారు. మధ్యాహ్న భోజనం, యూనిఫామ్స్ ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. అసిస్టెంట్ మోనిటరింగ్ అధికారి చామంతి నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులకు ఇంగ్లిషు మీడియంతో పాటు పలు అంశాలపై శిక్షణ ఇస్తామన్నారు. పాఠశాలలను మోడల్ పాఠశాలలుగా తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జీవీఆర్ దుర్గాప్రసాద్, హెచ్‌ఎం పీవీవీ సత్యనారాయణ, ఉపాధ్యాయులు కళాకుమారి, బాపేశ్వరరావు, తుక్కయ్య, మిరియాల జయశ్రీ పాల్గొన్నారు.



కట్టమూరు ఎస్సీ పాఠశాలలో తనిఖీ చేస్తున్న ఏఎంవో సుబ్రహ్మణ్యం

లక్ష్య విద్యాసంస్థలో క్రీడోత్సవాలు

సామర్లకోట జనవరి 4 విద్యార్థులలో పట్టుదలను సృజనాత్మకతను వెలికి తీసుకొచ్చేందుకు శుక్రవారం నుంచి క్రీడోత్సవాలు నిర్వహించనున్నట్లు లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్ విద్యా సంస్థల ప్రిన్సిపాల్ సత్యకీ బెనర్జీ ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడా పోటీల ప్రారంభ కార్యక్రమాలకు ఎన్‌సీసీ కెప్టెన్ డి.శ్రీనివాసరావు హాజరుకానున్నట్లు చెప్పారు. సుమారు 37 అంశాలలో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు ప్రిన్సిపాల్ చెప్పారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి

పేదలందరికీ ప్రభుత్వ పథకాలు

సామర్లకోట జనవరి 4: ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు నేరుగా అందించేందుకు జన్మభూమి మా ఊరు గ్రామసభలను ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు ప్రత్యేకాధికారి రాజశేఖర్ పేర్కొన్నారు. సామర్లకోట మండలం, జి.మేడపాడు, గోలివారి కొత్తూరు గ్రామ పంచాయతీల వద్ద గురువారం ఎంపీడీవో బి.నాగేశ్వరరావు, తహసీల్దార్ ఎల్.శివకుమార్‌ల ఆధ్వ ర్యంలో గ్రామసభలు జరిగాయి. ముఖ్య అతిథులుగా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పాలకుర్తి శ్రీనుబాబు, సర్పంచ్‌లు బి.సూర్యకుమారి, గోలి బృందావణిలు పాల్గొన్నారు. అనంతరం జాబ్‌కార్డులు, చంద్రన్న బీమా కార్డులను పంపిణీ చేశారు. ఐకేపి ఏపీఎం జగదీశ్వరి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉప కార వేతనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ గొడత మార్త, ఎంపీ టీసీ సభ్యులు పాలకుర్తి వీరలక్ష్మి, ఉగ్గిన సూర్యభాస్కరరావు, కంచుమర్తి రాజన్న, సొసైటీ అధ్యక్షులు పాలకుర్తి రవిబాబు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ వైస్ ఛైర్మన్ పాలకుర్తి బ్రహ్మాజీరావు, తోటకూర శ్రీనివాస్, నలమాటి రాజు, పాలకుర్తి యశ్వంత్, గుండపునీడి రామన్నదొర, కార్యదర్శి రామకృష్ణ, ఈవోపీఆర్డీ జగ్గారావు పాల్గొన్నారు.



పరిశీలిస్తున్న ట్రైనీ కలెక్టర్

ఉపాధి శిక్షణ పరిశీలించిన ట్రైనీ కలెక్టర్

సామర్లకోట జనవరి 4: సామర్లకోట టీటీడీసీ ఆవరణలో డీడీయూజీ డీఆర్‌డీఏ సంయుక్త ఆధ్వర్యంలో యువతకు నిర్వహిస్తున్న ఉపాధి శిక్షణా తరగతుల తీరును ట్రైనీ కలెక్టర్ ఆనంద్ గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. యువత ప్రస్తుత సమాజంలో ఉపాధి అవకాశాలను మరింత పెంపొందించుకొనేలా అధునాతన శిక్షణను అందించాలని ట్రైనీ కలెక్టర్ నిర్వాహకులకు సూచించారు.శిక్షణార్థులకు అందిస్తున్న ఉచిత భోజన వసతి సదుపాయాలు రుచి, సుచి నాణ్యతతో అందించాలని ట్రైనీ కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా ఫ్యాకల్టీ ప్రసాద్ పాల్గొన్నారు.



వీరవల్లిపాలెంలో వాలీబాల్ పోటీలు

అయినవిల్లి, జనవరి 4: వీరవల్లిపాలెంలో అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్(ఆప్టా) ఆధ్వర్యంలో స్థానిక జడ్పీ హైస్కూల్‌లో వాలీబాల్ పోటీలు నిర్వహించారు. గురువారం ఎంపీపీ సలాది పుల్లయ్యానాయుడు పోటీలను ప్రారంభించారు. గురువారం నుంచి శనివారం వరకు పోటీలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గంగుమళ్ల అన్నపూర్ణ, స్కూల్‌కమిటీ చైర్మన్ సలాది నాగభూషణం, సర్పంచ్ పచ్చిమాల బేబీకుమారి, ఎం.గణపతి పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమంతో ప్రగతిపథంలో ప్రభుత్వం

» ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి » నియోజకవర్గంలోని పలు మండలాల్లో జన్మభూమి-మా ఊరు గ్రామసభలు

పి.గన్నవరం, జనవరి 4: ప్రతి నియోజకవర్గం అభివృద్ధితోపాటు సంక్షేమాన్ని కూడా సమతుల్యంగా చేసుకుంటూ ప్రభుత్వం ప్రగతిపథంలో దూసుకుపోతోందని ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి అన్నారు. పోతవరం గ్రామపంచాయతీ వద్ద గురువారం జన్మభూమి మా ఊరు కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి సర్పంచ్ గుత్తుల దాసు అధ్యక్షత వహించగా, ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తొలుత ప్రతిజ్ఞ, చంద్రబాబు ప్రసంగం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు వివరించడంతోపాటు లబ్ధిదారులకు రేషన్‌కార్డులు అందించారు. ఎంపీపీ పాఠశాల విద్యార్థులు ఎంపీడీవో ఎం.ప్రభాకరరావు, ఎంఈవో కె.ఎలీనా ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ ర్యాలీ నిర్వహించారు. ముంగండ గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ నేలపూడి చిట్టికుమారి అధ్యక్షతన జన్మభూమి మా ఊరు కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఇటీవలే ట్రైబల్ మార్కెట్‌లో వినియోగదారుల ప్రవర్తనపై డాక్టరేట్ సాధించిన చక్రవర్తిని ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. పోతవరంలో నిర్మించిన గ్రామపంచాయతీ నూతన భవనాన్ని ఎమ్మెల్యే నారాయణమూర్తి ప్రారంభించారు. సర్పంచ్, పాలకవర్గసభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. సర్పంచ్ గుత్తుల దాసును ఓడీఎఫ్ గ్రామంగా తీర్చిదిద్దినందుకు ఎంపీడీవో ప్రభాకరరావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ రసూల్, ప్రత్యేకాధికారి భీష్మానందం, జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షుడు పులపర్తి రవికుమార్, తహసీల్దార్ సునీల్‌బాబు, ఏడీఏ బి.నాగకుమార్, ఎంపీటీసీలు కుసుమ లక్ష్మి, పిండి వరదరాజు, పెచ్చెట్టి దుర్గమ్మ, జి.చంటి, ముచ్చర్ల సాయి, ఎన్X . దుర్గారావు, కట్టా అబ్బు, చొల్లంగి సత్తిబాబు, శేరుశ్రీనుబాబు, ఎం.రాజేశ్వరి, తోట రామకృష్ణ, కొండా వెంకటేశ్వరరావు, కార్యదర్శులు సత్యనారాయణ, ఎస్.దుర్గాశ్రీను, పెచ్చెట్టి వెర్రియ్య పాల్గొన్నారు.



అంబాజీపేటలో పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే



అయినవిల్లిలో జన్మభూమి మా ఊరు సమావేశం

అంబాజీపేటలో.. వక్కలంక, కముజువారిలంక గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాలు ఆయా సర్పంచ్‌లు యనమదల పద్మావతి, నాగాబత్తుల మహాలక్ష్మి అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణమూర్తి మాట్లాడుతూ జన్మభూమి-మా ఊరులో వచ్చిన ధరఖాస్తులు సత్వరమే పరిష్కరించే విధంగా నాయకులు, అధికారులు కృషిచేయాలని జన్మభూమి కార్యక్రమాలకు మహిళా శక్తి సంఘాలు, మహిళలు, లబ్ధిదారులు హాజరయ్యేలా చూడాలని ఆదేశించినా అధికారులు మాత్రం విఫలమవుతున్నారన్నారు. వక్కలంకలో పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎంఈవో ఎం.సుభాష్‌బాబు ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. గర్భిణీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ దాసరి సత్యనారాయణ, జడ్పీటీసీ బొంతు పెదబాబు, ఆత్మా కమిటీ చైర్మన్ పబ్బినీడి రాంబాబు, ఎంపీడీవో టి.ఎస్.విశ్వనాధ్, ఎంపీటీసీ కుడుపూడి పద్మ, సొసైటీ అధ్యక్షుడు గణపతి వీరరాఘవులు, నాయకులు యనమదల రాజబాబు, మట్టపర్తి భారతి పాల్గొన్నారు.



పి.గన్నవరంలో సర్పంచ్ దాసును సన్మానిస్తున్న ఎమ్మెల్యే

అయినవిల్లిలో.. మండలంలో కె.జగన్నాథపురం, మాగాం గ్రామాల్లో జన్మభూమి మా ఊరు కార్యక్రమం ఆయా గ్రామసర్పంచ్‌లు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ సలాది పుల్లయ్యానాయుడు మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారానికి జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని అన్నారు. ఈ సందర్భంగా గ్రామసభల్లో ఆరోగ్యశిబిరాలు, పశువైద్య శిబిరాలు ఏర్పాటుచేసి సేవలందించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అధికారులు ప్రజల నుంచి వచ్చిన వినతులు స్వీకరించారు. సమావేశంలో ఎంపీపీ సలాది పుల్లయ్యనాయుడు, జడ్పీటీసీ గంగుమళ్ల అన్నపూర్ణ, సర్పంచ్‌లు వేటుకూరి రమాదేవి, మోర్త సత్తిబాబు, సయ్యపరాజు సత్యనారాయణరాజు, మద్దాల సుబ్బారావు, తహసీల్దార్ వి.సుస్వాగతం, ప్రత్యేకాధికారి కె.విజయభాస్కరరెడ్డి, ఎంపీడీవో బండారు సూరన్న, మండల టీడీపీ అధ్యక్షుడు చిట్టూరి శ్రీనివాస్, నేదునూరి వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

సమాచారం

'మహాపాదయాత్రను విజయవంతం చేయాలి'

మామిడికుదురు/ అంబాజీపేట, జనవరి 4: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీ నుంచి మహాపాదయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పీసీసీ ఉపాధ్యక్షుడు ఏజేవీబీ మహేశ్వరరావు పిలుపునిచ్చారు. మామిడికుదురులో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 7వ తేదీ ఉదయం 10 గంటలకు ధవళేశ్వరంలోని కాటన్ విగ్రహం నుంచి ఈ పాదయాత్రను పాండిచ్చేరి ముఖ్యమంత్రి నారాయణస్వామి ప్రారంభిస్తారని తెలిపారు. పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో జరిగే ఈపాదయాత్రలో అన్ని నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పోలవరం ప్రాజెక్టు గురించి నిర్వహించే ఈపాదయాత్ర 54 కి.మీ. సాగి పోలవరంలో 10వతేదీన ముగుస్తుందని తెలిపారు. 10న పోలవరంలో పార్టీ నాయకులు, పోలవరం నిర్వాసితులతో నిరాహారదీక్ష చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిధి ముషిణి రామకృష్ణారావు, మండలాధ్యక్షుడు బొరుసు నరసింహమూర్తి, తులా ఆది, వేగిపండు, అప్పన రామకృష్ణ, గెడ్డం వెంకటేశ్వరరావు, ములపర్తి మోహనరావు, ఆదుర్తి నారాయణమూర్తి, మాచవరపు శివన్నారాయణ, మహ్మద్ ఇస్మాయిల్ పాల్గొన్నారు.

'జగన్ రాకతోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి'

పి.గన్నవరం, జనవరి 4: రాబోయే రోజుల్లో జగనన్న ప్రభుత్వం వస్తుందని, అప్పుడే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని వైసీపీ కోఆర్డినేటర్ కొండేటి చిట్టిబాబు అన్నారు. ఊడిమూడిలో గురువారం రచ్చబండ, పల్లెనిద్ర కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలకు వివరించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో విప్పర్తి వేణుగోపాలరావు, దొమ్మేటి శివరామన్, పితాని నరసింహారావు, మెల్లం మహాలక్ష్మిప్రసాద్, యన్నాబత్తుల ఆనంద్, కుడుపూడి సత్తిబాబు, బూడిద వరలక్ష్మి, గుత్తుల మధు, సత్యనారాయణ, జె.అరుణచల నాయుడు, చిట్టాల ఆర్యశ్రీను, కుసుమ వెంకటేశ్వరరావు, కొండేటి వెంకటేశ్వరరావు, అరిగెల బాబి, ఆనందరావు పాల్గొన్నారు.



● సినిమా గైడ్

తాటిపాక:	
శ్రీనివాసా	టైగర్ జిందా హై
శ్రీలక్ష్మి	ఎంసీఏ
పద్మప్రియ	పడిపోయానే
	నీ మాయలో
వెంకటేశ్వర	ఇఈ
అన్నపూర్ణ	హలో
అంబాజీపేట:	
వీరభద్ర	ఒక్కక్షణం

దాళ్వాకు నీటి ఎద్దడి రాకుండా చూస్తాం

» ఇరిగేషన్ ఎస్ఈ కృష్ణారావు » ప్రధాన పంటకాల్వను పరిశీలన

మామిడికుదురు, జనవరి 4: దాళ్వాసాగుకు నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకుంటామని ఇరిగేషన్ ఎస్ఈ ఎన్.కృష్ణారావు చెప్పారు. గురువారం ఆయన మామిడికుదురులోని ప్రధాన పంటకాల్వను పరిశీలించారు. మానకపాలెంకు చెందిన రైతులు యాండ్ర వీరబాబు, భూపతి దామోదరరావు, మెండా ఆదినారాయణ, నయినాల పాపారావు పంటకాల్వ దుస్థితిని ఎస్ఈకి వివరించారు. ప్రధాన పంటకాల్వ అంతా అధ్వానంగా తయారైందని, తాగునీరందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పారు. మాకనపాలెం వంతెన వద్ద కాల్వ చెత్తాచెదారంతో పూడుకుపోయిందని, కింద ఆయకట్టుకు నీరు వెళ్లడంలేదని, ఆ ప్రదేశానికి ఎస్ఈని తీసుకెళ్లి పరిస్థితిని వివరించారు. ఈ సందర్భంగా సెంట్రల్ డెల్టాకు 1900 క్యూసెక్కుల నీరు విడిచిపెడుతున్నామని, ఇంకా అవసరమైతే మరో వంద క్యూసెక్కుల నీరు విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. శివారు ప్రాంతాలకు సాగునీరు అందనట్లయితే డ్రైన్లకు క్రాస్‌బండ్‌లు వేసి ఇంజన్ల ద్వారా పంటకాల్వల్లోకి నీరుతోడి సమస్య పరిష్కరించేలా కృషిచేస్తామన్నారు. పంటకాల్వలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అంతేకాకుండా ఈసీజన్‌లో కొబ్బరి, అరటితోటలకు నీరుతోడుకున్నట్లయితే కేసులు పెడతామని హెచ్చరించారు. మామిడికుదురులోని ప్రధాన పంటకాల్వపైన వెళుతున్న ఆర్‌డబ్ల్యూఎస్ పైపులైన్‌ను మార్చి సాగునీటి ప్రవాహానికి ఇబ్బంది లేకుండాచూడాలని సంబంధిత ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్య పరిష్కరించాలని సూచించారు. ఎస్ఐతోపాటు డీఈ జి.శ్రీనివాసరావు, ఏఈ వై.కిశోర్‌బాబు, రైతులు పాల్గొన్నారు.

వృథాగా పోతున్న తాగునీరు

పి.గన్నవరం, జనవరి 4: పి.గన్నవరం-అమలాపురం ప్రధానరహదారి పోతవరం వద్ద రోడ్డు చెంతనే తాగునీరు పైపులైన్ లీకై నీరు వృథాగా పోతోంది. పి.గన్నవరం ప్రధాన పంటకాల్వనుంచి ముంగండ తాగునీటి ప్రాజెక్టుకు ప్రధాన పైపులైన్ ద్వారా నీరు వెళుతూ ఉంటుంది. అయితే పోతవరం వద్ద ప్రధాన రోడ్డు చెంతనే పైపులైన్‌కు లీక్ ఏర్పడి నీరు పైకి వచ్చింది. దీంతో నీరు వృథాగా డ్రైన్‌లోకి పోతోంది. గతంలో కూడా పలుమార్లు ఈ సమీపంలో లీకేజీలు ఏర్పడినట్టు స్థానికులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి లీకేజీలకు మరమ్మతులు నిర్వహించాలని కోరుతున్నారు.



పోతవరం వద్ద వృథాగా పోతున్న తాగునీరు

పనితీరు మార్చుకోకుంటే చర్యలు తప్పవు

» డీఎంఅండ్‌హెచ్‌వో చెంచయ్య » నగరం పీహెచ్‌సీ సిబ్బందిపై ఆగ్రహం

మామిడికుదురు, జనవరి 4: నగరం పీహెచ్‌సీ సిబ్బంది పనితీరు మార్చుకోకుంటే చర్యలు తప్పవని జిల్లా వైద్యాధికారి ఎం.చెంచయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన పీహెచ్‌సీని సందర్శించి రికార్డులను పరిశీలించారు. పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ సభ్యుడు కొల్లాబత్తుల వెంకటరమణ డిసెంబరు 31వ తేదీన సిబ్బంది నిర్లక్ష్యం వల్ల పురిట్లోనే పసిబిడ్డ చనిపోయాడని డీఎం అండ్‌హెచ్‌వో దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై విచారణ చేసి నివేదికను ఇవ్వాలని అడిషనల్ డీఎంఅండ్‌హెచ్‌వో సీహెచ్ పుష్కరరావును ఆదేశించారు. అనంతరం పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలించి సక్రమంగా లేవని, అధికారుల పనితీరు బాగోలేదని మండిపడ్డారు. రెండు నెలల్లో ఎన్ని ప్రసవాలు చేయించారని సిబ్బందిని అడగగా, నవంబరులో రెండు, డిసెంబరులో నాలుగు ప్రసవాలు చేయించినట్టు సిబ్బంది తెలపడంతో ఆగ్రహం వ్యక్తంచేసి పీహెచ్‌సీలో ఏవిభాగం వారు తమ పనిని సక్రమంగా నిర్వర్తించడంలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. సిబ్బంది సమయపాలన పాటించడంలేదని, ఇష్టానుసారంగా విధులకు హాజరవుతారని అన్నారు. పనితీరు మార్చుకోకుంటే చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. 31వ తేదీన జరిగిన ప్రసవంలో చనిపోయిన సంఘటనకు సంబంధించి ఫిర్యాదుచేయాలని సంబంధిత వారికి సూచించారు. డీఎంఅండ్‌హెచ్‌వో వెంట కాశిన ప్రభాకర్, సిబ్బంది ఉన్నారు.



నగరం పీహెచ్‌సీని తనిఖీ చేసి వివరాలు అడుగుతున్న జిల్లా వైద్యాధికారి ఎం.చెంచయ్య

14న పూర్వవిద్యార్థుల సమ్మేళనం

అంబాజీపేట, జనవరి 4: స్థానిక జడ్పీ హైస్కూల్‌లో 1972లో పదోతరగతి చదివిన విద్యార్థుల సమ్మేళనం ఈ నెల 14న నిర్వహించనున్నట్లు ఫ్రెండ్స్ అసోషియేషన్ కార్యదర్శి నాగాబత్తుల నరసింహమూర్తి తెలిపారు. మాచవరంలో అసోషియేషన్ అధ్యక్షుడు యండమూరి ఫణీంద్రనాథ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. వివిధ హోదాల్లో పనిచేసి పదవి విరమణ పొందిన వారికి సన్మానం, పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామన్నారు. సమావేశంలో కోశాధికారి మేడిద కాశీవిశ్వనాధం, సయ్యద్ వలీ, యర్రంశెట్టి బలరామమూర్తి, కొత్తూరి నరసింహమూర్తి, బోనగిరి రామచంద్రమూర్తి, కొల్లూరి బుచ్చిబాబు పాల్గొన్నారు.

'రిమోట్ సెన్సింగ్-సమ్ సొసైటల్ అప్లికేషన్స్' పై నేడు ఉపన్యాస సభ

జేఎన్టీయూకే, జనవరి 4: జేఎన్టీయూ అలూమ్ని ఆడిటోరియంలో రిమోట్ సెన్సింగ్-సమ్ సొసైటల్ అప్లికేషన్స్ అంశంపై శుక్రవారం ఉపన్యాస సభ నిర్వహించనున్నట్టు పీఆర్వో ప్రొఫెసర్ సాయిబాబు తెలిపారు. ఈ సభ ఎడ్ల శేషయ్య, సత్యగంగాబాయి మెమోరియల్ ట్రస్టు, జేఎన్టీయూకే ఎన్.ఎస్.ఎస్. విభాగం ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ మాజీ డైరెక్టర్ పద్మశ్రీ బీఎల్ దీక్షితులు ముఖ్య వక్తగా, జేఎన్టీయూకే ఉప కులపతి ప్రొఫెసర్ వీఎస్ఎస్ కుమార్ గౌరవ అతిథిగా పాల్గొంటారన్నారు.

సమాచారం

హెచX ఎంలతో సమావేశం



ప్రధానోపాధ్యాయులతో సమావేశంలో అదనపు కమిషనర్,మేనేజర్

7న జన్మభూమి 5కె రన్

కార్పొరేషన్, జనవరి 4: జన్మభూమిలో భాగంగా నగర ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు నిర్వహిస్తున్న 5కే రన్‌ను విజయవంతం చేయాలని అదనపు కమిషనర్ వై.శ్రీనివాసరావు కోరారు. గురువారం సాయంత్రం కార్పొరేషన్ సమావేశ హాలులో నగర పరిధిలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఆయన సమావేశమయ్యారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ నెల 7న కాకినాడ టూటౌన్ పోలీసు స్టేషన్ నుంచి జగన్నాథపురం వరకు నిర్వహించే ర్యాలీలో విద్యార్థులు పాల్గొనేలా చూడాలన్నారు. ప్రజలు కూడా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ 5కె రనX , 2కె రనX ల ఉద్దేశం.. ప్రజలందరూ ఒకచోట చేరి సమైఖ్యత చాటడం, రెండవది ఆరోగ్యం చేకూరుతుంది. ప్రతిరోజు వ్యాయామం చేయాలనే భావన కలుగు తుంది. పరుగు లేదా నడక ఈ రెండు నిత్యం చేస్తుంటే ఆసుపత్రుల్లో అడుగు పెట్టాల్సిన అగత్యమే రాదని నిర్వాహకులు చెబుతున్నారు. సమావేశంలో మేనేజర్ కర్రి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఏఎస్పీ దామోదర్

కిరణ్ కంటి ఆసుపత్రిలో రక్తదాన శిబిరం

కాకినాడ రూరల్, జనవరి 4: కాకినాడ రూరల్ మండలం కొత్తూరు జంక్షన్ సమీపంలోని కిరణ్ కంటి ఆసుపత్రిలో సిల్వర్ జూబ్లీ వేడుకల్లో భాగంగా గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. దీనిని ఏఎస్పీ దామోదర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. 219 మంది రక్తదానం చేశారని కిరణ్ కంటి ఆసుపత్రి ఎండీ డాక్టర్ సంకురాత్రి చంద్రశేఖర్ తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ కామరాజు, మంజరి ఫౌండేషన్ వలంటీర్లు పాల్గొన్నారు.

రారండోయ్.. మంచినీరు వచ్చింది!

16 గ్రామాల ప్రజలకు తీరిన కష్టాలు

పండూరు రక్షిత తాగునీటి పథకం విస్తరణ పూర్తి
రేపు ప్రారంభించనున్న మంత్రి లోకేష్



సర్పవరం జంక్షన్, జనవరి 4: గ్రామీణ ప్రజల దాహార్తి తీర్చేందుకు తొమ్మిదేళ్ల క్రితం నిర్మించిన పండూరు రక్షిత తాగునీటి పథకం విస్తరణ పనులు పూర్తయ్యాయి. దీనిని ప్రారంభించేందుకు రాష్ట్ర ఐటీ, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి నారా లోకేష్ శనివారం కాకినాడ రూరల్ నియోజకవర్గ పర్యటనకు వస్తుండటంతో అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. తొమ్మిదేళ్లుగా సురక్షిత తాగునీటి కోసం ఎదురు చూస్తున్న గ్రామీణ ప్రజానీకం ఈ ప్రారంభోత్సవం కోసం ఎంతో ఆసక్తితో ఎదురుచూస్తున్నారు.

రూ.15 కోట్లతో పూర్తయిన విస్తరణ పనులు

కాకినాడ రూరల్ మండల పరిధిలో సుమారు 1,74,500 మంది జనాభా నివసిస్తున్నారు. తీర ప్రాంత గ్రామాలు అధికంగా ఉండటం, తాగునీటి సమస్య తీవ్రంగా ఉండటంతో ప్రజల దాహార్తి తీర్చేందుకు పైలట్‌ప్రాజెక్టుగా పండూరులో సూర్యారావుపేట సమగ్ర రక్షిత తాగునీటి పథకాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది. పథక నిర్మాణం కోసం ఫేజ్-1లో రూ.5 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో ఆర్‌డబ్ల్యూ ఎస్, శానిటేషన్ ఆధ్వర్యంలో పండూరులో తాగునీటి పథకాన్ని నిర్మించారు. తొలుత తీర ప్రాంత గ్రామాలైన వలసపాకల, సూర్యారావుపేట, పి.వెంకటాపురం, తమ్మవరంలకు పండూరు నుంచి తాగునీటిని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు సరఫరా చేశారు. పథక విస్తరణ పనులకు నిధులు మంజూరు కాకపోవడంతో రిజర్వాయర్‌లోకి చిత్రాడ-చంద్రంపాలెం నుంచి గోదావరి కాలువ నుంచి నీటిని పంపింగ్ చేసే అవకాశం లేకపోవడంతో కాలువ ద్వారా వచ్చే నీటినే రిజర్వాయర్‌లో నిల్వ ఉంచి, ఆ నీటినే క్లోరినేషన్ చేసి సరఫరా చేసేవారు. నీరు బురద రంగులో ఉండటంతో నాలుగు గ్రామాల ప్రజలు వినియోగించడం మానేశారు. వాడకం నీరుగా ఉపయోగించేవారు. ఈ పథక నిర్వహణ కోసం ఆర్‌డబ్ల్యూఎస్ ఏటా రూ.4 కోట్లు కాంట్రాక్టరుకి చెల్లించేంది. తాగునీటి పథక విస్తరణ పనుల కోసం 2010లో రూ.5 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ నిధులు ఏమాత్రం సరిపోకపోవడంతో పనులు మూడేళ్లపాటు ముందుకెళ్లలేదు. దాంతో మరలా 2012లో రూ.10 కోట్లు కేటాయించింది. రెండో దశలో మంజూరైన మొత్తం రూ.15 కోట్లతో తాగునీటి పథక విస్తరణ పనులకు 2013 సంవత్సరంలో అప్పటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి శంకుస్థాపన చేసినా పలు సాంకేతిక కారణాలు తలెత్తాయి. ఈలోగా సార్వత్రిక ఎన్నికలు రావడంతో పనులు మందుకెళ్లకక నిధులు వెనక్కెళ్లిపోయాయి. ఎన్నికల అనంతరం రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి కృషితో వెనక్కెళ్లిపోయిన నిధులను రప్పించి,పథక విస్తరణ పనులకు 2015సెప్టెంబరులో పునఃప్రారంభించారు.

ఇలా విస్తరణ... తాగునీటి పథకం విస్తరణ, పైపులైన్ల నిర్మాణం, రిటైనింగ్‌వాల్ నిర్మాణం, స్లంప్, రిజర్వాయర్ లోపల,చుట్టూ పలకలతో ప్లాంకులు ఏర్పాటు చేశారు. అదనపు మోటార్లు ఏర్పా టు చేశారు. చిత్రాడ గోదావరి నుంచి పండూరు రిజర్వాయర్‌లోకి సుమారు 8.5 కిలోమీటర్ల మేర ప్రధాన పైపులైన్ వేశారు. ఈ పైపులైన్ ఏర్పాటులో నేషనల్ హైవే అథారిటీస్, రహదారులు భవనాల శాఖలతో సాంకేతిక ఇబ్బందులు తలెత్తడంతో పైపులైన్ నిర్మాణ పనులు పూర్తి చేయడంలో తీవ్ర జాప్యం చోటుచేసుకుంది. ఎట్టకేలకు ఈ సమస్య కూడా పరిష్కారం కావడంతో ఇటీవలే పైపులైన్ నిర్మాణ పనులను పూర్తి చేశారు. మండల పరిధిలో ఉన్న 16 గ్రామాల ప్రజలకు తాగునీరందించేందుకు పండూరు నుంచి పైపులైన్ నిర్మాణ పనులను అధికారులు పూర్తి చేయగలిగారు. ఇటీవలే అన్ని పనులు పూర్తి చేసి ట్రయల్ రన్ నిర్వహించారు. అది విజయవంతం కావడంతో పండూరు తాగునీటి పథకాన్ని శనివారం మంత్రి నారా లోకేష్‌తో ప్రారంభింపచేసేందుకు నిర్ణయించారు.



రిజరాయర్ వద్ద నిర్మాణ పనులు

మంత్రి లోకేష్ రావడం అదృష్టం: రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి

పండూరు రక్షిత తాగునీటి పథకాన్ని శనివారం పంచాయతీరాజ్, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌తో ప్రారంభం చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీ మేరకు టీడీపీ ప్రభుత్వ హయాంలో రూ.15 కోట్లు మంజూరు చేయించి, ప్రతిష్టాత్మకంగా పథకాన్ని పూర్తి చేయించి జాతికి అంకితం చేయడం ఆనందంగా ఉంది. తొలుత సీఎం చంద్రబాబుతో ప్రారంభించాలనుకున్నాం. వీలుకాకపోవడంతో మంత్రి లోకేష్‌తో చేయించడం అదృష్టంగా భావిస్తున్నాం.

ఓహెచ్‌బీఆర్‌తో నేరుగా 16 గ్రామాలకు తాగునీరు సరఫరా: వెంకటచౌదరి, డీఈ, ఆర్‌డబ్ల్యూఎస్

ఓవర్ హెడ్ బేలెన్సింగ్ రిజర్వాయర్ (ఓహెచ్‌బీఆర్)ని ఆధునిక పరిజ్ఞానంతో నిర్మించాం. రెండు లక్షల లీటర్ల సామర్థ్యంతో ఏర్పాటు చేసిన దీనివల్ల ఒకేసారి ఇక్కడ వాల్ విప్పగానే 16 గ్రామాల ఓవర్ హెడ్ ట్యాంకులకు పంపింగ్ చేయకుండానే నీరు ఎక్కుతుంది. మైనర్ పనులు మినహా అన్ని ఆధునికీకరణ పనులు పూర్తి అయ్యాయి. పండూరు రిజర్వాయర్ నుంచి తూరంగి, కొవ్వూరు మినహా 16 గ్రామాలకు తాగునీరందించేందుకు సుమారు 40 కిలోమీటర్ల మేర పైపులైన్లు వేశాం. ఇప్పటికే ట్రయల్ రన్ నిర్వహించి సామర్థ్యాన్ని పరీక్షించాం. భవిష్యత్తులో కాకినాడకు మంచినీటి అవసరాలను తీర్చడంలో పండూరు చెరువు కీలకమవుతుందని చెప్పగలను.



ఉప్పాడ జాంథానీ చీర భుజంపై వేసుకొని చూపిస్తున్న మిస్‌వరల్డ్ ఎస్మావలోడర్

కాకినాడ విచ్చేసిన మిస్ వరల్డ్

నేడు పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొననున్న ఆస్ట్రేలియా వనిత

నాగమల్లితోట జంక్షనX , జనవరి 4: తెలుగు ప్రిన్సెస్ ఆధ్వర్యంలో కాకినాడలో నిర్వహిస్తున్న తెలుగు ట్రెడిషనల్ సోషల్ ఈవెంట్‌లో ముఖ్యఅతిథిగా పాల్గొనడానికి మిస్ వరల్డ్ ఆస్ట్రేలియా-2017 ఎస్మావలోడర్ గురువారం రాత్రి కాకినాడ విచ్చేశారు. హోటల్ జీఆర్‌టీలో ఆమెకు హారతి ఇచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె శ్రీనికేతనX షాపింగ్‌మాల్‌లో సందడి చేశారు. ఈవెంట్‌కు సంబంధించిన వస్త్రాలను పరిశీలించారు. ఈవెంట్‌లో పాల్గొనే మోడల్స్‌కు పలు వస్త్ర డిజైన్లను చూపించారు. అనంతరం మిస్ వరల్డ్ కిరీటం ధరించి ఈవెంట్‌లో పాల్గొనే మోడల్స్‌కు పలు సూచనలిచ్చారు. తెలుగు సంప్రదాయం ప్రకారం ఉప్పాడ జాంథానీ చీరలు, కంచిపట్టు, పలు సరికొత్త డిజైన్లతో కూడిన చీరలను కట్టుకుని చాలా ఆకర్షణీయంగా ఉన్నాయని తెలిపారు. శుక్రవారం ఆమె నగరంలో పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఉదయం 11 గంటలకు సాంబమూర్తినగర్‌లోని చెవిటి, మూగ పాఠశాలను, 11.30 గంటలకు రాయుడు పాలెంలోని ఉమామనోవికాస కేంద్రాన్ని సందర్శిస్తారు. 12 గంటలకు భానుగుడిలోని శిశు సంరక్షణ కేంద్రం, మధ్యాహ్నం గాంధీ నగర్‌లోని రెడ్‌క్రాస్ సొసైటీ, సాయంత్రం వెంకట్‌నగర్‌లోని పరివర్తన, విశ్వగీతిక వీధి బాలల పునరావాస కేంద్రాలను సందర్శించనున్నారు. రాత్రి రోడ్డుపై నివసించే అనాథలకు ఆహార పదార్థాలు అందించనున్నారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఫ్యాషనX డిజైనర్ డాక్టర్ సతీష్‌శిఖ, తెలుగు ప్రిన్సెస్ సీఈవో శిరీష, ఆర్గనైజర్ నీరజ, శ్రీనికేతన్ అధినేత దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులపై ఒత్తిడి తగదు

పిఠాపురం, జనవరి 4: విద్యార్థులపై ఒత్తిడి పెంచి వారిని ఆందోళనకు గురిచేయవద్దని యూఎస్‌కు చెందిన గ్లోబల్‌హెడ్ ట్రైనర్ ఏ.శ్రీదేవి, న్యూజిలాండ్‌లో పనిచేస్తున్న ఎల్.సంతోష్ సూచించారు. బి.ప్రత్తిపాడులో పీఎంఆర్ విద్యామందిర్‌లో విద్యార్థుల తల్లిదండ్రులకు నిర్వహించిన అవగాహన సదస్సులో వారు పాల్గొన్నారు. అల్లరిచేసే పిల్లలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పాలూరి నాగచంద్ర వినయ్, చైర్మన్ మాదేపల్లి వినీల్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

సమాచారం

మృతదేహం వెలికితీత వాయిదా

గొల్లప్రోలు రూరల్, జనవరి 4: మండలంలోని ఏ.విజయనగరం గ్రామంలో ఖననం చేసిన మృతదేహం వెలికితీత వాయిదాపడింది. గ్రామానికి చెందిన శివకోటి చందు విశాఖ జిల్లా గాజువాక చెందిన డ్యాన్స్‌మాస్టర్ వద్ద పనిచేస్తూ ఎనిమిది రోజుల క్రితం మరణించాడు. ఏ.విజయనగరంలో మృతదేహాన్ని ఖననం చేయగా, మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ మృతుడి సోదరి కాటూరి దుర్గ బుధవారం గొల్లప్రోలు పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. గురువారం రెవెన్యూ, పోలీసు అధికారుల సమక్షంలో మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిర్వహించాల్సి ఉంది. అయితే వైద్యులు అందుబాటులో లేకపోవడంతో మృతదేహాన్ని వెలికితీయలేదని పోలీసులు తెలిపారు. వారు అందుబాటులో ఉండే సమయానికి అనుగుణంగా వెలికితీసి పోస్టుమార్టం నిర్వహిస్తారని చెప్పారు.

పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థుల ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న నవచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు

పిఠాపురం, జనవరి 4: పరిసరాల పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు స్థానిక నవచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు గురువారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. బహిరంగ మల, మూత్ర విసర్జన చేయవద్దని, వీధుల్లో చెత్తాచెదారం వేయవద్దని నినాదాలు చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తోట శ్రీనివాస్, అధ్యాపకులు వై.సుబ్రహ్మణ్యం, ఎస్.ప్రసాద్, ఎన్ఎస్ఎస్ విభాగం విద్యార్థులు పాల్గొన్నారు.

గుర్రపు పందాలకు సర్వం సిద్ధం

తునిరూరల్, జనవరి4: ఈనెల7న జరగనున్న రాష్ట్రస్థాయి గుర్రపు అందాలు, పరుగుల పోటీలకు మండలంలో జాతీయరహదారిని ఆనుకుని ఉన్న తేటగుంట శివారు విష్ణుపురం వేదికయింది. ఈ పందాలను విజయవంతం చేసేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. కిలో మీటరు పొడవు ఉన్న రౌండ్ ట్రాక్‌పై గురువారం ట్రైలరన్ ను నిర్వహకకమిటీ అధ్యక్షుడు పోల్నాటి శేషగిరిరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని వేలాదిగా తిలకించేందుకు రానున్న నేపథ్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు.

• సినిమా గైడ్

పిఠాపురం:

అన్నపూర్ణ	ఎంసీఏ(మిడిల్‌క్లాస్ అబ్బాయి)
వెంకటేశ్వర	ఇ ఈ
శివదుర్గ	మాతంగి
శ్రీసత్యా	c/o సూర్య

అందరి సహకారంతో స్వచ్ఛ పిఠాపురం

» జన్మభూమి సభల్లో ఎమ్మెల్యే వర్మ పిలుపు



పిఠాపురంలో బాలింతలు, చిన్నారులకు బాలామృతం ప్యాకెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే వర్మ

పిఠాపురం, జనవరి 4: పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా పట్టణాన్ని స్వచ్ఛ పిఠాపురంగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ పిలుపునిచ్చారు. స్థానిక 17, 18, 3, 4వార్డుల్లో బుధవారం నిర్వహించిన జన్మభూమి సభల్లో ఆయన మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్కరికి వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేశామని చెప్పారు. వీధుల్లో చెత్తాచెదారం వేయవద్దని కోరారు. పురపాలక సంఘానికి చెందిన వాహనాల్లోనే చెత్తవేయాలని ఆయన సూచించారు. ప్రజల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. మహిళలు, చిన్నారుల సంక్షేమం కోసం పలుకార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. ప్రజలకు ఏఇబ్బంది, సమస్య ఉన్నా పరిష్కరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. నగరంలోని అన్ని ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తున్నామని తెలిపారు. అనంతరం ఆయా సభల వద్ద నిర్వహించిన ఉచిత వైద్యశిబిరాలను సందర్శించి రోగులకు మందులు పంపిణీ చేశారు. విద్యార్థులకు వివిధ పథకాల ద్వారా స్కాలర్‌షిప్పులు, రేషన్‌కార్డుదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు, బాలింతలు, చిన్నారులకు బాలామృతం ప్యాకెట్లు అందజేశారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ కరణం చిన్నారావు, వైస్‌చైర్మన్ పిల్లి చిన్నా, టీడీపీ పట్టణ అధ్యక్షుడు రెడ్డెం భాస్కరరావు, మునిసిపల్ కమిషనరు ఎమ్.రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు. 3,4వ వార్డుల్లో జరిగిన జన్మభూమి సభల్లో వైసీపీ పట్టణ అధ్యక్షుడు బొజ్జా రామయ్య పాల్గొనడం విశేషం.



వాకతిప్పలో ఉపాధి కూలీలకు గునపాలు అందజేస్తున్న ఎంపీపీ సత్యవతి

సమస్యలు తెలుసుకుని పరిష్కరించడమే లక్ష్యం

గొల్లప్రోలు రూరల్, జనవరి 4: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించడమే జన్మభూమి లక్ష్యమని గొల్లప్రోలు ఎంపీపీ బవిరిశెట్టి సత్యఅనంతలక్ష్మిరాంబాబు, జడ్పీటీసీ సభ్యుడు మడికి ప్రసాద్‌లు అన్నారు. గొల్లప్రోలు మండలం ఏ.విజయనగరం గ్రామంలో గురువారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని చెప్పారు. రేషన్‌కార్డుదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయథామస్, తహసీల్దార్ వై.జయ, ఎంఈవో సలాది సుధాకర్, శివకోటి రమేష్, సిద్ధాంతపు చిన్నబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే ధ్యేయం

వాకతిప్ప/ఇసుకపల్లి(కొత్తపల్లి): ప్రజా సంక్షేమమే ధ్యేయంగా టీడీపీ కృషి చేస్తోందని కొత్తపల్లి ఎంపీపీ పిర్ల సత్యవతి అన్నారు. వాకతిప్పలో గురువారం నిర్వహించిన ఐదో విడత జన్మభూమి-మాఊరు గ్రామసభలో ఆమె ప్రసంగించారు. అదేవిధంగా ఇసుకపల్లిలో సర్పంచ్ దాసరిలక్ష్మి అధ్యక్షత జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. ఆయా సభల్లో ఉపాధి కూలీలకు గునపాలు, జాబ్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమల్లో వైస్‌ఎంపీపీ అనిశెట్టి సత్యానందరెడ్డి, జడ్పీటీసీ బతుల చైతన్యరాజేష్‌కుమార్, ఇసుకపల్లి పీఏసీఎస్ అధ్యక్షుడు నడింపల్లి వెంకటేశ్వరరాజు, దేశం నాయకులు శ్రీనురాజు, సత్యనారాయణరాజు, చంటిరాజు, ప్రత్యేకాధికారి ఎస్.రామమోహనరావు, ఎంపీడీవో పాటంశెట్టి నారాయణమూర్తి, తహసీల్దార్ కర్నీడి రత్నకుమారి, కార్యదర్శి ఎస్కే వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అందరికీ సంక్షేమ ఫలాలు అందాలన్నదే ధ్యేయం

పిఠాపురం రూరల్, జనవరి 4: అర్హులందరికీ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందజేయాలనేదే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే వర్మ తెలిపారు. మండలంలోని కుమారపురం, ఎఫ్‌కేపాలెం గ్రామాల్లో గురువారం జరిగిన జన్మభూమి-మాఊరు సభల్లో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటికే పలు విడతలుగా సంక్షేమ పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేసి మంజూరు ఉత్తర్వులు ఇచ్చామన్నారు. ఇంకా అందని వారుంటే దరఖాస్తు చేసుకుంటే వారికి రేషన్‌కార్డులు, పింఛన్లు మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ముంజవరపు విజయలత, జడ్పీటీసీ బర్ల అప్పారావు, సర్పంచ్‌లు మర్రి జగ్గారావు, రాయుడు నాగమణి, ఏఎంసీ డైరెకర్ జవ్వాది జోగేశ్వరరావు, ఆత్మ చైర్మన్ ఎలుబండి రాజారావు, ఎంపీటీసీ ఎలుబండి ప్రభు, నెక్కల సత్యనారాయణ, ముమ్మిడి కాశీ, ప్రత్యేకాధికారి వ్యవసాయశాఖ ఏడీ జీవీ పద్మశ్రీ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే కుమారపురంలో జన్మభూమి సభ ప్రారంభం కాగానే ఎన్టీఆర్ జలసిరి పథకం ద్వారా బోర్లు తవ్వకుని రెండేళ్లు కావస్తున్నా ఇంత వరకూ బిల్లులు మంజూరు కాలేదని పలువురు రైతులు డిమాండ్ చేశారు. తమ సంగతి తేల్చి కార్యక్రమం నిర్వహించాలని పట్టుబట్టారు. దీనితో ప్రత్యేకాధికారి పద్మశ్రీ డ్వామా పీడీతో ఫోన్‌లో మాట్లాడారు. కలెక్టరుతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని డ్వామా పీడీ చెప్పడంతో రైతులు శాంతించారు.



గొల్లప్రోలు మండలం ఏ.విజయనగరంలో సంక్రాంతి కానుకలు అందజేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీలు



ఎఫ్‌కేపాలెంలో స్కాలర్‌షిప్పులు అందజేస్తున్న ఎమ్మెల్యే వర్మ

జన్మభూమి దరఖాస్తులు తక్షణం ఆన్‌లైన్

» ఆర్డీవో రఘుబాబు



దరఖాస్తుల ఆన్‌లైన్‌పై సమీక్షిస్తున్న ఆర్డీవో రఘుబాబు

గొల్లప్రోలు, జనవరి 4: జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రజలు నుంచి దరఖాస్తులు, వివిధ సమస్యలపై వినతులను తక్షణం ఆన్‌లైన్ చేయాలని కాకినాడ ఆర్డీవో ఎల్.రఘుబాబు అధికారులను ఆదేశించారు. గొల్లప్రోలు తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయాల్లో గురువారం నగరపంచాయతీ, మండలపరిషత్, రెవెన్యూ అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. దరఖాస్తు వివరాలను పూర్తిస్థాయిలో ఆన్‌లైన్ చేసి సంబంధిత శాఖలకు పంపాలన్నారు. నిర్ణీత ప్రొఫార్మాలోనే వాటిని పొందుపరిచి అప్‌లోడ్ చేయాలని సూచించారు. సమావేశంలో తహసీల్దార్ వై.జయ, ఎంపీడీవో విజయథామస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సంస్థానంలో హుండీల లెక్కింపు

పిఠాపురం, జనవరి 4: పట్టణంలోని శ్రీపాదశ్రీవల్లభ మహాసంస్థానం, సేవా సంఘంలోని హుండీలను శుక్రవారం ఉదయం 10.30గంటలకు భక్తుల సమక్షంలో తెరవనున్నట్లు సంస్థానం, సేవా సంఘాల కార్యనిర్వహణాధికారి చందక దారబాబు తెలిపారు. హుండీల లెక్కింపును నిర్వహిస్తామని చెప్పారు. ఆసక్తి గల భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

గురుబ్రహ్మ అవార్డు గ్రహీతకు సత్కారం



రాము మాస్టార్ని సత్కరిస్తున్న గ్రామస్థులు

కొమరగిరి(కొత్తపల్లి)జనవరి4: కొమరగిరి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న కె.రామసత్యనారాయణ(రాము మాస్టారు) గురుబ్రహ్మ అవార్డు అందుకున్నారు. దీంతో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థుల ఆధ్వర్యంలో గురువారం ఆయనను సత్కరించారు. ఇటీవల ఏలూరులో మదర్‌థెరిసా వెల్ఫేర్ అసోషియేషన్ రాష్ట్రస్థాయిలో అందించే గురుబ్రహ్మ అవార్డును అందజేశారని ఉపాధ్యాయులు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కఠారి రాజబాబు, మాజీ సర్పంచ్ మేడే సోమరాజు, ప్రధానోపాధ్యాయుడు దడాల వాడపల్లి, పీఆర్టీయూ నేతలు కొండలరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తేమ అధికంగా ఉంటే పట్టు పురుగులకు వ్యాధులు

• సెంట్రల్ సిల్క్‌బోర్డు సైంటిస్ట్ శ్రీనివాసరావు

గొల్లప్రోలు రూరల్, జనవరి 4: ప్రస్తుత శీతకాలంలో పట్టుపురుగులు పెంచే గదిలో తేమ లేకుండా ఉష్ణోగ్రతలను నియంత్రించాలని సెంట్రల్ సిల్క్‌బోర్డు సైంటిస్ట్ శ్రీనివాసరావు సూచించారు. పట్టు పరిశ్రమశాఖ డీడీ రామరాజుతో కలిసి గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని పట్టుపురుగుల పెంపకం షెడ్లు, మల్బరీ తోటలను ఆయన పరిశీలించారు. ఆకు నాణ్యత, యాజమాన్య పద్ధతులు, శీతాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ఆయన రైతులకు వివరించారు. తేమ అధికంగా ఉంటే పట్టుపురుగులకు వివిధ రకాల రోగాలు సోకే ప్రమాదముందన్నారు. మల్బరీ తోటల్లో బూజు తెగులు నివారణకు డైథేన్ ఎమ్-45మందును పిచికారీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో సీఎస్‌బీ సైంటిస్ట్ అశోక్‌కుమార్, ఏఎస్‌వో కోనేటి అప్పారావు, టీప ఏ.మౌళి తదితరులు పాల్గొన్నారు.



పట్టుపురుగులను పరిశీలిస్తున్న సెంట్రల్ సిల్క్‌బోర్డు సైంటిస్ట్ శ్రీనివాసరావు

స్వచ్ఛభారత్ ర్యాలీలు

కె.గంగవరం, జనవరి 4: మండల పరిధి పామర్రులో పాఠశాల విద్యార్థులు స్వచ్ఛభారత్ ర్యాలీలు చేశారు. ఉన్నత పాఠశాల విద్యార్థులు, కళాశాల విద్యార్థులు రెండు బృందాలుగా గ్రామంలో ర్యాలీ చేశారు. స్వచ్ఛభారత్ కార్యక్రమం గురించి నినాదాలు చేశారు. ప్రజల్ని చైతన్యవంతుల్ని చేశారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని రాయి దయామణి, చిట్టూరి రామోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

మోడరన్ విద్యార్థుల ర్యాలీ

రామచంద్రపురం, జనవరి4: స్వచ్ఛభారత్‌లో భాగంగా బహిరంగ మలమూత్ర విసర్జన రహిత పట్టణంగా రామచంద్రపురాన్ని తీర్చిదిద్దాలని కోరుతూ మోడరన్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. గురువారం విద్యాసంస్థ అధినేత జీవీ రావు ఆధ్వర్యంలో మెయిన్‌రోడ్డులో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ రాజేష్, ఏవో నారప రెడ్డి బలరామ్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ జి.మాణిక్యం, పద్మావతి, రాజు, సుధాకర్‌లు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి జన్మభూమి దోహదం

కాజులూరు, జనవరి 4: ప్రజాసమస్యల పరిష్కారానికి జన్మభూమి-మాఊరు గ్రామసభలు దోహదపడతాయని కాజులూరు మండల ఎంపీపీ యాళ్ల కృష్ణారావు, జెడ్పీటీసీ యాళ్ల సూర్యప్రకాష్‌లు పేర్కొన్నారు. కాజులూరు మండలం ఒంటితాడి, నామవానిపాలెం, చేదువాడ, తనుమళ్ల గ్రామాల్లో సోమవారం నిర్వహించిన జన్మభూమి గ్రామసభల్లో ఎంపీపీ, జెడ్పీటీసీలు పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరసారావు, తహసీల్దార్ ఎస్.పోతురాజు, టీడీపీ మండల అధ్యక్షుడు కురుపూడి కొండ, యాళ్ల బాబు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

చెంబులతో శవయాత్ర

ద్రాక్షారామ, జనవరి 4: రామచంద్రపురం మండలం ఏరుపల్లిలో గురువారం చెంబులతో శవయాత్ర నిర్వహించారు. సర్వంచ్ చిల్లా గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ఎంపీపీ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు చెంబులతో శవయాత్ర నిర్వహించారు. పంచాయతీ కార్యాలయం నుంచి గ్రామవీధుల్లో ర్యాలీ జరిపారు. కార్యక్రమంలో నోడల్ అధికారి పణికుమార్, ఉపాధ్యాయులు వాడ్రేవు శ్రీనివాస్, నాగేశ్వరావు, వీఆర్వో వెంకన్న, గ్రామస్థులు పాల్గొన్నారు.

నేడు గ్రామసభలు

రామచంద్రపురం, జనవరి4: పురపాలకసంఘ పరిధిలో శుక్రవారం ఉదయం 10, 11 వార్డులు, మధ్యాహ్నం 3గంటలకు 12వ వార్డు గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు కమిషనర్ చిలకమర్తి శ్రీరామశర్మ తెలిపారు.

● రైతు బజార్

కూరగాయల ధరలు

ఉల్లిపాయలు-రూ.45, బంగాళాదుంపలు-రూ.15, క్యాబేజీ-రూ.20, కాలిఫ్లవర్-రూ.15, టమాటా-రూ.12, వంకాయలు-రూ.25, దొండకాయలు-రూ.30, క్యారట్-రూ.40లు, అనపకాయ-రూ.15, బెండకాయలు-రూ.40లు, అల్లం-రూ.50, పచ్చిమిర్చి-రూ.30లు

● సినిమా గైడ్

సూర్యశ్రీ-51-	2కంట్రీస్
సూర్యశ్రీ-52-	ఒక్కక్షణం
రాజగోపాల్-	ఎంసీఏ
అన్నపూర్ణ-	హలో
కిషోర్-ఉన్నది	ఒక్కటేజిందగీ

ద్రాక్షారామ..

శివరంజని:	ఒక్క క్షణం
శ్రీలక్ష్మి:	ఎంసీఏ
సూర్య సినీమ్యాక్స్:	ఇన్‌సిడియస్

జన్మభూమితో గ్రామాల్లో సమస్యలు పరిష్కారం

» సభల్లో ఇచ్చిన దరఖాస్తులకు రశీదులు పొందండి

ఎమ్మెల్యే తోట

కె.గంగవరం, జనవరి 4 : జన్మభూమి-మాఊరు కార్యక్రమం వల్ల గ్రామాల్లో పరిష్కారం కాని సమస్యలు పరిష్కారం అవుతాయని ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు అన్నారు. గురువారం సత్యవాడ, కోట కుందూరు, ఊడిమూడి గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాలు జరిగాయి. సత్యవాడ, కోట, కుందూరు గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు పాల్గొన్నారు. ఆయాగ్రామాల్లో చేసిన అభివృద్ధిని వివరించారు. కోటలో కోటి రూపాయలతో నిర్మించిన రహదారిని ప్రారంభించారు. కోటమ్మగుడి ఆలయ ప్రాంగణం అభివృద్ధి పనులు ప్రారంభించారు. గర్భిణులకు సీమంతాలు, పిల్లలకు అన్నప్రాసన చేశారు. కోట గ్రామంలో పంట కాలవపై వంతెన నిర్మిస్తామని చెప్పారు. గ్రామంలో ప్రతీ కుటుంబం వారు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సూచించారు. సత్యవాడలో రైతు రథం పథకంలో మంజూరైన ట్రాక్టరును నడిపి అభిమానులను ఉత్సాహపరిచారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో డీవీఎల్ఎన్ శాస్త్రి, తహసీల్దార్ కేజే ప్రకాష్‌బాబు, జెడ్పీటీసీ మేడిశెట్టి రవికుమార్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు సలాది గుర్రయ్యనాయుడు, తాడి శకుంతల, నీటి సంఘ అధ్యక్షుడు తోట కాశి, సొసైటీ అధ్యక్షుడు తాడాల మాచరావు, వళ్ల నాగకుమార్, పీఏసీఎస్ సభ్యులు తాడాల సత్యనారాయణమ్మ, సూర్యభాస్కరరావు, ములకల రామచంద్రరావు, పార్టీ నాయకులు తాడి శ్రీను, సలాది రమేష్, తెలుగురైతు జగతా రమణ, గాలి జగదీష్ కుందూరు సర్పంచ్ బత్తుల విజయకుమారి, ఎంపీటీసీ రవ్వా భూషణం తదితరులు పాల్గొన్నారు.


చంద్రన్న సరుకులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే తోట


చంద్రన్న కానుకలను అందజేస్తున్న చైర్మన్, ఆర్డీవోలు

ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

రామచంద్రపురం, జనవరి 4: ప్రజలందరూ ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలన్న సంకల్పంతోనే ప్రభుత్వం స్వచ్ఛసర్వేక్షణ్ కార్యక్రమాన్ని అమలుచేస్తోందని మున్సిపల్ చైర్మన్ ఎస్ఆర్‌కే రాజగోపాల్‌నరసరాజు అన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక పురపాలకసంఘ పరిధిలోని 7, 8, 9 వార్డులలో కౌన్సిల్ ప్యానల్‌చైర్మన్ గంపల మల్లికార్జునరావు, ఆయా వార్డు కౌన్సిలర్లు చింతపల్లి నాగేశ్వరరావు, హెచ్‌ఎం సులేహా అధ్యక్షతన జరిగిన గ్రామసభలను ఉద్దేశించి చైర్మన్ మాట్లాడారు. స్వచ్ఛపట్టణాలుగా మార్చాలన్న ధృడసంకల్పంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయని అన్నారు. అనంతరం చందన్న సంక్రాంతి కానుకలను అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీవో రాజశేఖర్, కమిషనర్ చిలకమర్తి శ్రీరామశర్మ, మెప్మా పీడీ రత్నబాబు, టీడీపీ సీనియర్ నాయకుడు గరిగిపాటి సూర్యనారాయణమూర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొమరిన వీర్రాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ, టీడీపీ నాయకులు తోట బాబులు, పెంటపాటి శ్రీనివాస్, పోతంశెట్టి గోపాలకృష్ణ, కంచుమర్తి బాబూరావు, కలిదిండి సూరిబాబు, పలివెల వెంకటరమణ, పదం మూర్తి, పిట్టా నాని, అక్కిరెడ్డి శ్రీనివాస్, సుంకర చిన్ని, దొడ్డ దుర్గాప్రసాద్, కౌన్సిల్‌సభ్యులు కొండపల్లి విశ్వతేజ, పాఠశాలల కోఆర్డినేటర్ బి.శివరామకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కిరాణా వర్తకంపై కౌశల్ శిక్షణ

ద్రాక్షారామ, జనవరి 4: ఎస్సీ, బీసీ, కాపు కార్పొరేషన్ ద్వారా కిరాణ వర్తకం నిర్వహణకు ఉపాధి కల్పన పథకంలో రుణాలు పొందిన లబ్ధిదారులకు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ ఇచ్చారు. కరప, కపిలేశ్వరపురం, మండపేట, రామచంద్రపురం మండలం, పట్టణానికి చెందిన లబ్ధిదారులు పాల్గొన్నారు. కిరాణా వర్తకంపై పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ పర్యవేక్షకులు డేవిడ్ రాజు, కౌశల్ గోదావరి సీనియర్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ అజయ్ దేవదాసు లబ్ధిదారులు పాల్గొన్నారు.



నీటి కాలుష్యానికి గురిచేస్తున్న రొయ్యల సాగు నిలిపివేయాలి


రొయ్యల చెరువులను పరిశీలిస్తున్న గ్రామస్థులు

కె.గంగవరం, జనవరి4: మండల కేంద్రం కె.గంగవరంలో మంచినీటి కాలుష్యానికి గురిచేస్తున్న రొయ్యల సాగును నిలిపివేయాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. గురువారం గ్రామపెద్దలు, యువత రొయ్యలు సాగు చేస్తున్న చెరువుల వద్దకు గుంపుగా చేరుకున్నారు. సాగు చేస్తున్న నిర్వాహకులకు హెచ్చరికలు జారీ చేశారు. సాగును నిలిపివేయకపోతే తదుపరి పరిణామాలు తీవ్రంగా ఉంటాయని తెలియజేశారు. ముఖ్యంగా మంచినీటి ట్యాంకు పరిధిలోని చెరువులు, గంగవరం రెవెన్యూ పరిధిలో చేస్తున్న రొయ్యల సాగును వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయం : ఆర్డీవో

ద్రాక్షారామ, జనవరి 4: ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా జన్మభూమి గ్రామసభలు ప్రభుత్వం నిర్వహిస్తుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో రాజశేఖర్ అన్నారు. గురువారం రామచంద్రపురం మండలం భీమ క్రోసుపాలెంలో జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆర్డీవో మాట్లాడారు. ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు పరిష్కారమే జన్మభూమి ధ్యేయమన్నారు. అధికారులు తూతూ మంత్రంగా కాకుండా పూర్తి నివేదికలతో హాజరు కావాలని కోరారు. సమావేశంలో ప్రభుత్వ శాఖల అధికారులు తమ శాఖల నివేదికలు అందించారు.

రైతు కూలీ సంఘం ఆందోళన

కాగా జన్మభూమి గ్రామసభకు రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో గ్రామసమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రదర్శనగా వచ్చారు. సమస్యలను రైతు కూలీ సంఘం నాయకులు జనుపల్లి సత్తిబాబు, వెంటపల్లి భీమశంకరం ఆర్డీవో రాజశేఖర్‌కు వివరించారు. ఆర్డీవో రాజశేఖర్ ఆదేశాల మేరకు గ్రామంలో బెల్టు షాపుపై ఎక్సైజ్ అధికారులు దాడిచేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కూత నాగలక్ష్మి, ప్రత్యేకాధికారి పార్థసారథి, తహసీల్దార్ వైద్యనాథశర్మ, ఈవోపీఆర్డీ ఎం.రామకృష్ణారెడ్డి, ఇతర మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు. హసన్‌బాదలో జరిగిన జన్మభూమి గ్రామసభ సర్పంచ్ గొల్లపల్లి పార్వతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నీటి పంపిణీ సంస్థ చైర్మన్ చింతపల్లి వీరభద్రరావు, ఎంపీటీసీ సభ్యుడు ఉంగరాల వెంకటేశ్వరావు, ఎంపీడీవో పీవీవీ సత్యనారాయణ, ప్రత్యేకాధికారి పార్థసారథి, ఇతర మండలశాఖ అధికారులు పాల్గొన్నారు. ఉండూరులో జరిగిన గ్రామసభలో తహసీల్దార్ వైద్యనాథశర్మ, ఈవో ఆర్డీ రామకృష్ణారెడ్డి, సర్పంచ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

స్వచ్ఛసర్వేక్షణ్ ర్యాలీ


ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

రామచంద్రపురం, జనవరి 4: స్వచ్ఛసర్వేక్షణ్‌లో భాగంగా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ చైర్మన్ ఎస్ఆర్‌కే రాజగోపాల్‌నరసరాజు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలో చేపట్టిన స్వచ్ఛసర్వేక్షణ్ ర్యాలీని ఆయన ప్రారంభించారు. అనంతరం స్థానిక మెయిన్‌రోడ్డులో అధికారులు, నాయకులు ర్యాలీ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు గరిగిపాటి సూర్యనారాయణమూర్తి, కొమరిన వీర్రాజు, స్వచ్ఛసర్వేక్షణ్ పట్టణ కన్వీనర్ గంపల మల్లికార్జునరావు, మేడిశెట్టి సూర్యనారాయణ, పంతగడ ప్రసాద్, కొండపల్లి విశ్వతేజ, చప్పిడి రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలకు ప్రాధాన్యత అవసరం

రామచంద్రపురం, జనవరి 4: పాఠశాలలలో క్రీడలకు ప్రాధాన్యతనియాలని మున్సిపల్ కమిషనర్ చిలకమర్తి శ్రీరామశర్మ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక రత్నంపేట ఉన్నత పాఠశాలలతో మున్సిపల్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన క్రీడాపోటీలను కమిషనర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలలో రాణించగలిగితే విద్యార్థి చదువులోను ముందంజలో ఉంటాడన్నారు. అనంతరం కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి.రాధాకృష్ణ, మాజీ వైస్‌చైర్మన్ కనకాల వెంకటేశ్వరరావు, పోటీల కోఆర్డినేటర్ సలాది వెంకప్పనాయుడు, ప్రధానోపాధ్యాయులు కొర్ల వీరవెంకటసత్యనారాయణ, యడ్ల అప్పారావు, వితనాల సుబ్బారావు, వై.స్వరూపకుమారి, చేగొండి సత్యనారాయణ, పీఈటీలు మహాలక్ష్మి, కె.నాగార్జున, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతో రాజన్న రాజ్యం : ఎమ్మెల్సీ బోస్


బాలాంత్రంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

కె.గంగవరం, జనవరి 4: వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయితే రాజశేఖరరెడ్డి నాటి రాజన్న రాజ్యం వస్తుందని వైసీపీ ఎమ్మెల్సీ పిల్లి సుభాష్ చంద్రబోస్ అన్నారు. గురువారం బాలాంతరం గ్రామంలో రచ్చబండ, పల్లెనిద్ర కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా బోస్ మాట్లాడుతూ నవరత్నాలు పథకాలు గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ పెట్టా శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ వట్టికూటి సూర్యచంద్ర రాజశేఖర్, వైస్‌ఎంపీపీ వాసంశెట్టి శ్రీనివాసరావు, మాజీ వైస్ ఎంపీపీ పిల్లి రామకృష్ణ, సర్పంచ్ రాయి దుర్గోవిందరాజు, ఎంపీటీసీ పిల్లి నాగజ్యోతి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

రాజానగరం
నియోజకవర్గం
ఆంధ్రజ్యోతి 4
తూర్పుగోదావరి • శుక్రవారం
5 జనవరి 2018
www.andhrajyothy.com

జన్మభూమి-మాఊరు సభలను విజయవంతం చేయండి

» సబ్‌కలెక్టర్ సాయికాంత్ వర్మ

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి 4: జన్మభూమి-మాఊరు సభలను విజయవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని రాజమహేంద్రవరం సబ్‌కలెక్టర్ సాయికాంత్‌వర్మ అన్నారు. గురువారం సాయంత్రం డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు, ప్రత్యేక అధికారులతో ఆయన సమావేశం అయ్యారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి-మాఊరు సభలు విజయవంతం కావాలన్నారు.గ్రామీణ ప్రాంతాలల్లో పారిశుధ్యం పై దృష్టి సారించాలని గ్రామాల ప్రజలు రోగాల భారిన పడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

జన్మభూమిలో పాలు పంచుకోవాలి

» గోదావరి జిల్లాల కళాశాలలకు 'నన్నయ' ఉపకులపతి ముత్యాలనాయుడు పిలుపు



నన్నయ ప్రాంగణంలో మొక్కలు నాటుతున్న ఉపకులపతి ముత్యాలనాయుడు

దివాన్‌చెరువు, జనవరి 4: నన్నయ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న ఉభయ గోదావరి జిల్లాలోని అన్ని కళాశాలలు జన్మభూమి-మాఊరు కార్యక్రమాలలో పాల్గొనాలని ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయ ఉపకులపతి ఆచార్య ముర్రు ముత్యాలనాయుడు పిలుపునిచ్చారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా విశ్వ విద్యాలయంలోని అధికారులు, విద్యార్థులతో గురువారం ర్యాలీ నిర్వహించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. దానిలో భాగంగానే జన్మభూమి-మా ఊరు కార్యక్రమాలను చేపడుతున్నారన్నారు. ప్రభుత్వం నిర్వహించిన ఓడిఎఫ్ కార్యక్రమాన్ని ఇప్పటికే విశ్వ విద్యాలయం తరుపున విజయవంతం చేశామన్నారు. ఇప్పుడు జన్మభూమి కార్యక్రమాల్లో కూడా గ్రామీణ ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి ఉందో, లేదో తెలుసుకుంటూ ఆయా ప్రాంతాలను మురికివాడలను పరిశుభ్రంగా ఉంచుతూ అవసరమైన చోట్ల మొక్కలు నాటాలని సూచించారు. ప్రతి కళాశాల తమ పరిధిలోని గ్రామాలను పర్యవేక్షించాలన్నారు. ఆ ప్రాంత స్థితిగతులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఉపకులపతి ముత్యాలనాయుడు తెలిపారు. ఎన్ఎస్ఎస్ రెడ్ క్రాస్ వంటి స్వచ్ఛంద సంస్థలు ఇందులో చురుకైనపాత్ర పోషించాలని కోరారు.

విశ్వవిద్యాలయ పరిధిలోని అన్ని కళాశాలలు సమిష్టిగా పని చేస్తే గోదావరి జిల్లాలకు మంచిపేరు వస్తుందన్నారు. మన ప్రాంతం అనారోగ్యాలకు దూరంగా అభివృద్ధికి దగ్గరగా ఉంటుందని ముత్యాలనాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో నన్నయ విశ్వ విద్యాలయ ప్రాంగణంలోని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీ రమేష్, డాక్టర్ కే సుబ్బారావు, డాక్టర్ టీ హైమావతి, డాక్టర్ వీ పెర్సిస్, ఈసీ సభ్యులు డాక్టర్ పీ విజయలక్ష్మి, ఎన్ఎస్ఎస్ ప్రొగ్రామ్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎన్ కిరణ్‌చంద్ర, డాక్టర్ ఆర్‌వీఎస్ వరహాల దొర, డాక్టర్ జీ రాజేంద్రప్రసాద్, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ భవానీ, డాక్టర్ పద్మావతి, డాక్టర్ గోపాలకృష్ణ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

సమాచారం

జాతీయ స్థాయి స్కేటింగ్ పోటీలలో 'భవన్స్'కు పతకాల పంట

దివాన్‌చెరువు, జనవరి 4: జాతీయ స్థాయి స్కేటింగ్ పోటీలలో ప్రతిభ కనబరచి విజేతలుగా నిలిచిన నామవరంలోని భారతీయ విద్యాభవన్ విద్యార్థులను పాఠశాల ఛైర్మన్ చెరుకువాడ శ్రీరంగనాధరాజు, డైరెక్టర్ బీవీ శేష గిరిరావు గురువారం అభినందించారు. నామవరంలోని భారతీయ విద్యాభవన్స్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థి ఈ మోహన్‌సాయి 300 మీటర్ల విభాగంలో రజత పతకం, 500 మీటర్ల విభాగంలో బంగారు పతకం, వెయ్యి మీటర్ల విభాగంలో రజత పతకం, రిలే విభాగంలో రజిత పతకాలు సాధించారని ప్రిన్సిపాల్ ఉషాకుమారి తెలిపారు. 9వ తరగతి



విజేతలను అభినందిస్తున్న భవన్స్ ప్రిన్సిపాల్ ఉషాకుమారి

విద్యార్థి ఎస్ హర్షవర్ధన్, 6వ తరగతి విద్యార్థి మెహమ్మద్ దేలా, 4వ తరగతి విద్యార్థి తనూష్ వివిధ విభాగాలలో బంగారు, రజిత, తామ్ర పతకాలు సాధించారన్నారు. విజేతలతో బాటు మంచి తర్ఫీదు ఇచ్చిన కోచ్ లక్ష్మణ్‌ను కూడా అభినందించారు. మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో రోలర్ రిలే స్కేటింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గత నెల 27వ తేదీ నుంచి 29వ తేదీ వరకు జాతీయ స్థాయి స్కేటింగ్ పోటీలు జరిగాయన్నారు.

పాఠశాల విద్యార్థులకు స్టీలు కంచాల పంపిణీ

దివాన్‌చెరువు, జనవరి 4: గైట్ కళాశాలలోని ఎంసీఏ విభాగం విద్యార్థులు, అధ్యాపకులు సమకూర్చిన 100 స్టీలు కంచాలను పాలచర్లలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎంపీటీసీ గంగిశెట్టి సోమేశ్వరరావు, ఎంసీఏ విభాగాధిపతి ఆర్ తమిళ్‌కోడి పంపిణీ చేశారు. పాలచర్లలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎంసీఏహెచ్ఓడీ తమిళ్‌కోడి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు వీటిని అందజేశారన్నారు. కార్యక్రమంలో పాలచర్ల గ్రామ ప్రముఖులు తమ్మన సూర్యచంద్రరావు, నాళం రోశయ్య, కే సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు స్టీలు కంచాలు పంపిణీ చేస్తున్న మాజీ ఎంపీటీసీ సోమేశ్వరరావు

వైభవంగా ధర్మరాజు పట్టాభిషేకం

» 40 రోజులుగా మహాభారత ప్రవచనం



ధర్మరాజు పట్టాభిషేక దృశ్యం

కోరుకొండ, జనవరి 4 : కోరుకొండ మండలం నరసాపురం గ్రామంలో గురువారం సాయంత్రం ధర్మరాజు పట్టాభిషేక మహోత్సవం వైభవంగా జరిగింది. ఆర్యాధర్మ ప్రచారక ఆచార్య గోవర్ధనం రంగాప్రసాద్, మహాభారత ప్రవచన జ్ఞాన యజ్ఞం గత 40 రోజులుగా నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా చివరి రోజు శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు ధర్మరాజు పట్టాభిషేకం ఘట్టాలను హృదయాలకు హత్తుకునే విధంగా వివరించారు. అనంతరం ధర్మరాజు చిత్రపటానికి శ్రీకృష్ణ భగవానుల



నరసాపురంలో మహాభారత ప్రవచనంచేస్తున్న ఆచార్య రంగప్రసాద్

సమక్షంలో పట్టాభిషేక మహోత్సవాన్ని నిర్వహించారు. అంతకు ముందు ధర్మరాజుకి అలంకరించబోయే కిరీటాన్ని మంగళవాయిద్యాలతో వేదిక వద్దకు తీసుకు వచ్చారు. వేధిక వద్ద ధర్మరాజు పట్టాభిషేకానికి ముందు వ్యాస భగవానుడికి మహాభారత తెలుగు అనువాదకులు కవిత్రయము నన్నయ్య, తిక్కన, యర్రాప్రగడకు మహాభారత కధానాయకుడు శ్రీకృష్ణభగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి సూర్యనారాయణమూర్తి, పెదపాటి భీమరాజు, చొంగా మంగదేవి, నాగలక్ష్మి, శేషా, వీరబాబు, పుల్లెపు సత్తిబాబు, మారిశెట్టి ధర్మాజీరావు, ఎంపీటీసీ రాయిపాటి సత్యనారాయణ, కట్టా సత్తిబాబు, ఇసుకపల్లి వెంకటరామయ్య, పెదపాటి అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

కోరుకొండలో...

మందుల అక్రమ నిల్వల స్వాధీనం



తనిఖీ చేస్తున్న ఔషధ నియంత్రాధికారులు

కోరుకొండ, జనవరి 4 : కోరుకొండ మెయిన్‌రోడ్డులోని కటకం వీరవెంకటలక్ష్మీ పెరుమాళ్ళు అనే వ్యక్తి ఇంట్లో లైసెన్స్ లేకుండా అక్రమంగా నిల్వ చేసిన మందులను ఔషద నియంత్రణాశాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆ శాఖ ఏడీ టి.శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో అధికారులు వి. అభిప్రియ, బి.గోపాలకృష్ణ, అర్బన్ అధికారుల సంయుక్త ఆధ్వర్యంలో తనిఖీలు చేయగా పెరుమాళ్ళ ఇంట్లో 71 రకాల ఇంగ్లీష్ మందులను స్వాధీనం చేసుకున్నారు. నింధితుడిపై డ్రగ్స్ అండ్ కాస్మోటిక్స్ యాక్టు 1940 కింద కేసు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచినట్లు టి.శ్రీరామమూర్తి తెలిపారు.

రైల్వే స్టేషన్లో జీఆర్పీ తనిఖీలు

» 11 మంది అదుపులోకి

దేవీచౌక్(రాజమహేంద్రవరం), జనవరి 4: ప్రధాన రైల్వే స్టేషన్‌లో జీఆర్పీ డీఎస్పీ ఎస్.మనోహరరావు ఆధ్వర్యంలో ప్రభుత్వ రైల్వే పోలీసులు(జీఆర్పీ), రైల్వే రక్షక దళం(ఆర్పీ ఎఫ్) శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. ప్లాట్‌ఫాంపై లగేజీలు, అనుమాస్పద ప్రదేశాలు, ప్రయాణికుల్ని తనిఖీ చేశారు. రైళ్లలో ఫుట్‌బోర్డ్ ప్రయాణం, లగేజీలతోపాటుగా విలువైన వస్తువులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రక్షణపరమైన నిబంధనలు ప్రయాణికులకు వివరించారు. అత్యవసర సమయంలో హెల్ప్ లైన్ నెంబరు 182కు ఫోన్ చేయాలన్నారు. భద్రతపై అవగాహన కల్పించారు. అనుమానాస్పద వ్యక్తులను 11 మందిని అదుపులోకి తీసుకున్నట్లు జీఆర్పీ డీఎస్పీ మనోహరరావు తెలిపారు. వారిని విచారించి పంపించామన్నారు. ఈ తనిఖీలలో ఆర్పీ ఎస్సై కె.మావుళ్ళు, ఎఆర్ఎస్సై సత్యనారాయణ, ఆర్పీఎఫ్ ఎస్సై రాజారావు, జీఆర్పీ, ఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు చేరువలో..

సహకార సంఘాలు

» రామచంద్రపురంలో లాకర్ల ఏర్పాటు



ఏర్పాటుచేసిన లాకర్లు

సీతానగరం, జనవరి 4: సహకార సంఘాలు ప్రజలకు చేరువవుతున్నాయి. ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు సేవా భావంతో పనిచేస్తే ఏ సంస్థనైనా అభివృద్ధి పథంలో నడిపించవచ్చునని తెలియజేస్తున్నారు. కొత్త పాలక వర్గాలు మీ సేవ, లాకర్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రేషన్ షాపులు, ఎరువుల విక్రయాలు, డిపాజిట్లు, వ్యవసాయ రుణాలు తదితర కార్యక్రమాలతో సహకార సంఘాలు ముందడగు వేస్తున్నాయి. ఈ క్రమంలో రామచంద్రపురం సహకారం సంఘంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా ఇప్పటికి 50 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశారు. కొత్తగా లాకర్లు ఏర్పాటుచేశారు. ఈ లాకర్లు ఈ నెలలో ప్రారంభించడం జరుగుతుందని రామచంద్రపురం సహకారం సంఘం సీఈఓ రామలింగేశ్వరరావు తెలిపారు. వంగలపూడి, రామచంద్రపురం సహకార సంఘాలలో లాకర్ల సదరుపాయం ఉన్నట్లే, వెదుళ్లపల్లి సహకారం సంఘం మీ సేవ కార్యక్రమాలతో ప్రజలకు మరింత చేరువయింది.

» ప్రజల అవసరాలు గుర్తించే కార్యక్రమాల అమలు



ప్రజల అవసరాలను గుర్తించి సహకార సంఘంలో కార్యక్రమాలు చేపడుతున్నాం. ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటుచేయడమైంది. రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. నేటి వరకు 50 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశాం. ఇప్పటికి 1.7 కోట్ల డిపాజిట్లు సేకరించగా రూ.7 కోట్లవరకు వివిధ రుణాలు మంజూరు చేయడమైంది. ఈ సంవత్సరం లాకర్ల సదుపాయం కల్పింస్తున్నాం. ప్రస్తుతం 21 లాకర్లు అందుబాటులోకి తీసుకు వచ్చాం. ప్రజలు వినియోగించుకుంటే మరిన్ని ఏర్పాటుచేస్తాం.

గుర్రం ఉదయభాస్కరరావు,
రామచంద్రపురం సహకార సంఘం అధ్యక్షుడు.

మౌజన్ ఫరూఖ్‌ను మణిరత్నం హత్యచేసి ఉండడు

» మాజీ ఎంపీ హర్షకుమార్

రాజమహేంద్రవరంసిటీ, జనవరి4: రాజమహేంద్రవరంలో తీవ్ర సంచలనం రేకెత్తించిన లాలాచెరువు మసీదులో మౌజన్ హత్య కేసులో నిందితుడిగా అరెస్టుచేసిన మణిరత్నం ఆ నేరం చేసి ఉండకపోవచ్చని తన అభిప్రాయాన్ని మాజీ ఎంపీ హర్షకుమార్ వ్యక్తం చేశారు. గురువారం రాజమహేంద్రవరంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మద్యం మత్తులో మణిరత్నం మసీదులో దొంగతనానికి వెళ్లాడని,



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ హర్షకుమార్

అక్కడ ఫరూఖ్‌పై దాడిచేసి హత్యచేశాడని చెబుతున్నారని, అక్కడ మసీ దుకన్నా ముందు ఒక దేవాలయం, ఒక చర్చి ఉండగా మసీదులోకే మణిరత్నం వెళ్లాడని చెప్పడం నమ్మశక్యంగా లేదన్నారు. రెండు రోజుల క్రితమే ముఖ్యమంత్రి ప్రకటించడం, దానికి అనుగుణంగా ఒక పాఠాన్ని రూపొందించుకుని పోలీస్‌శాఖ అబద్ధాలు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఆయేషా మీరా కేసు మాదిరిగానే ఇది జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వం చివరికి బాధితులకి నష్ట పరిహారంలో వివక్షత చూపిందని విమర్శించారు. దేశంలో బీజేపీ, టీడీపీ పాలనలో ముస్లిమ్ మైనార్టీలు, దళితులపైన దాడులు పెరిగాయని, రక్షణ లేకుండా పోయిందన్నారు. ఈ ప్రభుత్వాలకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. మౌజన్ ఫరూఖ్ హత్య ఘటనపై మళ్లీ కొత్తగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జీవీ శ్రీరాజ్, వరిగేటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



అగ్ని ప్రమాద బాధితులకు వంట సామగ్రి పంపిణీ

రాజానగరం, జనవరి 4: రాజానగరంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో నిరాశ్రయులైన బాధిత కుటుంబాలకు సామాజిక కార్యకర్త సూరారపు డేవిడ్‌రాజు బియ్యం, వంట సామగ్రిని గురువారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి తమ వంతు సహాయం అందించేందుకు దాతలు ముందుకు రావాలన్నారు. దీనిలో భాగంగానే బాధిత కుటుంబాలకు 20 కిలోల బియ్యం, దుస్తులు, పండ్లు పంపిణీ చేస్తున్నామన్నారు.

సంక్షిప్తంగా..

ముందే వచ్చిన సంక్రాంతి...

రాజానగరం, జనవరి 4: జన్మభూమి-మా ఊరు కార్యక్రమాల్లో భాగంగా ఆయా గ్రామాల్లో సంక్రాంతి వేడుకలను తలపిస్తున్నాయి. వేదికలను రంగురంగుల పూలతో అందంగా అలంకరిస్తున్నారు. దీంతో పాటు తెలుగు సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా చిన్నారులు వేస్తున్న రంగవల్లులు అందంగా అలరిస్తున్నాయి. సంక్రాంతి ముందే వచ్చిందా అనే రీతిలో పండగ వాతావరణం సంతరించుకుంటోంది.

ఏవో వేధింపులకు నిరసనగా ఎరువుల దుకాణాల బంద్



కోరుకొండలో దుకాణాలు బంద్ చేసి నిరసన తెలియజేస్తున్న ఎరువుల డీలర్లు

కోరుకొండ, జనవరి 4: కోరుకొండ మండల వ్యవసాయాధికారి కరుణాకరరాజు వేధింపులకు నిరసనగా గురువారం కోరుకొండ మండలంలోని గల 12 ఎరువుల దుకాణాలను మూసి వేశారు. ఎరువుల దుకాణాల రెన్యువల్ కోసం ఏవో వద్దకు వెళితే అసభ్యంగా మాట్లాడుతున్నారని ఎరువుల డీలర్లు ఆరోపించారు. ఈ బంద్‌లో వెంకటేశ్వర ఫెర్టిలైజర్స్, శ్రీదేవి ట్రేడర్స్, పద్మా ఫెర్టిలైజర్స్, శ్రీనరసింహ ఆగ్రో, కేపీఆర్ ఆగ్రో డిపో, పవన్ ఆగ్రోఏజెన్సీ, దేవి ఏజేన్సీ, రేవతి ట్రేడర్స్, లక్ష్మీగణేష్ ట్రేడర్స్, సత్యనారాయణ ఏజెన్సీ, శ్రీనివాస ఫెర్టిలైజర్స్ ఉన్నాయి.

4వ రోజుకు ఎమ్మార్పీఎస్ దీక్షలు



దివాన్‌చెరువులో దీక్షలు చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

దివాన్‌చెరువు, జనవరి 4: ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ దీక్షకు మద్దతుగా దివాన్‌చెరువు గ్రామంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు గురువారం నాటికి 4వ రోజుకు చేరుకున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశంలోనే ఎస్పీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాని, రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకు వెళ్లాలని డిమాండ్ చేస్తూ ఈ రిలే నిరాహారదీక్షలు చేస్తున్నారు. గురువారం నాటి దీక్షలు ఎమ్మార్పీఎస్ నాయకులు కొడమంచిలి వెంకట్రావు, ములపర్తి ఏసుబాబు, ముప్పనపల్లి గాంధీ, బొడ్డపాటి నాగేశ్వరరావు, పడిమళ్ళ పనసయ్య, మందపల్లి బుజ్జి, దుళ్ళ రాజు పాల్గొన్నారు. రాష్ట్ర మూల్ నివాసీ నాయకులు మార్గాని చంటిబాబు, వైసీపీ నాయకుడు పోసుపో పీటర్, దివాన్‌చెరువు వైసీపీ నాయకులు దేశాల శ్రీను, దీక్షా శిబిరాన్ని సందర్శించి దీక్షలను విరమింపజేశారు.



రఘుదేవపురం గ్రామ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెందుర్తి



రాజానగరంలో జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు



శ్రీకృష్ణపట్నంలో సామూహిక సీమంతాలు చేస్తున్న అధికారులు

ప్రభుత్వ బడిలో పిల్లలను చదివించాలి

- రాజానగరం ఎమ్మెల్యే పెందుర్తి
- 'జన్మభూమి - మా ఊరు'లో సామూహిక సీమంతాలు
- స్వచ్ఛ సర్వేక్షణ్‌పై విద్యార్థుల ప్రదర్శనలు



రఘుదేవపురంలో ముగ్గుల పోటీలలో ఉత్సాహంగా విద్యార్థినిలు

సీతానగరం, జనవరి 4 : ప్రాథమిక స్థాయి నుంచి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని రాజానగరం ఎమ్మెల్యే పెందుర్తివెంకటేష్ సూచించారు. గురువారం రఘుదేవపురం, నాగంపల్లి గ్రామాలలో జరిగిన జన్మభూమి మావూరు కార్యక్రమాలలో ఆయన హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యావంతులైన ట్రైనింగ్ పొందిన ఉత్తమ ఉపాధ్యాయులు ఉన్నారని అందుచేత బోధన విద్యార్థులకు అర్థమయ్యే రీతాలో ఉంటుందన్నారు. కాని తల్లిదండ్రులు పిల్లలను ఏసీ ఉన్న పాఠశాలలోను, కార్పొరేట్ పాఠశాలలోను చదించాలని చూస్తున్నారని దీని వలన పిల్లలపై భారం ఎక్కువై 50 ఏళ్లకు రావసిన జబ్బులు చిన్నతనంలోనే వస్తున్నాయన్నారు. అంతేకాక ప్రభుత్వం ఎన్నో సౌకర్యాల పిల్లలకు కల్పిస్తోందని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 6 నెలల నుంచి ఆరేళ్ల వయస్సు ఉన్న పిల్లల వరకు పౌష్టికాహారం అందిస్తూ వారికి సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. మాతృమూర్తుల సంరక్షణ కోసం ఎన్నో చర్యలు చేపట్టి వారి క్షేమానికి పలు కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో పలు శాఖలలో వచ్చిన గత జన్మభూమి అర్జీలు పరిష్కారాలపై ఆయా శాఖల అధికారులు వివరణ ఇచ్చారు. ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ముందుగా జతీయగీతంతో కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ డి.కృష్ణ, ఎంపీడీఓ దబ్బాడ శ్రీనివాసరావు, సర్పంచX పాప , ఉపసర్పంచX కాంద్రు శ్రీనివాసరావు, జడ్పీటీసీ కాంద్రు త్రివేణి , పెందుర్తిభగవానులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

- స్వచ్ఛాంధ్ర సాధనకు ప్రజలే భాగస్వాములు
- ఇనX చార్జ్ ఎంపీడీవో మహేశ్వరరావు

రాజానగరం, జనవరి 4: స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాధనలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఎంపీడీవో ఇ.మహేశ్వరరావు పిలుపునిచ్చారు. రాజానగరం, తోకాడ, ముక్కినాడ గ్రామాల్లో గురువారం జన్మభూమి సదస్సులు నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ స్వచ్ఛమైన, సురక్షిత ఆంధ్రప్రదేశX గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కుటుంబ, సమాజ వికాసానికి పలు కార్యక్రమాలకు ప్రజలంతా సహకరించాలన్నారు. గ్రామాల్లో బహిరంగ మలవిసర్జన నిర్మూలించేందుకు రూ.6 కోట్ల ప్రభుత్వ నిధులతో వ్యక్తిగత మరుగు దొడ్లు నిర్మిస్తోందన్నారు. మరుగుదొడ్లు ఉన్న వారు వాటిని వినియోగించుకుంటూ బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిందిద్దేందుకు ప్రజలంతా సహకరించాలని సూచించారు. అవినీతి అక్రమాలకు తావులేకుండా ఉండేందుకు రేషన్ దుకాణాలతో పాటుగా వృద్ధాప్య, వితంతు, వికలాంగ, కల్లుగీత ఫించన్లను బయోమెట్రిక్ విధానంలో అందచేస్తున్నదన్నారు. గ్రామాల్లో చెత్తను డంపింగ్ యార్డులకు తరలించి చెత్తనుంచి సంపద తయారీ కేంద్రాలను ఏర్పాటు చేస్తోందన్నారు. ఎంపీపీ బచ్చు శ్యామల ప్రసాద్ మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల జన్మభూమి కమిటీ కన్వీనర్ బచ్చు ప్రసాద్, జడ్పీటీసీ సభ్యుడు కొల్లం రత్నం, టీడీపీ మండల అధ్యక్షుడు గంగిశెట్టి చంటిబాబు, జన్మభూమి కమిటీ సభ్యులు, పిహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ తోటకూర నాగేశ్వరరావు, జన్మభూమి కమిటీ సభ్యులు నీలపాల అరవరాజు, దొండపాటి లాజర్, నాయకులు రాపాక మోషే, కంచుపట్ల రామకృష్ణ, కల్లపల్లి రామకృష్ణ, బైరెత్తి మల్లిబాబు, గమిడి సత్యనారాయణ, కె.నర్సింహారావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



రాజానగరంలో సాంస్కృతిక ప్రదర్శనలు చేస్తున్న విద్యార్థులు

- ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు....

జన్మభూమి సదస్సుల్లో భాగంగా ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఆలపించిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. వీటిలో ప్రధానంగా పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛాంధ్రప్రదేశ్ వంటి అంశాలకు సంబంధించి చిన్నారులంతా ఆకర్శణీయమైన వేషధారణలతో చేసిన నాట్యం ఎంతగానో ఆకుట్టుకుంటున్నాయి.

- సమిష్టి సహకారంతో స్వచ్ఛాంధ్ర

దివాన్‌చెరువు, జనవరి 4: స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడానికి ప్రజలంతా సమిష్టి సహకారం అందించాలని మండల జన్మభూమి కమిటీ కన్వీనర్ బచ్చు ప్రసాద్ అన్నారు. 5వ విడత జన్మభూమి-మా ఊరు గ్రామసభ శ్రీకృష్ణపట్నం గ్రామంలో గురువారం నిర్వహించారు. సభలో ప్రసాద్ మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో సామాజిక స్థలాన్ని కేటాయిస్తే ఆ భూమిలో కొన్ని కుటుంబాల వారికి మరుగుదొడ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారి శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ శ్రీకృష్ణపట్నం గ్రామం ఓడీఎఫ్ గ్రామంగా గుర్తించారని, బహిరంగ మలమూత్ర విసర్జన ఎవరూ చేయరాదని కోరారు. ఇన్‌చార్జి ఎంపీడీవో ఇ మహేశ్వరరావు మాట్లాడుతూ స్వచ్ఛాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరంచారు. వివిధ శాఖల అధికారులు తమ శాఖాపరమైన కార్యక్రమాలను వివరించారు. గ్రామసర్పంచ్ దేనీడి వెంకటలక్ష్మి సూర్యనారాయణ, మాజీ ఎంపీపీ బత్తుల త్రిమూర్తులు, ఈవోపీఆర్‌డీ జాన్ మిల్టన్, ఐసీడీఎస్ పుణ్యక్షేత్రం సెక్టారు సూపర్‌వైజర్ వరలక్ష్మి, జన్మభూమి కమిటీ సభ్యులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ ద్వారా బాలికా శిశు సంరక్షణా పథకం కింద 27 మంది లబ్ధిదారులకు మంజూరైన బాండ్లను పంపిణీ చేశారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో ఇద్దరు గర్భిణీలకు సీమంతం చేశారు.

సాయిబాబాకు ప్రత్యేక పూజలు

కోరుకొండ, జనవరి 4 : కోరుకొండ మండలం బూరుగుపూడి ద్వారకాశిరిడీ సాయిబాబాకి గురువారం 108 లీటర్లపాలతో అభిషేకం నిర్వహించారు. సాయంత్రం సాయిబాబాకు ప్రత్యేక పూజలు అర్చనలు జరిగాయి. ఈ సందర్భంగా బాబావారికి సహస్ర తులసీదళ అర్చన, పంచ హారతులు జరిగాయి. అనంతరం సాయిచాలీసా, సాయిసరిత్ర పారాయణ చేశారు. ఈ కార్యక్రమంలో గురుదేవులు మామిడిపల్లి రామారావు, ఆలయ కమిటీ చైర్మన్ కంటే నాగకేశవరావు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



సాయిబాబాకు పూజలు చేస్తున్న దృశ్యం

విద్యార్థుల స్వచ్ఛాంధ్ర ర్యాలీ

కోరుకొండ, జనవరి 4: 5వ విడత జన్మభూమి, మాఊరు కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాధిద్దామంటూ మండలంలోని 52 పాఠశాలల పరిధిలో విద్యార్థులు ప్రతిజ్ఞ చేసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అందరికీ ఆరోగ్యం, అందరిదీ భాద్యత చెత్త వేయకూ పాపం చేయకూ, మరుగుదొడ్లు వాడు స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాధించు, బహిరంగ మలవిసర్జన రహిత సమాజానికి అందరూ కృషి చేయాలి అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి టి.కుసలవధర, కోరుకొండ పంచాయితీ కార్యదర్శి తోలేటి సుబ్రహ్మణ్యం, పలువురు ప్రజా ప్రతినిధులు, కళాశాల, ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

సీతానగరం జనవరి 4 : జన్మభూమి మా ఊరు కార్యక్రమాలలో భాగంగా సీతానగరం జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. సీతానగరం ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి నాలుగు బొమ్మల సెంటర్, బస్టాండ్ మీదుగా కళాశాలకు చేరుకున్నారు. ఈ ర్యాలీలో వ్యక్తిగత మరుగుదొడ్లు ఏర్పాటుచేసుకోవాలని బహిరంగ మల విసర్జన విడనాడాలని నినాదాలు చేశారు. కళాశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి గోపాల్, విజయకుమార్, ఎన్‌విఎల్ నరసింహం, మనోజ్‌కుమార్, మాణిఖ్యం గోపి తదితరులు పాల్గొన్నారు.



కోరుకొండలో స్వచ్ఛాంధ్ర ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

నేడు, రేపు..

●నేడు సౌత్‌సెంట్రల్ రైల్వే జీఎం వినోద్‌కుమార్ యా దవ్ రాజమహేంద్రవరం రైల్వేస్టేషన్‌ను పరిశీలిస్తారు. అక్కడే విలేక రులసమావేశాన్ని నిర్వహిస్తారు.

● నేడు స్థానిక వైఎంవీఏ హాల్‌లో 9గంటలకు వైశ్య అసోసియే షన్ ప్రెస్‌మీట్

●నేడు సాయిప్రియాంకా గార్డెన్స్‌లో ఉదయం 10గంటలకు నగర కాంగ్రెస్ ప్రెస్‌మీట్

రాజమహేంద్రవరం సిటీ

శ్యామలా సెంటర్, కోటిపల్లిబస్టాండ్, గోకవరం బస్టాండ్, పుష్కరాల రేవు, దేవీచౌక్, కంబాలచెరువు, రైల్వేస్టేషన్, వి.ఎల్.పురం, ఏవీ అప్పారావురోడ్డు, వైజంక్షన్, దానవాయిపేట, జెండాపంజారోడ్డు, సీటీఆర్ఐ

ఆంధ్రజ్యోతి 5

తూర్పుగోదావరి • శుక్రవారం 5 జనవరి 2018

www.andhrajyothy.com

సమాచారం



ఆకట్టుకున్న కళాజాతర

రాజమహేంద్రవరంసిటీ, జనవరి 4: జన్మభూమి-మాఊరు కార్యక్రమం సందర్భంగా రాజమహేంద్రవరంలో గురువారం బాషా సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో కళాజాతర కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాకారులు విభూతి శాంతారామ్, రాజు, శివశంకర్, ప్రసాద్, రాములు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలపై అవగాహన కల్పించారు.

జన్మభూమి-మాఊరుతో ప్రయోజనం లేదు

● **వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి షర్మిలారెడ్డి**

రాజమహేంద్రవరంసిటీ, జనవరి 4 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి-మాఊరు సభలవల్ల ప్రజలకు ఏమాత్రం ప్రయోజనంలేదని, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి మేడపాటి షర్మిలారెడ్డి ఆరోపించారు. ఈమేరకు గురువారం రాజమహేంద్రవరంలో ఒక ప్రకటన విడుదల చేశారు. ఫించను, ఇళ్లు, రేషన్‌కార్డులు సమస్యల పరిష్కారంకోసం ప్రజలు ఆశగా జన్మభూమి సభలకోసం ఎదురుచూశారని, అర్హులైన లబ్ధిదారులకు ఈ జన్మభూమి సభల్లోనూ అన్యాయమే జరిగిందన్నారు. కేవలం హామీలే తప్ప ఆచరణ సాధ్యం కావడంలేదని విమర్శించారు.

ఐడీఏ అధ్యక్షునిగా డాక్టర్ తిర్నాతి



గోదావరిసిటీ, జనవరి4: ఇండియన్ డెంటల్ అసోసియేషన్ రాజమహేంద్రవరం అధ్యక్షునిగా ప్రముఖ దంత వైద్యులు యశోద ఆసుపత్రి అధినేత డాక్టర్ తిర్నాతి రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక హోటల్లో నిర్వహించిన ఇండియన్ డెంటల్ అసోసియేషన్ సమావేశంలో డాక్టర్ బదిరెడ్డి రామారావు గౌరవఅతిథిగా పాల్గొన్నారు. ఏపీ స్టేట్ ఇండియన్ డెంటల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ సుధాకరరాజును ఈ సందర్భంగా సన్మానించారు. సమావేశంలో దంత వైద్యం నైపుణ్య శిక్షణ తదితర అంశాలపై ప్రసంగించారు. సెక్రటరీ డాక్టర్ పోలిశెట్టి నవీన్, డాక్టర్ తిర్నాతి రమేష్‌లు మాట్లాడుతూ అసోసియేషన్‌ను బలోపేతం చేసేందుకు తమవంతు కృషి చేస్తామన్నారు.

పుష్కరాల రేవులో గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం

రాజమహేంద్రవరం, జనవరి 4: రాజమహేంద్రవరం పుష్కరాలరేవులో గురువారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం గోదావరిలో తేలింది. దీంతో స్థానికులు త్రీటౌన్‌పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు. మృతుడి వయస్సు సుమారు 55ఏళ్ల పైబడి ఉంటుంది. మృతుడి వివరాలు తెలియాల్సి ఉంది.



సమస్యలు పరిష్కారంతో సమగ్ర అభివృద్ధి

● **జన్మభూమి-మా ఊరులో ప్రజాప్రతినిధులు**

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 4: ప్రజా సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించి రాజమహేంద్రవరాన్ని సమగ్రంగా అభి వృద్ధి చేసేందుకు ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చేస్తుందని మేయర్ పంతం రజనీ శేషసాయి, ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణ, గుడాచైర్మన్ గన్నికృష్ణ, డిప్యూటీ మేయర్ వాసిరెడ్డి రాంబాబులు పేర్కొన్నారు. గురువారం ఉదయం 8నుంచి 10గంటల మధ్య 23వ డివిజన్ చందా సత్రంలో ఇన్నమూరి రాంబాబు అధ్యక్షతన 25వ డివిజన్ ట్రైనింగ్ కాలేజీలో కురగంటి ఈశ్వరి, 30వ డివిజన్ విక్టోరియా పాఠశాలలో పైడిమళ్ళ మెర్సిప్రియ, 32వ డివిజన్ గణేష్‌చౌక్ బీసీ హాస్టల్‌లో ద్వారా పార్వతి సుందరి అధ్యక్షతన జన్మభూమి-మాఊరు సభలు జరిగాయి. అదేవిధంగా ఉదయం 11 నుంచి 1 గంటవరకు, 24వ డివిజన్ మెరకవీధి స్కూల్‌లో కార్పొరేటర్ బెజవాడ రాజ్‌కుమార్, 29వ డివిజన్ శ్యామలాంబ స్కూల్‌లోను, 31వ డివిజన్ నేషనల్ సీనియర్ బేసిక్ స్కూల్‌లో కార్పొరేటర్ మజ్జి నూకరత్నం అధ్యక్షతన, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు, లక్ష్మీవారపుపేట అబ్దుల్ కలామ్ ఆజాద్ స్కూల్‌లో గాదిరెడ్డి పెదబాబు అధ్యక్షతన జన్మభూమి-మాఊరు సభలు జరిగాయి. ఈ సభలకు మేయర్ పంతం రజనీశేషసాయి, గుడా చైర్మన్ గన్నికృష్ణ, సబ్ కలెక్టర్ సాయికాంత్ వర్మ, కమిషనర్ విజయరామరాజు, డిప్యూటీ మేయర్ వాసిరెడ్డి రాంబాబు, టీడీపీ యువనాయకుడు ఆదిరెడ్డివాసు, ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. డివిజన్ వారీగా చేస్తున్న అభివృద్ధిపై మాట్లాడారు. అనంతరం సబ్ కలెక్టర్ సాయికాంత్ వర్మ మాట్లాడుతూ 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో ప్రజలు వారి సమస్యల పరిష్కారానికి అధికారులను కలవాలని సూచించారు. ఈ సందర్భంగా చంద్రన్న సంక్రాంతి కానుకలను ప్రజలకు అందించారు. గన్ని కృష్ణ మాట్లాడుతూ కొన్ని శక్తులు అలజడి సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ సత్యనారాయణ, డిప్యూటీ కమిషనర్ ఫణిరామ్, తహసీల్దార్ రాజేశ్వరరావు, కార్పొరేషన్ మేనేజర్ శ్రీనివాసరావు, ఈఈలు సత్యకుమారి, పాండురంగారావు, టీడీపీ నాయకులు దళితరత్న కాశీ నవీన్‌కుమార్, మళ్ళ వెంకట్రాజు, కురగంటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



సంక్రాంతి కానుక అందజేస్తున్న మేయర్ రజనీ, గన్ని కృష్ణ

పింఛన్లు ఇవ్వాలని 31వ డివిజన్‌లో ఆందోళన

స్థానిక 31వ డివిజన్‌లో జన్మభూమి-మాఊరు సభ జరుగుతుండగా బీసీ సంక్షేమసంఘం నగర అధ్యక్షుడు మజ్జి అప్పారావు అర్హులైన దివ్యాంగులు, వితంతువులు, వృద్ధులకు పింఛన్లు రాలేదని, పింఛన్లు ఇప్పించాలని నిరసన వ్యక్తం చేశారు. దీంతో అక్కడ పరిస్థితి కొంత ఆందోళనకరంగా మారింది. టీడీపీ, వైసీపీ నాయకులు మధ్య వాగ్వివాదం జరిగింది. కొద్దిసేపటికి పరిస్థితి అదుపులోకి వచ్చింది.

మౌజన్ ఫరూఖ్‌ను మణిరత్నం హత్యచేసి ఉండడు

● **మాజీ ఎంపీ హర్షకుమార్**



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ హర్షకుమార్

రాజమహేంద్రవరంసిటీ, జనవరి4: రాజమహేంద్రవరంలో తీవ్ర సంచలనం రేకెత్తించిన లాలాచెరువు మసీదులో మౌజన్ హత్య కేసులో నిందితుడిగా అరెస్టుచేసిన మణిరత్నం ఆ నేరం చేసి ఉండకపోవచ్చని తన అభిప్రాయాన్ని మాజీ ఎంపీ హర్షకుమార్ వ్యక్తం చేశారు. గురువారం రాజమహేంద్రవరంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మద్యం మత్తులో మణిరత్నం మసీదులో దొంగతనానికి వెళ్లాడని, అక్కడ ఫరూఖ్‌పై దాడిచేసి హత్యచేశాడని చెబుతున్నారని, అక్కడ మసీదుకన్నా ముందు ఒక దేవాలయం, ఒక చర్చి ఉండగా మసీదులోకే మణిరత్నం వెళ్లాడని చెప్పడం నమ్మశక్యంగా లేదన్నారు. రెండురోజుల క్రితమే ముఖ్యమంత్రి ప్రకటించడం, దానికి అనుగుణంగా ఒక పాఠాన్ని రూపొందించుకుని పోలీస్‌శాఖ అబద్ధాలు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఆయేషా మీరా కేసు మాదిరిగానే ఇది జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వం చివరికి బాధితులకి నష్ట పరిహారంలో వివక్షత చూపిందని విమర్శించారు. దేశంలో బీజేపీ, టీడీపీ పాలనలో ముస్లిమ్ మైనార్టీలు, దళితులపైన దాడులు పెరిగాయని, రక్షణ లేకుండా పోయిందన్నారు. ఈ ప్రభుత్వాలకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. మౌజన్ ఫరూఖ్ హత్య ఘటనపై మళ్లీ కొత్తగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జీవీ శ్రీరాజ్, వరిగేటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛసర్వేక్షణ్‌లో ప్రజలు భాగస్వాములు కావాలి

● **కమిషనర్ విజయరామరాజు**



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ విజయరామరాజు

రాజమహేంద్రవరంసిటీ జనవరి 4: స్వచ్ఛసర్వేక్షణ్‌లో నగర ప్రజలుభాగస్వాములు కావాలని రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ కమిషనర్ వి.విజయరామరాజు అన్నారు. గరువారంరాత్రి నగరపాలక సంస్థ కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో ఆయన సమావేశం నిర్వహిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో పౌరులు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు డాట్ స్వచ్ఛసర్వేక్షణ్ 2018 ఒఆర్‌జీ యాప్‌ను క్లిక్‌చేసి పౌరులు వారిపేరు వ్యక్తి వివరాలు, ఫోన్‌నెంబరు, ల్యాండ్‌మార్కు వివరాలను నమోదు చేశాక ఫోన్‌కు ఓటీపీ వస్తుందని, దాని ఫీడ్‌బ్యాక్ ప్రోఫార్మాకి జతచేస్తే స్వచ్ఛసర్వేక్షన్ 18 పౌర స్పందన ప్రశ్నాపత్రం వస్తుందని దానికి సమాధానాలు పూర్తి చేస్తే మంచి మార్కులు వస్తాయని చెప్పారు. శుక్రవారం నుంచి వారంరోజులలోపు రాజమహేంద్రవరంలోని పౌరులు స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. నగరపాలక సంస్థ అన్ని విభాగాల సిబ్బంది ఈ పౌర స్పందనపై స్థానికులకు అవగాహన కల్పించాలని కోరారు. గూగుల్‌లో ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.

జన్మభూమి-మాఊరు సభలను
విజయవంతం చేయండి

● **సబ్‌కలెక్టర్ సాయికాంత్ వర్మ**

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి 4: జన్మభూమి-మాఊరు సభలను విజయవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని రాజమహేంద్రవరం సబ్‌కలెక్టర్ సాయికాంత్‌వర్మ అన్నారు. గురువారం సాయంత్రం డివిజన్ పరిధిలోని తాహసీల్దార్‌లు, మండల అభివృద్ధి అధికారులు ప్రత్యేక అధికారులతో ఆయన సమావేశం అయ్యారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి-మాఊరు సభలు విజయవంతం కావాలన్నారు.గ్రామీణ ప్రాంతాలల్లో పారిశుధ్యంపై దృష్టి సారించాలని గ్రామాల ప్రజలు రోగాల భారిన పడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్ర మంలో తాహసీల్ధారు, ఎండీవోలు, అధికారులు పాల్గొన్నారు.



తాహసీల్దార్ల సమావేశంలో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ సాయికాంత్ వర్మ

వైభవంగా శ్రీవారి ఊరేగింపు

గోదావరి సిటీ, జనవరి4: రాజమహేంద్రవరం నల్లమందు సందులో శ్రీ వేంకటేశ్వర స్వామి ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో శ్రీవారి ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. గత నెల వైకుంఠ ఏకాదశినుంచి ప్రారంభించిన వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం సాయంత్రం 6గంటలకు శ్రీవారి గరుడ వాహనసేవ, గజవాహన, హంసవాహన, పల్లకి ఉత్సవం పెద్ద తిరువీధి ఉత్సవం రంగురంగుల విద్యుత్ కాంతుల మధ్య గోవిందనామ స్మరణలతో మార్మోగిన ఊరేగింపు భక్తులు స్వామిని దర్శించి తరించారు. ఆలయ ప్రధాన అర్చకులు వెంకటరంగాచార్యులు, శ్రీనివాసాచార్యులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామికి హారతినిచ్చి స్వామి ఊరేగింపుని ప్రారంభించారు.



గరుడవాహనంపై ఊరేగుతున్న శ్రీవారు

రైల్వే స్టేషన్లో జీఆర్పీ తనిఖీలు

● **11 మంది అదుపులోకి**



తనిఖీ చేస్తున్న జీఆర్పీ డీఎస్పీ మనోహరరావు

దేవీచౌక్(రాజమహేంద్రవరం), జనవరి 4: ప్రధాన రైల్వే స్టేషన్‌లో జీఆర్పీ డీఎస్పీ ఎస్.మనోహరరావు ఆధ్వర్యంలో ప్రభుత్వ రైల్వే పోలీసులు(జీఆర్పీ), రైల్వే రక్షక దళం(ఆర్పీఎఫ్) శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. ప్లాట్‌ఫాంపై లగేజీలు, అనుమాస్పద ప్రదేశాలు, ప్రయాణికుల్ని తనిఖీ చేశారు. రైళ్లలో ఫుట్‌బోర్డ్ ప్రయాణం, లగేజీలతోపాటుగా విలువైన వస్తువులకు తీసుకోవ్సాల్సిన జాగ్రత్తలు, రక్షణపరమైన నిబంధనలు ప్రయాణికులకు వివరించారు. ప్రయాణంలో అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర సమయంలో హెల్ప్ లైన్ నెంబరు 182కు ఫోన్ చేయాలన్నారు. భద్రతపై అవగాహన కల్పించారు. అనుమానాస్పద వ్యక్తులను 11 మందిని అదుపులోకి తీసుకున్నట్లు జీఆర్పీ డీఎస్పీ మనోహరరావు తెలిపారు. వారిని విచారించి పంపించామన్నారు. ఈ తనిఖీలలో ఆర్పీ ఎస్సై కె.మావుళ్ళు, ఎఆర్ఎస్సై సత్యనారాయణ, ఆర్పీఎఫ్ ఎస్సై రాజారావు, జీఆర్పీ, ఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ బ్లడ్ డోనార్స్ క్యాలెండర్ ఆవిష్కరణ

దేవీచౌక్(రాజమహేంద్రవరం), జనవరి 4: విద్యుత్ బ్లడ్ డోనార్స్ అండ్ వలంటరీ అసోసియేషన్ 2018 టేబుల్ క్యాలెండర్‌ను గురువారం ఈపీడీసీఎల్ సీఎండీ హెచ్‌జె.దొర ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్ డైరెక్టర్ బీ.శేషకుమార్, ఎస్‌ఈ వైఎస్ఎన్ ప్రసాద్, ఏలూరు ఎస్‌ఈ సీహెచ్. సత్యనారాయణరెడ్డి, సీఎండీ పేషీ ఏఇటీ చైతన్య వర్మ, అసోసియేషన్ అధ్యక్షుడు జీ.శ్యాంబాబు, ఉపాధ్యక్షుడు పీ.రామారెడ్డి, కార్యదర్శి డీ.శ్రీధర్‌వర్మ, టీ.రాజశేఖర్, కోశాధికారి సీహెచ్.విశ్వనాధ్, జీ.నరసింహరావు, సభ్యులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సీఎండీ హెచ్‌జె.దొర

రైల్వే స్కూల్‌కు కంప్యూటర్ల అందజేత

దేవీచౌక్(రాజమహేంద్రవరం), జనవరి 4: రైల్వే హైస్కూల్‌కు ఓఎన్జీసీ సీఎస్ఆర్ నిధులతో సమకూర్చిన దాదాపు రూ.2.50లక్షలు విలువ చేసే 10 కంప్యూటర్లను ఎంపీ మాగంటి మురళీమోహన్ శుక్రవారం సాయంత్రం అందజేయనున్నారు. అదేవిధంగా పాఠశాలలోని రూ.50వేల ఎంపీ నిధులతో నిర్మించిన గార్డెనింగ్‌ను ప్రారంభిస్తారు.

సమాచారం

● ముఖ్యమైన ఫోన్ నెంబర్లు

- మేయర్(రజనీశేషసాయి): 7680987601
- డిప్యూటీ మేయర్(వి.రాంబాబు): 9866612626
- కమిషనర్(విజయరామరాజు): 9866657600
- అదనపు కమిషనర్(సత్యనారాయణ): 9866657601
- డిప్యూటీ కమిషనర్(ఎంవీడీ ఫణిరామ్): 9849908358
- సూపరింటెండెంట్ ఇంజనీర్(ఓంప్రకాష్): 9866657627
- సిటీ ప్లానర్(రామ్‌కుమార్): 9866657604
- ఎంహెచ్ఓ(ఎంవీఆర్ మూర్తి): 9440176706
- వాటర్‌వర్క్స్ డీఈ(వీరభద్రరావు): 9866657606
- శానిటరీ సూపర్‌వైజర్(నారాయణరావు): 9849908325

● సినిమా గైడ్

అశోక	ఎంసీఏ
స్వామి	హలో
గీతా అప్సర	ఎంసీఏ
కుమారి	ఎంసీఏ
నాగదేవి	జవాన్
శ్రీ శివజ్యోతి	2 కంట్రీస్
రంభ	2 కంట్రీస్
ఊర్వశి	మళ్లీ రావా
మేనక	జ్యూమంజి
అనూశ్రీ(సాయికృష్ణ)	ఒక్కక్షణం
సూర్యప్యాలెస్	ఒక్క క్షణం
సూర్యమినీ	జ్యూమంజి
శ్యామల	మళ్లీ రావా
రాజా	హలో

● రైతుబజార్లలో కూరగాయల ధరలు

4-1-2018 రేట్లు రూ.(కిలో)

ఉల్లిపాయలు	38-00
టమాట	10-00
వంకాయలు(నలుపు)	18-00
తెల్ల వంకాయలు	20-00
దొమ్మేరు వంకాయలు	24-00
పచ్చిమిర్చి	22-00
బెండకాయలు	24-00
కాకరకాయలు	26-00
బీరకాయలు	30-00
కాలిఫ్లవర్	14-00
క్యాబేజీ	16-00
క్యారెట్	36-00
దొండకాయలు	24-00
బంగాళాదుంపలు	11-00
గోరుచిక్కుడు	24-00
దోసకాయలు	16-00
ఆనబకాయ	12-00
పొట్లకాయి	12-00
అరటికాయ	6-00
చిక్కుళ్లు	32-00
చేమదుంపలు	30-00
కంద	26-00
ములక్కాడ	9-00
బీట్‌రూట్	28-00
కీర దోస	18-00
బీన్స్ కాయలు	40-00
బీన్స్ గింజలు	52-00
అల్లం	34-00
క్యాప్సికమ్	40-00
బొబ్బర్లు	24-00
చిలకడదుంపలు	18-00
పెండలం	28-00
ఆకాకరకాయ	48-00
మామిడికాయ	12-00
కొత్తిమీరకట్ట	5-00
ఆకుకూరలు(కట్ట)	3-00

-రాజమహేంద్రవరం అర్బన్

జాంపేట మసీదు వద్ద అలజడి

- మౌజన్ ఇంటి డోర్ కర్టెన్‌కు నిప్పు
- బాధితుల ఫిర్యాదుతో త్రీటౌన్‌లో కేసు నమోదు




మౌజన్ ఇంటి డోర్ కర్టెన్‌ను పరిశీలిస్తున్న పోలీసు అధికారి, సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల

రాజమహేంద్రవరంసిటీ, జనవరి4: రాజమహేంద్రవరంలో లాలాచెరువు మసీదు హత్య ఘటన జరిగి 6 రోజులు గడవకముందే జాంపేట మసీదువద్ద అలజడి చోటు చేసుకుంది. బాధితుల కథనం ప్రకారం వివరాల్లోకి వెళితే జాంపేట మసీదు వెనుక రెండురోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు ఖురాన్‌ను పాక్షికంగా దగ్ధం చేశారు. లాలాచెరువు మసీదు ఘటన జరిగాక కావాలనే అలజడి సృష్టించేందుకు గుర్తు తెలియని వ్యక్తులు ఇలాచేసి ఉంటారని ముస్లిమ్ పెద్దలు సంయమనం పాటించారు. రెండురోజులు తిరగక ముందే జాంపేట ఆలే హదీస్ మసీదు వెనుక ప్రాంతంలో నివాసం ఉంటున్న మౌజన్ ఎండీ మునిరుల్ ఇస్లామ్ ఇంటి డోర్ కర్టెన్‌కు గురువారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. ఇక పరిస్థితి దారుణంగా మారిందని మసీదు పెద్దలు అబ్దుల్ కాశీమ్, అబ్దుల్ రవూఫ్‌లు అర్బన్ ఎస్పీ రాజకుమారికి జరిగిన విషయాన్ని తెలియజేశారు. వెంటనే ఎస్పీ సంఘటనా స్థలానికి చేరుకుని మసీదు కమిటీ నుంచి వివరాలు సేకరించారు. సంయమనం పాటించాలని, ఈ దుశ్చర్యకు పాల్పడినవారిపై చర్య తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం బాధితుల ఫిర్యాదు మేరకు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ప్రజా ప్రతినిధులు

జాంపేటలోని మసీదువద్ద జరిగిన సంఘటనా స్థలాన్ని ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణ, గుడా ఛైర్మన్ గన్నికృష్ణ, డిప్యూటీ మేయర్ వాసిరెడ్డి రాంబాబు, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావులు పరిశీలించారు. సంయమనం పాటించాలని ఖచ్చితంగా ఈ ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తు చేయించేలా పోలీస్ శాఖను కోరతామని వారన్నారు.

ఆకతాయిల ప్రయత్నాలను ఆదిలోనే తుంచేయాలి

- మసీదులవద్ద పోలీస్ శాఖ పాయింట్ బుక్
- సహకరించిన ముస్లిం సోదరులకు ధన్యవాదాలు
- పీస్‌కమిటీ సమావేశంలో సబ్ కలెక్టర్, అర్బన్ ఎస్పీ



సమావేశంలో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ సాయికాంత్‌వర్మ



హాజరైన ముస్లిమ్ సంఘాల నాయకులు

రాజమహేంద్రవరంసిటీ, జనవరి 1: అలజడి సృష్టించేందుకు ఆకతాయిలు చేస్తున్న ప్రయత్నాలను ఆదిలోనే తుంచి వేయాలని ఎస్పీ రాజకుమారి, సబ్‌కలెక్టర్ సాయికాంత్ వర్మలు పేర్కొన్నారు. రాజమహేంద్రవరం ఆర్అండ్‌బీ అతిథి గృహంలో రెవెన్యూ, పోలీస్‌శాఖల సమన్వయంతో గురువారం సాయంత్రం పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. దీనికి సబ్‌కలెక్టర్, ఎస్పీ, ఏఎస్పీ రజనీకాంత్‌రెడ్డిలు హాజరయ్యారు. తొలుతగా ఎస్పీ మాట్లాడుతూ లాలాచెరువు మసీదులో జరిగిన సంఘటన పోలీసులు చేపట్టిన చర్యలు గురించి వివరించారు. ఈనేరాన్ని, నేరస్థుడిని శాస్త్రీయంగా పరీక్షలు చేసిన తర్వాతనే నిందితుడిని పట్టుకున్నట్లు చెప్పారు. ఈ కేసును అతి స్వల్పకాలంలో చేధించడానికి రాష్ట్ర స్థాయిలోని సీనియర్ అధికారులతోపాటు ఇతర జిల్లాలోని నేరపరిశోధనలలో అవార్డులు పొందిన ఇన్‌స్పెక్టర్ల సేవలను ఉపయోగించుకున్నామని చెప్పారు. అనంతరం మసీదు కమిటీ, మదర్‌సా కమిటీలతో చర్చించారు. రాజమహేంద్రవరంలోని అన్ని మసీదులలో పోలీస్‌శాఖ పాయింట్ బుక్‌లను ఏర్పాటు చేస్తుందని, నైట్‌బీట్ నిర్వహించే పోలీస్ సిబ్బంది ఆయా పుస్తకాలలో సంతకాలు చేసి వెళతారని చెప్పారు. ముస్లింలు కమిటీలుగా ఏర్పడి పోలీసులతో విషయాలను పంచుకోవాలన్నారు. ప్రతి మసీదువద్ద పోలీస్ అధికారుల ఫోన్‌నెంబర్లు ఉంచుతారని చెప్పారు. పోలీస్ యంత్రాంగానికి ముస్లిమ్ సోదరులు అందించిన సహకారాన్ని గుర్తుచేస్తూ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సబ్‌కలెక్టర్ సీఎం సాయికాంత్‌వర్మ మాట్లాడుతూ లాలాచెరువు మసీదులో జరిగిన సంఘటనతో ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు రెవెన్యూ, పోలీస్‌శాఖలతో మాట్లాడి పర్యవేక్షించారన్నారు. ప్రపంచ దేశాలలో భారత దేశ న్యాయ వ్యవస్థ ఎంతో పటిష్టమైనదని, దోషిని చట్టపరంగా శిక్షిస్తామని చెప్పారు. జిల్లా యంత్రాంగానికి ముస్లిం సోదరులు అందించిన సహకారం మరువలేనిదన్నారు. ముస్లిం పెద్దలు మహ్మద్‌ఖాదర్‌ఖాన్, రెహమన్‌లు మాట్లాడుతూ పోలీస్ యంత్రాగానికి తమవంతు సహకారాన్ని అందిస్తామన్నారు. అన్ని మతాలు, కూలాలవారు రాజమహేంద్రవరంలో అన్యోన్యంగా ఉంటారని, ఇటువంటి సంఘటన ప్రతిఒక్కరినీ ఆశ్చర్యపరిచిందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సి బాధ్యత పోలీస్ యంత్రాంగంపై ఉందన్నారు. ఈకార్యక్రమంలో డీఎస్పీలు కులశేఖర్, రామకృష్ణ, నాగరాజు, నారాయణ, వైవి.రమణకుమార్, సీఐలు మారుతీరావు, రవీంద్ర, నగరంలోని ముస్లిం అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

'పోలవరం పేరుతో గిరిజనులను జలసమాధి చేస్తున్నారు'

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి 4: పోలవరం ముంపు గ్రామాలపేరుతో సమైక్యాంధ్రలోఉన్న ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో కలిపారు. ఇప్పుడు మాతో చెలగాటమాడుతూ, మమ్మల్ని జలసమాధి చేయాలని చూస్తున్నారు అని సీపీఎం చింతూరు మండల కార్యదర్శి మురళి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం రాజమహేంద్రవరంలో జరిగిన సీపీఎం జిల్లామహాసభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాజమహేంద్రవరం ప్రజలంతా తమబాధ, ఆవేదన అర్థం చేసుకుని తమకు సంఘీభావం తెలపాలని కోరుతున్నామన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు తమను గుర్తుంచుకోవాలన్నారు. చింతూరు, ఎటపాక మండలాల్లో ఫారెస్టు అధికారులు గిరిజనులను అక్కడి నుంచి తరిమేస్తున్నారని, రోడ్లులేవని, అభివృద్ధిలేదని వాపోయారు. పంచాయతీ ఎన్నికలు ఆపేశారని సమాచారం ఉందని, ఎన్నికలు జరిగితే తెలుగుదేశం, వైసీపీ, ఇతర పార్టీలకు చెందిన వారంతా సీపీఎం వెంటే నడుస్తారని ధీమా వ్యక్తంచేశారు. ప్రభుత్వం తమను మనుషులుగా గుర్తించాలని, రాబోయేరోజుల్లో బుద్ధిచెపుతామని హెచ్చరించారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం రూ.10 లక్షల 50వేలు చొప్పున చెల్లించాలని డిమాండ్ చేశారు.

రైల్వే సమాచారం



● రాజమహేంద్రవరం ప్రధాన రైల్వేస్టేషన్ నుంచి విశాఖపట్నం వైపు.. ఎక్స్‌ప్రెస్ రైళ్లు: **ప్రతిరోజు..**

✓ విశాఖ వైపు ఎక్స్‌ప్రెస్ రైళ్లు: ప్రతిరోజు

రైలునెంబరు	పేరు	నుంచి-వరకు	వెళ్లేసమయం
12704	ఫలక్‌నామా	సికింద్రాబాద్-హౌరా	00.03
12728	గోదావరి	హైదరాబాద్-విశాఖ	01.41
17016	విశాఖ	సికింద్రాబాద్-భువనేశ్వర్	03.20
12740	గరీబ్‌రథ్	సికింద్రాబాద్-విశాఖ	04.08
12738	గౌతమి	సికింద్రాబాద్-కాకినాడ	05.39
17487	తిరుమల	తిరుపతి-విశాఖ	06.07
17209	శేషాద్రి	బెంగుళూరు-కాకినాడ	07.25
17643	సర్కార్	చెన్నై-కాకినాడ	07.27
12718	రత్నాచల్	విజయవాడ-విశాఖపట్నం	08.23
18520	ఎల్‌టీటీ	ముంబాయి-విశాఖపట్నం	08.02
12840	మెయిల్	చెన్నై-హౌరా	09.14
18464	ప్రశాంతి	బెంగళూరు-భువనేశ్వర్	09.23
12722	లింక్	హ.నిజాముద్దీన్-విశాఖ	09.34
13352	బొకారో	అలెప్పీ -ధన్‌బాద్	10.15
12864	యశ్వంత్‌పూర్‌హౌరా	యశ్వంత్‌పూర్-హౌరా	12.05
17239	సింహాద్రి	నర్సాపూర్-గుంటూరు-విశాఖ	13.20
12806	జన్మభూమి	సికింద్రాబాద్-విశాఖ	15.49
11019	కోణార్క్	ముంబాయి-భువనేశ్వర్	16.41
12842	కోరమండల్	చెన్నై-హౌరా	17.37
18646	ఈస్ట్‌కోస్ట్	హైదరాబాద్-హౌరా	19.27

✓ విశాఖవైపు పాసింజర్ రైళ్లు: ప్రతిరోజు

● రాజమహేంద్రవరం ప్రధాన రైల్వేస్టేషన్ నుంచి విశాఖపట్నం వైపు.. **పాసింజర్ రైళ్లు: ప్రతిరోజు**

రైలునెంబరు	నుంచి-వరకు	వెళ్లేసమయం
57271	విజయవాడ-రాయగడ	01.10
57264	నర్సాపూర్-విశాఖ	02.45
57229	మచిలీపట్నం-విశాఖ	02.45
67300	విజయవాడ-రాజమహేంద్రవరం	09.00
77237	భీమవరం-రాజమహేంద్రవరం	09.55
67295	రాజమహేంద్రవరం-విశాఖ	11.15
57225	విజయవాడ-విశాఖ	12.40
57259	భీమవరం-రాజమహేంద్రవరం	17.10
57257	తిరుపతి-కాకినాడ	18.20
57231	విజయవాడ-కాకినాడ	20.47
67261	విజయవాడ-రాజమహేంద్రవరం	21.25
77241	నర్సాపూర్-రాజమహేంద్రవరం	23.05

✓ రాజమహేంద్రవరం నుంచి హైదరాబాద్ వెళ్లే బస్సులు



సర్వీస్ నెంబరు	మార్గం	సమయం
2781(సూపర్‌లగ్జరీ)	రాజమండ్రి-బీహెచ్ఈఎల్	రాత్రి 7:30
2827(సూపర్‌లగ్జరీ)	గోకవరం-బీహెచ్ఈఎల్	రాత్రి 8:07
2899(సూపర్‌లగ్జరీ)	తుని-జీడిమెట్ల	రాత్రి 8:14
3451(సూపర్‌లగ్జరీ)	మధురవాడ-బీహెచ్ఈఎల్	రాత్రి 8:46
2893(సూపర్‌లగ్జరీ)	తుని-బీహెచ్ఈఎల్	రాత్రి 9:15
3499(సూపర్‌లగ్జరీ)	నర్సీపట్నం-బీహెచ్ఈఎల్	రాత్రి 9:30
97021(గరుడ)	విశాఖ-హైదరాబాద్	రాత్రి 9:45
3369(సూపర్‌లగ్జరీ)	మధురవాడ-బీహెచ్ఈఎల్	రాత్రి 9:57
3355(అమరావతి ఏసీ)	మద్దిలపాలెం-అశోక్‌నగర్	రాత్రి 10:26
3377(సూపర్‌లగ్జరీ)	విశాఖ-హైదరాబాద్	రాత్రి 11:00
3357(గరుడప్లస్)	మద్దిలపాలెం-అశోక్‌నగర్	రాత్రి 11:00
3381(సూపర్‌లగ్జరీ)	మధురవాడ-బీహెచ్ఈఎల్	రాత్రి 11:55
3373(సూపర్‌లగ్జరీ)	మధురవాడ-హైదరాబాద్	రాత్రి 12:15
3447(సూపర్‌లగ్జరీ)	మధురవాడ-హైదరాబాద్	రాత్రి 1:15

రాజమహేంద్రవరం రూరల్

నియోజకవర్గం

పొదుపులో జీవిత బీమాకే ప్రాధాన్యం

గోదావరిసిటీ, జనవరి4: ప్రతివ్యక్తి తన సంపాదనలో మొదటి ప్రాధాన్యం జీవిత బీమా పొదుపుకి ఇవ్వాలని ఇ న్సూరెన్స్ ఇన్‌స్టిట్యూట్ కార్యదర్శి యం.కోదండ రామ్ తెలిపారు. దానవాయిపేట అద్దేపల్లి మహాలక్ష్మిదేవి బీఈడీకాలేజ్‌లో ప్రిన్సిపాల్ జి.అంజయ్య అధ్యక్షతన నిర్వహించారు.

సమాచారం

వైద్య ఉద్యోగులకు పదోన్నతులు

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి4: జిల్లాలోని ఏపీ వైద్యవిధాన పరిషత్ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న అర్హులైన ఆయా కేడర్ల వైద్య ఉద్యోగులకు త్వరలో జిల్లాస్థాయి పదోన్నతులు రానున్నాయని ఏపీ వైద్యవిధాన పరిషత్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.రవికుమార్ పేర్కొన్నారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, జిల్లాస్థాయి పదోన్నతుల విషయమై జిల్లావైద్యసేవల సమన్వయాధికారి డాక్టర్ టి.రమేష్‌కిషోర్‌తో గురువారం మాట్లాడినట్టు తెలిపారు. ఆయన స్పందించి జనవరిలోనే జిల్లాస్థాయి పదోన్నతులు ఇవ్వడానికి అంగీకారం తెలిపారన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ తరపున డీసీహెచ్ఎస్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నామని, అసోసియేషన్ తరపున ఏసమస్యనైనా వెంటనే పరిష్కరిస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్, ట్రామాకేర్ ఉద్యోగులకు జీతాలు విడుదలచేసి వారికి న్యాయం చేయాలని, రెగ్యులర్ సిబ్బందికి ఫెస్టివల్ అడ్వాన్సు చెల్లించాలని, ప్రభుత్వం ఉద్యోగులకు చెల్లించాల్సిన 2 డీఏలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు.

ఆపన్నులను ఆదుకోవడం బాధ్యత

రాజమహేంద్రవరంసిటీ, జనవరి 4: సమాజంలో నిరాధరణకు గురైన ఆపన్నులను ఆదుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత అని ప్రముఖ న్యాయవాది, యంగ్ అడ్వకేట్స్ సేవింగ్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గొందేసి శ్రీనివాసులరెడ్డి అన్నారు. గురువారం తన పుట్టిన రోజును పురస్కరించుకు 19వ డివిజన్ కార్పోరేటర్ గొందేసి మాధవిలత, నాయకులు గొందేసి హరినాధరెడ్డిల ఆధ్వర్యంలో లాలా చెరువు స్వర్ణాంధ్రా వృద్ధాశ్రమంలో అన్నదానం చేసి చీరలు పంచారు. నిరాశ్రయులైన వృద్ధులకు సేవలందిస్తున్న సంస్థ నిర్వాహకు రాంబాబును అభినందించారు. కార్యక్రమంలో కన్నమాంబ ఆలయచైర్మన్ శాంతారామ్, సభ్యులు పిలకా వెంకటరమణారెడ్డి, ఉత్సవకమిటీ సభ్యులు గిన్ని సూర్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

● సినిమా గైడ్

వీఎస్ మహాల్	ఎంసీఏ మిడిల్ క్లాస్..
శ్రీవిజయాటాకీస్	2 కంట్రీస్
శ్రీవెంకటసూర్య	ఎంసీఏ మిడిల్ క్లాస్..
మురళీకృష్ణ	2కంట్రీస్

● కడియం పూల మార్కెట్ ధరలు

కిలో	రూపాయలు
చామంతి	80
కుంకుమ చామంతి	80
ఎల్లో క్రీం చామంతి	60
ఎల్లో చందమామ చామంతి	40
వైట్ చందమామ చామంతి	70
జూలు చామంతి	30
నీలం చామంతి	50
ఎల్లో బంతి	40
కలకత్తా బంతి	40
క్రిష్ణబంతి	50
జాజులు	800
కాగడాలు	300
లిల్లీ	40
కనకంబరం(బారు-1)	120
దేశవాళీ గులాబీలు(100పూలు)	50
హైబ్రీడ్ గులాబీలు(20పూలు)	150
స్టార్ గులాబీలు(కిలో)	200

సమస్యల పరిష్కార వేదికే జన్మభూమి కార్యక్రమం

- ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు
- జంగాల కాలనీవాసులకు ఇళ్ల నిర్మాణం చేపడతాం

రాజమహేంద్రవరం రూరల్: గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి-మాఊరు కార్యక్రమం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తుందని ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు అన్నారు. రాజమహేంద్రవరంరూరల్ మండలం కోలమూరు పంచాయతీ కార్యాలయంవద్ద జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరితోపాటు ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ ఇటీవల అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన జంగాలకాలనీ (కళ్యాణ్‌నగర్) వాసులకు అర్బన్ హౌసింగ్ పథకంలో ఇళ్ల నిర్మాణాలు చేపడతామన్నారు. ఎన్టీఆర్ హౌసింగ్ పథకంలో ఇళ్లు నిర్మించేందుకు వారికి ఉన్న స్థలం సరిపోదన్నారు. అందుకని జీ+2 పథకంలో ఇళ్లు నిర్మాణాలు చేపట్టి వారందరికీ అప్పగిస్తామన్నారు. కొన్ని రోజులు ఆలస్యమైనా ఆందోళన చెందవద్దన్నారు. గ్రామంలో అన్ని ప్రాంతాల్లోను సీసీ రోడ్లు నిర్మాణం చేపట్టనున్నట్టు తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో మంచినీటి ఎద్దడి ఉందని, ఇంటింటికీ మంచినీటి కుళాయిలు వేసేలా ప్రణాళికలు తయారు చేసినట్టు తెలిపారు. కోలమూరు పంచాయతీ పరిధిలో కొంతమూరు, కోలమూరు,రాయుడుపాకలకు సంబంధించి1482 పింఛన్లు ప్రస్తుతం అందజేస్తున్నామని కొత్తగా 182 పింఛన్లు మంజూరయ్యాయన్నారు.రేషన్‌కార్డులు, ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. .

ఇళ్లు నిర్మించాలని ఫ్లెక్సీలతో నిరసన

గత సంవత్సరం నవంబరు నెలలో అగ్నిప్రమాదం సంభవించి రాజమహేంద్రవరం రూరల్ మండలం కోలమూరు పంచాయతీ పరిధిలో జంగాలకాలనీలో సుమారు 96 ఇళ్లు అగ్నిప్రమాదంలో పూర్తిగా దగ్ధమయ్యాయి. అప్పట్లో వీరందరికీ జీ+2 పద్ధతిలో ఇళ్లు నిర్మిస్తామని ప్రజాప్రతినిధులు హామీ ఇచ్చారు. నేటికీ అమలుకాకపోవడంతో ఆ ప్రాంతవాసులు గ్రామ మాజీ సర్పంచ్ అత్తిలి భీమశంకరరావు ఆధ్వర్యంలో కళ్యాణ్‌నగర్ ప్రాంతం నుంచి ర్యాలీగావచ్చి జన్మభూమి కార్యక్రమంలో నిరసన ప్రదర్శనచేసి అధికారులను నిలదీశారు. బాధితులకు వైసీపీ రూరల్ కో-ఆర్డినేటర్ ఆకుల వీర్రాజు సంఘీభావం తెలిపారు. దీనిపై తహసీల్దార్ పోసియ్య ఎలాంటి సమస్యలున్నా వాటిని పరిష్కరిస్తామని, అధికారులు మాట్లాడిన తరువాత వినతిపత్రాలు ఇవ్వాలని తెలపడంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తహసీల్దార్ పోసియ్య వారి దగ్గర నుంచి మైక్ తీసుకుని కార్యక్రమాన్ని కొనసాగించారు. వివిధ శాఖల అధికారులు ఆయా శాఖల తరుపున వారు సాధించిన ప్రగతిని జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు వివరించారు. అనంతరం కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులు, పింఛన్లు విద్యార్థులకు మంజూరైన స్కాలర్‌షిప్‌లు ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు, ఎమ్మెల్యే గోరంట్ల, అధికారులు లబ్ధిదారులకు అందజేశారు. కార్పొరేషన్ ద్వారా మంజూరైన ఆటోలను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి నోడల్ అధికారి అనితాశేఖర్, ఎంపీడీవో సుబ్బారావు, ఎలక్ట్రికల్ ఏఈ సీహెచ్ రవికిషోర్, ఎలక్ట్రికల్ ఏడీఈ శ్రీధర్ వర్మ, వ్యవసాయ శాఖ ఏడీఏ ఎన్‌వీవీ రామసాయి, టీడీపీ రూరల్ మండల అధ్యక్షుడు మార్ని వాసుదేవరావు, వ్యవసాయాధికారి కే.శ్రీనివాస్, మండల విద్యాశాఖాధికారి నరసింహారెడ్డి, పంచాయతీరాజ్ జేఈ సూర్యనారాయణ, వెలుగు ఏపీఎం పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోరంట్ల

చిల్లర వర్తకులను దెబ్బతీసిన నోట్లరద్దు, జీఎస్టీ

- వర్తకుల సమస్యలపై జిల్లా సదస్సు

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి 4: జీఎస్టీ, నోట్ల రద్దు, ఆర్థిక లావాదేవీలపై ఆంక్షలు కారణంగా వర్తకులు తీవ్రంగా దెబ్బతింటున్నారని, వీటిపై చర్చించి భవిష్యత్ ఆందోళనా కార్యక్రమాలు రూపొందించుకోడానికి ఫిబ్రవరిలో జిల్లాస్థాయి సదస్సు నిర్వహించి వర్తకుల సత్తా చాటుదామని జిల్లా ఫెడరేషన్ ఆఫ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ చైర్మన్ నందెపు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదలచేస్తూ, జీఎస్టీ ఆంధ్రప్రదేశ్‌లో చిన్నవర్తకులపాలిట మరణశాసనంగా మారిందన్నారు. రూ.200ల అమ్మకానికి బిల్లు లేకపోతే రూ.20వేలు జరిమానా నిబంధన క్లాజ్‌ను రాష్ట్ర జీఎస్టీ అధికారులు వాడుకుంటున్నారని ఆరోపించారు. ప్రతి అధికారికి డెకాయ్ కేసులు టార్గెట్‌గా నిర్ణయించడంతో వారంతా చిన్నగ్రామాల్లోని వ్యాపారులను సైతం తీవ్ర కష్టనష్టాలకు గురి చేస్తున్నారన్నారు. గత యూపీఏ ప్రభుత్వం రిటైల్ వాణిజ్యంలో 50 శాతం విదేశీనిధులు అనుమతిస్తే ఆనాటి ప్రతిపక్ష బీజేపీ పార్టీ అభ్యంతరం చెబుతూ దేశంలోని 2 కోట్ల మంది చిన్నవర్తకులు జీవనాధారం కోల్పోతారని, వీరిపై ఆధారపడిన కోట్లాదిమంది చిరు ఉద్యోగులు అగచాట్లు పడతారని మొసలి కన్నీరు కార్చుతూ చిల్లర వర్తకులకు రక్షణకరవైందని గగ్గోలు పెట్టారన్నారు. దీన్ని తామంతా నిజం అనుకుని నమ్మామని తెలిపారు. 2014లో బీజేపీ అధికారం చేపట్టిన వెంటనే రిటైల్ వాణిజ్యంలో 50శాతం ప్రత్యక్ష పెట్టుబడుల స్థానంలో చిల్లర వర్తకంలోనే విదేశీపెట్టుబడులకు అనుమతించారని, వర్తకులను నమ్మించి గొంతు కోశారని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వ వ్యవహారశైలి రహస్య అజెండా చిల్లర వర్తకుడిని సమూలంగా నిర్మూలించడమేనని, దీనిస్థానంలో రిలయన్స్, ఫార్ఛ్యూన్, హెరిటేజ్, బిగ్‌బజార్, వాల్‌మార్టు వంటి వాటిని తీసుకురావడమేనని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో చిన్నవర్తకులు జీఎస్టీ అధికారులకు టార్గెట్‌కాకుండా జాగ్రత్తగా ఉంటూ మనల్నిమనం రక్షించుకోవాలని, లేకపోతే పండక్కి కుటుంబసభ్యులకు ఒకపూట పిండివంటలకు నోచుకోలేమని, దీన్ని ప్రతి వర్తకుడు హెచ్చరికగా గుర్తుంచుకోవాలని ఆయన కోరారు.

సీఎం చంద్రబాబుకు సమస్యను వివరిద్దాం

- సమావేశంలో నర్సరీ రైతుల వెల్లడి

కడియం, జనవరి 4: చిరకాలంగా అపరిష్కృతంగా ఉన్న నర్సరీల ఉచిత విద్యుత్ సమస్య ఓ కొలిక్కి రాలేదని సీఎం చంద్రబాబును కలిసి తమ సమస్యను వివరిద్దామని పలువురు నర్సరీ రైతులు వెల్లడించారు. గురువారం సాయంత్రం కడియపులంకలో నర్సరీ అసోసియేషన్ హాలు వద్ద నర్సరీ రైతులు భేటీ అయ్యారు. ఈ కార్యక్రమంలో కెఎన్‌ఏ అధ్యక్షుడు పుల్లా సత్యానారాయణ, ఐఎన్‌ఏ అధ్యక్షుడు పల్ల సుబ్రహ్మణ్యం, మాజీ అధ్యక్షుడు తాడాల వీరాస్వామి, నర్సరీ అసోసియేషన్ డైరెక్టర్లు, పలువురు నర్సరీ రైతులు విద్యుత్ సమస్యపై మాట్లాడారు. వారు తమ అభిప్రాయాలను వెల్లడించారు. నర్సరీల ఉచిత విద్యుత్ సమస్య ఒక్కరిది కాదని అందరూ సంఘటితంగా ఉంటేనే సాధ్యమవుతుందన్నారు. ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి, విద్యుత్ మంత్రి కె.కళావెంకట్రావు, ఎంపీ మురళీమోహన్ తదితర ప్రముఖులను కలిసి సమస్యను వివరించామన్నారు. విద్యుత్ కనెక్షన్లు తీయొద్దంటూ కొంతకాలం సమయం ఇస్తూ అధికారులకు ఆదేశాలిస్తున్నారే తప్ప తమకు శాశ్వత పరిష్కారం లభించడం లేదన్నారు. సుమారు 1500మంది నర్సరీ రైతులు ఉన్నామని వెయ్యి మందికి తక్కువ కాకుండా అమరావతి వెళ్లి తమ సమస్యను సీఎం చంద్రబాబుకు వివరిద్దామని, ఇందుకు అంతా సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. చిన్న, సన్నకారు, పెద్ద, చిన్న నర్సరీ రైతులు, కౌలుదారులు, సొంత భూములు అని తారతమ్యం లేకుండా ప్రతి నర్సరీ రైతు ఈ సమస్యపై సంఘటితం కావాలన్నారు. అప్పుడే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. దీనిపై కార్యాచరణ రూపొందిస్తున్నామని త్వరలో సీఎం చంద్రబాబు నాయుడును కలిసే యోచనలో ఉన్నట్లు వారు వెల్లడించారు. ఈ సమావేశంలో మండలంలో వివిధ గ్రామాలకు చెందిన నర్సరీ రైతులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఐఎన్‌ఏ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం

డైట్‌లో తిరుపతి వెంకటీయం నృత్యనాటకం

రాజమహేంద్రవరంరూరల్, జనవరి 4: రాజమహేంద్రవరం రూరల్ మండలం బొమ్మూరులోగల డైట్‌కళాశాలలో తిరుపతి వెంకటీయం నృత్యరూపకాన్ని పశ్చిమగోదావరిజిల్లా తణుకు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించారు. వెంకటీయం నృత్య రూపకం వేమూరి విశ్వనాధశర్మ స్మారక భారతీయ సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో డాక్టర్ తాడేపల్లి వీరలక్ష్మి రూపొందించిన ఈ ప్రదర్శన అలరించింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన సిసిసి ఛానల్ ఎండీ పంతం కొండలరావు మాట్లాడుతూ పెదబాలశిక్ష, చందమామ, బాలమిత్ర వంటి పుస్తకాలను ప్రతీ విద్యార్థి చదవాలని వాటిని చదివేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. పెరుమళ్ళ రఘునాథ్ మాట్లాడుతూ తెలుగుకు పూర్వవైభం రావాలంటే తిరుపతి వెంకటకవుల సాహిత్యాన్ని సామాన్యప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో డైట్ కళాశాల ప్రిన్సిపాల్ జయప్రకాష్, ఎన్ఆర్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ డీఎస్‌వీ సుబ్రహ్మణ్యం, పలువురు సాహత్య ప్రముఖులు పాల్గొన్నారు.

సీతాఫలం ఆధారంగా బ్రెయిలీ లిపి



లూయిస్ బ్రెయిలీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సభ్యులు

గోదావరి సిటీ, జనవరి 4: అంధుల జీవితాలలో వెలుగును నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ అని పలు సంస్థల ప్రతినిధులు ఘన నివాళులర్పించారు. జీయోన్ అంధుల పాఠశాలలో లూయిస్ బ్రెయిలీ 209వ జయంతిని నిర్వహించారు. అరోధృతి, సత్యసూర్య సర్వీస్ సొసైటీ, కన్నా ఆశ్రయ ఫౌండేషన్, శ్రీ సన్నిధానం సంస్థ సభ్యులు బ్రెయిలీ చిత్రపటానికి నివాళులర్పించారు. బ్రెయిలీ జీవిత విశేషాలను అంధ ఉపాధ్యాయుడు కాశీవిశ్వేశ్వర్ వివరించారు. సీతాఫలంను స్పర్శించడంతో బ్రెయిన్‌కు పదును పెట్టిన లూయిస్ మిలట్రీ అధికారుల సహకారంతో బ్రెయిన్ లిపిని కనుగొన్నట్టు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కోసూరి చండీప్రియ సత్యసూర్య సొసైటీ వ్యవస్థాకుడు సాదె కృష్ణ, కన్నా ఆశ్రయ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గండి శకుంతలాదేవి ఎస్‌బ్యాంక్ మేనేజర్ ఘంటసాల శ్యామలకుమారి, సన్నిధానం శాస్త్రి, రుక్మిణీ పాల్గొన్నారు.

లూయిా బ్రెయిలీ జన్మదిన వేడుకులు

రాజమహేంద్రవరంరూరల్, జనవరి 4: అంధులకు ఆరాధ్యుడిగా నిలిచిన లూయిాబ్రెయిలీ జన్మదిన వేడుకలు రాజమహేంద్రవరంరూరల్ మండలం కోలమూరులోని దివ్యాంగుల కార్యాలయంవద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగ హక్కులవేదిక జాతీయ కార్యదర్శి యం.పోసికుమార్ మాట్లాడుతూ 1809 జనవరి 4వ తేదీన క్రూవే ఫ్రాన్స్ గ్రామంలో బ్రెయిలీ జన్మించారన్నారు. బాల్యంలోనే ప్రమాదవశాత్తు రెండుకళ్లూ కోల్పోయారని పారిస్‌లోని అంధుల పాఠశాలలో అప్పటికి అందుబాటులో ఉన్న లైక్‌టైఫ్ పద్దతిలో విద్యను అభ్యసించారన్నారు. కార్యక్రమంలో మథర్ థెరీస్సా దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎన్‌వి.సత్యనారాయణ, టీ.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్థులకు సత్కారం

కడియం, జనవరి 4: గ్రామాభివృద్ధికి గత కొన్నేళ్లుగా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్న గ్రామస్థులను గురువారం అదే గ్రామానికి చెందిన గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా వారికి దుశ్శాలువాలు వేసి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శీలం వీరమ్మ, మార్గాని సత్యనారాయణ, వెలుగు బంటి రఘురామ్, వరగోగుల వెంకటేశ్వరరావు, పి.రామకృష్ణ, వరగోగుల రుద్రయ్య, రావిపాటి రామకృష్ణ, పంపన సోమరాజు, గుత్తుల హరిప్రసాద్, ప్రత్యేకాధికారి సీహెచ్ కాశీవిశ్వనాద్ చౌదరి, తహసీల్దారు కె.రాజ్యలక్ష్మి, ఎంపీడీవో కె.రత్నకుమారి పాల్గొన్నారు.



గ్రామస్థులను సత్కరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

రేపు సాంస్కృతిక ప్రదర్శనలు

గోదావరి సిటీ, జనవరి 4 : స్థానిక ఆనంక ళాకేంద్రంలో ఈనెల6న తన్‌సెన్ త్యాగరాజా మ్యూజిక్ అండ్ డ్యాన్స్ ఫెస్టివల్ 2018 పేరుతో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించనున్నారు. అలెవెన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ సహకారంతో ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

రాజమహేంద్రవరం రూరల్

మోరంపూడి సెంటర్, శాటిలైట్‌సిటీ, బొమ్మూరు, కొండగుంటూరు, రాజవోలు, వేమగిరి, ధవళేశ్వరం, కడియం

ఆంధ్రజ్యోతి 13

తూర్పుగోదావరి • శుక్రవారం 5 జనవరి 2018

www.andhrajyothy.com

సమాచారం

డైట్‌లో రక్తదాన శిబిరం

రాజమహేంద్రవరంరూరల్, జనవరి 4: రాజమహేంద్రవరం రూరల్ మండలం బొమ్మూరులోని ప్రభుత్వ జిల్లా శిక్షణా సంస్థ (డైట్)లో రక్తదాన శిబిరం గురువారం నిర్వహించారు. జిల్లా రెవెన్యూ విభాగం, జిల్లా మెడికల్ అండ్ హెల్త్ విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ ఏ.జయప్రకాష్‌రావు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ రక్తదానం చేసి ఆపత్కాలంలో ఉన్న పేదలను ఆదుకోవాలన్నారు. 13 మంది ఉపాధ్యాయులు, విద్యార్థులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఆఫీస్ సూపరింటెండెంట్ కేవీజీ చూడాచార్యులు, ఎన్‌పి.సుబ్రహ్మణ్యం, శ్రీదేవి, సూర్యనారాయణరావు, ఏ.రామకృష్ణారావు, డి.రాముడు, దుర్గా తదితరులు పాల్గొన్నారు.

సావరంలో పాస్టర్స్ సమావేశం



కడియం, జనవరి 4: కడియపుసావరంలో రెవ పి.జెకర్యా ప్రవచన దేవుని సంఘంలో పెలోషిప్ అధ్యక్షుడు రెవ. రాకాడరావు అధ్యక్షతన గురువారం మండల పాస్టర్స్ ఫెలోషిప్ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. రెవ. డి.ఎల్.సంసోను ఐక్యత గురించి ఉపదేశించారు. పాస్టర్ జెకర్యా-జ్యోతి దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాస్టర్ పరంజ్యోతి, కె.జయశీల్, ప్రసాదరావు, ఆశీర్వాదం, రాకాడరావు, సాలోమాన్, రాజారత్నం, గట్టి పౌలు, ప్రసన్నరాజ్‌కుమార్, చిట్టిబాబు, ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ దివ్యాంగుల సెల్ అధ్యక్షుడిగా రాఘవులు



రాజమహేంద్రవరంసిటీ, జనవరి 4: వైసీపీ నగర దివ్యాంగుల విభాగం అధ్యక్షుడిగా దొడ్డా రాఘవులు నియమితులయ్యారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో నగర కోఆర్డినేటర్ రౌతు సూర్యప్రకాశరావు చేతుల మీదుగా నియామకపత్రాన్ని రాఘవులు అందుకున్నారు. పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. త్వరలోనే పూర్తిస్థాయి దివ్యాంగుల కమిటీని వేస్తామన్నారు. అనంతరం రాఘవులను వైసీపీ ఫ్లోర్‌లీడర్ షర్మిలారెడ్డి, మహిళా విభాగం నగర అధ్యక్షురాలు మార్తి లక్ష్మి, అధికార ప్రతినిధి సాగర్, కుక్కా తాతబ్బాయి, వాకచర్ల కృష్ణ, పెంకె సురేష్, కాటం రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి



కడియం జన్మభూమిలో మాట్లాడుతున్న ఎంపీపీ మార్గాని

కడియం, జనవరి 4: ప్రజాసమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహిస్తోందని ఎంపీపీ మార్గాని లక్ష్మిసత్యనారాయణ అన్నారు. గురువారం ఉదయం కడియంలో సర్పంచ్ గిరజాల రామకృష్ణతులసి అధ్యక్షతన, మధ్యాహ్నం కడియపుసావరంలో సర్పంచ్ శీలం వీరమ్మ అధ్యక్షతన జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహించారు. గ్రామసభల్లో ఎంపీపీ మాట్లాడుతూ వైద్యం, పెన్షన్లు, హౌసింగ్ తదితర పథకాలతో పాటు విద్య కోసం ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ప్రతీ ఒక్కరూ విద్యావంతులైతే సమాజాభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రతీ తల్లిదండ్రి తమ పిల్లలకు మెరుగైన విద్యనందించేందుకు చర్యలు తీసుకుంటే వారి భవిష్యత్తుకు బంగారుబాటలు వేసే అవకాశం ఉందన్నారు. కడియం, కడియపుసావరం గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో చంద్రన్న సంక్రాంతి కానుకలు, చంద్రన్నబీమా బాండ్లు, విద్యార్థులకు స్కాలర్‌షిపులు పంపిణీ చేశారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వ్యవసాయశాఖపై సబ్సిడీపై మంజూరైన వ్యవసాయ పరికరాలను రైతులకు అందచేశారు. గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. చిన్నారులకు అన్నప్రాసన చేయించారు. ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు. ఈకార్యక్రమాల్లో వైస్ ఎంపీపీ వెలుగుబంటి నాని, సర్పంచ్‌ల సమాఖ్య గుత్తుల హరిప్రసాదు, ఎంపీటీసీ సభ్యులు సూరపురెడ్డి మంగతాయారు, నేలపూడి జ్ఞానశ్రీకింగ్, పాకా జానకి, పంపన అనంతలక్ష్మి సోమరాజు, ఉపసర్పంచ్ వరగోగుల వెంకటేశ్వరరావు, జన్మభూమికమిటీ సభ్యులు వరగోగుల రుద్రయ్య, ఉప్పులూరి రాముడు, శీలం రవి, ప్రత్యేకాధికారి సిహెచ్ కాశీవిశ్వనాథ్‌చౌదరి, తహసీల్దారు కె.రాజ్యలక్ష్మి, ఎంపీడీవో కె రత్నకుమారి, ఎంఈవో వి.లజపతిరాయ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



కడియపుసావరంలో చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ



కడియపుసావరం సభలో మాట్లాడుతున్న మార్గాని సత్యనారాయణ

విద్యార్థులచే జన్మభూమి - మాఊరు ర్యాలీ



ధవళేశ్వరంలో ర్యాలీని ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ వెంకటేశ్వరులు



కడియంలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

ధవళేశ్వరం, జనవరి 4: 6వ తేదీన ధవళేశ్వరంలో నిర్వహించనున్న జన్మభూమి- మాఊరు కార్యక్రమాన్ని పురస్కరించుకుని గురువారం గ్రామంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ర్యాలీని ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, బాలికోన్నత పాఠశాలలో విద్యార్థుల ర్యాలీని ప్రధానోపాధ్యాయిని ఆర్.విజయదుర్గ జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో టీడీపీ నాయకులు, జన్మభూమికమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈసందర్భంగా పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, చదువు ఆవశ్యకతను తెలియజేసే ప్లకార్డులు ప్రదర్శిస్తు గ్రామంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. బాలికోన్నతపాఠశాలలో విద్యార్థినులకు క్రీడాపోటీలు నిర్వహించారు. ర్యాలీలో పంచాయతీ కార్యదర్శి ఏవివి.రమణ, సిబ్బంది, టీడీపీ నాయకులు నాళ్ళ రమేష్, ఆళ్ళ విఠల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

మన ఊరిని అభివృద్ధి చేసుకుందాం

కడియం, జనవరి 4:స్వర్ణాంధ్రప్రదేశ్, జన్మభూమి - మన ఊరు కార్యక్రమంలో భాగంగా మురమండలో గురువారం ప్రజాప్రతినిధులు, అధికారులు, కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ ఈదర పాపారావు మాట్లాడుతూ అందరి సమష్టి కృషితోనే గ్రామాభివృద్ధి సాధ్యమన్నారు. బహిర్భూమికి స్వస్తి చెపుదాం... ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్డి వాడి గ్రామాభివృద్ధికి సహకరిద్దాం అంటూ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. "చెంబు సంస్కృతికి స్వస్తి చెబుతూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కార్యదర్శి ఏ శ్రీనివాసరావు, కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి బి.బాబూరావు, కళాశాల విద్యార్థులు, వీఆర్వో ప్రసాదు, జన్మభూమి కమిటీ సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

'ఆత్మగౌరవం కాపాడండి'



గోదావరి సిటీ, జనవరి 1: జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో బహిరంగ మలవిసర్జనకు వ్యతిరేకంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఎస్‌కె డ్యాన్స్ అకాడమి ప్రదర్శించిన నృత్య కార్యక్రమం, ఓల్డ్ టౌన్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు రూపొందించిన మూకాభినయం అందర్నీ అలరించాయి. బహిరంగ మల విసర్జన ద్వారా పరిణమించే నష్టాలు, చేతులు శుభ్రంగా కడుక్కోడం వలన లాభాలను పాఠశాల విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శించారు. గౌరి, సమీర్ మేఘన, కమరుద్దీన్, గణేష్, నాజియా, ఆసిస్, కార్తీక్, ఆది, జగదీష్, ప్రదర్శించిన మూకాభినయాన్ని ఉపాధ్యాయిని వైవి.హైమావతి రూపకల్పన చేశారు. అల్లురామలింగయ్య హోమియో కళాశాల విద్యార్థులు వై.జంక్షన్ నుంచి కళాకేంద్రం వరకు ర్యాలీ నిర్వహించారు. బహిరంగ మల విసర్జనపై వచ్చు అనర్థాలను వివరిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఆరోగ్య అధికారి డాక్టర్ ఎం.వి.ఆర్.మూర్తి సారథ్యంలో వహించిన కార్యక్రమంలో అధిక సంఖ్యలో సిబ్బంది పాల్గొని ఆత్మగౌరవాన్ని కాపాడండి అంటూ నినాదాలు చేశారు.

రేపు స్వర్ణాంధ్ర 20వ వార్షికోత్సవ వేడుక



రాజమహేంద్రవరం సిటీ, జనవరి 4:రాజమహేంద్రవరం లాలాచెరువులోని స్వర్ణాంధ్ర సేవా సంస్థ 20వ వార్షికోత్సవ వేడుకను ఈనెల 6వ తేదీన నిర్వహిస్తున్నామని సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి డాక్టర్ గుబ్బల రాంబాబు తెలిపారు. గురువారం వృద్ధాశ్రమంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 20 ఏళ్లగా స్వర్ణాంధ్రా సంస్థ చేస్తున్న సేవలను వివరించారు. సమాజంలో నిరాధరణకు గురైన వృద్ధులను ఆదుకుంటూ రోజుకు 300 మందికి భోజన సదుపాయం కల్పిస్తున్నామన్నారు. మహిళలకు ఇప్పటి వరకు 20 వేల మందికి కుట్టుశిక్షణ ఇచ్చామన్నారు.అనంతరం స్వర్ణాంధ్రా అధ్యక్షుడు రుంకాని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కులాలకు, మతాలకు అతీతంగా మానవ సంక్షేమం కోసం 20 ఏళ్లక్రితం ఈ సంస్థను స్థాపించామన్నారు. అనంతరం రిటైర్డ్ డీఎస్పీ వి.రాజగోపాల్ మాట్లాడుతూ ఈ సంస్థ సేవలకు తనవంతు సహకారాన్ని అందించాలని, ఈసంస్థలో చేరానని చెప్పారు. సమావేశంలో హెల్పింగ్ హేండ్స్ అడ్మిన్ అనూప్‌జైన్, బొప్పన నాగేశ్వరరావు, భరణీ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సీనియర్ పురుషుల ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో జిల్లా ఫుట్‌బాల్ జట్టుకు తృతీయస్థానం



ఫుట్‌బాల్ పోటీల్లో ప్రతిభ చూపించిన జిల్లా ఫుట్‌బాల్ జట్టు

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి 4: ఆంధ్రరాష్ట్ర సీనియర్ పురుషుల ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో తూర్పుగోదావరి జిల్లా ఫుట్‌బాల్ జట్టు తృతీయస్థానంలో నిలిచింది. విజయవాడ మైలవరంలోని డాక్టర్ లక్కిరెడ్డి హనిమరెడ్డి స్టేడియంలో గురువారం సాయంత్రం జరిగిన సెమీ ఫైనల్ మ్యాచ్‌లో పెనాల్టీ షూటవుట్‌లో తూర్పుగోదావరి జిల్లా జట్టు కృష్ణా జిల్లా జట్టు చేతిలో 4-3 గోల్స్ తేడాతో ఓడిపోయింది. ఈమ్యాచ్‌కు ముందు జిల్లా జట్టు గుంటూరు జిల్లా జట్టుపై 2-1 గోల్స్ తేడాతో గెలిచి సెమీఫైనల్స్‌కు చేరుకుంది. రాష్ట్రస్థాయి పోటీల్లో మంచి ప్రతిభ కనబరచిన జిల్లా జట్టు సభ్యులను జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు, సిటీ ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణ అభినందించారు. జిల్లా స్పోర్ట్స్ అధికారి సయ్యద్ సాహెబ్, జిల్లా ఫుట్‌బాల్ కోచ్ మారియా జోజి, జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారులు కేలం శ్రీనివాసరావు, జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షుడు లాల్ బహదూర్‌శాస్త్రి, స్వర్ణన్‌రాజు, రంగారావు, సుంకర గౌతమ్‌కుమార్ తదితరులు అభినందనలు తెలిపారు. పరస్పర అవగాహన, మంచి హోమ్‌వర్క్‌తో జట్టు సభ్యులు ప్రతిభ చూపారని జట్టుతోపాటు విజయవాడ వెళ్లిన జిల్లా అసోసియేషన్ కార్యదర్శి సుంకర నాగేంద్రకిషోర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి సీరా గంగాధరరావు అన్నారు. జట్టు సభ్యులకు అభినందనలు తెలిపారు.

ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం

మలికిపురం, జనవరి 4: మలికిపురం మండలం నుంచి సావిత్రిబాయిపూలే అవార్డుకు ఎంపికైన మేడిచర్లపాలెం యూపీ పాఠశాల ఉపాధ్యాయురాలు జి.అరుణకుమారిని టీడీపీ తరపున నియోజకవర్గస్థాయిలో సన్మానించనున్నట్టు ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు తెలిపారు. అరుణకుమారిని అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డుకు ఎంపిక చేయనున్నట్టు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తూ విద్యాభివృద్ధికి ఆమె అందిస్తున్న సేవలు మరువరానివన్నారు. పనిచేసిన చోట పాఠశాల అభివృద్ధి, విద్యార్థులను పలు పోటీపరీక్షలకు తీర్చిదిద్దడం ఆమె ఎంపికకు చక్కటి నిదర్శమని ఎమ్మెల్యే చెప్పారు.

సంక్షిప్తం..

ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం

సర్పంచ్ విజయకుమారి



గర్భిణీలకు సీమంతాలు చేస్తున్న సర్పంచ్ విజయకుమారి

మలికిపురం, జనవరి 4: తల్లులు తమ పిల్లల ఆరోగ్యం పట్ల పూర్తి శ్రద్ధ వహించాలని ఉయ్యూరివారిమెరక సర్పంచ్ చొప్పల విజయకుమారి అన్నారు. వీవీ మెరక పరిధిలోని అంగన్‌వాడీల ఆధ్వర్యంలో గర్భిణీలకు ఆమె సీమంతాలు చేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ మంగ, అంగన్‌వాడీ వర్కర్లు కె.రత్నకుమారి, నందిని, నాగమ్మ, సత్యరాజేశ్వరి, నాగమణి, ఎస్తేరు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

మలికిపురం, జనవరి 4: టీడీపీ సీనియర్ నేత అడ్డాల రామారావు మృతి పార్టీకి తీరని లోటని రాజోలు ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు అన్నారు. రామారావు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ స్పీకర్ ఏవీ సూర్యనారాయణరాజు రామారావు పరామర్శించారు. వీరివెంట ఎంపీపీ గంగాభవాని, జడ్పీటీసీ భూదేవి,ఎ.యుగంధర్ పాల్గొన్నారు.

'మహోత్సవాలకు రోడ్లు సిద్ధం'

అంతర్వేది, జనవరి 4: అంతర్వేది దేవస్థానం గ్రామంలో గురువారం జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ 20 సంవత్సరాల నుంచి వెనుకబడిన అభివృద్ధి ఈ మూడున్నరేళ్లలో జరిగిందన్నారు. ఎటుచూసినా అంతర్వేది అభివృద్ధి మార్గాలుగా ఏర్పాటు చేస్తున్నామని, గతంలో గోతులు, గుంటలతో భక్తులు నానా ఇబ్బందులు పడేవారని, అంతర్వేది క్షేత్రంలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించాలన్నా, దర్శనం చేసుకోవాలన్నా రోడ్డు మార్గాలు అభివృద్ధి చేశామన్నారు. తీర్థమహోత్సవాలకు రథం రోడ్డు సిద్ధం చేస్తున్నామని, పర్యాటకులకు, భక్తులకు బీచ్‌లో పర్యాటక కట్టడాలు నిర్మిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో బీవీ రమణ, ఎంపీపీ పప్పుల లక్ష్మీసరస్వతి జడ్పీటీసీ రావి అలేంద్రమణి, మాజీ ఎమ్మెల్యే ఏవీ సూర్యనారాయణరాజు, నాయకులు సాయిబాబురాజు, ఓగూరి విజయకుమార్, సర్పంచ్ బాస్కర్ల గణపతి, జన్మభూమికమిటీ సభ్యులు, ఎంపీడీవో త్రిశూలపాణి, తహసీల్దార్ సుధాకర్‌రాజు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

మలికిపురం:	
వెంకటనారాయణ	ఎంసీఏ
శంకర్	------------------
పద్మజ	హలో
సత్యజ్యోతి	గృహం
లక్కవరం:	
వేణుగోపాల	ఎంసీఏ

తగ్గిన ఇటుక ధరలు

▸▸ ఊపందుకున్న గృహనిర్మాణ పనులు



మలికిపురం, జనవరి 4: మూడునెలల క్రితం ఇటుక ధరలు ఆకాశాన్నంటాయి. దీంతో గృహనిర్మాణదారులు తమ పనులను తాత్కాలికంగా నిలిపివేశారు. ఇటీవల కొత్త ఇటుక అందుబాటులోకి వచ్చింది. ధరలు కూడా తగ్గడంతో గృహనిర్మాణదారులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గతంలో వెయ్యి ఇటుక రూ.7వేలు ధర పలకగా, ప్రస్తుతం రూ.5వేలకు తగ్గింది. దీంతో ఆగిపోయిన గృహనిర్మాణ పనులు ఊపందుకున్నాయి. ఇటుకు రేటు తగ్గడం, కొత్త ఇటుక కావడంతో మండలంలోని కొనుగోలుదారులు మళ్లీ ఎక్కడ వాటి ధరలు పెరుగుతాయోనని ముందుగానే అధికమొత్తంలో ఇటుకలను కొనుగోలు చేస్తున్నారు.

సావిత్రిబాయిపూలే జయంతి



మలికిపురం, జనవరి 4: గూడపల్లిలో ఐద్వా ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఐద్వా డివిజన్ కార్యదర్శి కందికట్ల గిరిజ, సీత, కవిత, సూర్యకాంతం,గంగారత్నం పాల్గొన్నారు.

'అంతర్వేది'లో కలెక్టర్ కార్తికేయ మిశ్రా



కలెక్టర్ కార్తికేయమిశ్రాకు స్వాగతం పలుకుతున్న అర్చకస్వాములు

అంతర్వేది, జనవరి 4: అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి కలెక్టర్ కార్తికేయమిశ్రా, ఆర్డీవో బీవీ రమణ, ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు విచ్చేశారు. వారికి ఆలయ అర్చకస్వాములు, అధికారులు ఘనస్వాగతం పలికారు. అనంతరం స్వామివారి అంతరాలయంలో దర్శనం నిర్వహించి మహదాశీర్వచనం అందించారు. కల్యాణోత్సవాల ఏర్పాట్లపై ఆలయ అధికారులను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆలయ ప్రాంగణంలో క్యూలైన్లను, బారికేడ్లను ఆయన పరిశీలించారు.

పేదల కోసమే సంక్షేమ పథకాలు

▸▸ తాటిపాక సర్పంచ్ సరెళ్ల వరలక్ష్మి



తాటిపాకలో పెన్షన్లు అందజేస్తున్న సర్పంచ్ సరెళ్ల వరలక్ష్మి

రాజోలు, జనవరి 4: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని, వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తాటిపాక సర్పంచ్ సరెళ్ల వరలక్ష్మి కోరారు. తాటిపాక గ్రామపంచాయతీ కార్యాలయంలో 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమంలో మంజూరైన 93 నూతన పెన్షన్లను లబ్ధిదారులకు గురువారం ఆమె అందచేశారు. తాటిపాక గ్రామానికి ప్రభుత్వం మంజూరు చేసిన చంద్రన్న బీమాపథకంలో భాగంగా రూ.38,29,849 లబ్ధిదారులకు మంజూరు కావడం పట్ల రాజోలు ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావుకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అలాగే 97 మంది పెన్షన్లకు దరఖాస్తుచేయగా, 93 మందికి పెన్షన్లు మంజూరవ్వడానికి కృషిచేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు కృషిచేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మద్దుల హరిపద్మనాభం(కాసు), వార్డుమెంబర్లు దర్శనం, కట్టా సత్యనారాయణ, చిన్న, సరెళ్ల శ్రీనివాస్, పంచాయతీసెక్రటరీ పాలిక శ్రీనివాసబాబు పాల్గొన్నారు.

పాదయాత్రకు తరలిరండి

పీసీసీ ఉపాధ్యక్షుడు మహేశ్వరరావు

రాజోలు, జనవరి 4: ఈనెల 7వ తేదీన కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి నాయకత్వంలో పోలవరం జాతీయ ప్రాజెక్టును వెంటనే పూర్తిచేయాలని కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన మహాపాదయాత్రకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పీసీసీ ఉపాధ్యక్షుడు, అమలాపురం మాజీ ఎంపీ ఏజేవీబీ మహేశ్వరరావు పిలుపునిచ్చారు. రాజోలులో పీసీసీ కార్యదర్శి పొన్నాడ హనుమంతరావు స్వగృహంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహాపాదయాత్రను రాజమహేంద్రవరం ధవిళేశ్వరం కాటన్ విగ్రహం వద్ద పాండిచ్చేరి ముఖ్యమంత్రి నారాయణస్వామి ప్రారంభిస్తారని తెలిపారు. 7వ తేదీ నుంచి 9వరకు సుమారు 54 కి.మీ. పాదయాత్ర కొనసాగుతుందని పేర్కొన్నారు. 10వ తేదీన పోలవరం ప్రాజెక్టు సమీపంలో కాంగ్రెస్ నాయకులు, రైతునాయకులు సామూహిక సత్యాగ్రహం చేస్తారని తెలిపారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు పోలవరం ప్రాజెక్టును జరగకుండా నిధులు సమకూర్చడంలో జాప్యం చేస్తూ నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ ధ్వజమెత్తారు. ప్రాజెక్టును పూర్తిచేయాలని చట్టంలో పేర్కొన్నప్పటికీ టీడీపీ దానికి అడ్డుతగిలి ప్రాజెక్టు నిర్మాణం రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోనే జరిపిస్తామని స్వార్థపూరితంగా నిర్ణయాలు తీసుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ముషిణి రామకృష్ణారావు, కూనపరెడ్డి రాంబాబు, కలిగితి కుమార్, రుద్రరాజు గోపాలకృష్ణంరాజు, దేశినీడి ఉదయభాస్కరరావు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీలలితాదేవి మహత్మ్యం



కడలిలో ప్రసంగిస్తున్న బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముకశర్మ

రాజోలు, జనవరి 4: కడలి జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సమన్వయ సరస్వతి, వాగ్దేవి వరపుత్ర, శివతత్వ సుధానిధి వాచస్పతి బ్రహ్మశ్రీ డాక్టర్ సామవేదం షణ్ముకశర్మచే శ్రీలలితాదేవి మహత్మ్యం అనే అంశంపై గురువారం ప్రవచనం నిర్వహించారు. డాక్టర్ కాశీభట్ట సీతారామారావు, సాయివరప్రసాద్‌ల ఆధ్వర్యంలో శ్రీలలితాదేవి మహత్మ్యం ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు పొన్నాడ హనుమంతరావు, వాడ్రేవు పాపయ్యపంతులు, కంచర్ల శేఖర్, డాక్టర్ ఆమంచి అప్పారావు, కాదంబరి రత్నాకర్, కపోతేశ్వర యువజనసంఘ సభ్యులు, కడలి గ్రామభక్తబృందం సభ్యులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లతో రోగాలు దూరం



పొదలాడలో ర్యాలీలో పాల్గొన్న సర్పంచ్ రాయుడు భాగ్యలక్ష్మి

రాజోలు, జనవరి 4: గ్రామాల్లో ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలని రాజోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పిలుపునిచ్చారు. పొదలాడ, సోంపల్లిలలో విద్యార్థులు ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. మరుగుదొడ్లు నిర్మించుకోవడం వల్ల ఎటువంటి రోగాలు దరిచేరవని ప్రజలకు అవగాహన కల్పించారు. అదే విధంగా బహిరంగ మలవిసర్జన చేయడం వల్ల అనేక అంటువ్యాధులు వ్యాపిస్తాయని వివరించారు. తొలుత ర్యాలీని పొదలాడ సర్పంచ్ రాయుడు భాగలక్ష్మి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మరుగుదొడ్లు నిర్మించుకోవడానికి రూ.15వేలు ప్రభుత్వం మంజూరు చేస్తుందని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

మలికిపురంలో 'స్వచ్ఛభారత్ ' ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తోన్న విద్యార్థులు

మలికిపురం, జనవరి 4: ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత కోసం ముందుకు రావాలని మలికిపురంలో నిర్వహించిన స్వచ్ఛభారత్ ర్యాలీలో పలువురు వక్తలు పేర్కొన్నారు. మండల పరిషత్ ఆధ్వర్యంలో మలికిపురం సెంటర్‌లో సర్పంచ్ కాకి లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. గుడిమెళ్లంక, కేశనపల్లి తదితర గ్రామాల్లో స్వచ్ఛభారత్ ర్యాలీ నిర్వహించి స్వచ్ఛభారత్ ఆవశ్యకత గురించి వివరించారు. కార్యక్రమంలో కాకి లక్ష్మీదేవి, చెల్లింగి సీతామహాలక్ష్మి, దొంగ పద్మావతి, ఎంఈవో ఎం.విజయశ్రీ, బి.శ్రీహరి పాల్గొన్నారు.

అంతర్వేది ఉత్సవ కమిటీ ప్రమాణ స్వీకారం



అధ్యక్షుడు నానిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే

అంతర్వేది, జనవరి 4: అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామివారి కల్యాణోత్సవాలు నిర్వహించేందుకు రాజోలు ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు ఆధ్వర్యంలో ఉత్సవ సేవాకమిటీని నియమించారు. కమిటీ అధ్యక్షునిగా మోరి గ్రామానికి చెందిన ముప్పర్తి నానిని నియమించారు. అనంతరం ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. పదిరోజులపాటు నాని అధ్యక్షతన నాయకులు, అభిమానులు ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొనాలని ఎమ్మెల్యే సూచించారు. ఉత్సవాలపై అధికారులందరూ దృష్టిసారించాలన్నారు. అధ్యక్షుడు నానిని, ఉత్సవ సేవాకమిటీ సభ్యులను ఎమ్మెల్యే కండువాలతో సత్కరించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, అభిమానులు, ధర్మకర్తల మండలిసభ్యులు పాల్గొన్నారు.

దేవస్థానం హైస్కూల్‌లో ఉత్సాహంగా క్రీడల పోటీలు

అన్నవరం, జనవరి 4: జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా గ్రామీణ క్రీడలు ప్రోత్సాహించేందుకు గాను గురువారం దేవస్థానం హై స్కూలులో ఖోఖో పోటీలు ఉత్సాహంగా జరిగాయి. పోటీలను సర్పంచ్ రాజాల గంగాభవాని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలతో శారీరక ధృడత్వం మానసిక ఉల్లాసం పెంపొందించుకోవచ్చునన్నారు. క్రీడలను హైస్కూలు పీఈటీ పర్వత వీరేష్ పర్యవే క్షణలో జరిగాయి. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బి. రాంశ్రీనివాస్, హైస్కూలు హెచ్ఎం అల్లాడ వెంకటేశ్వరరావు తదితరులున్నారు.



ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లందుకే 'జన్మభూమి'

● మార్కెట్ యార్డు చైర్మన్ యనమల కృష్ణుడు

తుని, జనవరి 4: నియోజకవర్గంలో సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నామని మార్కెట్ కమిటి చైర్మన్ యనమల కృష్ణుడు అన్నారు. మున్సిపాల్టీలో 11,12,13 వార్డుల్లో గురువారం జన్మభూమి-మాఊరు వార్డు సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గాంధీ సత్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కృష్ణుడు పాల్గొని మాట్లాడారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదన్నారు. ఆరోగ్యం, ఆనందమే లక్ష్యంగా పలు కార్యక్రమాలు రూపొందించి, అమలు చేస్తున్నదని చెప్పారు. అందరికి ఇళ్ల పథకం కింద పట్టణంలో 5వేల ఇళ్ల మంజూరు చేశారన్నారు. పట్టణంలో పెరుగుతున్న జనాభాకనుగుణంగా రోడ్డు విస్తరణ చేస్తున్నామన్నారు. విస్తరణలో భాగంగా మెయిన్ రోడ్డు గొల్లఅప్పారావు సెంటర్ నుంచి గర్ల్స్ హైస్కూల్ వరకు రోడ్డు వెడల్పు చేసేందుకు అన్ని చర్యలు పూర్తయ్యాయన్నారు. ఈపను లు సంక్రాంతి వెళ్లిన తరువాత ప్రారంభించేందుకు నిధులు కేటాయించారన్నారు. మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ మాట్లాడుతూ పట్టణం అభివృద్ధికి ఎన్ని నిధులు కావాలన్న తక్షణం మంజూరు చేసేందుకు ఆర్థిక మంత్రి యనమల రామ కృష్ణుడు వెనుకాడకుండా నిధులను ఏర్పాటు చేశారన్నారు. మున్సిపల్ కమిషనర్ ఎ.వెంకట్రావు, డీఈ కనకారావు, కౌన్సిలర్ కుక్కడపు బాలాజీలు ప్రసంగించారు. సభ ప్రాగణంలో ఏర్పాటు చేసిన పలు స్టాల్స్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.



జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న యనమల కృష్ణుడు

చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ: అర్హులైన రేషన్‌కార్డుదారులకు గురువారం చంద్రన్న సంక్రాంతి కానుకలను అందించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు షేక్ వల్లీ, ఆడారి పద్మావతి, మళ్ల గణేష్, జల్లు వాసు, సిద్ధాంతపు సత్తిబాబు, గురజాపు సత్యదేవ్, శిల్పరశెట్టి జగన్మోహన్, రాపేటి సూరిబాబు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి యనమల శివరామకృష్ణన్

పేదల సమస్యలు జన్మభూమి ద్వారా పరిష్కారం

పేదల సమస్యలను సత్వరంగా పరిష్కరించేందుకే ప్రభుత్వం జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి యనమల శివరామకృష్ణన్ అన్నారు. స్థానిక16,26,27 వార్డులకు సంబంధించి ఎంఈవో కార్యాలయం సమీపంలో సభను గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా హాజరైన ఆయన మాట్లాడారు. పేదల సమస్య లను పరిష్కరించుందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి



కేవో అగ్రహారం జన్మభూమి సమావేశంలో మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ గాడి రాజబాబు

వాటిని వెంటనే పరిష్కరించాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. మున్సి పల్ చైర్మన్ యినుగంటి సత్యనారాయణ కౌన్సిలర్ మళ్ల గణేష్, మున్సిపల్ కమిషనర్ ఎ.వెంకట్రావు, డీఈ కనకారావు, డిప్యూటీ తాహసీల్దార్ షేక్ షరీఫ్ ప్రసంగించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

కోటనందూరు, జనవరి 4: అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించే లక్ష్యంతో జన్మభూమి మా ఊరు కార్యక్రమం చేశారని వైస్ ఎంపీపీ గాడి రాజబాబు అన్నారు. గురువారం జగన్నాథపురం, కేవో అగ్రహారంలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారులు గ్రామాల్లోకి వెళ్లిసమస్యలు పరిష్కరించి అందరికీ సంక్షేమ కార్యక్రమాలు అందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. జడ్పీటీసీ లగుడు శివకుమారి, తహసీల్దార్ వరప్రసాద్,ఎంపీడీవో మదుసూదన్, డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని, డాక్టర్ చంద్రశేఖర్, డీఈ శ్రీనువాస్, డీపీఎం పద్మావతి, సర్పంచ్ జోగురత్నం, యర్ర చినసత్యనారాయణ, మాకిరెడ్డి సత్యనారాయణ, మాకిరెడ్డి బాబులు, పల్లి నాగేశ్వరరావు, ఏఈలు కృష్ణ, రామాంజనేయులు, డాక్టర్ ప్రదీప్, ఎస్ఐ శంకర్‌రావు, ఎంఈవో శ్రీనువాస్, గుడివాడ అప్పలనాయుడు, లెక్కల భాస్కరరావు, బండారు అప్పలనాయుడు, ఏపీఎం సూర్యకుమారి, సీసీ భవాని, నాగమణి, రాజుబాబు, శ్రీనువాస్ పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

'రోగులకు మెరుగైన సేవలందించడమే లక్ష్యం'

కోటనందూరు, జనవరి 4: రోగులకు మెరుగైన సేవలందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని అల్లిపూడి ప్రభుత్వ హోమియో వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. గురువారం జగన్నాథపురం గ్రామంలో హోమియో వైద్యశిబిరం ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది నిర్వహించారు. ఈసందర్భంగా ఆయ న మాట్లాడుతూ అన్ని రోగాలకు మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రజలందరూ సద్వినియోగ పర్చుకోవాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని, రాజ్‌గోపాల్, వెంకటలక్ష్మి, అనంతలక్ష్మి, కొండయ్య పాల్గొన్నారు.

ఎన్ఎస్‌వీ నగరంలో సీజనల్ హాస్టల్ ప్రారంభం

తునిరూరల్ జనవరి 4: మండలంలో ఎన్ఎస్‌వీ నగరంలో వలస కూలీల పిల్లలకు వెసులుబాటు కల్పించేందుకు సర్వశిక్షాభియాన్ ఆధ్వర్యంలో సీజనల్ హాస్టల్‌ను ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ పోల్నాటి శేషగిరిరావు జడ్పీటీసీ జువ్వల వెంకటలక్ష్మి ప్రారంభించారు. ఈసందర్భంగా వీరు మా ట్లాడుతూ విద్యకు ప్రాధాన్యతనిస్తూ విద్యా ర్థుల సౌకర్యార్థం ప్రభుత్వం పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. గుట్ట వెంకటరమణ వి. సత్యవతి,ఎ.అచ్చారావు, నియోజకవర్గ సర్పంచ్ ల సమాఖ్య అధ్యక్షుడు చింతంనీడి నాగసోమ రాజు(అబ్బాయి) జిల్లా టీడీపీ కార్యదర్శిపోడిశెట్టి త్రిమూర్తులస్వామి, టీడీపీ మండల అధ్యక్షుడు వంగలపూడి బుజ్జి తదితరులున్నారు.

● కూరగాయల ధరలు

ఉల్లి	30-40
అల్లం	45
బంగాళాదుంప	15
వంకాయలు	24
బెండకాయ	40
బీరకాయ	40
దొండకాయ	30
కాకరకాయ	40
చిక్కుళ్లు	40
బొబ్బర్లు	40
గోరుచిక్కుళ్లు	60
దోస	20
క్యారెట్	60
బీట్‌రూట్	60
కంద	30
చేమ	40
క్యాబేజి	40
టమాటా	30
అనబ (ఒకటి)	20
అరటి (ఒకటి)	5
మిర్చి	32
క్యాప్సికమ్	80

● సినిమా గైడ్

తుని:	
శ్రీరామ	---
వీరరాజు	2కంట్రీస్
శ్రీనివాస	ఎంసీఏ
పాయకరావుపేట:	
గౌతమ్	2కంట్రీస్
చిత్రమందిర్	
సాయిమహల్	హలో
సూర్యమహల్	ఒక్కక్షణం
శ్రీ శ్రీలక్ష్మి	ఎంసీఏ

ఇంటింటా మరుగుదొడ్డి ఉండాలంటూ విద్యార్థుల ర్యాలీలు

తొండంగి రూరల్, జనవరి 4: ఇంటింటా మరుగుదొడ్డి నిర్మించుకొనే దిశగా తమ తల్లిదండ్రుల్ని చైతన్యపర్చాలని డీఈవో అబ్రహం విద్యార్థులకు సూచించారు. గురువారం ఏవీ నగరంలో జరిగిన ఓడీఎఫ్ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని వినియోగించుకుని ప్రతి ఇంటా మరుగుదొడ్డి నిర్మాణం జరగాలన్నారు. ఉన్నత పాఠశాల విద్యార్థులు గ్రామస్తుల్లో అవగాహన కల్పించి బహిరంగ మల విసర్జన రహిత గ్రామాలుగా తమ గ్రామాలు రూపొందేందుకు సహకరించాలన్నారు. ఈసందర్భంగా గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు మేరకు పీఈ చిన్నయ్యపాలెం, ఎ.కొత్తపల్లి, బెండపూడి, రావికంపాడు, పెరుమాళ్ళపురం తదితర గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. ఎంఈవో షేక్ బాబ్జి, తహసీల్దార్ అప్పారావు,



ఏవీ నగరంలో ఓడీఎఫ్ ర్యాలీలో పాల్గొన్న డీఈవో



ర్యాలీలో పాల్గొన్న సత్యదేవా కళాశాల విద్యార్థులు

సర్పంచ్ యనమల వెంకట రమణ, యనమల సత్యన్నారాయణ, హెచ్ఎం బద్ది కృష్ణ ర్యాలీలో పాల్గొన్నారు.

సత్యదేవా విద్యాసంస్థల విద్యార్థుల ర్యాలీ

అన్నవరం, జనవరి 4: బహిరంగ మలవిసర్జనకు వ్యతిరేకం అంటూ గురువారం అన్నవరం దేవస్థానం జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల హై స్కూలు విద్యార్థులు వేర్వేరుగా గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. బహిరంగ మలవిసర్జన వద్దు మరుగుదొడ్డు ముద్దు అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దొంకాడ గిరి మాట్లాడుతూ ఓడీఎఫ్ కార్యక్రమంలో భాగంగా జన్మభూమి మా ఊరు కార్యక్రమం జరిగే అన్ని రోజులు ఈర్యాలీ ఉంటుందన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎన్ఎల్ఎల్ మాణిక్యాంబ ఘంటశాల వెంకట్ పాల్గొన్నారు.

22, 23 తేదీల్లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు



తుని, జనవరి 4: ఈనెల 22,23వ తేదీల్లో స్థానిక వీరవరపుపేట వెంకటకోట రోడ్డులో ఏర్పాటుచేస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని తుని, పాయకరావుపేట ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాలమ హానాడు రాష్ట్ర జనరల్ సెక్రటరీ బోడపాటి శివదత్ అన్నారు. గురు వారం వైద్య శిబిరానికి సంబంధించిన బ్రోచర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వాయిస్ ఆఫ్ ది రైట్ కామన్‌మెన్ గ్రూపు వారిచే ఈ ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నా రన్నారు. పేదలకు ఉచితంగా వైద్యసేవలందించాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఈ శిబిరంలో వైద్య పరీక్షలు చేసేం దుకు హైదరాబాద్, విశాఖపట్నం నుంచి ప్రముఖ వైద్యులు విచ్చేస్తా రన్నారు జనవరి5 నుంచి 19వ తేదిలోగా రిజిస్ట్రేషన్ చేయించుకో వాలన్నారు. ఈ రిజిస్ట్రేషన్‌కు ఎటువంటి రుసుం చెల్లించనవసరం లేదన్నారు. కేవలం 984968432, 7013603417, 9959551922 నంబర్లకు ఫోన్‌కాల్ చేస్తే రిజిస్ట్రేషన్ చేస్తారన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మాల మహానాడు ఉపాధ్యక్షు రాలు బోడపాటి కాంతం పాల్గొన్నారు.

సీజనల్ హాస్టల్‌ను సద్వినియోగం చేసుకోండి

కోటనందూరు, జనవరి 4: వలస కూలీల పిల్లలను సీజనల్ హాస్టల్‌ను సద్వినియోగపర్చుకోవాలని ఎంఈవో ఏవీ శ్రీనువాస్ అన్నారు. గురువారం అల్లిపూడి ఉజ్వల స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సీజనల్ హాస్టల్‌ను ప్రారంభించారు. ఆయ న మాట్లాడుతూ సర్వశిక్షాభియాన్ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం కోట్లు ఖర్చుచేస్తోందన్నారు. వలస కూలీల పిల్లలను హాస్టల్‌లో చేర్పించాలన్నారు. ఎంపీటీసీ రుత్తల శ్రీనువాస్, తాండవ డైరెక్టర్ చింతకాయల కొండబాబు, ఉజ్వల సంస్థ ప్రతినిధి పి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకిస్తూ మాలమహానాడు నిరసన

కోటనందూరు, జనవరి 4: ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెం ట్‌లో ప్రవేశపెట్టే విధానాన్ని వ్యతిరేకిస్తూ మాలలు కోటనందూరులో నిరసన తెలిపారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తంగేటి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ దళితుల పట్ల కేంద్ర ప్రభుత్వం పక్షపాత వైఖరి అవలంబిస్తుందన్నారు. ఎన్నికలలో దళిత ఓట్లతో గెలిచిన బీజేపీ తగిన గుణపాఠం చెబుతామన్నారు. కార్యక్రమంలో బోడపాటి సత్యనారాయణ, కడితి నూకరాజు, ముదా దేవాదానం, దడాల గంగాధర్, బోడపాటి రామారావు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవడంలో విశాఖ డెయిరీ ముందంజ

కోటనందూరు, జనవరి 4: పాల రైతులను ఆదుకోవడంలో విశాఖ డెయిరీ ముందంజలో ఉందని విశాఖ డెయిరీ డైరెక్టర్ రెడ్డి రామకృష్ణ అన్నారు. మండలంలో కేవో అగ్రహారం గ్రామంలో విశాఖ డెయిరీ పాల రైతులు సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల రైతుల పిల్లలకు విద్య స్కాలర్‌షిప్ అందించడంతో ఆపటు సుభిక్ష ద్వారా ఆరోగ్య సేవలంది స్తున్నామన్నారు. అనంతరం రైతులకు రూ. 1.30 లక్షలు బోనస్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మేనేజర్ ఆడారి రామకృష్ణ, ఫీల్డ్ అధికారి బొల్లెం శివాజీ, వేముల రమణ, మూర్తి, లాలం దొంగబాబు, జి.నానాజీ, బంగారు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

రత్నగిరిపై వారం రోజులుగా పనిచేయని ఏటీఎం

అన్నవరం, జనవరి 4: సుదూర ప్రాంతాల నుంచి రత్నగిరికి విచ్చేసే భక్తులకు ఏటీఎం పనిచేయక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. గడిచిన వారం రోజులుగా ఇదే పరిస్థితి ఉందని ఉద్యోగులు అంటున్నారు. ఇక్కడ ఏటీఎం ఉంటుందనే ఆశతో కొద్దిమొత్తం నగదుతో రత్నగిరికి విచ్చేసి ఇక్కడ ఏటీఎం ద్వారా డబ్బులు తీసుకోవాలని ఖర్చుపెట్టాలనుకుంటారు. దీనిపై బ్యాంక్ అధికారులను సంప్రదిస్తే శాటిలైట్, సాంకేతిక మరమ్మత్తుల కారణాలతో ఇబ్బందులున్నాయని వెంటనే దీనిపై ఉన్నతాధికారులతో మాట్లాడి వినియోగంలోకి తీసుకొస్తామన్నారు.



సమాచారం

చంద్రన్న కానుకల పంపిణీ



సంక్రాంతి కానుకలను పంపిణీ చేస్తున్న జన్మభూమి కమిటీ సభ్యులు

తొండంగి అర్బన్, జనవరి 4: పండుగపూట ఏఒక్కరూ పస్తులుండకుండా పండుగ చేసుకోవాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని తొండంగి జన్మభూమి కమిటీ సభ్యులు పక్కుర్తి నూక రాజు, దూలం బుజ్జి తదితరులు అన్నారు. గురువారం వీరు స్థానిక రేషను షాపు వద్ద చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీని ప్రారంభించారు. పంపా డైరెక్టర్లు మాకినీడి సురేష్, రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ పెదిరెడ్ల సత్యనారాయణ (దొంగబాబు) తదితరులు మాట్లాడారు. దూలం చినసత్యనారాయణ, డీలర్లు మురాలశెట్టి వెకటేశ్వరరావు, నడిపల్లి మోసేవారు, మురాలశెట్టి చిన వెకటేశ్వరరావు, బంటుపల్లి అన్వేష్, గాది వెంకటగిరి, జ్యోతుల కాశీ పాల్గొన్నారు.

హంసవరంలో జన్మభూమి సభ



హంసవరం జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో మాట్లాడుతున్న పోల్నాటి

తునిరూరల్, జనవరి 4: ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి - మాఊరు కార్యక్రమం అని ఏరియా అభివృద్ధి కమిటీ చైర్మన్ పోల్నాటి శేషగిరిరావు అన్నారు. మండలంలో హంసవరం గ్రామంలో గురువారం నిర్వహించిన జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రజలవద్దకే పాలన అన్న చందాన ప్రజల వద్దకే అధికారులు హాజరై ప్రజా సమస్యలు పరిష్కారం చేసేందుకు జన్మభూమి మాఊరు కార్యక్రమాలు దోహద పడుతున్నాయన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి ప్రభుత్వ పథకాలు అందించేందుకు మంత్రి యనల సోదరులు చొరవ తీసుకుంటూన్నారన్నారు. గత ఎన్నడూ లేని అభివృద్ధి సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో జరుగుతున్నాయన్నారు. జడ్పీటీసీ జువ్వల వెంకటలక్ష్మి, గాది వరహాలబాబు, మండల తెలుగు యువత అధ్యక్షుడు మడికి ఉదయ్‌భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగ పర్చుకోవాలన్నారు. కాలిబోయిన గంగారావు, రాజాల శరత్ , దొర తదితరులున్నారు.

ఈ చట్టాలకు ఏమైంది..?

- అమలు కాని వాల్టా
- విచక్షణా రహితంగా బోరుబావుల తవ్వకం
- చెట్ల నరికి వేత
- పట్టించుకోని యంత్రాంగం

తొండంగి అర్బన్: తరిగిపోతున్న సహజ వనరులతో భవిష్యత్తులో కృత్రిమవనరులపై ఆధారపడే దుస్థితి..అంతకు మించి కరువుకాటకాలు సంభవిస్తూ మనిషి మనుగడకే ముప్పు సంభవించవచ్చని ఓపక్క పరిశోధకుల ఘోష.. వీటిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వాలు సహజ వనరులను సంరక్షించేందుకు, పెంపొందించేందుకు వాల్టా చట్టాన్ని ప్రవేశపెట్టాయి. అయినా మనిషి ఇవేమీ పట్టించుకుంటున్న దాఖలాలు కనబడటంలేదు. ఎక్కడికక్కడ విచక్షణారహితంగా సహజవనరులను కబళించేస్తున్నాడు. ముఖ్యంగా ప్రభుత్వం సహజవనరులుగా పరిగణించబడే నీరు, భూమి, గాలి, చెట్టు తదితరాలను సంరక్షించేందుకే వాల్టా చట్టాన్ని ప్రవేశపెట్టింది. దీని ప్రకారం భూగర్భ జలాలకోసం బోరుబావులు తవ్వాలంటే నిర్ణీత దూరం పాటించడంతోపాటు అధికారులనుంచి అనుమతి తప్పనిసరి. అలాగే చెట్లు నరకాలన్నా అనుమతి పొందాలి. పరిశ్రమలు, ఫ్యాక్టరీల స్థాపన ద్వారా ఎవరూ వాయు కాలుష్యం చేయకుండా ఉండేందుకు అనుమతి అవసరం. కానీ



భూగర్భ జలాలకోసం విచక్షణా రహితంగా బోరుబావులను తవ్వుతున్న దృశ్యం

ఇవెక్కడా అమలవుతున్న దాఖలాలు కనబడటంలేదు. మనిషి తన ఇష్టానుసారం అనుమతి లేకుండా నిబంధనలు పాటించకుండా బోరుబావుల తవ్వకం జరుపుతున్నాడు. దీనివల్ల రాను, రాను భూగర్భ జలమట్టం ప్రమాదకరస్థాయికి పడిపోతోంది. అలాగే తన అవసరాలకోసం చెట్లు చేమలను కూడా నరికేస్తున్నాడు. వాయు కాలుష్యం సంగతి చెప్పక్కర్లేదు. ఇప్పటికే వీటి ఫలితాలను అనుభవిస్తున్నాం. అయినా నిఘా యంత్రాంగం మెద్దునిద్ర వీడటం లేదు. వాల్టా చట్టాన్ని కాపాడేందుకు కృషి చేస్తే కొంతైనా ఫలితం రాబట్ట వచ్చన్నది ప్రకృతి ప్రేమికుల వాదన.

'ప్రభుత్వ పథకాలను సద్వినియోగపర్చుకోవాలి'



తునిరూరల్, జనవరి 4: ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని తాండవ షుగర్స్ చైర్మన్ సుర్ల లోవరాజు అన్నారు. మండలంలో వి.కొత్తూరు గ్రామంలో జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి సరుకులను లబ్ధిదారులకు అందజేశారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అవసరాలకు అనుగుణంగా పలు రకాల అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సంక్షేమ పథకాలు చేపట్టామన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగపర్చు కోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో భీమేశ్వర్, సర్పంచ్ తమరాన వరలక్ష్మి, రామకృష్ణ తదితరులున్నారు.

ర్యాలీగా తరలివెళ్లిన మత్స్యకారులు

తొండంగి అర్బన్, జనవరి4: ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన మత్స్యకారులను తక్షణమే ఎస్టీల జాబితాలో చేర్చాలని జాతీయ మత్స్యకారుల హక్కుల పరిరక్షణ సమితి చైర్మన్ కోడ వెంకటరమణ డిమాండ్ చేశారు. గురువారం ఆయన నాయకత్వంలో పెద్ద ఎత్తున మత్స్యకారుల సంఘాల నాయకులు కాకినాడలో జరిగిన జిల్లా కలెక్టరేట్ ముట్టడికి భారీ ర్యాలీగా తరలి వెళ్లారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. చంద్రబాబు గతంలో ఇచ్చిన హామీమేరకు తమను ఎస్టీల జాబితాలో చేర్చాలన్నారు. 50ఏళ్లకే పింఛను ఇవ్వాలన్నారు. కార్పొరేషను ఏర్పాటు చేసి వెయ్యికోట్లు నిధులు కేటాయించాలన్నారు. వేట నిషేధ పరిహారాన్ని రూ.10వేలకు పెంచి 100కిలోల బియ్యం తీర ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటు వల్ల చేపలవేటకు విఘాతం కలిగి ఉపాధి కోల్పోతున్నందున పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. సూరాడ రాంబాబు, రమణ, చవ్వాకుల దేవుడు, చొక్కా గోవిందు, మడదా పరమేషు, హేమంత్ కుమార్, గంగిరి అడివయ్య, సత్యం, గోసల కిషోర్, మడదా చిట్టిబాబు, యజ్జల మాంబుల్లోడు తదితరులు పాల్గొన్నారు.



తరలి వెళ్లిన మత్స్యకారులు

రేషన్ షాపుల్లో విజిలెన్స్ దాడులు

తునిరూరల్, జనవరి 4: మండలానికి చెందిన పలువురు లబ్ధిదారులు 1100 ప్రజా సమస్యల పరిష్కార వేదికకు సమాచారం ఇవ్వడంతో స్పందించిన యంత్రాంగం నియోజక వర్గ స్థాయిలో విజిలెన్స్ అధికారులు అకస్మిక దాడులు చేపట్టారు. విజిలెన్స్ ఎస్పీ ఆర్. గంగధరరావు ఆదేశాలతో చేపట్టిన విజిలెన్స్ దాడులతో మండలంలో డి.పోలవరం, రేఖవాని పాలెం డిపోలలో తనిఖీలు చేపట్టగా డి.పోలవరం 1700 కిలోల బియ్యం, రేఖవానిపాలెంలో 178 కిలోల బియ్యం పట్టుబడ్డాయి. దీంతో ఉలిక్కిపడిన రేషన్ డీలర్లు త్వరితగతిన సరుకులు సర్దుబాటు చేసుకకుని జాగ్రత్తలు తీసుకున్నారు. అయితే మండలంలో నర్సీపట్నం రోడ్డును ఆనుకుని ఉన్న రెండు గ్రామాల్లో మాత్రమే తనిఖీలు నిర్వహించి కోటనందూరు మండలం చేరుకోవడంతో మండలానికి చెందిన రేషన్ డీలర్‌లు ఊపిరి పీల్చుకున్నారు. ఇదిలా ఉంటే రెండు చోట్ల మాత్రమే తనిఖీలుచేపడితే పెద్ద మొత్తంలో రేషన్ బియ్యం పట్టుబడితే పూర్తిస్థాయిలో తనిఖీలు నిర్వహించినట్లయితే భారీ మొత్తంలో రేషన్ సరుకులు, బయటపడి ఉండేవి అంటూ పలువురు లబ్ధిదారులు అభిప్రాయపడ్డారు.



ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం: డీఈవో

తొండంగి రూరల్, జనవరి 4: ప్రజా సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించడమే లక్ష్యమని జన్మభూమి కార్యక్రమ లక్ష్యమని మండల ప్రత్యేకాధికారి డీఈవో అబ్రహం అన్నారు. గురువారం ఏవీ నగరం జరిగిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం అర్హులైన ప్రతి ఒక్కరికి వాటిని అందించడమే ప్రభుత్వ ఉద్దేశ్యమన్నారు. పెరుమాళ్లపురం గ్రామసభలో తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి యనమల శివరామకృష్ణ పాల్గొన్నారు. రేషన్‌కార్డులు, వృద్ధాప్య పింఛన్లు పంపిణీ చేశారు. వైస్ఎంపీపీ కాలిబోయిన చంద్రరావు, సర్పంచ్ సీహెచ్ లితకుమారి, రాజేంద్రప్రసాద్, నాగేశ్వరావు, ఎంఈవో షేక్ బాబ్జి, తహసీల్దార్ అప్పారావు, సర్పంచ్ యనమల వెంకటరమణ, సత్యన్నారాయణ, హెచ్ఎం బద్ది కృష్ణ, ఏఈ సూర్యనారాయణ పాల్గొన్నారు.



పెరుమాళ్లపురం గ్రామ సభలో పాల్గొన్న శివరామకృష్ణన్

ప్రజాసమస్యలను పరిష్కరించేందుకే జన్మభూమి

తొండంగి అర్బన్, జనవరి4: ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకే ప్రభుత్వం జన్మభూమి- మాఊరు సదస్సులు నిర్వహిస్తున్నదని తెలుగుయువత జిల్లా ప్రధానకార్యదర్శి యనమల శివరామకృష్ణన్ అన్నారు. గురువారం ఆయన దానవాయిపేటలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు సదస్సులో పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం పేదరికంలేని సమాజం కోసం పలు అభివృద్ధి, సంక్షేమపథకాలను అమలు చేస్తున్నదన్నారు. యనమల సోదరులు మండలాభివృద్ధికి చేస్తున్న కృషిని అందరూ గుర్తించాలన్నారు. మండలాభివృద్ధి కమిటీ చైర్మన్ యడ్ల బేతాళుడు, సర్పంచ్ చొక్కా హరిబాబు, ఎంపీటీసీలు మచ్చర్ల నాగేశ్వరరావు, గోసల కిషోర్, మడదా పరమేషు, హేమంత్‌కుమార్ తదితరులు ప్రసంగించారు. అనంతరం లబ్ధిదారులకు పలు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పంపిణీ చేశారు. సూరాడ రమణ, పేకేటి హరికృష్ణ, మారేటి బాబూరావు, రమణ, ఆర్.ఎస్ కిషోర్, యనమల లక్ష్మణరావు, కొయ్యా శ్రీనుబాబు, కొత్తకోట్ల విజయ్, ఎరుపల్లి కాశీరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం లక్ష్యంగా జన్మభూమి

ప్రజాసమస్యల పరిష్కారం, పలు అభివృద్ధి, సంక్షేపథకాల అందజేతే లక్ష్యంగా ప్రభుత్వం జన్మభూమి- మాఊరు సదస్సులు నిర్వహిస్తున్నదని మండలాభివృద్ధి కమిటీ చైర్మన్ యడ్ల బేతాళుడు అన్నారు. గురువారం ఆయన కృష్ణాపురం గ్రామంలో నిర్వహించిన 5వవిడత జన్మభూమి-మాఊరు సదస్సులో పాల్గొని ప్రసంగించారు. పంపా చైర్మన్ మాకినీడి రాంబాబు, డైరెక్టర్లు బైరవర్జుల శ్రీరామచంద్రమూర్తి, జన్మభూమి కమిటీ సభ్యులు యన్నా మురళీకృష్ణ మాకినీడి అయ్యారావు, ఎస్ఐ కృష్ణమాచారితదితరులు మాట్లాడారు. అనంతరం లబ్దిదారులకు రేషనుకార్డులు, పింఛన్లను పంపిణీ చేశారు.



కృష్ణాపురం జన్మభూమి సదస్సులో మాట్లాడుతున్న బేతాళుడు

రాష్ట్రంలోనే కోటనందూరు ముందంజ

కోటనందూరు, జనవరి 4: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జన్మభూమి - మాఊరు సమావేశంలో రాష్ట్రంలో కోటనందూరు మండలం నాల్గవ స్థానంలో నిల్చిందని తహసీల్దార్ వరప్రసాద్ తెలిపారు. 2నుంచి 3వరకు మొదటిస్థానంలో నిలవగా 4న నాలుగో స్థానంలో నిల్చిందన్నారు. జన్మభూమి సమావేశాలు ముగింపు వరకూ ఇదే కొనసాగిస్తామన్నారు. ఇప్పటికే సీఎం డ్యాష్‌బోర్డు, జిల్లా అధికారుల నివేదికల ఆధారంగా ర్యాంకులు వచ్చాయని తెలిపారు. ఈనాలుగు రోజులు కూడా ఇదే కొనసాగిస్తామన్నారు.

12 బీచ్ బాడీ బిల్డింగ్ పోటీలు

అమలాపురం టౌన్, జనవరి 4: కోనసీమ బాడీబిల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 12న తొలిసారిగా ఓడలరేవులో బీచ్ బాడీబిల్డింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్టు కార్యదర్శి కంకిపాటి వెంకటేశ్వరరావు తెలిపారు. కోనసీమ బాడీబిల్డింగ్ అసోసియేషన్, సముద్ర బీచ్ రిసార్ట్స్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. 55 కేజీలు, 60, 65, 70, 75, 75 కేజీల విభాగాల్లో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు.



సంక్షిప్తం

ఆంగ్ల భాష నైపుణ్యంతో విజ్ఞాన సముపార్జన



అవగాహన కల్పిస్తున్న మూర్తి

అల్లవరం, జనవరి 4: ఆంగ్లభాషాభివృద్ధి, ఆంగ్లభాష నైపుణ్యంతో ప్రపంచ విజ్ఞానాన్ని అందుకోవచ్చునని విశ్రాంత ఐఏఎస్ అధికారి పీఎస్ఎన్ మూర్తి తెలిపారు. గోడి సాంఘిక సంక్షేమ శాఖ బాలుర గురుకుల కళాశాల విద్యార్థులకు గురువారం ఆయన ఆంగ్లభాష ప్రాధాన్యాన్ని వివరించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పీవీఎస్‌కే సోమయాజులు, పోతుల సుభాష్ చంద్రబోస్, గురుకుల కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ధనుర్మాస పూజలు

ఆత్రేయపురం, జనవరి 4 ధనుర్మాస పూజలు ఘనంగా జరుగుతున్నాయి. వాడపల్లి వెంకటేశ్వరస్వామి, ర్యాలి జగన్మోహినీకేశవ స్వామి ఆలయాల్లో సందడి నెలకొంది. వేకువజామునే స్వామివారికి గోదావరి జలాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం తిరుప్పావై సేవాకాలం జరిపారు. స్వామివారిని పుష్పాలతో అలంకరించారు. అధికసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం ద్రవిడవేద పారాయణం నిర్వహించారు. భోగి పండుగ రోజున గోదాదేవి కల్యాణం నిర్వహించనున్నారు.

● అరటిమార్కెట్

(గెల రేటు)

రకం	కనిష్ఠ రూ.	గరిష్ఠ రూ.
కర్పూర	150	350
చక్రకేళి (తెలుపు)	150	300
ఎర్రచక్కర కేళి	300	400
అమృతపాణి	250	320
బుషావళి	140	300
అరటి (బొంత)	100	300

- రావులపాలెం

● కొబ్బరి మార్కెట్ ధరలు

కొబ్బరి రకం	ధర (రూ.ల్లో)
కొత్తకొబ్బరి(క్వింటాల్)	11000-11500
కొత్తకొబ్బరి (రెండవరకం)	10000
కురిడీ కొబ్బరి(పాతవి)	
గండేరా (వెయ్యి)	12500
గటగట (వెయ్యి)	8000
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	12500
గటగట (వెయ్యి)	7,500
నీటికాయ	
పాత(ముక్కుడు)(వెయ్యి)	12000-13000
కొత్త(పచ్చి) (వెయ్యి)	11500-12500
కొబ్బరి నూనె (15 కిలోలు)	2,500
ఒక కిలో	170

- అంబాజీపేట

పేదల సంక్షేమమే చంద్రబాబు ప్రభుత్వ లక్ష్యం

జన్మభూమి సభలో ఆర్థిక శాఖ మంత్రి 'యనమల'

ఉప్పలగుప్తం, జనవరి 4: పేదల కుటుంబాల్లో ఆనందం చూడాలన్నదే జన్మభూమి కార్యక్రమం లక్ష్యమని ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. పెదగాడవిల్లిలో గురువారం సర్పంచ్ దోనిపాటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంతోమంది నేరుగా 1100కు ఫోన్‌చేసి సమస్యలను వివరిస్తున్నారని అన్నారు. దశలవారీగా ప్రాధాన్యక్రమంలో సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నిమ్మకాయల సూర్యనారాయణమూర్తి, జడ్పీటీసీ సభ్యుడు దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ, సొసైటీ చైర్మన్ నిమ్మకాయల జగ్గయ్యనాయుడు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు నామన రాంబాబు, మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదీశ్వరి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పెచ్చెట్టి చంద్రమౌళి, తెలుగు మహిళ రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి



సమావేశంలో మాట్లాడుతున్న యనమల రామకృష్ణుడు

విజయలక్ష్మి, టీడీపీ నాయకులు నిమ్మకాయల శ్రీరామారావు, నూకల బాబ్జీ, గుర్రాల నాగు, నియోజకవర్గ జన్మభూమి ప్రత్యేకాధికారి పాండాదాస్, గృహనిర్మాణసంస్థ పీడీ జీవీ ప్రసాద్, ఈఈ బి.సుధాకర్‌పట్నాయక్, ప్రత్యేకాధికారి సీహెచ్ శ్రీనివాసులు, ఎంపీడీవో జేఎల్ఎన్ దీక్షితులు, తహసీల్దార్ సలాది సుబ్బారావు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ అధికారుల పనితీరుపై యనమల అసహనం

పెదగాడవిల్లి సభలో విద్యుత్ శాఖాధికారులపై యనమల అసహనం వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో 24 గంటలు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని అయితే అధికారుల తీరు కారణంగా ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని అన్నారు. సభలో యనమల ప్రసంగిస్తుండగా విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో వెంటనే ఆయన విద్యుత్‌శాఖాధికారులు ఎక్కడున్నారని ప్రశ్నించారు. అక్కడే ఉన్న సబ్‌ఇంజనీర్ వచ్చి ఏదో చెప్పబోగా మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎంతో శ్రమపడి 24గంటల విద్యుత్ సరఫరా చేస్తున్న ప్రభుత్వానికి సహకరించేవిధంగా అధికారులు ఉండాలని, అప్రమత్తంగా లేకపోతే ఎలా అంటూ మందలించారు.

కోడి పందేలు నిర్వహిస్తే కఠినచర్యలు

డీఎస్పీ ప్రసన్నకుమార్

అమలాపురం(ఆంధ్రజ్యోతి), జనవరి 4 : కోడిపందేలు నిర్వహించేవారిపై కఠినచర్యలు తీసుకుంటామని అమలాపురం డీఎస్పీ ఏవీఎల్ ప్రసన్నకుమార్ హెచ్చరించారు. అనుమతులు లేకుండా పందేలు, జూదాలు ఏర్పాటుచేస్తే చర్యలు తప్పవన్నారు. ప్రతి మండల స్థాయిలో కోడిపందాలు, జూదాల నిర్వహణకు సంబంధించి ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాల్సిందిగా ఆయన అధికారులను ఆదేశించారు. మండలస్థాయిలో ఎస్ఐ, తహసీల్దార్, ఒక ఎన్‌జీవో ప్రతినిధి(జీవ కారుణ్యసంస్థ), వీడియోగ్రాఫర్, మరో ఇద్దరు కానిస్టేబుళ్లతో



పోలీసు అధికారులతో సమావేశమైన డీఎస్పీ ప్రసన్నకుమార్

జాయింట్ యాక్షన్ కమిటీని తక్షణమే ఏర్పాటుచేయాలని ఆదేశించారు. అమలాపురంలోని డీఎస్పీ కార్యాలయంలో గురువారం రాత్రి డివిజన్ పరిధిలోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్లతో ఆయన సమీక్ష నిర్వహించారు. మార్చి 31 వరకు సెక్షన్ 30 యాక్టు అమలులో ఉందని, ముందస్తు అనుమతులు లేకుండా సభలు, సమావేశాలు నిర్వహించకూడదని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు. కోడిపందేలు నిర్వహించే స్థలాలకు సంబంధించిన యజమానులకు నోటీసులు అందిస్తామని, కత్తులు కట్టేవారి మీద బైండోవర్ కేసులు పెడతామని హెచ్చరించారు. ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా పండుగలను కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుకోవాలని కోరారు. ఈనెల 10న కోనసీమలోని చెయ్యేరు గున్నేపల్లిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటించనున్న నేపథ్యంలో డీఎస్పీ బందోబస్తుపై సమీక్షించారు. ముఖ్యంగా ప్రభల తీర్థం, అజ్ఞాతవాసి సినిమా, ఫ్లెక్సీల వివాదం తదితర అంశాలపై డీఎస్పీ పోలీసు అధికారులకు పలు సూచనలు అందించారు. పట్టణ సీఐ వైఆర్‌కే శ్రీనివాస్, రూరల్ సీఐ దేవకుమార్ పాల్గొన్నారు.

హౌసింగ్ బిల్లుల కోసం జిల్లాలో 20 వేల దరఖాస్తులు

గృహనిర్మాణ శాఖ పీడీ జీవీ ప్రసాద్



గృహాలను పరిశీలిస్తున్న హౌసింగ్ పీడీ ప్రసాద్

ఉప్పలగుప్తం, జనవరి 4: 2014 జూన్ తర్వాత నిర్మించుకున్న గృహాలకు సంబంధించి జిల్లాలో 20 వేల దరఖాస్తులు అందినట్టు గృహనిర్మాణసంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జీవీ ప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన గొల్లవిల్లిలో దరఖాస్తులు చేసుకున్న వారి గృహాలను పరిశీలించారు. దరఖాస్తుల ఆధారంగా అన్ని గ్రామాల్లోను బృందాలవారీగా పరిశీలన జరుపుతున్నామన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 2014 అనంతరం నిర్మించిన గృహాల్లో ఏవి నిధులు మంజూరుకు అర్హమైనవో గుర్తిస్తామన్నారు. ఈనెల 9వ తేదీనాటికి తుది నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఈఈ బి.సుధాకర్‌పట్నాయక్, డీఈఈ ఇసుకపట్ల రామచంద్రరావు, ఏఈ జేవీ సత్యనారాయణ పాల్గొన్నారు.

'మద్దూరి' మృతికి సంతాపం

అమలాపురం టౌన్, జనవరి 4 : గణపతి గ్రూప్స్ అధినేత మద్దూరి నాగేశ్వరరావు మృతికి గురువారం పలువురు సంతాపం తెలిపారు. మార్కెట్ సెంటర్‌లో నివాసానికి వెళ్లిన పలువురు నాయకులు సోదరుడైన మద్దూరి రాజు, కుమారుడు రాంబాబును ఓదార్చి కుటుంబసభ్యులకు సానుభూతిని తెలిపారు. పరామర్శించినవారిలో మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదీశ్వరి, బైర్రాజు ప్రసాదరాజు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు గోకరకొండ హరిబాబు, నల్లా మల్లిబాబు ఉన్నారు.

ఆర్‌ఎస్ఎస్ సీనియర్ నేత 'నముడూరి' మృతికి సంతాపం

అమలాపురం రూరల్, జనవరి 4 : ఆర్ఎస్ఎస్ సీనియర్ నాయకుడు, సంస్కారభారతి రాష్ట్ర పూర్వాధ్యక్షుడు నముడూరి వీరవెంకటసత్యనారాయణ మృతికి పలువురు నివాళులర్పించారు. ఈదరపల్లిలోని జనహిత కార్యాలయంలో గురువారం సంతాపసభ నిర్వహించారు. ఆర్ఎస్ఎస్ నాయకుడు డాక్టర్ గోదశి గంగరాజు. సంస్కారభారతి నగర అధ్యక్షుడు గోకరకొండ కృష్ణబలరామగోవిందం, పేరి లక్ష్మీనరసింహం, కూచి కృష్ణప్రసాద్, డాక్టర్ ఎ.వెంకటేశ్వరరావు, యర్రమిల్లిపాండురంగారావు, ఆర్‌వీ నాయుడు, వాసంశెట్టి శ్రీదేవి, కార్యదర్శి కేవీఆర్ శర్మ, వేదనభట్ల సాయిలక్ష్మి, వేదనభట్ల కళాపూర్ణారావు, దంగేటి వెంకటేశ్వరరావు, పులిమే రాజా సంతాపం తెలిపినవారిలో ఉన్నారు.



నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో

తొలితరం ఆర్ఎస్ఎస్ నేత, సంస్కారభారతి రాష్ట్ర నాయకుడు ఎన్‌వీవీ సత్యనారాయణ మృతికి బీజేపీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. గుమ్మళ్ల రెడ్డినాయుడు అధ్యక్షతన స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ముదునూరి రంగరాజు సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆర్‌వీ నాయుడు, మోకా వెంకటసుబ్బారావు, యర్రమిల్లి పాండురంగారావు, డాక్టర్ పెయ్యల శ్యామ్‌ప్రసాద్, జంగా రాజేంద్రకుమార్, కర్రి తాతారావు, అరిగెల తేజా, అరిగెల బాబి, సంసాని వెంకటరత్నకుమార్, మాకే ప్రభుదాస్ తదితరులు సంతాపం తెలిపారు.

విద్యార్థుల స్వచ్ఛభారత్ ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

అమలాపురం రూరల్, జనవరి 4 : సవరప్పాలెం శ్రీరామ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు గురువారం గ్రామంలో స్వచ్ఛభారత్ ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఇంట మరుగుదొడ్డి ఉండాలని, తడిచెత్త, పొడిచెత్త వేరు చేయాలంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో పి.సరస్వతిదేవి, పీఎల్ గణేష్ పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి సాయం

అమలాపురం టౌన్: డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ అమలాపురం చికిత్స పొందుతున్న కాట్రేనిపాడు గ్రామానికి చెందిన నామనవరపు శ్రీనుకు కోనసీమ దళిత యువసేన ఆధ్వర్యంలో గురువారం రూ.5 వేలు ఆర్థికసాయం అందించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. యువసేన అధ్యక్షుడు బొంతు శ్రీను, మాకే లోకేష్ బాబు, అయితాబత్తుల శ్రీను, బళ్ల కమల్‌తేజ, భీమాల శ్రీను, పులపర్తి వెంకటేష్, రేవు జగదీష్, శెట్టిబత్తుల రవి, గోడి సత్తిబాబు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి 13
తూర్పుగోదావరి • శుక్రవారం
5 జనవరి 2018
www.andhrajyothy.com

కోనసీమ

12 బీచ్ బాడీ బిల్డింగ్ పోటీలు



అమలాపురం టౌన్, జనవరి 4: కోనసీమ బాడీబిల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 12న తొలిసారిగా ఓడలరేవులో బీచ్ బాడీబిల్డింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్టు కార్యదర్శి కంకిపాటి వెంకటేశ్వరరావు తెలిపారు. కోనసీమ బాడీబిల్డింగ్ అసోసియేషన్, సముద్ర బీచ్ రిసార్ట్స్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. 55 కేజీలు, 60, 65, 70, 75, 75 కేజీల విభాగాల్లో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు.

పేదల సంక్షేమమే చంద్రబాబు ప్రభుత్వ లక్ష్యం

జన్మభూమి సభలో ఆర్థిక శాఖ మంత్రి 'యనమల'

ఉప్పలగుప్తం, జనవరి 4: పేదల కుటుంబాల్లో ఆనందం చూడాలన్నదే జన్మభూమి కార్యక్రమం లక్ష్యమని ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. పెదగాడవిల్లిలో గురువారం సర్పంచ్ దోనిపాటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంతోమంది నేరుగా 1100కు ఫోన్‌చేసి సమస్యలను వివరిస్తున్నారని అన్నారు. దశలవారీగా ప్రాధాన్యక్రమంలో సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నిమ్మకాయల సూర్యనారాయణమూర్తి, జడ్పీటీసీ సభ్యుడు దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ, సొసైటీ చైర్మన్ నిమ్మకాయల జగ్గయ్యనాయుడు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు నామన రాంబాబు, మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదీశ్వరి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పెచ్చెట్టి చంద్రమౌళి, తెలుగు మహిళ రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి విజయలక్ష్మి, టీడీపీ నాయకులు నిమ్మకాయల శ్రీరామారావు, నూకల బాబ్జీ, గుర్రాల నాగు, నియోజకవర్గ జన్మభూమి ప్రత్యేకాధికారి పాండాదాస్, గృహనిర్మాణసంస్థ పీడీ జీవీ ప్రసాద్, ఈఈ బి.సుధాకర్‌పట్నాయక్, ప్రత్యేకాధికారి సీహెచ్ శ్రీనివాసులు, ఎంపీడీవో జేఎల్ఎన్ దీక్షితులు, తహసీల్దార్ సలాది సుబ్బారావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న యనమల రామకృష్ణుడు

విద్యుత్ శాఖ అధికారుల పనితీరుపై యనమల అసహనం

పెదగాడవిల్లి సభలో విద్యుత్ శాఖాధికారులపై యనమల అసహనం వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో 24 గంటలు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని అయితే అధికారుల తీరు కారణంగా ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని అన్నారు. సభలో యనమల ప్రసంగిస్తుండగా విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో వెంటనే ఆయన విద్యుత్‌శాఖాధికారులు ఎక్కడున్నారని ప్రశ్నించారు. అక్కడే ఉన్న సబ్‌ఇంజనీర్ వచ్చి ఏదో చెప్పబోగా మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎంతో శ్రమపడి 24గంటల విద్యుత్ సరఫరా చేస్తున్న ప్రభుత్వానికి సహకరించేవిధంగా అధికారులు ఉండాలని, అప్రమత్తంగా లేకపోతే ఎలా అంటూ మందలించారు.

కోడి పందేలు నిర్వహిస్తే కఠినచర్యలు

డీఎస్పీ ప్రసన్నకుమార్

అమలాపురం(ఆంధ్రజ్యోతి), జనవరి 4 : కోడి పందేలు నిర్వహించేవారిపై కఠినచర్యలు తీసుకుంటామని అమలాపురం డీఎస్పీ ఏవీఎల్ ప్రసన్నకుమార్ హెచ్చరించారు. అనుమతులు లేకుండా పందేలు, జూదాలు ఏర్పాటుచేస్తే చర్యలు తప్పవన్నారు. ప్రతి మండల స్థాయిలో కోడిపందాలు, జూదాల నిర్వహణకు సంబంధించి ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాల్సిందిగా ఆయన అధికారులను ఆదేశించారు. మండలస్థాయిలో ఎస్ఐ, తహసీల్దార్, ఒక ఎన్‌జీవో ప్రతినిధి(జీవ కారుణ్యసంస్థ), వీడియోగ్రాఫర్, మరో ఇద్దరు కానిస్టేబుళ్లతో జాయింట్ యాక్షన్ కమిటీని తక్షణమే ఏర్పాటుచేయాలని ఆదేశించారు. అమలాపురంలోని డీఎస్పీ కార్యాలయంలో గురువారం రాత్రి డివిజన్ పరిధిలోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్లతో ఆయన సమీక్ష నిర్వహించారు. మార్చి 31 వరకు సెక్షన్ 30 యాక్టు అమలులో ఉందని, ముందస్తు అనుమతులు లేకుండా సభలు, సమావేశాలు నిర్వహించకూడదని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు. కోడిపందేలు నిర్వహించే స్థలాలకు సంబంధించిన యజమానులకు నోటీసులు అందిస్తామని, కత్తులు కట్టేవారి మీద బైండోవర్ కేసులు పెడతామని హెచ్చరించారు. ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా పండుగలను కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుకోవాలని కోరారు. ఈనెల 10న కోనసీమలోని చెయ్యేరు గున్నేపల్లిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటించనున్న నేపథ్యంలో డీఎస్పీ బందోబస్తుపై సమీక్షించారు. ముఖ్యంగా ప్రభల తీర్థం, అజ్ఞాతవాసి సినిమా, ఫ్లెక్సీల వివాదం తదితర అంశాలపై డీఎస్పీ పోలీసు అధికారులకు పలు సూచనలు అందించారు. పట్టణ సీఐ వైఆర్‌కే శ్రీనివాస్, రూరల్ సీఐ దేవకుమార్ పాల్గొన్నారు.



పోలీసు అధికారులతో సమావేశమైన డీఎస్పీ ప్రసన్నకుమార్

సంక్షిప్తం

ఆంగ్ల భాష నైపుణ్యంతో విజ్ఞాన సముపార్జన



అవగాహన కల్పిస్తున్న మూర్తి

అల్లవరం, జనవరి 4: ఆంగ్లభాషాభివృద్ధి, ఆంగ్లభాష నైపుణ్యంతో ప్రపంచ విజ్ఞానాన్ని అందుకోవచ్చునని విశ్రాంత ఐఏఎస్ అధికారి పీఎస్ఎన్ మూర్తి తెలిపారు. గోడి సాంఘిక సంక్షేమ శాఖ బాలుర గురుకుల కళాశాల విద్యార్థులకు గురువారం ఆయన ఆంగ్లభాష ప్రాధాన్యాన్ని వివరించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పీవీఎస్‌కే సోమయాజులు, పోతుల సుభాష్ చంద్రబోస్, గురుకుల కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ధనుర్మాస పూజలు

ఆత్రేయపురం, జనవరి 4 ధనుర్మాస పూజలు ఘనంగా జరుగుతున్నాయి. వాడపల్లి వెంకటేశ్వరస్వామి, ర్యాలి జగన్మోహినీకేశవ స్వామి ఆలయాల్లో సందడి నెలకొంది. వేకువజామునే స్వామివారికి గోదావరి జలాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం తిరుప్పావై సేవాకాలం జరిపారు. స్వామివారిని పుష్పాలతో అలంకరించారు. అధికసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం ద్రవిడవేద పారాయణం నిర్వహించారు. భోగి పండుగ రోజున గోదాదేవి కల్యాణం నిర్వహించనున్నారు.

● అరటిమార్కెట్

(గెల రేటు)

రకం	కనిష్ఠ రూ.	గరిష్ఠ రూ.
కర్పూర	150	350
చక్రకేళి (తెలుపు)	150	300
ఎర్రచక్కర కేళి	300	400
అమృతపాణి	250	320
బుషావళి	140	300
అరటి (బొంత)	100	300

- రావులపాలెం

● కొబ్బరి మార్కెట్ ధరలు

కొబ్బరి రకం	ధర (రూ.ల్లో)
కొత్తకొబ్బరి(క్వింటాల్)	11000-11500
కొత్తకొబ్బరి (రెండవరకం)	10000
కురిడీ కొబ్బరి(పాతవి)	
గండేరా (వెయ్యి)	12500
గటగట (వెయ్యి)	8000
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	12500
గటగట (వెయ్యి)	7,500
నీటికాయ	
పాత(ముక్కుడు)(వెయ్యి)	12000-13000
కొత్త(పచ్చి) (వెయ్యి)	11500-12500
కొబ్బరి నూనె (15 కిలోలు)	2,500
ఒక కిలో	170

- అంబాజీపేట

హౌసింగ్ బిల్లుల కోసం జిల్లాలో 20 వేల దరఖాస్తులు

గృహనిర్మాణ శాఖ పీడీ జీవీ ప్రసాద్



గృహాలను పరిశీలిస్తున్న హౌసింగ్ పీడీ ప్రసాద్

ఉప్పలగుప్తం, జనవరి 4: 2014 జూన్ తర్వాత నిర్మించుకున్న గృహాలకు సంబంధించి జిల్లాలో 20 వేల దరఖాస్తులు అందినట్టు గృహనిర్మాణసంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జీవీ ప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన గొల్లవిల్లిలో దరఖాస్తులు చేసుకున్న వారి గృహాలను పరిశీలించారు. దరఖాస్తుల ఆధారంగా అన్ని గ్రామాల్లోను బృందాలవారీగా పరిశీలన జరుపుతున్నామన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 2014 అనంతరం నిర్మించిన గృహాల్లో ఏవి నిధులు మంజూరుకు అర్హమైనవో గుర్తిస్తామన్నారు. ఈనెల 9వ తేదీనాటికి తుది నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఈఈ బి.సుధాకర్‌పట్నాయక్, డీఈఈ ఇసుకపట్ల రామచంద్రరావు, ఏఈ జేవీ సత్యనారాయణ పాల్గొన్నారు.

'మద్దూరి' మృతికి సంతాపం

అమలాపురం టౌన్, జనవరి 4 :గణపతి గ్రూప్స్ అధినేత మద్దూరి నాగేశ్వరరావు మృతికి గురువారం పలువురు సంతాపం తెలిపారు. మార్కెట్ సెంటర్‌లో నివాసానికి వెళ్లిన పలువురు నాయకులు సోదరుడైన మద్దూరి రాజు, కుమారుడు రాంబాబును ఓదార్చి కుటుంబసభ్యులకు సానుభూతిని తెలిపారు. పరామర్శించినవారిలో మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదీశ్వరి, బైర్రాజు ప్రసాదరాజు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు గోకరకొండ హరిబాబు, నల్లా మల్లిబాబు ఉన్నారు.

ఆర్ఎస్ఎస్ సీనియర్ నేత 'నముడూరి' మృతికి సంతాపం

అమలాపురం రూరల్, జనవరి 4 : ఆర్ఎస్ఎస్ సీనియర్ నాయకుడు, సంస్కారభారతి రాష్ట్ర పూర్వాధ్యక్షుడు నముడూరి వీరవెంకటసత్యనారాయణ మృతికి పలువురు నివాళులర్పించారు. ఈదరపల్లిలోని జనహిత కార్యాలయంలో గురువారం సంతాపసభ నిర్వహించారు. ఆర్ఎస్ఎస్ నాయకుడు డాక్టర్ గోదశి గంగరాజు. సంస్కారభారతి నగర అధ్యక్షుడు గోకరకొండ కృష్ణబలరామగోవిందం, పేరి లక్ష్మీనరసింహం, కూచి కృష్ణప్రసాద్, డాక్టర్ ఎ.వెంకటేశ్వరరావు, యర్రమిల్లిపాండురంగారావు, ఆర్‌వీ నాయుడు, వాసంశెట్టి శ్రీదేవి, కార్యదర్శి కేవీఆర్ శర్మ, వేదనభట్ల సాయిలక్ష్మి, వేదనభట్ల కళాపూర్ణారావు, దంగేటి వెంకటేశ్వరరావు, పులిమే రాజా సంతాపం తెలిపినవారిలో ఉన్నారు.

బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో

తొలితరం ఆర్ఎస్ఎస్ నేత, సంస్కారభారతి రాష్ట్ర నాయకుడు ఎన్‌వీవీ సత్యనారాయణ మృతికి బీజేపీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. గుమ్మళ్ల రెడ్డినాయుడు అధ్యక్షతన స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ముదునూరి రంగరాజు సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆర్‌వీ నాయుడు, మోకా వెంకటసుబ్బారావు, యర్రమిల్లి పాండురంగారావు, డాక్టర్ పెయ్యాల శ్యామ్‌ప్రసాద్, జంగా రాజేంద్రకుమార్, కర్రి తాతారావు, అరిగెల తేజా, అరిగెల బాబి, సంసాని వెంకటరత్నకుమార్, మాకే ప్రభుదాస్ తదితరులు సంతాపం తెలిపారు.



నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

విద్యార్థుల స్వచ్ఛభారత్ ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

అమలాపురం రూరల్, జనవరి 4 :సవరప్పాలెం శ్రీరామ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు గురువారం గ్రామంలో స్వచ్ఛభారత్ ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఇంట మరుగుదొడ్డి ఉండాలని, తడిచెత్త, పొడిచెత్త వేరు చేయాలంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో పి.సరస్వతిదేవి, పీఎల్ గణేష్ పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి సాయం

అమలాపురం టౌన్: డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ అమలాపురం చికిత్స పొందుతున్న కాట్రేనిపాడు గ్రామానికి చెందిన నామనవరపు శ్రీనుకు కోనసీమ దళిత యువసేన ఆధ్వర్యంలో గురువారం రూ.5 వేలు ఆర్థికసాయం అందించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. యువసేన అధ్యక్షుడు బొంతు శ్రీను, మాకే లోకేష్ బాబు, అయితాబత్తుల శ్రీను, బళ్ల కమల్‌తేజ, భీమాల శ్రీను, పులపర్తి వెంకటేష్, రేవు జగదీష్, శెట్టిబత్తుల రవి, గోడి సత్తిబాబు పాల్గొన్నారు.

7న జిల్లా ఎస్టీయూ నూతన కౌన్సిల్

బిక్కవోలు, జనవరి 4: రాజానగరంలోని రాజా కాంగ్రెగుల జగన్నాథం బహదూర్ కళ్యాణమండపంలో ఈనెల 7న జిల్లా ఎస్టీయూ 71వ నూతన కౌన్సిల్ సమావేశం నిర్వహించబడునని మండల ఎస్టీయూ అధ్యక్షుడు ఎస్.రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.భామిరెడ్డి తెలిపారు. సమావేశానికి రాయలసీమ ఉపాధ్యాయ ఎంఎల్సీ కత్తి నరసింహారెడ్డి హాజరవ్వుతారని అన్నారు. మండలంలోని ఎస్టీయూ కార్యకర్తలు, అభిమానులు సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. వీరివెంట మండల ఎస్టీయూ ప్రధాన కార్యదర్శి జేవస్ ప్రసాద్, ఆర్థిక కార్యదర్శి కె.సత్యనారాయణ ఉన్నారు.

సంక్షిప్తంగా..

బలరామావతారంలో వేంకటేశ్వరుడు



బిక్కవోలులో బలరామావతారంలో దర్శనమిస్తున్న వేంకటేశ్వరుడు

బిక్కవోలు, జనవరి 4: స్థానిక పార్కువీధిలో వేంచేసియున్న శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరుని స్వామి ఆలయంలో గురువారం స్వామి బలరామావతారంలో దర్శనమిచ్చారు. ధనుర్మాస సందర్భంగా స్వామిని వివిధ రూపాలలో అలంకరిస్తున్నామని ఆలయ అర్చకులు మంగిపూడి సుబ్రహ్మణ్యశర్మ తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకున్నారు.

కోడిపందాలు ఆడితే కఠిన చర్యలు తప్పవు

బిక్కవోలు, జనవరి 4: సంక్రాంతి సందర్భంగా కోడిపందాలు, పేకాటలు, గుండాటలు ఆడితే చట్టప్రకారం చర్యలు తప్పవని బిక్కవోలు ఎస్ఐ బి.వినయ్‌ప్రతాప్ హెచ్చరించారు. గురువారం ఆయన కోడిపందాల నిషేధంపై పోలీసులు నిర్వహిస్తున్న ఆటో ప్రచారాన్ని ప్రారంభించారు. ఇటువంటి పందాలు నిర్వహించే వారు ఎంతటి వారైన ఉపేక్షించేది లేదని అన్నారు. ఇవి ఎక్కడైనా జరుగుతుంటే బిక్కవోలు పోలీస్‌స్టేషన్ ఫోన్ నెంబరు:08857-236433గాని సెల్ 9440904851కు సమాచారం అందించాలని ఆయన కోరారు.

కాంట్రాక్టు కార్మికుల ఆందోళన

అనపర్తి, జనవరి 4 : తమకు బకాయి పడ్డ మూడు నెలల జీతాలను వెంటనే చెల్లించాలంటూ అనపర్తి పంచాయతీ కాంట్రాక్టు కార్మికులు గురువారం ఆందోళన నిర్వహించారు. గురువారం ఉదయం విధులను పూర్తి చేసుకున్న కార్మికులు పంచాయతీ కార్యాలయానికి చేరుకుని ఆందోళన చేపట్టారు. అయితే విషయం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి జగజ్జీవన్‌రావు అక్కడకు చేరుకుని పారిశుధ్య కార్మికులతో చర్చించారు. జీతాలు చెల్లించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని రెండు మూడు రోజుల్లో బకాయి చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు.

'ధనార్జనే కాదు దాన గుణమూ అవసరమే'

అనపర్తి, జనవరి 4 : మానవులు ధనార్జనే కాదు దాన గుణం కూడా కలిగి ఉండాలని పాలకొల్లుకు చెందిన ప్రముఖ పురాణ ప్రవచనకర్త గొర్తి సుబ్రహ్మణ్యశర్మ అన్నారు. అనపర్తిలోని శారదా సంగీత కళాసమితి ఆధ్వర్యంలో టీటీడీ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్న త్యాగరాజ ఆరాధనోత్సవాలలో భాగంగా గురువారం వామనావతార వైభవంపై ప్రవచనం చేశారు.

● సినిమా గైడ్

అనపర్తి:

సూర్యశ్రీ	అదిరింది
సత్యగౌరి	ఒక్కడు మిగిలాడు

ప్రజల ఆరోగ్యం సామాజిక అభివృద్ధే చంద్రబాబు లక్ష్యం : ఎమ్మెల్యే

రంగంపేట, జనవరి 4: రాష్ట్ర ప్రజల ఆరోగ్యం, సామాజిక అభివృద్ధేలక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలన చేస్తున్నారని అనపర్తి ఎమ్మెల్యే ఎన్ రామకృష్ణారెడ్డి తెలిపారు. 5 విడత జన్మభూమి కార్యక్రమంలోభాగంగా చండ్రేడులో సర్పంచ్ మాతా పాప ఆధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టునిర్మాణం పూర్తయితే జిల్లాలోని మెట్టప్రాంతంకూడా సస్యశ్యామలమవుతుందని మెట్టప్రాంతానికి సాగునీరు, తాగునీరుసమృద్ధిగా అందుతుందని తెలిపారు. రైతు రథం పదకంలో రూ 1.50లక్షల సబ్సిడీతో ట్రాక్టర్లు అందించామని తెలిపారు. అలాగే ప్రజలకుప్రభుత్వ పధకాలపట్ల అవగాహన ఉండాలనిఅప్పుడే వారు పధకాలను సద్వినియోగంచేసుకుంటారని తెలిపారు. గ్రామాల్లో సమస్యల పట్లకూడా చర్చలు జరగాలని, అప్పుడే వాటి తీవ్రత తెలుస్తుందన్నారు. ప్రజల సమస్యల పట్ల అధికారులు కూడా సానుకూలంగా స్పందించటంలేదని కె.హరేరామకృష్ణ ఎమ్మెల్యేకు ఫిర్యాదుచేశారు. ముందుగా స్థానిక పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. వీరికి ఎమ్మెల్యే బహుమతులను అందించారు. చంద్రన్న సంక్రాతి కానుకలను ఎమ్మెల్యే జెడ్పీవైస్‌చైర్మన్ అందించారు. కార్యక్రమంలో జెడ్పీవైస్‌చైర్మన్ పి.నళినీకాంత్, ఆస్పత్రిఅభివృద్ధి కమిటీ చైర్మన్ ఎన్.త్రిమూర్తులు, డివిజన్ జన్మభూమి ప్రత్యేకాధికారి సురేష్‌కుమార్, అన్నవరం ట్రస్‌బోర్డుసభ్యుడు దేవదానరెడ్డి, ఎంపీడీవో విజయభాస్కర్, తహసీల్దార్ కృష్ణమూర్తి, మండల ప్రత్యేకాధికారి నాగలత, ఎంపీటీసీ విజయలక్ష్మి, ఈవోపీఆర్డీ సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



గ్రామసభలోప్రసంగిస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

ప్రతి పేద కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి కావాలి

అనపర్తి,(పెదపూడి) జనవరి 4 : రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్నదే ప్రభుత్వ ఆశయమని దీని కోసం పేదల అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టిందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం పెదపూడి మండలం కరకుదురులో జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామసభలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చంద్రన్న కానుకలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ జుత్తుగ సూర్యకుమారి, జడ్పీటీసీ చిర్లా వరప్రసాద్, పార్టీ మండల అధ్యక్షుడు జుత్తుగ కృష్ణ, తహసీల్దార్ వెంకటేశ్వరరావు, తమలంపూడి శివరామారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి సందర్భంగా పలుపాఠశాలల విద్యార్థుల ర్యాలీలు

రంగంపేట, జనవరి 4 : జన్మభూమి-5 విడత మూడో రోజు కార్యక్రమంలో భాగంగా రంగంపేట ప్రభుత్వ జూనియర్‌కాలేజీ విద్యార్థులు, రంగంపేట, వడిశలేరు ఉన్నత పాఠశాల విద్యార్థులు మానవహారం, ర్యాలీలు నిర్వహించారు. కాలేజీ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. వడిశలేరులో జెడ్పీవైస్ చైర్మన్ పి.నళినీకాంత్, సర్పంచ్ పి.దొరయ్య, ఉపసర్పంచ్ చావా శ్రీను, కార్యదర్శి సత్తిరాజు, ఎంపీటీసీ వీరలలిత బుల్లిదొర, పలువురు ఉపాధ్యాయులు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. రంగంపేట ఉన్నత పాఠశాలలో హెచ్ఎం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.

అంకితభావంతో పనిచేస్తే ప్రజామన్ననలు

సీఐ రాంబాబు వీడ్కోలు సభలో ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

అనపర్తి, జనవరి 4 : విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసే పోలీసులు ఎల్లప్పుడూ ప్రజామన్ననలు పొందుతారని అటువంటి అధికారులలో సీఐ రాంబాబు ప్రథములని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. అనపర్తి సర్కిల్ ఎస్సెక్టర్‌గా విధులు నిర్వహించి కాకినాడ రూరల్ సీఐగా బదిలీపై వెళ్లిన ఎస్.రాంబాబును బుధవారం రాత్రి అనపర్తిలోని ఎస్ఎన్ఆర్ ఫంక్షన్‌హాల్లో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా సీఐ దంపతులను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు దుశ్శాలువా గజమాలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో రామచంద్రపురం డీఎస్పీ సంతోష్, సీఐ శ్రీనివాస్, అనపర్తి మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి మూలారెడ్డి, పెదపూడి ఎస్ఐ కిషోర్‌బాబు, ఎంపీపీ తేతలి ఉమామహేశ్వరి, బిరా వేణమ్మ, జుత్తుగ సూర్యకుమారి, బిక్కవోలు జడ్పీటీసీ కరుపోతు రాణి, అన్నవరం దేవస్థానం పాలకమండలి సభ్యుడు సత్తి దేవదానరెడ్డి, జీబీఆర్ విద్యాసంస్థల సెక్రటరీ కరస్పాండెంట్ తేతలి ఆదిరెడ్డి పాల్గొన్నారు.



సీఐ రాంబాబు దంపతులను సత్కరిస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా టీడీపీ పాలన : ఎమ్మెల్యే

అనపర్తి, జనవరి 4 : రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా తెలుగుదేశం ప్రభుత్వం పాలన సాగిస్తుందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం అనపర్తి మండలంలోని కుతుకులూరు, రామవరం గ్రామాలలో జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామసభల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా చంద్రన్న సంక్రాంతి కానుకలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమాలలో నియోజకవర్గ ప్రత్యేకాధికారిణి సీతామహాలక్ష్మీ, మండల ప్రత్యేకాధికారి కాకి నాగేశ్వరరావు, ఎంపీపీ తేతలి ఉమామహేశ్వరి, మార్కెట్ కమిటీ చైర్మన్ సిరిసపల్లి నాగేశ్వరరావు, అన్నవరం దేవస్థానం పాలక మండలి సభ్యుడు సత్తి దేవదానరెడ్డి, తేనెల శ్రీనివాస్, నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి, ద్వారంపూడి రామ్మూర్తిరెడ్డి, పులగం అచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రామవరంలో జన్మభూమి సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

జన్మభూమి గ్రామసభలలో సాధికారమిత్రలు

రంగంపేట, జనవరి 4: ఇటీవల ప్రతీ 35 కుటుంబాలకు ఒక్కరు వంతున మండలపరిధిలో 591మంది సాధికారమిత్రలను ఎంపిక చేశారు. వెలుగు ఆధ్వర్యంలో వీరికి శిక్షణ కూడా అందించారు. ఈనెల 2నుంచి జరుగుతున్న జన్మభూమి కార్యక్రమాలలో వీరు కూడా పాల్గొని ప్రభుత్వపథకాలపట్ల అవగాహన కల్పించుకుంటున్నారు. అంతేకాక ఏ అధికారి ఏ విభాగానికి చెందిన వారు, వారి ఫోన్ నెంబర్లను కూడా తెలుసుకుని రాసుకుంటున్నారు. రేపు విధినిర్వహణలో ఎదురయ్యే సమస్యలగురించి అధికారులకు తెలియజేయాల్సి ఉండగా, ఏ సమస్య ఎవరికి తెలియజేయాలో తెలుసుకుంటున్నారు. వీరు ఈ గ్రామసభలకు హాజరుకావటంతోపాటు ప్రజలు తెలిపే సమస్యలను నమోదుచేసుకుంటున్నారు. ప్రతీ గ్రామంలోను గ్రామసభలకు వీరిని హాజరుకావాలని ఆదేశించామని ఎంపీడీవో విజయభాస్కర్ తెలిపారు. సమస్యల, సంక్షేమ పథకాల పట్ల అవగాహన కోసం వారిని సమావేశాలకు హాజరుకావాలని కోరామన్నారు.

లూయీ బ్రెయిలీకి ఘననివాళి

రంగంపేట, జనవరి 4: స్థానిక భవిత కేంద్రంలో బ్రెయిలీ లిపి సృష్టికర్త లూయీ బ్రెయిలీ జయంతిని నిర్వహించారు. రాజుగోపాలపురం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎంఎ పద్మావతి బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అంధుల కోసం బ్రెయిలీ చాలాకృషి చేశారని ఆమె తెలిపారు. అనంతరం 18మంది ప్రత్యేకావసరాలు కలిగిన పిల్లలకు ఫిజియో థెరపిస్ట్ నాగరాజేష్ ఫిజియోథెరపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్రెయిలీ పుట్టిన రోజు సందర్భంగా కాకినాడలో జరుగుతున్న అంధుల పోటీలకు ముగ్గురు అంధులను ఐఈఆర్‌టీ ప్రసాద్ కాకినాడ తీసుకువెళ్లారు. కార్యక్రమంలో పద్మావతి, కె.వీర్రాజు, కుమార్‌రాజా పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సత్కారం



బిక్కవోలు, జనవరి 4: బిక్కవోలులో ఎస్టీయూ నేతలు పలువురు ఉపాధ్యాయులను సత్కరించారు. ఈసందర్భంగా ఇటీవల పదవీవిరమణచేసిన పైన సత్యనారాయణను, ఈయేడాది ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలైన జి.సత్తిరెడ్డి, టీవీఎస్ఎన్ రెడ్డి, బిక్కవోలు మండలం నుంచి బదిలీపై ఇతర మండలాలకు వెళ్లిన ఆరుగురు ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు పి.సుబ్బరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.భామిరెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు డి.వెంకట్రావు, మండల ఎస్టీయూ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.రమేష్, జేవస్ ప్రసాద్ తదితరులు వున్నారు.

వాడవాడలా స్వచ్ఛాంధ్ర ర్యాలీలు

బిక్కవోలు, జనవరి 4: జన్మభూమి-మాఊరు కార్యక్రమాలలో భాగంగా గురువారం మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు స్వచ్ఛాంధ్ర ర్యాలీలు జరిపారు. ఈసందర్భంగా పందలపాక ఉన్నతపాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పరిశుభ్రత, మరుగుదొడ్ల వినియోగం, కాలుష్యనివారణ గూర్చి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ జరిపారు. వీరి వెంట హెచ్ఎం డీవీవీఎస్ఎన్ మూర్తి వున్నారు. బిక్కవోలు ఇంగ్లీషుమీడియం ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల విద్యార్థులు స్వచ్ఛాంధ్ర ర్యాలీలు జరిపారు. మండల విద్యాశాఖాధికారి వై.శివరామకృష్ణయ్య, హెచ్ఎం డీ రాఘవరెడ్డి పాల్గొన్నారు. కొంకుదురు ఉన్నతపాఠశాల విద్యార్థులు హెచ్ఎం కొవ్వూరి అమ్మిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ జరిపారు. బహిరంగ మూత్ర విసర్జన వల్ల కలిగే నష్టాలు, పరిసరాల పరిశుభ్రత వల్ల కలిగే లాభాలు గూర్చి గ్రామస్థులకు వివరించారు.

దుకాణంలోకి దూసుకుపోయిన లారీ ఇరువురికి గాయాలు



రంగంపేట, జనవరి 4: సింగంపల్లి గ్రామంలోని పంచాయతీకార్యాలయం ప్రక్కనే ఉండే దుకాణంలోకి లారీ దూసుకుపోవటంతో ఇరువురికి గాయాలయ్యాయి. లారీ దుకాణంలోకి దూసుకుపోవటంతో ముందుభాగం ఒక పెట్టి ధ్వంసమైంది. అక్కడే ఉన్నమోటారుసైకిల్ పూర్తిగా ధ్వంసం అయింది. ఇరువురికిగాయలవ్వగా ఒక వ్యక్తికి కాలువిరిగిందని గ్రామస్థులు తెలిపారు. ఈసంఘటనపై తమకు ఏవిధమైన సమాచారం లేదని రంగంపేట పోలీసులు తెలిపారు.

బాధ్యత కలిగిన పౌరుడు.. పోలీసే

అనపర్తి, జనవరి 4 : సమాజంలో బాధ్యత కలిగిన ప్రతి పౌరుడు పోలీసేనని అనపర్తి ఎస్ఐ రజనీకుమార్ అన్నారు. గురువారం రాత్రి మండలంలోని కుతుకులూరు గ్రామ పంచాయతీలో జరిగిన మనఊరు-మన పోలీస్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల్లో కలహాలు జరుగకుండా ఉండేందుకు పెద్దలు కృషి చేయాలని అన్నారు. సమావేశంలో సర్పంచ్ సత్తి సూర్యబ్రహ్మానందరెడ్డి, ఉపసర్పంచ్ పడాల శ్రీనివాసరెడ్డి, పీహెచ్‌సీ చైర్మన్ పులగం అచ్చిరెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గోదావరి సిటీ

ఆర్‌ఎస్‌ఆర్ మ్యూజియం

● చరిత్ర



దేవీచౌక్(రాజమహేంద్రవరం): గోదావరి గట్టున కరెంటు ఆఫీసు పక్కన రాళ్లబండి సుబ్బారావు ప్రభుత్వ ప్రదర్శనశాల ఉంది. ఇది 1922లో చరిత్ర విజ్ఞానాభివృద్ధి ధ్యేయంగా ఆంధ్రేతిహాస పరిశోధక మండలిగా ఏర్పాటైంది. 1967, మార్చి 1న ప్రభుత్వపరమైంది. ప్రముఖ చరిత్ర పరిశోధకులు రాళ్లబండి సుబ్బారావు పేరునే దీనికి పెట్టారు. ఈ మ్యూజియంలో అపురూపమైన, చరిత్రకు ఆనవాళ్లైన తామ్ర శాసనాలు, రాతి శాసనాలు, రాజులు వాడిన ఖడ్గాలు, శిల్పాలు, బింద్రీ పాత్రలు, 5వేలఏళ్ల క్రితం పనిముట్లు వంటివి ఉన్నాయి.

ప్రశాంతతకు నిలయం..

జైన మందిరం

» నగరంలో 75ఏళ్లనాటి శ్రీసుమతీనాథ్ వాసుపూజ్య జైన్ మందిరం » నిత్యం ఆధ్యాత్మిక కార్యక్రమాలు



శ్రీ పద్మావతీదేవీజీ



శ్రీ మణి భద్రవీర్‌జీ

గోదావరి సిటీ, జనవరి 4: చారిత్రక రాజమహేంద్రవరంలో మత సంబంధమైన పురాతన దేవాలయాలు వాటి ఉనికిని చాటుకుంటున్నాయి. గుండువారి వీధిలో ఉన్న శ్రీ సుమతీనాథ్ వాసుపూజ్య జైన్ మందిరం 75 ఏళ్ల కిందటే నిర్మించారు. అప్పటినుంచి నిత్య పూజలు మత సంబంధ కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. సద్భక్తి, సత్ జ్ఞానం, సదాచారం, త్రిరత్నాలుగా పాటిస్తూ తెల్లటి వస్త్రధారణతో భగవంతునితోపాటు ఆది గురువులను కూడా జైనులు భక్తిశ్రద్ధలతో నిత్యం పూజిస్తూ ఉంటారు. చేతనా అచేతనాల్లో జీవం ఉందని వీరి విశ్వాసం. తీర్థంకరులుగా పిలిచే జైన మతగురువులు వారి బోధనలతో జీవనస్రవంతిని దాటించేవారని వారి నమ్మకం.

మహావీర్ బోధనలో పంచరత్నాలు.. సల్లేఖనవ్రతం..

జైనుల్లో 24వ తీర్థంకరుడు వర్ధమాన మహావీరుడు. ఆ మహావీరుని అనుయాయులనే జైనులుగా పిలుస్తున్నారు. వీరు అసత్యం ఆడరాదు, జీవహింస చేయరాదు, దొంగతనం చేయరాదు. ఆస్తిపాస్తులుండరాదు, బ్రహ్మచర్యం పాటించాలనే కఠిన నియమాలు ఆ మహావీర్ బోధనలో పంచరత్నాలు. మోక్షసాధనకు జైనమతం సూచించిన విధానమే సల్లేఖనవ్రతం. శరీరాన్ని క్రమంగా శుష్కింపచేసుకోవడమే సల్లేఖనం.

నగరంలో మందిరాలు

నగరంలో మత పెద్దలు నాళం భీమరాజువీధిలో, టౌన్‌హాలు దగ్గరలో ముత్తంగి వారి వీధిలో మందిరాలు 2008లో నిర్మించి మత కార్యక్రమాలను విస్తరించారు. నిత్యం రద్దీగా ఉండే మార్కెట్ సెంటర్ గుండువారివీధిలో ఉన్న ఈ ఆలయం లోపల అడుగు పెట్టగానే ప్రశాంతతకు నిలయంగా ఉంటుంది. ఏడున్నర దశాబ్దాలుగా భక్తి ప్రవత్తులతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగుతున్నాయి.

నకోడ బేరుదేవ్‌కి పూజలు

నకోడ బేరుదేవ్ అధిష్టాన దేవతగా ఉన్న ఈ మందిరం మొదటి భాగంలో భగవాన్ సుమతీనాథ్ స్వామిజీ, ఇరువైపుల సంకేశ్వర్ పార్శ్వనాథ్, జీరావులా పార్శ్వనాధ్‌జీ పూజలందుకుంటున్నారు. రెండో అంతస్తులో భగవాన్ వాసుపూజ్య స్వామి ఇరు వైపులా శయంసనాధ్‌జీ, ధర్మనాధ్‌జీ పూజలందుకోగా అక్కడే శ్రీపద్మావతి దేవీజీ, శ్రీమణిభద్ర వీర్‌జీ దర్శనమిస్తారు. ఆదిగురువులు కూడా ఈ ఆలయంలో నిత్య పూజలందుకుంటున్నారు. ప్రతిరోజు మందిరం ఉదయం 5 గంటలకు తెరుస్తారు. మతస్తులు జపాలు నిర్వహిస్తారు. స్వామికి ప్రతిరోజు ఆవుపాలతో అభిషేకం, మంచి చందనపూజ నిర్వహిస్తారు. ప్రతి ఆదివారం సాయంత్రం 7.30 నుంచి 10 గంటల వరకు మందిరంలో నకోడ బేరుదేవ్‌ని ప్రార్థించి పూజలు చేసి అనంతరం భక్తి గీతాలు ఆలపిస్తారు. ప్రతినెల రెండు సార్లు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. గురూజీ సంజయ్‌కుమార్ ఆధ్యాత్మిక బోధనలు దైవ కార్యక్రమాలు నిర్వహిస్తుండగా మందిర పూజారులుగా అరవింద్, అశ్విన్‌లు దైవసేవలో ఉన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు సుమన్‌రాజ్, హీరాచంద్, బేరూలాల్, శాంతిలాల్, గుణేష్‌మల్ ఇతర ట్రస్ట్ సభ్యులు నిర్వహిస్తున్నారు.

● ఘనంగా మహావీర్ జయంతి

చైత్ర శుక్ల త్రయోదశికి వచ్చే ఆదిగురువుల్లో ఒకరైన మహావీర్ పుట్టినరోజు సందర్భంగా భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఉండి మహాపూజ నిర్వహిస్తారు. నగరంలో మహావీర్ చిత్రపటంతో మేళ్ళతాళాలతో ఊరేగింపు నిర్వహిస్తారు. ఊరేగింపులో ప్రసాద వితరణ చేస్తారు.

● ఆధ్యాత్మికం



మందిరంలో శ్రీవాసుపూజ్య స్వామీజీ

● వైభవంగా పర్వపదూషణ్

ప్రతి సంవత్సరం భాద్రపద మాసంలో పర్వ్యప్రదూషణ్ వైభవంగా నిర్వహిస్తారు. ఈ మహాపర్వదినాల్లో 8 రోజుల పాటు ఉపవాసాలుండి భక్తి శ్రద్ధలతో మహాపూజ చేస్తారు. చాతుర్మాస్య దీక్షల్లో నిర్వహించే ఈ పర్యప్రదూషణ్ ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంటుంది. చాతుర్మాస్య దీక్షల్లో పూజ్య సాధు గురువులు ఎటువంటి ప్రయాణాలు చేయకుండా ఒకేచోట నుంచి వారి ఆధ్యాత్మిక సేవలు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. గతేడాది రాజమహేంద్రవరంలో శ్రీఆత్మదర్శనశ్రీజీఆదిఠానా గురువులు ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పాపకార్యాలు నశించి మంచి సంస్కారం మానవ నడవడిక ఉండాలనేది ధృఢ సంకల్పం.

రాజమహేంద్రి మహిళా కళాశాలలో

సంక్రాంతి సంబరాలు

గోదావరి సిటీ, జనవరి 4: స్థానిక రాజమహేంద్రి మహిళా కళాశాలలో గురువారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. మామిడి తోరణాలు, పూలదండలు, రంగురంగుల రంగవల్లులతో, భోగి మంటలు గొబ్బిళ్లు, పాలపొంగులతో సంప్రదాయ వస్త్రధారణలతో విద్యార్థినులు సందడి చేశారు. విద్యార్థినులు నుదుట బొట్టు, చేతికి గాజులు లంగా, వోణి, చీరలు ధరించి పూలు, నగలతో అలంకరించి పండగ పదిరోజులు ముందే వచ్చినట్లు పండుగ పది రోజుల ముందే వచ్చినట్లు పండుగ వాతావరణం నెలకొంది. కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ టీకె.విశ్వేశ్వరరెడ్డి, ప్రిన్సిపాల్ నాళం రజని పలుపోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ట్రైనీ ప్రిన్సిపాల్ సత్యసౌందర్య, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



భోగిమంట చుట్టూ ఉపాధ్యాయులు, విద్యార్థినులు

'ప్రతిభ'లో గణిత ప్రదర్శన

గోదావరి సిటీ, జనవరి 4: విద్యార్థుల్లో గణితశాస్త్రంపట్ల ఆసక్తిని కలిగించి గణిత సమస్యా సాధనలో స్ఫూర్తిని పెంపొందించే ముఖ్యోద్దేశంతో కోరుకొండ రోడ్డులో ప్రతిభ ఎడ్యుకేర్‌లో శిక్షణ శిబిరాన్ని, గణిత ప్రదర్శనను నిర్వహించారు. 2, 3 తేదీల్లో విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థులకు గణిత అంశాలపై తర్ఫీదు ఇచ్చారు. లాజిక్ప్లే అనే అంశాన్ని విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. కార్యక్రమంలో డైరెక్టర్ ప్రతిభ మూర్తి ఎకడమిక్ డీన్ సీహెచ్ రవీంద్ర ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



శిబిరంలో విద్యార్థినులు

ముందస్తు ముస్తాబు!

» నేడు రైల్వేస్టేషన్‌ కు రానున్న జీఎం..
» ఆయన రాకకు ముందుగా హడావుడి పనులు



ప్లాట్‌ఫామ్‌ను శుభ్రం చేస్తున్న కళాసీలు

నేడు రైల్వే జీఎం రాజమహేంద్రవరం ప్రధాన రైల్వేస్టేషన్‌ ను తనిఖీ చేయనున్నారు. ఈ నేపథ్యంలో హడావుడి పనులు చేసేశారు. ఉన్నతాధికారులు వచ్చినప్పుడే కాకుండా నిత్యం స్టేషన్‌ ను పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచేలా చూడాలని ప్రయాణికులు సూచిస్తున్నారు.



ఫుట్ ఓవర్ బ్రిడ్జికి రంగులు



స్టేషన్ బయట రెయిలింగ్ పనులు



టైమింగ్ బోర్డు శుభ్రం చేస్తున్న దృశ్యం

రైల్వే స్కూల్‌కు కంప్యూటర్ల అందజేత

దేవీచౌక్(రాజమహేంద్రవరం), జనవరి 4: రైల్వే హైస్కూల్‌కు ఓఎన్జీసీ సీఎస్ఆర్ నిధులతో సమకూర్చిన దాదాపు రూ.2.50లక్షలు విలువ చేసే 10 కంప్యూటర్లను ఎంపీ మాగంటి మురళీమోహన్ శుక్రవారం సాయంత్రం అందజేయనున్నారు. అదేవిధంగా పాఠశాలలోని రూ.50వేల ఎంపీ నిధులతో నిర్మించిన గార్డెనింగ్‌ను ప్రారంభిస్తారు.

రాజమహేంద్రవరం సిటీ

నియోజకవర్గం

ఆంధ్రజ్యోతి 4

తూర్పుగోదావరి • శుక్రవారం 5 జనవరి 2018

www.andhrajyothy.com

సమాచారం

ముఖ్యమైన ఫోన్ నెంబర్లు

- మేయర్(రజనీశేషసాయి): 7680987601
- డిప్యూటీ మేయర్(వి.రాంబాబు): 9866612626
- కమిషనర్(విజయరామరాజు): 9866657600
- అదనపు కమిషనర్(సత్యనారాయణ): 9866657601
- డిప్యూటీ కమిషనర్(ఎంవీడీ ఫణిరామ్): 9849908358
- సూపరింటెండెంట్ ఇంజనీర్(ఓంప్రకాష్): 9866657627
- సిటీ ప్లానర్(రామ్‌కుమార్): 9866657604
- ఎంహెచ్‌ఓ(ఎంవీఆర్ మూర్తి): 9440176706
- వాటర్‌వర్క్స్ డీఈ(వీరభద్రరావు): 9866657606
- శానిటరీ సూపర్‌వైజర్(నారాయణరావు): 9849908325

సినిమా గైడ్

అశోక	ఎంసీఏ
స్వామి	హలో
గీతా అప్సర	ఎంసీఏ
కుమారి	ఎంసీఏ
నాగదేవి	జవాన్
శ్రీ శివజ్యోతి	2 కంట్రీస్
రంభ	2 కంట్రీస్
ఊర్వశి	మళ్లీ రావా
మేనక	జ్యూమంజి
అనూశ్రీ(సాయికృష్ణ)	ఒక్కక్షణం
సూర్యప్యాలెస్	ఒక్క క్షణం
సూర్యమినీ	జ్యూమంజి
శ్యామల	మళ్లీ రావా
రాజా	హలో

రైతుబజార్లలో కూరగాయల ధరలు

4-1-2018 రేట్లు రూ.(కిలో)

ఉల్లిపాయలు	38-00
టమాట	10-00
వంకాయలు(నలుపు)	18-00
తెల్ల వంకాయలు	20-00
దొమ్మేరు వంకాయలు	24-00
పచ్చిమిర్చి	22-00
బెండకాయలు	24-00
కాకరకాయలు	26-00
బీరకాయలు	30-00
కాలిఫ్లవర్	14-00
క్యాబేజీ	16-00
క్యారెట్	36-00
దొండకాయలు	24-00
బంగాళాదుంపలు	11-00
గోరుచిక్కుడు	24-00
దోసకాయలు	16-00
ఆనబకాయ	12-00
పొట్లకాయి	12-00
అరటికాయ	6-00
చిక్కుళ్లు	32-00
చేమదుంపలు	30-00
కంద	26-00
ములక్కాడ	9-00
బీట్‌రూట్	28-00
కీర దోస	18-00
బీన్స్ కాయలు	40-00
బీన్స్ గింజలు	52-00
అల్లం	34-00
క్యాప్సికమ్	40-00
బొబ్బర్లు	24-00
చిలకడదుంపలు	18-00
పెండలం	28-00
ఆకాకరకాయ	48-00
మామిడికాయ	12-00
కొత్తిమీరకట్ట	5-00
ఆకుకూరలు(కట్ట)	3-00

-రాజమహేంద్రవరం అర్బన్

జాంపేట మసీదు వద్ద అలజడి

» మౌజన్ ఇంటి డోర్ కర్టెన్‌కు నిప్పు

» బాధితుల ఫిర్యాదుతో త్రీటౌన్‌లో కేసు నమోదు





మౌజన్ ఇంటి డోర్ కర్టెన్‌ను పరిశీలిస్తున్న పోలీసు అధికారి, సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల

రాజమహేంద్రవరంసిటీ, జనవరి4: రాజమహేంద్రవరంలో లాలాచెరువు మసీదు హత్య ఘటన జరిగి 6 రోజులు గడవకముందే జాంపేట మసీదువద్ద అలజడి చోటు చేసుకుంది. బాధితుల కథనం ప్రకారం వివరాల్లోకి వెళితే జాంపేట మసీదు వెనుక రెండురోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు ఖురాన్‌ను పాక్షికంగా దగ్ధం చేశారు. లాలాచెరువు మసీదు ఘటన జరిగాక కావాలనే అలజడి సృష్టించేందుకు గుర్తు తెలియని వ్యక్తులు ఇలాచేసి ఉంటారని ముస్లిమ్ పెద్దలు సంయమనం పాటించారు. రెండురోజులు తిరగక ముందే జాంపేట ఆలే హదీస్ మసీదు వెనుక ప్రాంతంలో నివాసం ఉంటున్న మౌజన్ ఎండీ మునిరుల్ ఇస్లామ్ ఇంటి డోర్ కర్టెన్‌కు గురువారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. ఇక పరిస్థితి దారుణంగా మారిందని మసీదు పెద్దలు అబ్దుల్ కాశీమ్, అబ్దుల్ రవూఫ్‌లు అర్బన్ ఎస్పీ రాజకుమారికి జరిగిన విషయాన్ని తెలియజేశారు. వెంటనే ఎస్పీ సంఘటనా స్థలానికి చేరుకుని మసీదు కమిటీ నుంచి వివరాలు సేకరించారు. సంయమనం పాటించాలని, ఈ దుశ్చర్యకు పాల్పడినవారిపై చర్య తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం బాధితుల ఫిర్యాదు మేరకు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ప్రజా ప్రతినిధులు

జాంపేటలోని మసీదువద్ద జరిగిన సంఘటనా స్థలాన్ని ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణ, గుడా చైర్మన్ గన్నికృష్ణ, డిప్యూటీ మేయర్ వాసిరెడ్డి రాంబాబు, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావులు పరిశీలించారు. సంయమనం పాటించాలని ఖచ్చితంగా ఈ ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తు చేయించేలా పోలీస్ శాఖను కోరతామని వారన్నారు.

ఆకతాయిల ప్రయత్నాలను ఆదిలోనే తుంచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ సాయికాంత్‌వర్మ



హాజరైన ముస్లిమ్ సంఘాల నాయకులు

మసీదులవద్ద పోలీస్ శాఖ పాయింట్ బుక్

సహకరించిన ముస్లిం సోదరులకు ధన్యవాదాలు

పీస్‌కమిటీ సమావేశంలో సబ్ కలెక్టర్, అర్బన్ ఎస్పీ

రాజమహేంద్రవరంసిటీ, జనవరి 1: అలజడి సృష్టించేందుకు ఆకతాయిలు చేస్తున్న ప్రయత్నాలను ఆదిలోనే తుంచి వేయాలని ఎస్పీ రాజకుమారి, సబ్‌కలెక్టర్ సాయికాంత్ వర్మలు పేర్కొన్నారు. రాజమహేంద్రవరం ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో రెవెన్యూ, పోలీస్‌శాఖల సమన్వయంతో గురువారం సాయంత్రం పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. దీనికి సబ్‌కలెక్టర్, ఎస్పీ, ఏఎస్పీ రజనీకాంత్‌రెడ్డిలు హాజరయ్యారు. తొలుతగా ఎస్పీ మాట్లాడుతూ లాలాచెరువు మసీదులో జరిగిన సంఘటన పోలీసులు చేపట్టిన చర్యలు గురించి వివరించారు. ఈనేరాన్ని, నేరస్థుడిని శాస్త్రీయంగా పరీక్షలు చేసిన తర్వాతనే నిందితుడిని పట్టుకున్నట్లు చెప్పారు. ఈ కేసును అతి స్వల్పకాలంలో ఛేదించడానికి రాష్ట్ర స్థాయిలోని సీనియర్ అధికారులతోపాటు ఇతర జిల్లాలోని నేరపరిశోధనలలో అవార్డులు పొందిన ఇన్‌స్పెక్టర్ల సేవలను ఉపయోగించుకున్నామని చెప్పారు. అనంతరం మసీదు కమిటీ, మదర్‌సా కమిటీలతో చర్చించారు. రాజమహేంద్రవరంలోని అన్ని మసీదులలో పోలీస్‌శాఖ పాయింట్ బుక్‌లను ఏర్పాటు చేస్తుందని, నైట్‌బీట్ నిర్వహించే పోలీస్ సిబ్బంది ఆయా పుస్తకాలలో సంతకాలు చేసి వెళతారని చెప్పారు. ముస్లింలు కమిటీలుగా ఏర్పడి పోలీసులతో విషయాలను పంచుకోవాలన్నారు. ప్రతి మసీదువద్ద పోలీస్ అధికారుల ఫోన్‌నెంబర్లు ఉంచుతారని చెప్పారు. పోలీస్ యంత్రాంగానికి ముస్లిమ్ సోదరులు అందించిన సహకారాన్ని గుర్తుచేస్తూ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సబ్‌కలెక్టర్ సీఎం సాయికాంత్‌వర్మ మాట్లాడుతూ లాలాచెరువు మసీదులో జరిగిన సంఘటనతో ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు రెవెన్యూ, పోలీస్‌శాఖలతో మాట్లాడి పర్యవేక్షించారన్నారు. ప్రపంచ దేశాలలో భారత దేశ న్యాయ వ్యవస్థ ఎంతో పటిష్టమైనదని, దోషిని చట్టపరంగా శిక్షిస్తామని చెప్పారు. జిల్లా యంత్రాంగానికి ముస్లిం సోదరులు అందించిన సహకారం మరువలేనిదన్నారు. ముస్లిం పెద్దలు మహ్మద్‌ఖాదర్‌ఖాన్, రెహమన్‌లు మాట్లాడుతూ పోలీస్ యంత్రాగానికి తమవంతు సహకారాన్ని అందిస్తామన్నారు. అన్ని మతాలు, కూలాలవారు రాజమహేంద్రవరంలో అన్యోన్యంగా ఉంటారని, ఇటువంటి సంఘటన ప్రతిఒక్కరినీ ఆశ్చర్యపరిచిందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సి బాధ్యత పోలీస్ యంత్రాంగంపై ఉందన్నారు. ఈకార్యక్రమంలో డీఎస్పీలు కులశేఖర్, రామకృష్ణ, నాగరాజు, నారాయణ, వైవి.రమణకుమార్, సీఐలు మారుతీరావు, రవీంద్ర, నగరంలోని ముస్లిం అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

'పోలవరం పేరుతో గిరిజనులను జలసమాధి చేస్తున్నారు'

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి 4: పోలవరం ముంపు గ్రామాలపేరుతో సమైక్యాంధ్రలోఉన్న ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో కలిపారు. ఇప్పుడు మాతో చెలగాటమాడుతూ, మమ్మల్ని జలసమాధి చేయాలని చూస్తున్నారు అని సీపీఎం చింతూరు మండల కార్యదర్శి మురళి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం రాజమహేంద్రవరంలో జరిగిన సీపీఎం జిల్లామహాసభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాజమహేంద్రవరం ప్రజలంతా తమబాధ, ఆవేదన అర్థం చేసుకుని తమకు సంఘీభావం తెలపాలని కోరుతున్నామన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు తమను గుర్తుంచుకోవాలన్నారు. చింతూరు, ఎటపాక మండలాల్లో ఫారెస్టు అధికారులు గిరిజనులను అక్కడి నుంచి తరిమేస్తున్నారని, రోడ్లులేవని, అభివృద్ధిలేదని వాపోయారు. పంచాయతీ ఎన్నికలు ఆపేశారని సమాచారం ఉందని, ఎన్నికలు జరిగితే తెలుగుదేశం, వైసీపీ, ఇతర పార్టీలకు చెందిన వారంతా సీపీఎం వెంటే నడుస్తారని ధీమా వ్యక్తంచేశారు. ప్రభుత్వం తమను మనుషులుగా గుర్తించాలని, రాబోయేరోజుల్లో బుద్ధిచెపుతామని హెచ్చరించారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం రూ.10 లక్షల 50వేలు చొప్పున చెల్లించాలని డిమాండ్ చేశారు.

రైల్వే సమాచారం



● రాజమహేంద్రవరం ప్రధాన రైల్వేస్టేషన్ నుంచి విశాఖపట్నం వైపు.. ఎక్స్‌ప్రెస్ రైళ్లు: **ప్రతిరోజు..**

✓ విశాఖ వైపు ఎక్స్‌ప్రెస్ రైళ్లు: ప్రతిరోజు

రైలునెంబరు	పేరు	నుంచి-వరకు	వెళ్లేసమయం
12704	ఫలక్‌నామా	సికింద్రాబాద్-హౌరా	00.03
12728	గోదావరి	హైదరాబాద్-విశాఖ	01.41
17016	విశాఖ	సికింద్రాబాద్-భువనేశ్వర్	03.20
12740	గరీబ్‌రథ్	సికింద్రాబాద్-విశాఖ	04.08
12738	గౌతమి	సికింద్రాబాద్-కాకినాడ	05.39
17487	తిరుమల	తిరుపతి-విశాఖ	06.07
17209	శేషాద్రి	బెంగుళూరు-కాకినాడ	07.25
17643	సర్కార్	చెన్నై-కాకినాడ	07.27
12718	రత్నాచల్	విజయవాడ-విశాఖపట్నం	08.23
18520	ఎల్‌టీటీ	ముంబాయి-విశాఖపట్నం	08.02
12840	మెయిల్	చెన్నై-హౌరా	09.14
18464	ప్రశాంతి	బెంగళూరు-భువనేశ్వర్	09.23
12722	లింక్	హ.నిజాముద్దీన్-విశాఖ	09.34
13352	బొకారో	అలెప్పీ -ధన్‌బాద్	10.15
12864	యశ్వంత్‌పూర్‌హౌరా	యశ్వంత్‌పూర్-హౌరా	12.05
17239	సింహాద్రి	నర్సాపూర్-గుంటూరు-విశాఖ	13.20
12806	జన్మభూమి	సికింద్రాబాద్-విశాఖ	15.49
11019	కోణార్క్	ముంబాయి-భువనేశ్వర్	16.41
12842	కోరమండల్	చెన్నై-హౌరా	17.37
18646	ఈస్ట్‌కోస్ట్	హైదరాబాద్-హౌరా	19.27

✓ విశాఖవైపు పాసింజర్ రైళ్లు: ప్రతిరోజు

● రాజమహేంద్రవరం ప్రధాన రైల్వేస్టేషన్ నుంచి విశాఖపట్నం వైపు.. **పాసింజర్ రైళ్లు: ప్రతిరోజు**

రైలునెంబరు	నుంచి-వరకు	వెళ్లేసమయం
57271	విజయవాడ-రాయగడ	01.10
57264	నర్సాపూర్-విశాఖ	02.45
57229	మచిలీపట్నం-విశాఖ	02.45
67300	విజయవాడ-రాజమహేంద్రవరం	09.00
77237	భీమవరం-రాజమహేంద్రవరం	09.55
67295	రాజమహేంద్రవరం-విశాఖ	11.15
57225	విజయవాడ-విశాఖ	12.40
57259	భీమవరం-రాజమహేంద్రవరం	17.10
57257	తిరుపతి-కాకినాడ	18.20
57231	విజయవాడ-కాకినాడ	20.47
67261	విజయవాడ-రాజమహేంద్రవరం	21.25
77241	నర్సాపూర్-రాజమహేంద్రవరం	23.05

✓ రాజమహేంద్రవరం నుంచి హైదరాబాద్ వెళ్లే బస్సులు



సర్వీస్ నెంబరు	మార్గం	సమయం
2781(సూపర్‌లగ్జరీ)	రాజమండ్రి-బీహెచ్ఈఎల్	రాత్రి 7:30
2827(సూపర్‌లగ్జరీ)	గోకవరం-బీహెచ్ఈఎల్	రాత్రి 8:07
2899(సూపర్‌లగ్జరీ)	తుని-జీడిమెట్ల	రాత్రి 8:14
3451(సూపర్‌లగ్జరీ)	మధురవాడ-బీహెచ్ఈఎల్	రాత్రి 8:46
2893(సూపర్‌లగ్జరీ)	తుని-బీహెచ్ఈఎల్	రాత్రి 9:15
3499(సూపర్‌లగ్జరీ)	నర్సీపట్నం-బీహెచ్ఈఎల్	రాత్రి 9:30
97021(గరుడ)	విశాఖ-హైదరాబాద్	రాత్రి 9:45
3369(సూపర్‌లగ్జరీ)	మధురవాడ-బీహెచ్ఈఎల్	రాత్రి 9:57
3355(అమరావతి ఏసీ)	మద్దిలపాలెం-అశోక్‌నగర్	రాత్రి 10:26
3377(సూపర్‌లగ్జరీ)	విశాఖ-హైదరాబాద్	రాత్రి 11:00
3357(గరుడప్లస్)	మద్దిలపాలెం-అశోక్‌నగర్	రాత్రి 11:00
3381(సూపర్‌లగ్జరీ)	మధురవాడ-బీహెచ్ఈఎల్	రాత్రి 11:55
3373(సూపర్‌లగ్జరీ)	మధురవాడ-హైదరాబాద్	రాత్రి 12:15
3447(సూపర్‌లగ్జరీ)	మధురవాడ-హైదరాబాద్	రాత్రి 1:15

కో-ఆప్టెక్స్ వస్త్ర ప్రదర్శన ప్రారంభం

నాగమల్లితోట జంక్షన్, జనవరి 4: సంక్రాంతి సందర్భంగా కో-ఆప్టెక్స్ అందిస్తున్న 30 శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలని మేయర్ పావని కోరారు. దేవాలయం వీధిలోని పైండా చలమయ్య శ్రీనివాసా కల్యాణ మండపంలో తమిళనాడు చేనేత సంస్థ కో-ఆప్టెక్స్ సంక్రాంతి సందర్భంగా ఏర్పాటు చేసిన వస్త్ర ప్రదర్శనను ఆమె గురువారం ప్రారంభించారు. మేనేజర్ గుణశేఖర్, రీజనల్ మేనేజర్ అరుళ్‌రాజన్ పాల్గొన్నారు.



7న ఎకోశాక్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

జేఎన్టీయూకే, జనవరి 4: జేఎన్టీయూ అలూమ్ని ఆడిటోరియంలో ఎకోశాక్ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఈ నెల ఏడో తేదీన నిర్వహిస్తున్నట్టు పీఆర్వో ప్రొఫెసర్ సాయిబాబు తెలిపారు. జేఎన్టీయూకే పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు కుటుంబసభ్యులతో కలిసి హాజరు కావాలని ఎకోశాక్ కార్యదర్శి, డీఈ డాక్టర్ సుబ్బారావు కోరారు. ఎకోశాక్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంటామన్నారు.

సినిమాలు

ఆనంద్	2 కంట్రీస్
అంజని	శ్రీ చిలుకూరి బాలాజీ
గీత్	అమెజాన్
సంగీత్	ఒక్క క్షణం
దేవీస్క్రీన్1	ఒక్క క్షణం
దేవీస్క్రీన్ 2	ఇన్సిడియస్
దేవీస్క్రీన్ 3	2 కంట్రీస్
శ్రీప్రియ	ఎంసీఏ మిడిల్‌క్లాస్ అబ్బాయి
పద్మప్రియ	హలో
సీ1	మరణశాసనం
సీ2	కాకి
మయూరి	....
సత్యగౌరి	ఇంద్రసేన
తిరుమల	జ్యూమాంజి వెల్‌కమ్ టు ద జంగల్
వీర్‌కమల్	జవాన్
లక్ష్మి	ఇన్సిడియస్

రైతుబజారు ధరలు

ఉల్లి	40-42
అల్లం	48
బంగాళాదుంప	11-15
నీటి వంకాయ	14
తెల్ల వంగ	16
ముువ్వ వంకాయ	14
మెట్ట వంకాయ	14
బెండకాయ	34
బీరకాయ	34
దొండకాయ	32
కాకరకాయ	32
ఆకాకరకాయ	60
చిక్కుళ్లు	24
బొబ్బర్లు	20
గోరుచిక్కుళ్లు	24
దోస	14
క్యారెట్	40
బీట్‌రూట్	30
కంద	30
చేమ	30
చిలగడదుంప	30
క్యాబేజి	24
టమాటా	10
అనబ (ఒకటి)	14-20
అరటి (ఒకటి)	3-5
మునగ (ఒకటి)	4-7
మామిడి (ఒకటి)	20
పొట్లకాయ (ఒకటి)	12-14
కాలిఫ్లవర్ (ఒకటి)	15-18
బరంపురం మిర్చి	34
సన్నాలు మిర్చి	26
బజ్జి మిర్చి	38
క్యాప్సికమ్	36
కీరదోస	20
బీన్స్	70
ముల్లంగి	20
కొత్తిమీర	20
పుదీనా	50
కరివేపాకు	55
దబ్బకాయ	12-14

భానుగుడి

సమస్యల పరిష్కారానికే 'జన్మభూమి-మా ఊరు'

కాకినాడ రూరల్, జనవరి 4: గ్రామాల్లోని అన్ని సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకే టీడీపీ ప్రభుత్వం జన్మభూమి-మా ఊరు నిర్వహిస్తోందని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి తెలిపారు. తిమ్మాపురంలో గురువారం జరిగిన జన్మభూమి గ్రామ సభలో ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఇప్పటివరకు రూ.3 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, ఇంకా రూ.కోటి పనులు పెండింగులో ఉన్నాయని, వాటిని కూడా త్వరలో పూర్తి చేస్తామన్నారు. గ్రామసభ వద్దకు పుట్టుకతో అంధురాలైన ఆరు నెలల చిన్నారిని తల్లిదండ్రులు ఎమ్మెల్యే వద్దకు తీసుకురాగా సదరం పత్రం చేయించుకుంటే దివ్యాంగుల కోటాలో పించను మంజూరు చేస్తామని డీఆర్డీఏ పీడీ మల్లిబాబు హామీ ఇచ్చారు. పలు సమస్యలపై ప్రజల నుంచి 74 అర్జీలను ఎమ్మెల్యే స్వీకరించారు. పండూరులో కూడా జన్మభూమి సభ నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అధికారులు పలు సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఆయా కార్యక్రమాల్లో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్తిబాబు, ఎంపీపీ పుల్ల సుధాచందు, జడ్పీటీసీ సత్యవతీచలపతి, కో-ఆప్షన్ సభ్యుడు ప్రకాష్‌గౌడ్, ఎంపీడీవో విశ్వనాథరెడ్డి, తహసీల్దార్ సింహాద్రి, వ్యవసాయ శాఖ ఏడీ భవానీ, తిమ్మాపురం సర్పంచ్ జగ్గారావు, ఉప సర్పంచ్ బెజవాడ వీర వెంకట సత్యనారాయణ, పండూరు సర్పంచ్ వీరబాబు, ఉప సర్పంచ్ బావిశెట్టి శ్రీను, ఎంపీటీసీలు, పలు శాఖల అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



తిమ్మాపురం జన్మభూమి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంతలక్ష్మి

'పోలవరం' సాధనకు 7 నుంచి కాంగ్రెస్ పాదయాత్ర

కాకినాడ రూరల్, జనవరి 4: రాష్ట్ర ప్రజల తరపున పోలవరం సాధన కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 7 నుంచి 10వ తేదీ వరకు ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ నుంచి పోలవరం ప్రాజెక్టు వరకు పాదయాత్ర చేస్తున్నట్టు పీసీసీ బీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నులుకుర్తి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెంలోని తన నివాసంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నులుకుర్తి మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసే వరకు పోరాడతామన్నారు. ఈ ప్రాజెక్టు విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదన్నారు. కేంద్రం బడ్జెట్‌లో అరకొర నిధులు కేటాయిస్తూ నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని తెలిపారు. 10న పోలవరం ప్రాజెక్టు వద్ద నిర్వహించే నిరసనలో మల్లికార్జున ఖార్గే పాల్గొంటున్నారని తెలిపారు. పాదయాత్రకు కాకినాడ రూరల్ నియోజకవర్గం నుంచి నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు. సమావేశంలో ఐ.సుబ్బారాయుడు, ఫణేశ్వరరావు, పి.సుబ్బారాయుడు, గంగాధరరావు, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

ఓడీఎఫ్‌పై అవగాహన ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న జేఎన్టీయూకే రెక్టార్, రిజిస్ట్రార్, ప్రొఫెసర్లు

జేఎన్టీయూకే, జనవరి 4: జేఎన్టీయూ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం ఓడీఎఫ్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. దీనిని రెక్టార్ ప్రొఫెసర్ పూర్ణానందం ప్రారంభించారు. వర్శిటీ ప్రధాన ద్వారం నుంచి ఎన్ఎఫ్‌సీఎల్ రోడ్డులోని జిల్లా క్రీడా మైదానం వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా రెక్టార్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడంలో ఓడీఎఫ్ ముఖ్య పాత్ర వహిస్తుందన్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులు ఓడీఎఫ్‌పై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ర్యాలీలో డీఏపీ ప్రొఫెసర్ సీహెచ్ సత్యనారాయణ, ఐఎస్‌డీ డైరెక్టర్ ప్రొఫెసర్ రవీంద్ర, యూసీఈకే ప్రిన్సిపాల్ జీవీఆర్ ప్రసాదరాజు, డైరెక్టర్లు, ప్రోగ్రాం డైరెక్టర్లు, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ శ్రీకుమార్ పాల్గొన్నారు.

గోదావరి చాంబర్ ఆఫ్ కామర్స్ కాకినాడ శాఖ అధ్యక్షుడిగా రమేష్



కాకినాడ అర్బన్, జనవరి 4: గోదావరి చాంబర్ ఆఫ్ కామర్స్ కాకినాడ శాఖ అధ్యక్షుడిగా డేగల రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక మెడికల్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ భవన్ లో గురువారం గోదావరి చాంబర్ ఆఫ్ కామర్స్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు అధ్యక్షుడిగా వ్యవహరించిన గ్రంధి బాబ్జీ రాజీనామా లేఖను సభలో చదివి వినిపించి ఆమోదించారు. అనంతరం ఎన్నికల అధికారిగా పైడా భావన ప్రసాద్ వ్యవహరించారు. చాంబర్ అధ్యక్షుడిగా డేగల రమేష్, కార్యదర్శులుగా పసుమర్తి కాశీ, గొల్లపూడి బాబ్జీ, ఉపాధ్యక్షులుగా పెద్ది రత్నాజీ, గమిని సత్యం, ఈఏ నాయుడు, సంయుక్త కార్యదర్శులుగా చోడవరపు మూర్తి, వీవీఆర్ వర్మ, పీఆర్వోగా బోడా రవితేజ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చాంబర్ సలహాదారు నిమ్మల నాగేశ్వరరావు, పూర్వ అధ్యక్షుడు పైడా భావనప్రసాద్ ప్రసంగించారు. పులవర్తి సీతారామమూర్తి, సీమకుర్తి భాస్కరరావు, బచ్చు రాజేష్, సేతు మాధవరావు, వివిధ ట్రేడ్ యూనియన్ల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ప్రదర్శన

కాకినాడ రూరల్, జనవరి 4: కాకినాడ రూరల్ మండలం ఈశ్వర్‌నగర్‌లోని మోహన్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గురువారం పండూరులో నిర్వహించిన 'జన్మభూమి-మా ఊరు'లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రదర్శన నిర్వహించి వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిశుభ్రత పాటించాలని ప్రజలకు వివరించారు. మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి విషజ్వరాలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజెప్పారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీరామ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



వైద్య విద్యార్థి ల్యాప్‌టాప్ చోరీ

- నిఘా కెమెరాలో నిందితుడి ఛాయాచిత్రం గుర్తింపు
- తరచూ దొంగతనాలతో జీజీహెచ్‌లో భయందోళన

జీజీహెచ్, జనవరి 4: కాకినాడ ప్రభుత్వాసుపత్రికి ప్రతీరోజూ వేల సంఖ్యలో రోగులు, క్షతగాత్రులు, గర్భిణులు వస్తుంటారు. వారితో పాటు రెట్టింపు సంఖ్యలో సహాయకులు వస్తారు. కష్టంలో ఉన్న వారిని ఆదుకుని వైద్య సేవలందించేందుకు వైద్యులు, వైద్య విద్యార్థులు సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉంటారు. గతంలో ఓపీ విభాగంలో వైద్యుల వద్దకు వెళ్లేందుకు క్యూలో వేచి ఉన్న నిరుపేదల వద్ద నగదును చోరులు కాజేసేవారు. ప్రస్తుతం వైద్యం అందించే వైద్యులు, వైద్య విద్యార్థుల విలువైన వస్తువులను దొంగలు అపహరించుకుపోతున్నారు. ప్రొఫెసర్ గదిలో ఉన్న వైద్య విద్యార్థి బ్యాగ్‌లో ఉన్న ల్యాప్‌టాప్‌ను ఓ దొంగ గురువారం దర్జాగా పట్టుకుపోవడమే ఇందుకు ఉదాహరణ. జీజీహెచ్‌లోని మెడిసిన్ విభాగం 5వ యూనిట్‌లో పోస్టు గ్రాడ్యుయేషన్ చదువుతున్న విద్యార్థిని డాక్టర్ శ్రావ్య గురువారం విధులకు హాజరయ్యే క్రమంలో ల్యాప్‌టాప్ ఉన్న తన బ్యాగ్‌ను ఆ యూనిట్ ప్రొఫెసర్ డాక్టర్ పీవీవీ సత్యనారాయణ గదిలో భద్రపరుచుకుని రోగులకు వైద్యం చేసేందుకు వార్డుకు వెళ్లారు. ఆమె తిరిగొచ్చి చూసుకునే సరికి ల్యాప్‌టాప్‌తో సహా బ్యాగ్ కనపించలేదు. దాంతో ఆసుపత్రిలోని కంట్రోల్ రూమ్‌కు వెళ్ళి సీసీ పుటేజ్‌లను పరిశీలించారు. టోపీ పెట్టుకున్న ఓ అగంతకుడు ముందుగా న్యూరాలజీ వార్డులో తిరిగిన అనంతరం మెడికల్ వార్డులోకి చేరుకుని దర్జాగా ప్రొఫెసర్ గదిలోకి వెళ్లి ల్యాప్‌టాప్ బ్యాగ్‌ను తస్కరించి హ్యాపీగా ఆసుపత్రి నుంచి బయటకు వెళ్లిపోయే దృశ్యాలను సీసీ పుటేజ్‌లో గుర్తించారు. ఆ బ్యాగ్‌లో రూ.30 వేల విలువైన యాపిల్ ల్యాప్‌టాప్‌తో పాటు రూ.500 నగదు ఉన్నట్టు డాక్టర్ శ్రావ్య తెలిపారు. అయితే ప్రతీరోజూ ఆసుపత్రిలో ఏదో ఒక మూల వైద్యులు, వైద్య విద్యార్థుల విలువైన వస్తువులు, నగదు, ఆఖరికి స్టెతస్కోప్‌లు కూడా చోరీకి గురవుతున్నట్టు డాక్టర్ పీవీవీ సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం పర్యవేక్షణాలోపం కారణంగానే ఇటువంటి సంఘటనలు తరుచూ జీజీహెచ్‌లో చోటుచేసుకుంటున్నాయని ఆయన విమర్శించారు. ఇటువంటివి పునరావృతం కాకుండా ఎస్పీ విశాల్‌గున్నికి ఫిర్యాదు చేయనున్నట్టు డాక్టర్ సత్యనారాయణ తెలిపారు.



సీసీ టీవీ ఫుటేజ్‌లో లభ్యమైన నిందితుడి చిత్రం

ఏటిమొగలో సామూహిక సీమంతాలు

కాకినాడ అర్బన్, జనవరి 4: జన్మభూమిలో భాగంగా ఏటిమొగ ప్రాథమిక పాఠశాల వద్ద ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతం జరిపారు. 14వ డివిజన్ కార్పొరేటర్ వనమాడి ఉమాశంకర్ సొంత ఖర్చుతో సీమంతాల సామగ్రిని సమకూర్చారు. సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండ బాబు, మేయర్ సుంకర పావని, కమిషనర్ కె.శివపార్వతి, సీడీపీవో పి.సావిత్రి గర్భిణులకు సామగ్రి అందజేశారు. అనంతరం చర్చి స్క్వేర్ పాఠశాలలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు.

ఏటిమొగ ప్రజల సమస్యలను తీరుస్తా: ఎమ్మెల్యే కొండబాబు

కాకినాడ అర్బన్, జనవరి 4: ఏటిమొగ ప్రజల సమస్యలు తీర్చడానికి తాను అండగా ఉంటానని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. ఐదో విడత జన్మభూమిలో భాగంగా గురువారం ఏటిమొగ ప్రాథమిక పాఠశాల వద్ద ఏర్పాటుచేసిన 14,15 డివిజన్ల సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఏటిమొగ ప్రాంతంలో ఎటువంటి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయలేదన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు చేపట్టారని వివరించారు. నాలుగు విడతల జన్మభూమి సభల్లో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హత కల లబ్ధిదారులకు గృహాలు, వ్యక్తిగత మరుగుదొడ్లు, విద్యుత్, ఎల్ఈడీ బల్బులు మంజూరు చేశామన్నారు. పేద, బలహీనవర్గాల వారికి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏటిమొగ ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరిస్తానన్నారు. ప్రజలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలుసుకుని అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మేయర్ సుంకర పావని, డిప్యూటీ మేయర్ కాలా సత్తిబాబు, కార్పొరేటర్లు వనమాడి ఉమాశంకర్, పినపోతు సత్తిబాబు, టీడీపీ నగర అధ్యక్షుడు సుంకర తిరుమల కుమార్, కమిషనర్ కె.శివపార్వతి, తహసీల్దార్ జి.బాలసుబ్రహ్మణ్యం, నోడల్ అధికారి ఆకుమర్తి శామ్యూల్, ఐసీడీఎస్ సీడీపీవో పి.సావిత్రి, గృహ నిర్మాణ సంస్థ డీఈ సత్యనారాయణ, శానిటరీ సూపర్‌వైజర్ డీవీవీ సుబ్రహ్మణ్యం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


ఏటిమొగ జన్మభూమి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొండబాబు

అంధులకు ఆరాధ్యుడు లూయి బ్రెయిలీ

కాకినాడ (ఆంధ్రజ్యోతి), జనవరి 4: అంధులకు మార్గదర్శకుడు, ఆరాధ్యుడు లూయి బ్రెయిలీ అని సర్వశిక్షాఅభియాన్ ప్రాజెక్టు అధికారి ఎం.శేషగిరి పేర్కొన్నారు. బ్రెయిలీ జయంతి సందర్భంగా గురువారం ఎస్ఎస్ఏ పీవో కార్యాలయంలో జరిగిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంధ విద్యార్థుల కోసం జిల్లాలోని 64 మండలాల్లో భవిత, నాన్ భవిత కేంద్రాల్లో 74 మంది అంధత్వ లోపం ఉన్న పిల్లలకు బ్రెయిలీ లిపిలో బోధన అందిస్తున్నామన్నారు. వారికి ఉచితంగా బ్రెయిలీ లిపి పుస్తకాలను కూడా పంపిణీ చేస్తున్నామన్నారు. రవాణా, ఎస్కార్ట్ సదుపాయం కల్పిస్తున్నామన్నారు. సాంస్కృతికంగా వారిలో ఉన్న ప్రతిభాపాటవాలను వెలికి తీయడానికి ఈ జయంతికి ముందు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించి, బహుమతులు ఇస్తూ ప్రోత్సహిస్తున్నామన్నారు. వివిధ క్యాంపుల ద్వారా స్క్రీన్ టెస్ట్ నిర్వహించి వారిలో అంధత్వ నివారణ కోసం ప్రయత్నిస్తున్నామన్నారు. వికలాంగ శాఖ సంక్షేమ శాఖ ఏడీ సత్యనారాయణ మాట్లాడుతూ అంధులకు హౌస్ ఫర్ ఆల్ స్కీమ్‌లో వ్యక్తిగత గృహాలు మంజూరు చేయడానికి ప్రభుత్వపరంగా కృషి చేస్తున్నామన్నారు. నేషనల్ ఫెడరేషన్ ఫర్ ది బ్లైండ్ అసోసియేషన్ అధ్యక్షుడు సీహెచ్ సుబ్బారావు, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ వైడీ రామారావు, విజువల్లీ చాలెంజ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.సతీష్ సభలో మాట్లాడారు. వివిధ పోటీల్లో గెలుపొందిన అంధ విద్యార్థులకు బహుమతులు అందజేశారు.


బ్రెయిలీ జయంతి సభలో మాట్లాడుతున్న ఎస్ఎస్ఏ పీవో శేషగిరి

'ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందేలా చూడాలి'

కాకినాడ (ఆంధ్రజ్యోతి), జనవరి 4: ఎస్సీ వర్గీకరణ విషయంలో జాప్యాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు గురువారం కలెక్టరేట్ ఎదుట రెండు రోజుల రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. తొలిరోజు దీక్షలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లూరి సత్తిబాబు మాట్లాడుతూ వర్గీకరణ కోసం తమ నాయకుడు మంద కృష్ణ దీర్ఘకాలంగా, శాంతియుతంగా ఉద్యమాలు చేస్తున్నారన్నారు. అయినా పట్టించుకోకుండా ఆయన్ను అరెస్టు చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. దీక్షలో నాయకులు పలివెల నవీన్, యువసేన నగర అధ్యక్షుడు పల్లపాటి శ్రీను, రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపతి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.


కలెక్టరేట్ ఎదుట నినాదాలు చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

రైతు బజార్‌లో తూనికలు, కొలతలు శాఖ అధికారుల తనిఖీలు

నాగమల్లితోట జంక్షన్, జనవరి 4: కాకినాడ ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని రైతు బజారులో గురువారం తూనికలు, కొలతలు శాఖ అధికారి మాధురి సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. అక్కడ గుర్తించిన లోపాలపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యాపారం నిమిత్తం ఇచ్చిన లైసెన్సులు భద్రపర్చుకోవడానికి కాదని, వినియోగదారులకు కనిపించేలా ప్రేమ్ కట్టి దుకాణాల్లో గోడకు తగిలించాలన్నారు. లేకపోతే దానిని కూడా కేసుగా పరిగణిస్తామన్నారు. కొందరు దుకాణదారులను మెకానిక్ కాటా వద్దని, ఎలక్ట్రికల్ కాటా వాడాలని సూచించారు. అనంతరం పలు దుకాణాల్లోని కాటాలను పరిశీలించారు. రైతుబజార్ ఎస్టేట్ ఆఫీసర్ మాట్లాడుతూ రైతుబజార్లో 47 దుకాణాలు బినామీ పేర్లతో ఉన్నాయని, లక్షల్లో అవకతవకలు జరుగుతున్నాయని ఆమెకు వివరించారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానన్నారు. ఎంఎం ప్రసాద్ అనే విశ్రాంత ఉద్యోగి తనిఖీలు చేస్తున్న మాధురి వద్దకు వెళ్లారు. రైతుబజారులో జరుగుతున్న అక్రమాలపై ఎంతో కాలంగా పోరాడి అలసిపోయానని వివరించారు. ఇక్కడ జరుగుతున్న తేడాలపై ఎస్టేట్ ఆఫీసర్‌కు ఎన్నోసార్లు ఫిర్యాదు చేశానన్నారు. ఎలక్ట్రికల్ కాటాకు సంవత్సరానికి ఒకసారి సీల్ వేయించుకోవాలని మాధురి కోరారు.


తనిఖీలు చేస్తున్న అధికారి మాధురి

పీఆర్ కళాశాలలో 'పచ్చదనం-పరిశుభ్రత'

కాకినాడ అర్బన్, జనవరి 4: ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా ఐదో విడత జన్మభూమిలో మూడో రోజైన గురువారం పీఆర్ ప్రభుత్వ వృత్తి విద్య జూనియర్ కళాశాలలో 'పచ్చదనం-పరిశుభ్రత' నిర్వహించారు. తొలుత కళాశాల ప్రాంగణాన్ని శుభ్రం చేసి మొక్కలు నాటారు. అనంతరం పచ్చదనం-పరిశుభ్రత, సహజ వనరులను సద్వినియోగం చేసుకోవడం, నీటి పొదుపు, వ్యక్తిగత మరుగుదొడ్ల ఆవశ్యకతను వివరిస్తూ 35వ డివిజన్ లో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ ప్రజలను చైతన్యపరిచారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ వ్యక్తిగత మరుగుదొడ్లను ఉపయోగిస్తూ మొక్కల సంరక్షణ ద్వారా నగరాన్ని కాపాడుకోవాలని ప్రిన్సిపాల్ కేశవరావు ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎన్ ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు కె. నిరంజన్ కుమార్, పి.శివప్రసాద్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 'ఆరోగ్యమే ఆనందం' అంశంపై ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛ సర్వేక్షణ్-స్వర్ణాంధ్రప్రదేశ్ లో భాగంగా కళాశాల ఆవరణను విద్యార్థులు శుభ్రం చేశారు. అనంతరం సహజ వనరులు-పరిరక్షణ అంశంపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో జువాలజీ అధ్యాపకుడు జ్యోతుల రాంబాబు మాట్లాడుతూ పరిమితంగా ఉన్న సహజ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు భవిష్యత్తు అవసరాలకు వాటిని సంరక్షించుకోవాలన్నారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ వి.సోమేశ్వరరావు అధ్యక్షత వహించగా అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏటిమొగలో విద్యార్థుల ర్యాలీ

కాకినాడ అర్బన్, జనవరి 4: ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు కోరారు. జన్మభూమిలో మూడో రోజైన గురువారం స్వచ్ఛాంధ్రప్రదేశ్ అంశంపై కళాజాత ప్రదర్శించారు. విద్యార్థులు స్వచ్ఛాంధ్రప్రదేశ్ ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి నిర్మించుకోవాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ కె.శివపార్వతి, అదనపు కమిషనర్ వై.శ్రీనివాసరావు, శానిటరీ సూపర్‌వైజర్ డీవీవీ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

మహాలక్ష్మి అమ్మవారికి వెండి చీర సమర్పణ

కాకినాడ అర్బన్, జనవరి 4: జగన్నాథపురం విష్ణాలయంలో వేంచేసియున్న శ్రీమహాలక్ష్మి అమ్మవారికి గురువారం వెండి చీర సమర్పించారు. శ్రీవైకుంఠనారాయణ సేవా సమితి సభ్యులు పది కిలోల వెండితో రూపొందించిన రజత చీరను భక్తుల సమక్షంలో ఆలయ ప్రధానార్చకుడు కోసూరి వెంకట శోభనాద్రికి అందజేశారు. వెండి చీరతో పాటు సమితి అధ్యక్షురాలు కె.విజయలక్ష్మి తీసుకువచ్చిన వెండి జడను అమ్మవారికి అలంకరించారు. కార్యనిర్వహణాధికారి దుర్గాభవానీ, ఆలయ కమిటీ చైర్మన్ బడే గోవిందరావు సమక్షంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యనిర్వహణాధికారి దుర్గాభవానీ మాట్లాడుతూ భక్తుల సహకారంతో వెండి చీరను అలంకరించిన పర్వదినం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సమితి సభ్యుల సహకారంతో అమ్మవారికి ప్రత్యేక పూజలు, భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సమితి సభ్యురాలు ఎస్.కృష్ణవేణి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఫల, పుష్ప ప్రదర్శనలో నేడు హరికథ

కార్పొరేషన్, జనవరి 4: నగర ప్రజలను ఆకట్టుకుంటున్న ఫల, పుష్ప ప్రదర్శనలో భాగంగా శుక్రవారం హరికథా కాలక్షేపం ఏర్పాటు చేసినట్టు కమిషనర్ కె.శివపార్వతి తెలిపారు. కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎగ్జిబిషన్ వేదిక మెక్లారిన్ హైస్కూలు ప్రాంగణానికి మారడంతో ప్రజలకు సమాచార లోపం ఉందని, అందరికీ తెలిసేలా ప్రచారం చేయాలని అధికారులకు సూచించారు.

నాసా ప్రాజెక్టు సమర్పించనున్న 'రవీంద్రభారతి' విద్యార్థులు

కాకినాడ అర్బన్, జనవరి 4: నాసా ప్రాజెక్టు సమర్పించనున్న రవీంద్రభారతి అశోక్‌నగర్, వెంకట్‌నగర్ బ్రాంచిల విద్యార్థులను గురువారం పాఠశాలలో ఏర్పాటుచేసిన సభలో అభినందించారు. 2009 నుంచి రవీంద్ర భారతి విద్యార్థులు నాసా స్పేస్ షటిల్ కాంటెస్ట్‌లో ప్రతీ సంవత్సరం పాల్గొని అర్హత సాధిస్తున్నారు. ఇప్పటివరకు 28 ప్రాజెక్టులు ఎంపిక కాగా విద్యార్థులు ప్రథమ, ద్వితీయ తృతీయ స్థానాల్లో నిలిచి యూఎస్ఏ నిర్వహిస్తున్న సెమినార్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ ఏడాది కాకినాడ శాఖల నుంచి రెండు ప్రాజెక్టులను పంపిస్తున్నారు. సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ వైఆర్ సత్యాజీరావు ప్రాజెక్టు పంపిస్తున్న విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం వల్ల విద్యార్థులకు మోడరన్ టెక్నాలజీపై పూర్తి అవగాహన వస్తుందన్నారు. రవీంద్రభారతి పాఠశాలలు విజేతలుగా నిలవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఉభయ గోదావరి జిల్లాల జోనల్ ఇన్‌చార్జి ఎ.శ్రీనివాస్, డీన్ ఊర్వశి, ప్రిన్సిపాల్స్ టీవీ సుబ్బారావు, బి.శిరీష, డీఐ టి.శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.